# క్రొత్తసంవత్సరం కోసం బాప్‌దాదా ద్వారా చేయించబడిన దృఢ సంకల్పం .....1-1-79

విజయీ రత్నాలు, బ్రాహ్మణ కుల భూషణ పిల్లలతో బాప్‌దాదా మాట్లాడుతున్నారు:-

ఈరోజు బాప్‌దాదా పిల్లల క్రొత్త ఉల్లాసాలు, క్రొత్త దృఢ సంకల్పాలు, క్రొత్త ప్రపంచాన్ని సమీపంగా తీసుకువచ్చే మనోహర సంకల్పాలను వినిపిస్తూ హర్షిస్తున్నారు. ప్రతి బిడ్డకు స్వయాన్ని సంపన్నంగా చేసుకుని విశ్వ కళ్యాణం చేయాలి అనే విశేషమైన ఉత్సాహం ఉంది. ఈరోజు మీలో ఉన్న బలహీనతలను సదాకాలికంగా వీడ్కోలు ఇచ్చే దృఢ సంకల్పానికి బాప్‌దాదా కూడా శుభాకాంక్షలు చెప్తున్నారు. ఈ వీడ్కోలు యొక్క శుభాకాంక్షలను ప్రతి రోజు అమృతవేళ స్మృతి ద్వారా సమర్థంగా చేసుకుంటూ ఉండాలి. ఈ సంవత్సరం స్వయం యొక్క సమర్థతతో పాటు సేవలో కూడా సమర్థ స్వరూపాన్ని తీసుకురావాలి. వినాశకారులు చాలా తీవ్ర గతితో తమ కార్యాన్ని ముందుకు తీసుకువెళ్తున్నారు, ఒక సెకనులో శారీరక బంధనాల నుండి ముక్తి చేసే అంటే శారీరక దు:ఖాల నుండి సహజంగా ముక్తి అయ్యేటువంటి మరియు అనేక ఆత్మలను రక్షించే సహజ సాధనాలను,చాలా స్వచ్ఛంగా తయారుచేస్తున్నారు. దేని ఆధారంగా? వైజ్ఞానిక శక్తి ఆధారంగా! అలాగే స్థాపనా కార్యానికి నిమిత్తం అయిన మాస్టర్ సర్వశక్తివంతుల గ్రూప్ అయిన మీరు ఆత్మలను జన్మ జన్మాంతరాలుగా మాయా బంధనాల నుండి, మాయ ద్వారా వచ్చే అనేక రకాలైన దు:ఖాల నుండి ఒక సెకనులో ముక్తి చేసి మరియు సదాకాలిక సుఖ, శాంతుల యొక్క వరదానం ఇచ్చి మరియు ప్రతి ఆత్మకి గమ్యాన్ని చూపించడానికి తయారుగా ఉన్నారా? వినాశకారీ గ్రూప్ ఇప్పుడు కూడా సిద్ధంగా ఉన్నారు. కేవలం ఆజ్ఞ ఇవ్వటమే ఆలస్యం. అలాగే స్థాపనకు నిమిత్తమైన గ్రూప్ కూడా సిద్ధంగా ఉన్నారా? ఎందుకంటే స్థాపనా కార్యం సంపన్నం అవ్వటం అంటే వినాశకారులకు ఆజ్ఞ లభించటం.ఎలా అయితే సమయం సమీపంగా అంటే ముల్లు ఆ సమయం దగ్గరికి వచ్చేసరికి స్వతహాగానే గంటలు కూడా మ్రోగుతాయి అలాగే బేహద్ గడియారంలో స్థాపన యొక్క సంపన్నత అంటే సమయంపై ముల్లు రావటం అంటే వినాశనం యొక్క గంటలు మ్రోగటం. అందువలన సంపన్నతలో ఎవరెడీగా ఉన్నారా? ఇప్పుడు చెప్పండి!

ఈరోజు అమృతవేళ నుండి పిల్లలు క్రొత్త సంవత్సరం యొక్క క్రొత్త ఉల్లాసాలను వింటూ విశేషంగా ఒక క్రొత్త టాపిక్ పై బాప్‌దాదాలకు ఆత్మిక సంభాషణ జరిగింది.

బ్రహ్మాబాబా అన్నారు - ముక్తి యొక్క ద్వారం ఎప్పుడు తెరవాలి? అని. బ్రహ్మా ముక్తి ద్వారాన్ని తెరవనంత వరకు ఇతరాత్మలు కూడా ముక్తిధామానికి వెళ్ళలేరు. ఇప్పుడు తాళం తీసేయనా? అని బ్రహ్మా అడిగారు.

బాబా చెప్పారు - ప్రారంభోత్సవం ఒంటరిగా చేయాలా లేక పిల్లలతో చేయాలా? బ్రహ్మా అన్నారు - సవతి పిల్లలు మరియు సొంత పిల్లల దు:ఖం యొక్క అలాపన,తపన యొక్క ఆలాపన వింటూ ఉంటే దయ వస్తుంది అని. బాబా అన్నారు - పిల్లలలో సర్వ శ్రేష్ఠ విజయీ రత్నాలు, భిన్న భిన్న సంబంధాలతో మరియు స్వరూపాల ద్వారా బ్రహ్మా ఆత్మకి తోడుగా అయ్యే వారి విజయీరత్నాల మాల తయారయ్యిందా! వారికి ఆది నుండి నీతోనే జీవిస్తాను, నీతోనే చనిపోతాను అనే సంకల్పం ఉంది, ఏదోక సంబంధంతో,ఏదోక రూపంతో నీతోనే ఉంటాము


Created by Universal Document Converter

అని వారు చేసిన ప్రతిజ్ఞ ప్రకారం అటువంటి సహయోగులు లేకుండా తాళం ఎలా తీస్తారు? ఇలా క్రొత్త సంవత్సరం యొక్క క్రొత్త సంకల్పం బ్రహ్మాబాబాకి వినిపించారు. బాబా యొక్క ఈ సంకల్పాన్ని ప్రత్యక్షంలోకి తీసుకువచ్చే విజయీ గ్రూపు ఇప్పుడు ఏమి చేస్తారు? శ్రేష్ఠ విజయీరత్నాలే బాబా యొక్క ఈ సంకల్పాన్ని పూర్తి చేయగలరు. అందువలన ఈ సంవత్సరంలో విశేషంగా మాస్టర్ సర్వశక్తివాన్ యొక్క అధికార స్వరూపంతో సెకనులో ముక్తినిచ్చే మిషనరీ (కార్యాన్ని) తీవ్రం చేయండి. ఇప్పుడు చాలా మంది ఆత్మలు ప్రకృతి యొక్క అల్పకాలిక సాధనాలతో లేదా ఆత్మిక శాంతి పొందడానికి తయారైన అల్ప స్థానాలతో అంటే పరమాత్మను కలిపే కాంట్రాక్టర్స్‌తో ఇప్పుడు అలసిపోయారు. నిరాశ అయిపోయారు. ఇంకా సత్యం ఏదో ఉంది అని అనుకుంటున్నారు. ఇలా సత్యత యొక్క గమ్యం గురించి పరిశోధనలో ఉన్నారు. ప్రాప్తి యొక్క దాహంతో ఉన్నారు. ఇటువంటి దాహంతో ఉన్న ఆత్మలకు ఆత్మిక పరిచయం, పరమాత్మ పరిచయం యొక్క యదార్ధ బిందువు కూడా తృప్తి ఆత్మగా చేస్తుంది అందువలన జ్ఞాన కలశాన్ని ధారణ చేసి దాహంతో ఉన్న వారి దాహం పూర్తి చేయండి. అమృత కలశం సదా వెంట ఉండాలి. నడుస్తూ, తిరుగుతూ సదా అమృతంతో అమరులుగా చేస్తూ వెళ్ళండి. అప్పుడే బ్రహ్మాబాబాతో పాటూ ముక్తి ద్వారం యొక్క ప్రారంభోత్సవం చేయగలరు. ఇప్పుడు భావనల యొక్క ప్రారంభోత్సవం చేస్తున్నారు ఇప్పుడు ఈ విశాల ద్వారం యొక్క ప్రారంభోత్సవం చేయాలి. దాని కొరకు సదా అమరులుగా అవ్వండి మరియు అమరంగా తయారుచేయండి. అమర భవ అనే వరదానిమూర్తిగా అవ్వండి. ఇప్పుడు పురుషార్ధం చేసే ఆత్మలలో అంతిమ బలహీన ఆత్మలు ఎంత బలహీనంగా ఉంటారంటే వారిలో పురుషార్ధం చేసే ధైర్యం కూడా ఉండదు అటువంటి ఆత్మలను స్వయం యొక్క శక్తుల ద్వారా సమర్ధంగా తయారుచేసి ప్రాపిన్తి ఇవ్వండి. అందువలన ఇప్పుడు జ్ఞానమూర్తి కంటే ఎక్కువగా వరదానిమూర్తి యొక్క పాత్ర కావాలి. వారిలో వినే శక్తి కూడా ఉండదు, నడిచే ధైర్యం కూడా ఉండదు కేవలం ఏదోకటి లభించాలి అనే దప్పికతో ఉంటారు. ఇలా అనేకాత్మలు విశ్వంలో భ్రమిస్తున్నారు. నడిచే పాదం అంటే ధైర్యం కూడా మీరే ఇవ్వాల్సి ఉంటుంది. మరి ధైర్యం యొక్క స్టాక్ జమ అయ్యి ఉందా! అమృత కలశం సంపన్నంగా ఉందా! లెక్కలేనంత ఉందా! అఖండంగా ఉందా! వరస పెట్టవచ్చా? మీ ప్రశ్నల వరుసని సమాప్తి చేసుకున్నారా! ఒకవేళ స్వయమే వరసలో నిమగ్నం అయిపోతే ఇతరాత్మలని ఎలా సంపన్నం చేస్తారు? అందువలన ఈ సంవత్సరంలో స్వయం యొక్క వరుసని సమాప్తి చేసుకోండి. ఎందుకు, ఏమిటి అనే భాషను పరివర్తన చేసుకోండి. ఒకే భాష ఉండాలి. సర్వుల పట్ల సంకల్పంలో, వాణిలో వరదాని భాష ఉండాలి.వరదాన మూర్తిగా ఉండాలి. ఎవరు విన్నా ఇది ఉపన్యాసం కాదు, వరదానాల పూల వర్షం కురుస్తుంది అని అనుకోవాలి.అప్పుడే ప్రారంభోత్సవం చేయగలరు.క్రొత్త సంవత్సరంలో ఇదే క్రొత్తతనం చేయాలి. మంచిది.

**ఈవిధంగా సదా అమృత కలశధారులకు, ప్రతి సంకల్పంలో వరదాని అయ్యి అనేకాత్మల ధైర్యాన్ని పెంచేవారికి, ధైర్యవంతులైన పిల్లలకే బాబా సహాయం చేస్తారు. ఇలా సంసిద్ధంగా అయ్యి బ్రహ్మాబాబాతో కలిసి సదా వెంట ఉండే పాత్ర అభినయించే విజయీ రత్నాలకు, సంపన్న ఆత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**


Created by Universal Document Converter

# సంపూర్ణత యొక్క సమీపతయే విశ్వపరివర్తనా ఘడియకు సమీపత......2-1-79

పిల్లల యొక్క జాతకము తెలిసిన దయా హృదయుడైన శివబాబా మాట్లాడుతున్నారు:-

ఈరోజు బాప్‌దాదా ప్రతి ఒక బిడ్డ యొక్క ఆది నుండి అంతిమం వరకు సంగమయుగీ అలౌకిక జన్మ యొక్క జాతకం చూస్తున్నారు. ప్రతి ఒక్కరు దివ్య జన్మ తీసుకుంటూనే బాప్‌దాదాతో లేదా స్వయంతో ఏమేమి ప్రతిజ్ఞలు చేసారు? మరియు ఇప్పటి వరకు ఏ ఏ ప్రతిజ్ఞలను ఎంత శాతంలో నిలుపుకున్నారు, ప్రతిజ్ఞ చేయటం మరియు నిలుపుకోవటంలో ఎంత తేడా ఉంది లేదా చేయటం మరియు నిలుపుకోవటం రెండూ సమానంగా ఉన్నాయా అని జన్మపత్రాన్ని చూస్తున్నారు. ప్రతి సంవత్సరం ప్రతి బిడ్డ శక్తిననుసరించి బాబా ముందు ప్రతిజ్ఞ చేస్తున్నారు కానీ ఫలితంలో ఏమి చూశారు? ప్రతిజ్ఞ చేసే సమయంలో చాలా ఉత్సాహ, ఉల్లాసాలతో ధైర్యంతో సంకల్పం చేస్తున్నారు. కొంచెం సమయం సంకల్పాన్ని సాకారంలోకి తీసుకురావడానికి, సమస్యలను ఎదుర్కోవడానికి శుభభావనతో, కళ్యాణ కారి కామనతో, సంపర్కంలోకి వచ్చి సఫలతా మూర్తులుగా అవుతున్నారు. కానీ నడుస్తూ నడుస్తూ కొంచెం సమయం తర్వాత పూర్తి ధ్యాస పెట్టుకోవటానికి బదులు కేవలం ధ్యాస పెట్టుకుంటున్నారు. మరియు ఆ ధ్యాస మధ్యమధ్యలో మారిపోయి అలజడి రూపంగా అయిపోతుంది. విజయం మా జన్మ సిద్ధాధికారం అనే సమర్థ సంకల్పం యొక్క రూపం నెమ్మది నెమ్మదిగా పరివర్తన అయిపోయి జన్మ సిద్ధాధికారానికి బదులు అప్పుడప్పుడు బాప్‌దాదా ముందు అధికారం ఇవ్వు, శక్తి ఇవ్వు అనే మాటలు మాట్లాడుతున్నారు. మాట ఒకటి అయితే అది ఇంకొక మాటలోకి మారిపోతుంది. మాస్టర్ దాత, వరదాత అవ్వటానికి బదులు తీసుకునేవారిగా అయిపోతున్నారు. ఇలా పురుషార్థం యొక్క స్థితి అప్పుడప్పుడు తీవ్ర పురుషార్థంగా, అప్పుడప్పుడు పురుషార్థంగా, ఒక్కొక్కసారి అలజడిగా, ఒక్కొక్కసారి అచంచలంగా నడుస్తున్నారు. మరియు నడుస్తూ నడుస్తూ ఆగిపోతున్నారు. ఇప్పటి వరకు ఫలితంలో మార్గంలో ఉండే దృశ్యాలు గమ్యానికి దూరం చేసేస్తున్నాయి. ఇప్పటి వరకు కూడా ఇదే ఆటని చూపిస్తున్నారు కానీ ఇది ఎప్పటి వరకు?

బాప్‌దాదా ఇప్పుడు క్రొత్త ఆటను చూడాలనుకుంటున్నారు. అందువలన ఈ క్రొత్త సంవత్సరంలో ప్రతి దృశ్యం యొక్క లక్ష్యం సదా విజయీగా ఉండాలి ఈ క్రొత్త ఆటని చూపించండి. మేము విజయీలమే, విజయీలుగానే ఉంటాము అనే సంకల్పం సదా ప్రతి కర్మలో ప్రత్యక్షంగా కనిపించాలి. ఎలా అయితే కల్పపూర్వం యొక్క స్మృతిచిహ్నం ఉంది కదా! ప్రతి ఒక శక్తిసేన యొక్క చేతిలో విజయీ జెండా ఎగురుతూ ఉంది, ఇప్పటి వరకు కూడా శ్రేష్ఠాత్మలైన మిమ్మల్ని విజయీ రత్నాల రూపంలో ప్రపంచంవారు స్మరణ చేస్తున్నారు మరియు పూజిస్తున్నారు. పురుషార్థం చేయటానికి కూడా చాలా సమయం లభించింది. నెంబర్‌వారీగా శక్తిననుసరించి పురుషార్థం కూడా చేసారు. ఇప్పుడు ఏమి చేయాలి? ఇప్పుడు పురుషార్థం యొక్క ప్రత్యక్ష ఫల స్వరూపంగా అంటే సఫలతా స్వరూపంగా అయ్యి స్వయం కూడా ప్రతి కార్యంలో సఫలులుగా అవ్వండి మరియు సర్వాత్మలకు కూడా సఫలతామూర్తి యొక్క వరదానం ఇవ్వండి. పురుషార్థి స్వరూపానికి బదులు వరదాని, మహాదాని స్వరూపంలో ఉండండి దీని ద్వారా స్వయం కూడా ప్రత్యక్ష ఫలాన్నిఅనుభవం చేసుకోగలరు మరియు ఇతరాత్మలని కూడా ప్రత్యక్ష ఫలానికి అధికారిగా


Created by Universal Document Converter

చేయగలరు. ఇప్పుడు భాషని పరివర్తన చేసుకోండి. స్వభావ,సంస్కారాలని కూడా పరివర్తన చేసుకోండి. స్వయాన్ని కూడా పరివర్తన చేసుకోండి. స్వభావ, సంస్కారాలు సర్వాత్మలను కూడా ప్రత్యక్షఫలం యొక్క అధికారిగా చేస్తాయి.ఇప్పుడు భాషను కూడా పరివర్తన చేసుకోండి. ఎలా అయితే విశ్వపరివర్తన యొక్క ఘడియారం సమీపంగా పరుగు పెడుతుందో అలాగే మన సంపూర్ణత యొక్క సమీపతయే విశ్వ పరివర్తనా ఘడియకు సమీపత. అందువలన ఇప్పుడు జరిగిపోయిందేదో జరిగిపోయింది అని భావించి వ్యర్థ ఖాతాని సమాప్తి చేసుకోండి. సదా ప్రతి సంకల్పంలో సమర్థ ఖాతాని జమ చేసుకోండి. ఇప్పటి నుండి సదాకాలికంగా స్వయాన్ని కిరీటధారిగా, తిలకధారిగా మరియు సింహాసనాధికారిగా అనుభవం చేసుకోండి. తిలకం చెరిగిపోవటం అంటే స్మృతి నుండి క్రిందికి వచ్చేయటం. ఇప్పుడు ఈ విషయాలను కలలో కూడా సమాప్తి చేసేయండి. ఇటువంటి సమాప్తి సమారోహం జరుపుకోండి. విశ్వ సేవలో సంకల్పం, మాట, కర్మతో రాత్రి, పగలు సత్యమైన సేవాధారులుగా అయ్యి సంఘటిత రూపంలో సదా తత్పరులై ఉండండి. ఈ విశ్వసేవ ద్వారా స్వఉన్నతిలో స్వతహాగానే ఎక్కేకళ ఉంటుంది. పుణ్యాత్మగా అయ్యి పుణ్యం యొక్క ఫలాన్ని పొందుతున్నాను అని సదా అనుభవం చేసుకుంటారు. ఎందుకంటే సమయం యొక్క సమీపత ననుసరించి ప్రతి శ్రేష్టకర్మకు ఫలంగా సదా సంతుష్టత వర్తమానంలో మరియు భవిష్యత్తులో కూడా లభిస్తుంది.ఇప్పుడు ప్రాప్తి యొక్క మిషనరీ చాలా తీవ్రగతితో అనుభవం చేసుకుంటారు. వ్యర్థానికి మరియు సమర్థానికి రెండు కర్మలకి ఫలితం లక్ష రెట్లు ప్రాప్తి ఏమి లభిస్తుంది అనేది ఇప్పుడు అనుభవం చేసుకుంటారు. అందువలన ఇప్పుడు లక్ష రెట్లు జమ చేసుకునే సమయం ఇప్పుడు చాలా కొద్దిగా మిగిలి ఉంది. ఇప్పుడు జమ చేసుకోవటమే జన్మ జన్మాంతరాల ప్రాలబ్ధాన్ని తయారుచేసుకోవటం. దీని కొరకు విశేషంగా ఏమి చేయాలి? కేవలం రెండు విషయాలు జ్ఞాపకం పెట్టుకోండి. 1. సదా స్వయాన్ని విశేషాత్మగా భావించి ప్రతి సంకల్పం, కర్మ చేయండి. 2. సదా ప్రతి ఒక్కరిలో విశేషతలనే చూడండి. ప్రతి ఆత్మపై విశేషాత్మ అనే భావన పెట్టుకోండి వెనువెంట విశేషంగా తయారుచేసే శుభ కళ్యాణ కామన పెట్టుకోండి. సదా ఒక విషయం యొక్క ధ్యాసలో ఉంచుకోండి – ఏ బలహీనత లేదా అవగుణాన్ని ప్రతి ఆత్మ వదలటానికి పురుషార్థం చేస్తుందో, అలా ఇతరులు వదిలేసిన వస్తువుని స్వయం ఎప్పుడు ధారణ చేయకండి. ఇతరులు పాడేసిన వస్తువులని తీసుకోవటం ఇది ఈశ్వరీయ వ్యక్తిత్వం (రాయల్టీ) కాదు. ఉన్నత ఆత్మలు ఇతరులు పాడేసిన గొప్ప వస్తువులు కూడా తీసుకోరు. ఈ అవగుణాలు అనేవి మురికి వాటిని సంకల్పంలో అయినా ధారణ చేయటం మహాపాపం. అందువలన ఈ విషయంపై ధ్యాస ఉంచుకోండి. ఎవరి బలహీనతలు లేదా అవగుణాలను చూసే నేత్రాన్ని సదా కాలికంగా మూసేయండి. ధారణ చేయకండి, వర్ణన చేయకండి. భక్తులు మీ చిత్రాలకి కూడా మహిమ చేసేటప్పుడు ప్రతీ అవయవానికి మహిమ చేస్తున్నారు, పాడుతూ కీర్తన కూడా చేస్తున్నారు అలాగే మీరు కూడా చైతన్య రూపంలో ఒకరికొకరి గుణగానం చేయండి. విశేషతలను వర్ణన చేయండి. ఒకరికొకరు స్నేహం మరియు సహయోగం అనే పుష్పాలను ఇచ్చి పుచ్చుకోండి. ప్రతి కార్యంలో అలాగే మరియు ముందు మీరు అనే చేతిని అందించండి. సదా ప్రతి విశేషాత్మ ముందు ఆత్మిక వృత్తి, ఆత్మిక తరంగాలు అనే ధూపాన్ని వెలిగించండి. ఏ ఆత్మలు సంపర్కంలోకి వచ్చినా వారికి సదా మీ ఖజానాలతో వెరైటీ భోగ్ (నైవేద్యం) చేయండి అంటే ఖజానాలను పంచి పెట్టండి. ఎప్పుడైతే ప్రత్యక్షంగా ఈ ఆత్మిక ఆచారం ప్రారంభించారో అప్పుడే భక్తిలో ఈ ఆచారం నడుస్తూ వస్తుంది. ఈ సంవత్సరం



Created by Universal Document Converter

ఏమి చేయాలో విన్నారా? ఈరోజు స్వపరివర్తన యొక్క విషయాలు వినిపించారు. సేవాక్షేత్రంలో ఏమి చేయాలి అని సేవ గురించి మరోసారి వినిపిస్తాను.

**ఈవిధంగా సదా సంపన్న మూర్తులకు, వ్యక్తిత్వం యొక్క నిజ సంస్కారం కలిగిన ఆత్మలకు, సదా తిలకం, కిరీటం, సింహాసనాధికారిగా ఉండే ఆత్మలకు, సదా ప్రతి కర్మ యొక్క ప్రత్యక్ష ఫలం తినే ఆత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

## సంపూర్ణత అనే దర్పణంలో నిజస్వరూపాన్ని చూస్కోండి ....4-1-79

విశ్వకళ్యాణకారి త్రిమూర్తి శివబాబా తన పిల్లలతో మాట్లాడిన మహావాక్యాలు -

ఈరోజు బాప్‌దాదా ప్రతి ఒక్క బ్రాహ్మణ బిడ్డ యొక్క ఇప్పటి వరకు గల జీవితంలో బ్రాహ్మణుల యొక్క విశేష కర్తవ్యం అయిన వినాశనం మరియు స్థాపన అనే కర్తవ్యం ఎంత వేగంగా చేస్తున్నారు? ఎంత వరకు తమ కర్తవ్యం యొక్క భాధ్యతను నెరవేర్చారు? మరియు ఇంకా ఎంత మిగిలి ఉంది అని కర్తవ్య వేగాన్ని చూస్తున్నారు. కర్తవ్యం ఆధారంగా బ్రాహ్మణుల యొక్క విశేష టైటిల్స్ - విశ్వ కళ్యాణకారి, విశ్వ ఆధారమూర్తి, విశ్వ ఉద్ధారమూర్తి, విశ్వ పరివర్తకులు. బిరుదుని అనుసరించి కర్తవ్యం యొక్క ప్రత్యక్ష రూపం ఎంత వరకు తయారయ్యింది మరియు ఇంకా ఎంత తయారవ్వాలి అని ప్రతి ఒక్కరు కర్తవ్యం యొక్క శాతాన్ని చూస్కోండి. సమయాన్ని అనుసరించి ఇంత వరకు వేగం తీవ్రంగా ఉందా లేక ఇప్పుడు ఇంకా తీవ్ర అవ్వాలా? స్వయం పరిశీలించుకోవలసిన మొదటి విషయం ఏమిటంటే వినాశనం మరియు స్థాపన అనే కర్తవ్యం స్వయంలో ఎంత వరకు చేశాను? అంటే గత పాత కర్మలఖాతా, స్వభావ, సంస్కారాలు ఎంత వరకు వినాశనం చేసుకున్నాను? మరియు క్రొత్త స్వభావ సంస్కారాలను అంటే బాబా సమాన సంస్కారాలను ఎంత వరకు స్థాపన చేసుకున్నాను? పూర్తిగా వినాశనం చేశారా లేక సగం చేశారా? పాతవాటిని ఎంతగా వినాశనం చేస్తారో అంతగా క్రొత్త స్వభావ సంస్కారాలను ధారణ చేయగలరు. కనుక ఈ కార్యాన్ని ఎంత వేగంతో చేస్తున్నాను అని పరిశీలించుకోండి.

రెండవ విషయం - స్వయం యొక్క సంప్రదింపుల్లోకి వచ్చే ఆత్మలు లేదా సంబంధంలో ఉండే ఆత్మల యొక్క పాత స్వభావ సంస్కారాలను చూస్తూ చూడకండి అంటే మీ కర్తవ్యం యొక్క స్మృతి ద్వారా లేదా మీ బిరుదు యొక్క సమర్ధత ద్వారా ఆ ఆత్మలను కూడా పరివర్తన చేసే కార్యం యొక్క వేగం ఎంత ఉంది? ఇంటి నుండి ఉద్దరణ ప్రారంభించారా? ఎంత తమోగుణి ఆత్మ అయినా కానీ బ్రాహ్మణులైన మీ కర్తవ్యాన్ని అనుసరించి ఇటువంటి ఆత్మల పట్ల కూడా కళ్యాణ భావన ఉంటుందా? లేక అసహ్య భావన ఉంటుందా? దయ వస్తుందా లేక ప్రభావంలోకి వస్తున్నారా? ప్రభావంలోకి వచ్చేసి మాటిమాటికి బాబా ముందు లేదా నిమిత్త ఆత్మల ముందు ఆ ఆత్మల గురించి వీరు ఇలా చేస్తున్నారు, అలా చేస్తున్నారు, ఇలా ఎందుకు? అంటూ ఫిర్యాదులు చేస్తూ ఉంటారు.

మూడవ విషయం - విశ్వంలోని సర్వాత్మల పట్ల సదా సంకల్పంలో కళ్యాణం చేయాలనే స్మృతి ఉంటుందా! బేహద్ సేవ అనగా విశ్వ సేవకు భాధ్యతాదారిగా భావించి నడుస్తున్నారా? విశ్వానికి మనస్సు ద్వారా మీ శక్తులు, జ్ఞానం, గుణాల ఖజానాను మహాదానియై దానం చేస్తున్నారా?


Created by Universal Document Converter

ఏమి చేయాలో విన్నారా? ఈరోజు స్వపరివర్తన యొక్క విషయాలు వినిపించారు. సేవాక్షేత్రంలో ఏమి చేయాలి అని సేవ గురించి మరోసారి వినిపిస్తాను.

**ఈవిధంగా సదా సంపన్న మూర్తులకు, వ్యక్తిత్వం యొక్క నిజ సంస్కారం కలిగిన ఆత్మలకు, సదా తిలకం, కిరీటం, సింహాసనాధికారిగా ఉండే ఆత్మలకు, సదా ప్రతి కర్మ యొక్క ప్రత్యక్ష ఫలం తినే ఆత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

## సంపూర్ణత అనే దర్పణంలో నిజస్వరూపాన్ని చూస్కోండి....4-1-79

విశ్వకళ్యాణకారి త్రిమూర్తి శివబాబా తన పిల్లలతో మాట్లాడిన మహావాక్యాలు -

ఈరోజు బాప్‌దాదా ప్రతి ఒక్క బ్రాహ్మణ బిడ్డ యొక్క ఇప్పటి వరకు గల జీవితంలో బ్రాహ్మణుల యొక్క విశేష కర్తవ్యం అయిన వినాశనం మరియు స్థాపన అనే కర్తవ్యం ఎంత వేగంగా చేస్తున్నారు? ఎంత వరకు తమ కర్తవ్యం యొక్క భాధ్యతను నెరవేర్చారు? మరియు ఇంకా ఎంత మిగిలి ఉంది అని కర్తవ్య వేగాన్ని చూస్తున్నారు. కర్తవ్యం ఆధారంగా బ్రాహ్మణుల యొక్క విశేష టైటిల్స్ - విశ్వ కళ్యాణకారి, విశ్వ ఆధారమూర్తి, విశ్వ ఉద్ధారమూర్తి, విశ్వ పరివర్తకులు. బిరుదుని అనుసరించి కర్తవ్యం యొక్క ప్రత్యక్ష రూపం ఎంత వరకు తయారయ్యింది మరియు ఇంకా ఎంత తయారవ్వాలి అని ప్రతి ఒక్కరు కర్తవ్యం యొక్క శాతాన్ని చూస్కోండి. సమయాన్ని అనుసరించి ఇంత వరకు వేగం తీవ్రంగా ఉందా లేక ఇప్పుడు ఇంకా తీవ్ర అవ్వాలా? స్వయం పరిశీలించుకోవలసిన మొదటి విషయం ఏమిటంటే వినాశనం మరియు స్థాపన అనే కర్తవ్యం స్వయంలో ఎంత వరకు చేశాను? అంటే గత పాత కర్మలఖాతా, స్వభావ, సంస్కారాలు ఎంత వరకు వినాశనం చేసుకున్నాను? మరియు క్రొత్త స్వభావ సంస్కారాలను అంటే బాబా సమాన సంస్కారాలను ఎంత వరకు స్థాపన చేసుకున్నాను? పూర్తిగా వినాశనం చేశారా లేక సగం చేశారా? పాతవాటిని ఎంతగా వినాశనం చేస్తారో అంతగా క్రొత్త స్వభావ సంస్కారాలను ధారణ చేయగలరు. కనుక ఈ కార్యాన్ని ఎంత వేగంతో చేస్తున్నాను అని పరిశీలించుకోండి.

రెండవ విషయం - స్వయం యొక్క సంప్రదింపుల్లోకి వచ్చే ఆత్మలు లేదా సంబంధంలో ఉండే ఆత్మల యొక్క పాత స్వభావ సంస్కారాలను చూస్తూ చూడకండి అంటే మీ కర్తవ్యం యొక్క స్మృతి ద్వారా లేదా మీ బిరుదు యొక్క సమర్ధత ద్వారా ఆ ఆత్మలను కూడా పరివర్తన చేసే కార్యం యొక్క వేగం ఎంత ఉంది? ఇంటి నుండి ఉద్ధరణ ప్రారంభించారా? ఎంత తమోగుణి ఆత్మ అయినా కానీ బ్రాహ్మణులైన మీ కర్తవ్యాన్ని అనుసరించి ఇటువంటి ఆత్మల పట్ల కూడా కళ్యాణ భావన ఉంటుందా? లేక అసహ్య భావన ఉంటుందా? దయ వస్తుందా లేక ప్రభావంలోకి వస్తున్నారా? ప్రభావంలోకి వచ్చేసి మాటిమాటికి బాబా ముందు లేదా నిమిత్త ఆత్మల ముందు ఆ ఆత్మల గురించి వీరు ఇలా చేస్తున్నారు, అలా చేస్తున్నారు, ఇలా ఎందుకు? అంటూ ఫిర్యాదులు చేస్తూ ఉంటారు.

మూడవ విషయం - విశ్వంలోని సర్వాత్మల పట్ల సదా సంకల్పంలో కళ్యాణం చేయాలనే స్మృతి ఉంటుందా! బేహద్ సేవ అనగా విశ్వ సేవకు భాధ్యతాదారిగా భావించి నడుస్తున్నారా? విశ్వానికి మనస్సు ద్వారా మీ శక్తులు, జ్ఞానం, గుణాల ఖజానాను మహాదానియై దానం చేస్తున్నారా?


Created by Universal Document Converter

స్వయాన్ని విశ్వం ముందు అధికారిగా భావిస్తున్నారా? లేక మీరు ఎక్కడ నివసిస్తున్నారో ఆ గ్రామానికి లేదా దేశానికి అధికారిగా భావిస్తున్నారా? ఏ సేవ ప్రత్యక్ష స్మృతిలో ఉంటుంది? ఎదురుగా హద్దు వస్తుందా లేక బేహద్ వస్తుందా? శక్తిశాలి సంకల్పం ద్వారా విశ్వంలోని ఆత్మలందరికీ సేవ చేయాలి మీ సంకల్పంలో అంత సమర్థత ఉందా? మీ వృత్తి యొక్క శుద్ధత ద్వారా వాయుమండలం శుద్ధి అయిపోవాలి. వృత్తిలో అంత శక్తి ఉందా? శుద్ధత అంటే పవిత్రత. పవిత్రతకి ఆధారం - సోదరులు అనే స్మృతియొక్క వృత్తి. వృత్తి ఈవిధంగా ఎంత వరకు తయారయ్యింది? ఈవిధంగా మీ కర్తవ్యం యొక్క వేగం మరియు విధిని పరిశీలించుకోండి. ఎంత వరకు అయితే స్వయంలో వినాశనం మరియు స్థాపనను ప్రత్యక్ష స్వరూపంలోకి తీసుకురారో అంత వరకు విశ్వంలో కర్తవ్యం ప్రత్యక్షమవ్వటం కూడా స్వయం యొక్క వేగాన్ని అనుసరించే ఉంటుంది. ఎందుకంటే ఈరోజుల్లో విశ్వాత్మలు చూసి వ్యాపారం చేసేవారు, కేవలం విని ఒప్పుకునేవారు కాదు. మీ యదార్థ సిద్ధాంతాలను వారు ఒప్పుకోవాలంటే ముందు మీరు ఆ సిద్ధాంతాల యొక్క స్వరూపంగా అవ్వాలి. ఆ స్వరూపం యొక్క ఉదాహరణ ద్వారా ఈ వ్యాపారం చాలా సహజమైనది అని అర్థమవుతుంది.~ ఇప్పటి వరకు అనేక అల్పజ్ఞ అయదార్థ సిద్ధాంతాల ద్వారా ఎక్కువమంది ఆత్మలు విశ్వ పరివర్తన లేదా స్వ పరివర్తన చాలా కష్టం లేదా అసంభవం అని అనుకుని కూర్చుని ఉన్నారు దీని కారణంగా మనస్సు యొక్క బలహీనత అనే రోగం ఎక్కువగా ఉంది. ఈరోజుల్లో శారీరక రోగాల్లో గుండెపోటు అనేది ఎలాగైతే ఎక్కువగా ఉందో అలాగే ఆధ్యాత్మిక ఉన్నతిలో మానసిక బలహీనత అనే రోగం ఎక్కువగా ఉంది. ఇలా మానసికంగా బలహీనంగా ఉన్న ఆత్మలకు ప్రత్యక్ష పరివర్తన ద్వారానే అంటే కళ్ళతో చూడటం ద్వారానే ధైర్యం లేదా శక్తి వస్తాయి. చాలా విన్నారు కానీ ఇప్పుడు చూడాలనుకుంటున్నారు. రుజువు చూసి పరివర్తన అవ్వాలనుకుంటున్నారు. కనుక విశ్వపరివర్తన కొరకు లేదా విశ్వ కళ్యాణం కొరకు సదా స్వకళ్యాణాన్ని ఉదాహరణగా చూపించండి. కర్తవ్యం గురించి ఏమి పరిశీలన చేసుకోవాలో ఇప్పుడు అర్థమైందా? విశ్వకళ్యాణం యొక్క సేవాక్షేత్రంలో సహజ సఫలతకు సాధనం - ప్రత్యక్ష రుజువు ద్వారా బాబాని ప్రత్యక్షం చేయటం. ఏది చెప్తున్నారో అది కనిపించాలి. మేము బ్రాహ్మణులం, మాస్టర్ సర్వశక్తివంతులం, మాయాజీత్‌లం, దయాహృదయులం, ఆత్మిక సేవాధారులం అని చెప్తున్నారు కానీ మీరు ఏదైతే చెప్తున్నారో వాటి యొక్క ప్రత్యక్ష స్వరూపం చూడాలనుకుంటున్నారు. పేరు మాస్టర్ సర్వశక్తివంతులు కానీ స్వయం యొక్క వ్యర్థ సంకల్పాలను కూడా సమాప్తి చేసుకోలేకపోతే విశ్వ కళ్యాణకారి అని ఎవరు ఒప్పుకుంటారు! నడుస్తూ నడుస్తూ స్వయం యొక్క స్వభావ సంస్కారాలను పరివర్తన చేసుకోవటంలో బలహీనులు అయిపోయేవారిని విశ్వ పరివర్తకుల అని ఎవరు ఒప్పుకుంటారు! స్వయమే సహయోగం అడిగేవారిగా ఉంటే వరదాని అని ఎవరు ఒప్పుకుంటారు! అందువలన సంపూర్ణత అనే అద్దంలో స్వయం యొక్క స్వరూపాన్ని చూడండి. స్వయాన్ని సంపన్నంగా చేసుకుని ఉదాహరణ అవ్వండి. ఏమి చేయాలో అర్థమైందా! ఈ సంవత్సరం స్వయాన్ని సంపన్నంగా తయారు చేసుకుని విశ్వకళ్యాణకారి అవ్వండి. పరిశీలించుకోండి మరియు పరివర్తన కూడా అవ్వండి.

**ఈవిధంగా సదా సేవాధారి, ప్రతి సెకను, సంకల్పం కూడా సేవ లేకపోతే శాంతి ఉండదు అటువంటి నిరంతర యోగి, నిరంతర సేవాధారులకు, అన్ని రకాల సేవలో ప్రత్యక్ష ఫలాన్ని చూపించేవారికి, ఈవిధంగా ప్రత్యక్ష రుజువై విశ్వ కళ్యాణం చేసే ఆత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**


Created by Universal Document Converter

# సూర్యవంశీయులు మరియు చంద్రవంశీ ఆత్మల యొక్క ప్రత్యక్ష జీవితంలో ఉండే ధారణల యొక్క గుర్తులు....6-1-79

సృష్టి యొక్క ఆది, మధ్య, అంత్యాల రహస్యాలను వినిపించే శివబాబా మాట్లాడుతున్నారు:-

ఈరోజు బాప్‌దాదా పిల్లల యొక్క పురుషార్థంలో వృద్ధి కళ గురించి సంభాషణ చేస్తున్నారు. దీనిలో రెండు రకాలైన పిల్లలను చూసారు. 1. మొదటి తరగతి వారు సూర్యవంశీ దేవతల రూపంలో ఉంటారు 2. రెండవ తరగతి వారు చంద్రవంశీ క్షత్రియులు రూపంలో ఉంటారు. ఇద్దరి స్థితిలో మరియు వేగంలో తేడా ఉంది. సంకల్పమైతే ఇద్దరికి సంపూర్ణత యొక్క గమ్యానికి చేరుకోవాలి అనే ఉంది మరియు ఇప్పుడు కూడా ఉంది కానీ మొదటి నెంబర్ అంటే సూర్యవంశీయుల సంకల్పం మరియు స్వరూపంలో ఎక్కువ తేడా లేదు కానీ రెండవ నెంబర్ చంద్రవంశీయులలో సంకల్పంలో మరియు స్వరూపంలో చాలా తేడా ఉంది. సంకల్పం 100% శక్తిశాలిగా ఉంది కానీ స్వరూపంలో ఒక్కొక్కసారి 75%, ఒక్కొక్కసారి 50% తేడా ఉంది.

సూర్యవంశీయులు సదా మాస్టర్ జ్ఞాన సూర్యులుగా అంటే శక్తి శాలి బీజ రూపి స్థితిలో ఉంటారు. కానీ రెండవ రకం వారు అవ్యక్త ఫరిస్తా స్థితిలో ఎక్కువగా ఉంటారు. చంద్రవంశీయులు జ్ఞాన సూర్యులుగా అంటే బీజరూపి స్థితిలో తక్కువగా ఉంటారు కానీ ఫరిస్తా స్థితిలో మరియు అనేక రకాలైన మాయా విఘ్నాలతో యుద్ధం చేసి విజయం పొందే స్థితిలో ఎక్కువగా ఉంటారు. అప్పుడప్పుడు వ్యర్థ సంకల్పాల రూపంలో, అప్పుడప్పుడు సమస్యల రూపంలో, మాయతో విజయం పొందే శ్రమలో ఎక్కువ సమయం ఉంటారు. ఒక గంట శ్రమకి అర గంట లేదా పావు గంట సఫలతను అనుభవం చేసుకుంటారు. అందువలన పురుషార్థంలో శ్రమ చేసి అప్పుడప్పుడు అలసిపోతున్నారు అప్పుడప్పుడు నడుస్తున్నారు. ఒక్కొక్కసారి పరుగు పెడుతున్నారు కానీ ఒక్కొక్కసారి పరుగెత్తే వారిని చూసి పరుగెత్తాలి అనుకుంటున్నారు కానీ పరుగెత్తలేకపోతున్నారు. బాబా యొక్క ప్రతి గుణాన్ని అనుభవం చేసుకోవటంలో సగం స్థితి వరకే చేరుకుంటున్నారు అంటే 50-50 శాతం యొక్క స్థితి ఉంటుంది. బాబా సుఖ సాగరుడు, నేను సుఖ స్వరూపాన్ని అని వర్ణన చేస్తారు కానీ సదా సుఖం యొక్క అనుభూతి అవ్వదు. సంపూర్ణ సుఖం యొక్క అనుభూతి ఒకోసారి అవుతుంది, ఒకోసారి అవ్వదు. ఎలా అయితే చంద్రుని కళలు పెరుగుతూ ఉంటాయి మరియు తరుగుతూ ఉంటాయి. ఒకోసారి తగ్గుతాయి కదా! అలాగే చంద్రవంశీయులు అప్పుడప్పుడు చాలా ఉత్సాహ, ఉల్లాసాలతో సంపూర్ణ స్థితిని అనుభవం చేసుకుంటారు మరియు అప్పుడప్పుడు స్వయాన్ని సంపూర్ణ స్థితికి చాలా దూరంగా అనుభవం చేసుకుంటారు. అప్పుడప్పుడు సహాయం కోసం స్మృతి స్థితి నుండి ఫిర్యాదుల స్థితిలోకి వచ్చేస్తారు.

సూర్యవంశీయులు 1. సదా బాబా తోడు మరియు సర్వసంబంధాల అనుభవంలో లవలీనమై ఉంటారు. 2. సూర్యవంశీయులు ఎక్కేకళ మరియు దిగేకళలోకి రారు. సదా ఎక్కే కళను అనుభవం చేసుకుంటూ ఎలాగైతే సూర్యుడు సదా ప్రకాశమ స్వరూపంగా ఉంటాడో, కళల చక్రంలోకి రాడో అలాగే వీరి స్థితిలో కూడా అప్పుడప్పుడు 14 కళల సంపన్నస్థితి మరియు అప్పుడప్పుడు 8 కళల సంపన్న స్థితి ఇలా తేడా ఉండదు. 3.సూర్యవంశీయులు దగ్గరకి మాయ మేఘం రూపంలో తప్పకుండా ఎదురుగా వస్తుంది కానీ మేఘం వస్తుంది, మరలా వెళ్ళిపోతుంది.



Created by Universal Document Converter

4.సూర్యవంశీయులు సదా తమ స్వరూపాన్ని ఎదురుగా ఉంచుకుని ఆ మేఘాలను చూసి ప్రకాశం తక్కువ చేసుకోరు, సదా తమలో బాబా యొక్క గుణాలను సాకార రూపంలో అనుభవం చేసుకుంటూ, ఇతరుల ముందు కూడా ప్రత్యక్షం అవుతారు 5. సూర్యవంశీయులు సదా బేహద్ సేవాధారిగా ఉంటూ స్వయాన్ని లైట్ హౌస్‌గా, మైట్ హౌస్‌గా అనుభవం చేసుకుంటారు.

6. సూర్యవంశీయుల ప్రతి అడుగు సాకార బ్రహ్మాబాబా కర్మ రూపీ అడుగుపై అడుగు ఉంటుంది అంటే కర్మ మరియు పురుషార్థం యొక్క వేగం సాకార బ్రహ్మాబాబా సమానంగా ఉంటుంది.

7. సూర్యవంశీయుల మొదటి అడుగు తండ్రిని అనుసరించే విధంగా ఉంటుంది. మనస్సు, బుద్ధి, సంస్కారాలతో సదా బాబా ముందు అర్పణ అయిపోతారు. బ్రహ్మాబాబా యొక్క విశేషతను చూశారు కదా- ఈ మహా త్యాగం ద్వారానే మహా భాగ్యం లభించింది. నెంబర్ వన్ ఫరిస్తాగా మరియు నెంబర్ వన్ విశ్వ మహారాజుగా అయ్యారు అలాగే సూర్యవంశీయులు కూడా మహా త్యాగిగా, సర్వస్వత్యాగిగా ఉంటారు. సర్వస్వ త్యాగులు అంటే సంస్కారాల రూపంలో కూడా వికారాల వంశాన్ని త్యాగం చేయాలి ఇలా సర్వస్వత్యాగులుగా బ్రహ్మాబాబాను అనుసరించే వారే వర్తమానంలో ఫరిస్తా స్వరూపంగా మరియు భవిష్యత్తులో నెంబర్ వన్ విశ్వ మహా రాజుగా అవుతారు. 8. సూర్యవంశీయులు సదా నిశ్చయబుద్ధికి ప్రత్యక్ష స్వరూపంగా సదా నిశ్చింతగా మరియు సదా కల్ప కల్పం నిశ్చిత విజయీలుగా అనుభవం చేసుకుంటారు. 9. సూర్యవంశీయులు సదా విశ్వ కళ్యాణం యొక్క బాధ్యతను నిర్వర్తిస్తూ ఎంత పెద్ద బాధ్యతయో అంత డబల్ లైట్‌గా ఉంటారు. 10. సూర్యవంశీయులు తమ వృత్తి లేదా తరంగాల యొక్క కిరణాల ద్వారా అనేక ఆత్మలకి ఆరోగ్యం అంటే స్వ స్మృతిలో ఉండే స్థితి యొక్క అనుభవం చేయిస్తారు.

11. సూర్యవంశీయులు సదా తమకి లభించిన ఖజానాలను స్వార్థంగా అంటే స్వయం కోసం ఉపయోగించరు. సర్వులకి మహాదానిగా, వరదానిగా ఉంటారు. 12. సూర్యవంశీయులలో విశేషంగా రెండు గుర్తులు అనుభవం అవుతాయి 1. సదా నిర్వాణ స్థితిలో ఉంటూ మాటలలోకి వస్తారు. 2. సదా స్థితిలో స్వమానం, మాట మరియు కర్మలో నిర్మాణంగా అంటే నిర్వాణం మరియు నిర్మాణం రెండు గుర్తులు అనుభవం అవుతాయి.

ఈవిధంగానే చంద్ర వంశీయులు ఈ అన్ని విషయాలలో అప్పుడప్పుడు ఒక విధంగా, అప్పుడప్పుడు మరోవిధంగా ఉంటారు మరియు అన్నింటిలో 50-50 శాతమే ఉంటారు. ఒక్కొక్కసారి 100 శాతం మణిలా మెరిసి పోతూ ఉంటారు. అప్పుడప్పుడు తమ బలహీనతల యొక్క మాలను బాప్‌దాదా ముందు మాటి మాటికి స్మరిస్తూ ఉంటారు. అప్పుడప్పుడు సమర్థంగా, అప్పుడప్పుడు వ్యర్థంగా ఉంటారు, అప్పుడప్పుడు మహాన్‌గా, అప్పుడప్పుడు సాధారణంగా ఉంటారు. అప్పుడప్పుడు స్వయాన్ని అధికారిగా అంటే మహావీర్‌గా అనుభవం చేసుకుంటారు అప్పుడప్పుడు సహాయం, సహయోగం లభిస్తే ముందుకు వెళ్తాము అని అంటారు. ఇలా కుంటుతూ నడుస్తున్నట్లు అనుభవం చేసుకుంటారు. ఇప్పుడు స్వయాన్ని నేను ఎంత వరకు చేరుకున్నాను అని అడగండి. సూర్యవంశీయుడినా లేక చంద్ర వంశం నుండి సూర్య వంశం పరిధి వరకు వచ్చానా లేక చంద్ర వంశంలోనే ఉన్నానా! పరిధి వరకు చేరుకున్నవారు అప్పుడప్పుడు సూర్యవంశీ స్థితిని జంప్ చేసి చంద్రవంశంలోకి వచ్చేస్తున్నారు కనుక ఇప్పుడు మీరు ఎక్కడ ఉన్నారో పరిశీలించుకోండి. పరిధిని దాటి సూర్యవంశీయులుగా అవ్వండి. అర్థమైందా! ఏమి చేయాలో అర్థమైందా? మంచిది.


Created by Universal Document Converter

ఈవిధంగా స్వయం సదా సూర్యవంశానికి అధికారులుగా అయ్యేవారికి, బాబా యొక్క ప్రతి అడుగుపై అడుగు వేసి బాబా సమానంగా సదా ఫరిస్తా రూపంలో ఉండేవారికి, మాస్టర్ జ్ఞాన సూర్యులుగా అయ్యి విశ్వానికి ప్రాప్తులు అనే కిరణాల ద్వారా అంధకారాన్ని వెలుగుగా చేసేవారికి, మాస్టర్ జ్ఞాన సూర్యులైన పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## సంగమయుగంలో సమానతలో సమీపంగా ఉండేవారే భవిష్య సంబంధంలో కూడా సమీప ఆత్మలు ..8-1-79

సర్వుల విఘ్నాలను వినాశనం చేసే ఆత్మిక తండ్రి శివబాబా మాట్లాడుతున్నారు:-

ఈరోజు బాప్‌దాదా నలువైపుల ఉన్న విదేశీ మరియు దేశవాసీయులైన పిల్లలను దూరంగా ఉన్నా కానీ దగ్గరగా చూస్తూ పిల్లలందరికి విశేషంగా విదేశీయులకు ఒక విషయంలో శభాష్ చెప్తున్నారు ఎందుకంటే కోనకోనలో దాగి ఉన్న బాబా యొక్క పిల్లలు బాబాని గ్రహించి నిశ్చయంతో చాలా మంచిగా జంప్ చేసారు. రకరకాలైన ధర్మాలనే పరదాల లోపల ఉంటూ కూడా సెకనులో పరదాలను తొలగించుకుని బాబాకి సహయోగి ఆత్మలుగా అయిపోయారు. ఆ సంలగ్నతలో వచ్చే విఘ్నాలను కూడా సహజంగా దాటుతున్నారు అందువలనే బాప్‌దాదా విశేషంగా శభాష్ చెప్తున్నారు. ఇలా ధైర్యం ఉంచుకునే పిల్లలకి సదా బాప్‌దాదా యొక్క సహయోగం సదా ఉంటుంది. ప్రతి బిడ్డకు ప్రతి కర్మలో బాబా తోడుగా ఉంటారు. పిల్లలందరికి బాప్‌దాదా ద్వారా బుద్ధి రూపి లిఫ్ట్ అనే గిఫ్ట్ (బహుమతి) లభించింది. బహుమతి అయితే అందరికీ లభించింది కానీ దానిని కార్యంలో తీసుకురావటమనేది ప్రతి ఒక్కరిపై ఆధారపడి ఉంది. ఇది చాలా శక్తివంతమైన, సహజమైన లిఫ్ట్ యొక్క బహుమతి. దీని ద్వారా సెకనులో ఎక్కడికి కావాలంటే అక్కడికి చేరుకుంటారు. ఈ అద్భుతమైన లిఫ్ట్ మూడు లోకాల వరకు వెళ్తుంది. స్మృతి అనే స్విచ్ వేయగానే సెకనులో అక్కడికి చేరుకోగలము. ఈ లిఫ్ట్ ద్వారా ఎంత సమయం,ఏ లోకాన్ని అనుభవం చేసుకోవాలనుకుంటున్నారో అంత సమయం అక్కడ ఉండవచ్చు. ఈ లిఫ్ట్‌ని యదార్ధంగా ఉపయోగించుకునే విధి - అమృతవేళ జాగ్రత్త (కేర్‌ఫుల్)గా స్మృతి అనే స్విచ్‌ని యదార్ధ రీతిలో అమర్చుకోండి అప్పుడు రోజంతా స్వతహాగానే పని చేస్తూ ఉంటుంది. ఇలా అమర్చుకోవటం వస్తుంది కదా! మంచి అభ్యాసీలు ఉన్నారు కదా! దివ్యబుద్ధి అనే లిఫ్ట్ రోజంతటిలో ఎక్కడా ఆగిపోవటం లేదు కదా! అధికారి అయ్యి ఈ లిఫ్ట్‌ని కార్యంలో ఉపయోగించటం ద్వారా ఎప్పుడు మోసం చేయదు. వర్తమాన సంగమయుగీ లిఫ్ట్ - దివ్యబుద్ధి యొక్క లిఫ్ట్. దానితో పాటు వెనువెంట భవిష్య స్వర్గ రాజ్యం యొక్క బహుమతి కూడా బాప్‌దాదా ఇప్పుడు ఇస్తున్నారు. స్వర్గ ద్వారం యొక్క తాళంచెవి బాప్‌దాదా పిల్లలకే ఇస్తున్నారు. తాళంచెవి ఏమిటంటే అధికారి స్థితి అంటే అధికారిగా అవ్వటం. అధికారం అనే తాళంచెవితో ద్వారం తెరుచుకుంటుంది. నెంబర్‌వన్ అధికారిగా ఎవరు అవుతారు? అంటే అధికారం ద్వారా ద్వారాన్ని మొదట ఎవరు తెరుస్తారో మీకు తెలుసు కదా! కానీ ఒంటరిగా తెరవరు. ఆ కార్యక్రమం చేసేటప్పుడు మీరందరు కూడా ఉంటారు కదా! చూసేవారు ఉంటారా లేక చేసేవారు ఉంటారా? ఎవరు ఉంటారు? తోడుగా


Created by Universal Document Converter

ఈవిధంగా స్వయం సదా సూర్యవంశానికి అధికారులుగా అయ్యేవారికి, బాబా యొక్క ప్రతి అడుగుపై అడుగు వేసి బాబా సమానంగా సదా ఫరిస్తా రూపంలో ఉండేవారికి, మాస్టర్ జ్ఞాన సూర్యులుగా అయ్యి విశ్వానికి ప్రాప్తులు అనే కిరణాల ద్వారా అంధకారాన్ని వెలుగుగా చేసేవారికి, మాస్టర్ జ్ఞాన సూర్యులైన పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## సంగమయుగంలో సమానతలో సమీపంగా ఉండే వారే భవిష్య సంబంధంలో కూడా సమీప ఆత్మలు .. 8-1-79

సర్వుల విఘ్నాలను వినాశనం చేసే ఆత్మిక తండ్రి శివబాబా మాట్లాడుతున్నారు:-

ఈరోజు బాప్‌దాదా నలువైపుల ఉన్న విదేశీ మరియు దేశవాసీయులైన పిల్లలను దూరంగా ఉన్నా కానీ దగ్గరగా చూస్తూ పిల్లలందరికి విశేషంగా విదేశీయులకు ఒక విషయంలో శభాష్ చెప్తున్నారు ఎందుకంటే కోనకోనలో దాగి ఉన్న బాబా యొక్క పిల్లలు బాబాని గ్రహించి నిశ్చయంతో చాలా మంచిగా జంప్ చేసారు. రకరకాలైన ధర్మాలనే పరదాల లోపల ఉంటూ కూడా సెకనులో పరదాలను తొలగించుకుని బాబాకి సహయోగి ఆత్మలుగా అయిపోయారు. ఆ సంలగ్నతలో వచ్చే విఘ్నాలను కూడా సహజంగా దాటుతున్నారు అందువలనే బాప్‌దాదా విశేషంగా శభాష్ చెప్తున్నారు. ఇలా ధైర్యం ఉంచుకునే పిల్లలకి సదా బాప్‌దాదా యొక్క సహయోగం సదా ఉంటుంది. ప్రతి బిడ్డకు ప్రతి కర్మలో బాబా తోడుగా ఉంటారు. పిల్లలందరికి బాప్‌దాదా ద్వారా బుద్ధి రూపి లిఫ్ట్ అనే గిఫ్ట్ (బహుమతి) లభించింది. బహుమతి అయితే అందరికీ లభించింది కానీ దానిని కార్యంలో తీసుకురావటమనేది ప్రతి ఒక్కరిపై ఆధారపడి ఉంది. ఇది చాలా శక్తివంతమైన, సహజమైన లిఫ్ట్ యొక్క బహుమతి. దీని ద్వారా సెకనులో ఎక్కడికి కావాలంటే అక్కడికి చేరుకుంటారు. ఈ అద్భుతమైన లిఫ్ట్ మూడు లోకాల వరకు వెళ్తుంది. స్మృతి అనే స్విచ్ వేయగానే సెకనులో అక్కడికి చేరుకోగలము. ఈ లిఫ్ట్ ద్వారా ఎంత సమయం,ఏ లోకాన్ని అనుభవం చేసుకోవాలనుకుంటున్నారో అంత సమయం అక్కడ ఉండవచ్చు. ఈ లిఫ్ట్‌ని యదార్ధంగా ఉపయోగించుకునే విధి - అమృతవేళ జాగ్రత్త (కేర్‌ఫుల్)గా స్మృతి అనే స్విచ్‌ని యదార్ధ రీతిలో అమర్చుకోండి అప్పుడు రోజంతా స్వతహాగానే పని చేస్తూ ఉంటుంది. ఇలా అమర్చుకోవటం వస్తుంది కదా! మంచి అభ్యాసీలు ఉన్నారు కదా! దివ్యబుద్ధి అనే లిఫ్ట్ రోజంతటిలో ఎక్కడా ఆగిపోవటం లేదు కదా! అధికారి అయ్యి ఈ లిఫ్ట్‌ని కార్యంలో ఉపయోగించటం ద్వారా ఎప్పుడు మోసం చేయదు. వర్తమాన సంగమయుగీ లిఫ్ట్ - దివ్యబుద్ధి యొక్క లిఫ్ట్. దానితో పాటు వెనువెంట భవిష్య స్వర్గ రాజ్యం యొక్క బహుమతి కూడా బాప్‌దాదా ఇప్పుడు ఇస్తున్నారు. స్వర్గ ద్వారం యొక్క తాళంచెవి బాప్‌దాదా పిల్లలకే ఇస్తున్నారు. తాళంచెవి ఏమిటంటే అధికారి స్థితి అంటే అధికారిగా అవ్వటం. అధికారం అనే తాళంచెవితో ద్వారం తెరుచుకుంటుంది. నెంబర్‌వన్ అధికారిగా ఎవరు అవుతారు? అంటే అధికారం ద్వారా ద్వారాన్ని మొదట ఎవరు తెరుస్తారో మీకు తెలుసు కదా! కానీ ఒంటరిగా తెరవరు. ఆ కార్యక్రమం చేసేటప్పుడు మీరందరు కూడా ఉంటారు కదా! చూసేవారు ఉంటారా లేక చేసేవారు ఉంటారా? ఎవరు ఉంటారు? తోడుగా



Created by Universal Document Converter

ఉండేవారే ఉంటారు కదా! తక్కువలో తక్కువ చప్పట్లు కొట్టేవారు అయినా ఉంటారు కదా! సంతోష పుష్పాల వర్షం కురుస్తుంది కదా! బాప్‌దాదా సమయం యొక్క సమీపతను చూస్తూ ప్రతి బిడ్డ బాబాతో ఏ సమీప సంబంధంలో ఉన్నారు అనేది చూస్తున్నారు. అతి సమీపంగా ఎవరు ఉన్నారు? మరియు సమీపంగా ఎవరు ఉన్నారు?మరియు కొంచెం దూరం నుండి చూసేవారు ఎవరు? అని చూస్తున్నారు. పిల్లల డబల్ భవిష్యత్తు బాప్‌దాదా ఎదురుగా వస్తుంది. 1. సంగమయుగీ భవిష్యత్తు అంటే బాబా సమానంగా అయ్యే భవిష్యత్తు. 2. మొదటి జన్మ యొక్క భవిష్యత్తు అంటే స్వర్గం యొక్క భవిష్యత్తు. ఇక్కడ సమానతలో సమీపంగా ఉన్నవారే అక్కడ సంబంధంలో సమీపంగా ఉంటారు. ఎంతెంతగా ఇక్కడ సమానత ద్వారా సదా వెంట ఉంటారో అంత మూల వతనంలో కూడా అటువంటి ఆత్మలు వెనువెంటే ఉంటారు మరియు స్వర్గంలో కూడా ప్రతి దినచర్యలో సంబంధంలో తోడుగా ఉంటారు. ఎలా అయితే నీతోనే మాట్లాడతాను, నీతోనే ఆడుకుంటాను,నీతోనే తోడు నిలుపుకుంటాను అని అంటున్నారో అలాగే భవిష్యత్తులో కూడా ఉదయం ఉండి తోటలో ఆడుకుంటారు, నాట్యం చేస్తారు, పాఠశాలలో చదువుకుంటారు. ఇలా సదా కలుసుకుంటూ ఉంటారు మరియు వెంటే రాజ్యం చేస్తారు. బ్రహ్మాబాబా ఎలాగైతే స్వరాజ్యాధికారిగా ఉండేవారు, స్వయానికి ఆధీనం అయ్యేవారు కాదు. అధికారిగా ఉండేవారు. అలాగే బ్రహ్మాబాబాని అనుసరించేవారు అంటే సదా సంకల్పంలో స్వరాజ్యం మా జన్మ సిద్ధాధికారం అని ఇక్కడ స్వరాజ్యం చేసేవారే అక్కడ బ్రహ్మాబాబాతో కలిసి రాజ్యం చేస్తారు. ఇక్కడ నెంబర్‌వన్ నిత్యం మరియు సరైన సమయానికి క్లాసుకి వచ్చే ఈశ్వరీయ విద్యార్థిగా ఉంటారో వారే అక్కడ కూడా కృష్ణునితో పాటు చదువుకుంటారు. ఎందుకంటే బ్రహ్మాబాబా మొదటి నెంబర్ భగవంతుని విద్యార్థి. ఎవరైతే ఇక్కడ బాప్‌దాదాతో అతీంద్రియ సుఖమనే ఊయలలో సదా ఊగుతూ ఉంటారో వారు అక్కడ కూడా కలిసి ఊయలలో ఊగుతారు. ఎవరైతే ఇక్కడ అనేక ప్రాప్తులనే సంతోషంతో నాట్యం చేస్తారో వారు అక్కడ కూడా కలిసి నాట్యం చేస్తారు. ఎవరైతే ఇక్కడ బాబా యొక్క గుణాలు మరియు సంస్కారాలకు సమీపంగా ఉంటారో, సర్వ సంబంధాలు బాబాతో అనుభవం చేసుకుంటారో వారు అక్కడ ఉన్నత కుటుంబం యొక్క సమీప సంబంధంలోకి వస్తారు. ఇలా బాప్‌దాదా ప్రతి ఒక్కరి నయనాలలో రెండు భవిష్యత్తులను చూస్తున్నారు. మొదటి జన్మలోకి రావటమే మొదటి నెంబర్ ప్రాలబ్ధం. విదేశీ పిల్లలందరు మొదటి జన్మలోకి వస్తారు కదా! ఇంతమంది మొదట నెంబర్‌లోకి వచ్చేస్తారా? మొదటి నెంబర్‌లోకి ఎవరు వస్తారో విశేషంగా ఒక విషయం ఆధారంగా తెలుసుకోవచ్చు. అది ఏమిటి? ఆది నుండి ఇప్పటి వరకు అవ్యభిచారిగా మరియు నిర్విఘ్నంగా ఉంటారు. విఘ్నాలు వచ్చినా కానీ విఘ్నాలను జంప్ చేసి దాటుతున్నారా లేక విఘ్నాలకు వశం అయిపోతున్నారా? నిర్విఘ్నం అంటే విఘ్నాలు రావు అని కాదు, కానీ విఘ్నవినాశకులుగా మరియు విఘ్నాలపై సదా విజయిగా ఉండాలి. ఈ రెండు విషయాలు ఆది నుండి అంతిమం వరకు మంచిగా ఉంటే మొదటి జన్మలో తోడుగా అవుతారు. సహజ మార్గమే కదా! మంచిది.

కర్ణాటక పిల్లలు కూడా వచ్చారు. ఇది కూడా భారత దేశానికి విదేశమే. లండన్ నుండి సహజంగా వస్తున్నారు కానీ వీరు చాలా కష్టపడుతున్నారు అందువలన శ్రమకు ఫలితంగా ప్రత్యక్షంగా బాబా యొక్క మిలనం జరిగింది.సంలగ్నత ఉన్నవారు మంచిగా ఉన్నారు. పిల్లల సంలగ్నత చూసి బాబా కూడా హర్షిస్తున్నారు. సదా ఈ సంలగ్నత అనే దీపాన్ని మాటి మాటికి


Created by Universal Document Converter

ధ్యాస అనే నూనెతో అవినాశిగా ఉంచుకోవాలి. కర్నాటక వైపు దీపాలు చాలా వెలిగిస్తూ ఉంటారు. ఎలా అయితే స్థూలమైన దీపం సదా వెలుగుతూ ఉంటుందో అలాగే సంలగ్నత అనే దీపం సదా వెలుగుతూ ఉండాలి. అందరు స్వయాన్ని బాబా యొక్క అదృష్టవంతమైన పిల్లలుగా భావిస్తున్నారు కదా! మంచిది. ఈరోజు కలయిక యొక్క రోజు.

**ఈవిధంగా ప్రియమైన పిల్లలకు, శ్రేష్ట భాగ్యాన్ని తయారు చేసుకునే పిల్లలకు, సదా స్వరాజ్యాధికారిగా పిల్లలకు,తిలకం మరియు సింహాసనాధికారి పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

## ఇప్పుడు వ్యర్థాన్ని(వేస్ట్) మరియు బరువుని(వెయిట్) సమాప్తి చేసుకోండి ......10-1-79

వ్యర్థాన్ని సమర్థంగా పరివర్తన చేయించే శివబాబా మాట్లాడుతున్నారు:-

బాప్‌దాదా ఈ రోజు విశేషంగా పిల్లల యొక్క సంలగ్నత మరియు స్నేహాన్ని చూసి హర్షిస్తున్నారు. సంలగ్నతతో దీపపు పురుగులన్నీ దీపం దగ్గరకి ఎలా వస్తున్నాయి అని. దీపపు పురుగులన్నింటికి ఒకే కలయిక యొక్క విశేష సంలగ్నత ఉంది అందువలనే బాప్‌దాదా కూడా కలయిక జరుపుకోవటానికి సాకార సభలోకి రావల్సివస్తుంది. ప్రతి ఒక్కరి పురుషార్థం యొక్క వేగాన్ని చూస్తూ బాప్‌దాదాకి తెలుసు ప్రతి ఒక్కరు తమ శక్తిననుసరించి గమ్యాన్ని చేరుకోవాలి అనే సంకల్పం చేస్తున్నారు. సంకల్పం, గమ్యం, దారి చూపించే పండా, శ్రీమతం అన్నీ ఒక్కటే అయినా కానీ నెంబర్‌వారీ ఎందుకు వచ్చింది? మార్గం కూడా సహజమైనదే మరియు వర్తమాన సమయం యొక్క స్వరూపం కూడా సహయోగి స్వరూపం అయినా కానీ వేగంలో ఎందుకు తేడా వచ్చింది? మొదటి నెంబర్ ఆత్మకి, 16,108 మాలలోని చివరి మణికి ఇద్దరి పురుషార్థం యొక్క సమయం ఒక్కటే మరియు తోడు ఒక్కరే, చదువుకునే స్థానం కూడా చివరి వారికి, మొదటి వారికి ఒకటే, శిక్షకుడు కూడా ఒక్కరే, శిక్షణ కూడా ఒక్కటే. మొదటి నెంబర్ వారికి వేరే ప్రత్యేక శిక్షణ ఏమీ లేదు అయినప్పటికీ తేడా ఎందుకు? కారణం ఏమిటి? సంగమయుగం యొక్క బిరుదులు కూడా చాలా గొప్పవి. మొదట నెంబర్ వారికి, చివరి నెంబర్ వారికి కూడా ఒకే బిరుదులు మాస్టర్ సర్వశక్తివంతులు, మాస్టర్ జ్ఞాన సాగరులు, త్రికాల దర్శి, మాస్టర్ అన్నీ తెలిసినవారు అయినా కానీ చివరి నెంబర్ ఎందుకు? కులం కూడా ఒక్కటే, బ్రాహ్మణ కులం, వంశం కూడా ఒక్కటే బ్రహ్మవంశం. కర్తవ్యం కూడా ఒక్కటే విశ్వ కళ్యాణం అయినా కానీ ఇంత తేడా ఎందుకు? వారసత్వం కూడా అనంతమైన బాబా నుండి ప్రతి ఒక్కరికి అనంతంగా లభించింది అంటే ముక్తి, జీవన్ముక్తి యొక్క అధికారం అందరికీ ఒక్కటే అయినా కానీ తేడా ఎందుకు వచ్చింది? కారణం ఏమిటి?

బాప్‌దాదా అందరి పురుషార్థాన్ని చూసి ముఖ్యంగా రెండు కారణాలు చూశారు - 1.వ్యర్థం (వేస్ట్) అంటే వ్యర్థంగా పోగొట్టుకోవటం. 2. బరువు (వెయిట్) ఎక్కువగా ఉంది. ఎలాగైతే ఈ రోజుల్లో ప్రపంచంలో శారీరక రోగానికి కారణం బరువు ఎక్కువగా ఉండటం.అన్ని


Created by Universal Document Converter

ధ్యాస అనే నూనెతో అవినాశిగా ఉంచుకోవాలి. కర్నాటక వైపు దీపాలు చాలా వెలిగిస్తూ ఉంటారు. ఎలా అయితే స్థూలమైన దీపం సదా వెలుగుతూ ఉంటుందో అలాగే సంలగ్నత అనే దీపం సదా వెలుగుతూ ఉండాలి. అందరు స్వయాన్ని బాబా యొక్క అదృష్టవంతమైన పిల్లలుగా భావిస్తున్నారు కదా! మంచిది. ఈరోజు కలయిక యొక్క రోజు.

**ఈవిధంగా ప్రియమైన పిల్లలకు, శ్రేష్ఠ భాగ్యాన్ని తయారు చేసుకునే పిల్లలకు, సదా స్వరాజ్యాధికారిగా పిల్లలకు,తిలకం మరియు సింహాసనాధికారి పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

## ఇప్పుడు వ్యర్థాన్ని(వేస్ట్) మరియు బరువుని(వెయిట్) సమాప్తి చేసుకోండి......10-1-79

వ్యర్థాన్ని సమర్థంగా పరివర్తన చేయించే శివబాబా మాట్లాడుతున్నారు:-

బాప్‌దాదా ఈ రోజు విశేషంగా పిల్లల యొక్క సంలగ్నత మరియు స్నేహాన్ని చూసి హర్షిస్తున్నారు. సంలగ్నతతో దీపపు పురుగులన్నీ దీపం దగ్గరకి ఎలా వస్తున్నాయి అని. దీపపు పురుగులన్నింటికి ఒకే కలయిక యొక్క విశేష సంలగ్నత ఉంది అందువలనే బాప్‌దాదా కూడా కలయిక జరుపుకోవటానికి సాకార సభలోకి రావల్సివస్తుంది. ప్రతి ఒక్కరి పురుషార్థం యొక్క వేగాన్ని చూస్తూ బాప్‌దాదాకి తెలుసు ప్రతి ఒక్కరు తమ శక్తిననుసరించి గమ్యాన్ని చేరుకోవాలి అనే సంకల్పం చేస్తున్నారు. సంకల్పం, గమ్యం, దారి చూపించే పండా, శ్రీమతం అన్నీ ఒక్కటే అయినా కానీ నెంబర్‌వారీ ఎందుకు వచ్చింది? మార్గం కూడా సహజమైనదే మరియు వర్తమాన సమయం యొక్క స్వరూపం కూడా సహయోగి స్వరూపం అయినా కానీ వేగంలో ఎందుకు తేడా వచ్చింది? మొదటి నెంబర్ ఆత్మకి, 16,108 మాలలోని చివరి మణికి ఇద్దరి పురుషార్థం యొక్క సమయం ఒక్కటే మరియు తోడు ఒక్కరే, చదువుకునే స్థానం కూడా చివరి వారికి, మొదటి వారికి ఒకటే, శిక్షకుడు కూడా ఒక్కరే, శిక్షణ కూడా ఒక్కటే. మొదటి నెంబర్ వారికి వేరే ప్రత్యేక శిక్షణ ఏమీ లేదు అయినప్పటికీ తేడా ఎందుకు? కారణం ఏమిటి? సంగమయుగం యొక్క బిరుదులు కూడా చాలా గొప్పవి. మొదట నెంబర్ వారికి, చివరి నెంబర్ వారికి కూడా ఒకే బిరుదులు మాస్టర్ సర్వశక్తివంతులు, మాస్టర్ జ్ఞాన సాగరులు, త్రికాల దర్శి, మాస్టర్ అన్నీ తెలిసినవారు అయినా కానీ చివరి నెంబర్ ఎందుకు? కులం కూడా ఒక్కటే, బ్రాహ్మణ కులం, వంశం కూడా ఒక్కటే బ్రహ్మవంశం. కర్తవ్యం కూడా ఒక్కటే విశ్వ కళ్యాణం అయినా కానీ ఇంత తేడా ఎందుకు? వారసత్వం కూడా అనంతమైన బాబా నుండి ప్రతి ఒక్కరికి అనంతంగా లభించింది అంటే ముక్తి, జీవన్ముక్తి యొక్క అధికారం అందరికీ ఒక్కటే అయినా కానీ తేడా ఎందుకు వచ్చింది? కారణం ఏమిటి?

బాప్‌దాదా అందరి పురుషార్థాన్ని చూసి ముఖ్యంగా రెండు కారణాలు చూశారు - 1.వ్యర్థం (వేస్ట్) అంటే వ్యర్థంగా పోగొట్టుకోవటం. 2. బరువు (వెయిట్) ఎక్కువగా ఉంది. ఎలాగైతే ఈ రోజుల్లో ప్రపంచంలో శారీరక రోగానికి కారణం బరువు ఎక్కువగా ఉండటం.అన్ని


Created by Universal Document Converter

రోగాలకి నివారణ-బరువు తగ్గించుకోవటం అలాగే పురుషార్థం యొక్క వేగంలో చివరి మరియు మొదటి నెంబర్‌కి కారణమేమిటంటే - బరువుని తగ్గించుకోకపోవటం.ఎలాగైతే శరీరం యొక్క బరువు పెరిగితే స్వతహాగానే రోగాలు వస్తాయో అలాగే ఆత్మ యొక్క భారంతో ఆత్మిక రోగాలు కూడా స్వతహాగానే వస్తాయి. బరువు పెరగడానికి కారణం- శారీరకంగా కూడా బరువు పెరగటానికి కారణం పాడైపోయిన వస్తువులను తినటం అని అంటారు కదా! అలాగే ఇక్కడ కూడా పాడైపోయిన వస్తువులు అంటే జరిగిపోయిన విషయాల గురించి అంటే ఆలోచించకూడని విషయాలు అంటే తినకూడని, పాడై పోయిన విషయాలను బుద్ధి ద్వారా స్వీకరిస్తున్నారు లేక ప్రతి ఆత్మ యొక్క లోపాలను లేదా అవగుణాలను స్వయంలో ధారణ చేయుటం వీటిని కూడా పాడైపోయిన వస్తువులు అని అంటారు. తాళింపు వస్తువులు తినటానికి రుచిగా ఉంటాయి, చాలా ఆకర్షితం చేస్తుంటాయి. తినకూడదు అనుకున్నా కానీ కొంచెం తినేస్తారు కానీ ఎంత ఆకర్షణీయంగా ఉంటాయో అంత నష్టం చేసేవిగా ఉంటాయి అలాగే ఇక్కడ ఆకర్షణా వస్తువులు ఏమిటంటే ఒకరికొకరు వ్యర్థం సమాచారం వినటం మరియు వినిపించటం. దాని రూపం ఆత్మిక సంభాషణలా ఉంటుంది ఇచ్చి, పుచ్చుకునేదానిలా ఉంటుంది కానీ దాని ఫలితంగా ఒకరిపట్ల ఒకరికి అసహ్య దృష్టి వస్తుంది. అది మనోరంజనం అనుకుంటారు కానీ అది అనేకుల మనస్సు బాధ పెట్టినట్లు. బయటి రూపం చాలా ఆకర్షణీయంగా ఉంటుంది కానీ దాని ఫలితం క్రిందకు పడేయుటం. ఇటువంటి విషయాలను బుద్ధి ద్వారా ధారణ చేస్తున్నారు అంటే స్వీకరిస్తున్నారు అందువలనే బరువు పెరిగిపోతుంది. శారీరకంగా కూడా బరువు పెరిగిపోతే  బాగా పరుగెత్తలేరు. ఏదైనా ఎక్కాలన్నా ఎక్కలేరు అలాగే ఇక్కడ కూడా పురుషార్థంలో తీవ్రగతిని పొందలేరు. ప్రతి అడుగులో ఎక్కే కళను అనుభవం చేసుకోలేరు. బరువు ఎక్కువగా ఉన్నవారు ప్రతి స్థానంలో సెట్ అవ్వలేరు. నడుస్తూ నడుస్తూ మధ్యమధ్యలో 1.ఆగవలసి ఉంటుంది మరియు 2. ఎవరోకరి సహాయం తీసుకోవాల్సి వస్తుంది అలాగే పురుషార్థంలో కూడా నడుస్తూ నడుస్తూ అలసిపోతారు. అంటే విఘ్నాలకి వశమైపోతారు. దాటలేరు. దానితో పాటు ఏదోక ఆత్మని తోడు చేసుకుని నడుస్తారు. ఒక బాబా యొక్క తోడు అయితే అందరికీ లభించే ఉంది కానీ వీరు ఆత్మలను తోడుగా చేసుకుని నడుస్తారు. ఆత్మల తోడు అంటే సహయోగం లేకపోతే నడవలేరు. మాటి మాటికి సహయోగం లభిస్తే ముందుకు వెళ్తాం, అవకాశం లభిస్తే, ఎవరైనా తీసుకువెళ్తే ముందుకు వెళ్తాం అని అంటారు ఎందుకంటే స్వయం బరువుగా ఉన్న కారణంగా  ఇతరుల తోడు ద్వారా స్వయం బరువుని తేలికగా చేసుకోవాలనుకుంటారు. అందువలన బాప్‌దాదా కూడా చెప్తున్నారు- బరువుని తగ్గించుకోండి అని. దీనికి సాధనం - ఎలా అయితే శారీరకంగా కూడా బరువు తగ్గించుకోవటానికి సాధనం వ్యాయామం అలాగే ఆత్మిక వ్యాయామం అయిన యోగ అభ్యాసం ద్వారా ఇప్పుడిప్పుడే కర్మ యోగిగా అంటే సాకారీ స్వరూపధారి అయ్యి సాకార సృష్టిపై పాత్రను అభినయించాలి. మరియు ఇప్పుడిప్పుడే ఆకారీ ఫరిస్తాగా అయ్యి ఆకారీ వతనవాసి అవ్యక్తరూపాన్ని అనుభవం చేసుకోవాలి. ఇప్పుడిప్పుడే నిరాకారిగా అయ్యి మూలవతన నివాసిగా అనుభవం చేసుకోవాలి. మరలా ఇప్పుడిప్పుడే మీ స్వర్గం అంటే వైకుంఠవాసిగా అయ్యి దేవతా రూపాన్ని అనుభవం చేసుకోవాలి. ఈవిధంగా బుద్ధి యొక్క వ్యాయామం చేసినట్లయితే బరువు తగ్గిపోతుంది. పురుషార్థం యొక్క వేగం తీవ్రంగా అయిపోతుంది. ఎవరి తోడుని తీసుకోవాల్సిన అవసరం ఉండదు. సదా బాబా యొక్క తోడు అంటే ఛత్ర ఛాయలో ఉన్నట్లు అనుభవం చేసుకుంటారు. పరుగు పెట్టడానికి


Created by Universal Document Converter

బదులు హైజంప్ చేసే వారిగా అయిపోతారు. అందువలన దీనికి సాధనం - 1. వ్యాయామం, 2. ఆహారం యొక్క పత్యం. బుద్ధి ద్వారా ఏవైనా అశుభ వస్తువులను స్వీకరించడం అంటే ధారణ చేయటం ఈ పత్యం చేయండి. పాడైపోయిన, తాళింపు వస్తువులను స్వీకరించకండి అని చెప్పారు కదా! రెండవది వ్యర్థం చేయకండి. ఎందుకు వ్యర్థం చేస్తున్నారు? ఏదైనా విలువైన వస్తువుని విలువైనదిగా ఉపయోగించకపోతే దానిని కూడా వ్యర్థం అంటారు. బాబా ద్వారా ఈ సమయం సంగమయుగీ ఖజానాగా లభించింది. సంగమయుగం యొక్క ఒక్క సెకను అనేక కోట్ల విలువైనది. ఒక్క సెకను కూడా స్వయానికి, సర్వులకి కోట్లకు విలువైనదిగా భావించి ఉపయోగించనట్లయితే ఇది కూడా వ్యర్థం చేసినట్లే అంటే ఎంత విలువైనదో అంత జమ చేసుకోలేదు. ప్రతి అడుగులో కోట్ల సంపాదన యొక్క వరదానం డ్రామాలో సంగమయుగీ సమయానికే లభించింది. ఈ వరదానాన్ని స్వయంపట్ల జమ చేసుకోకుండా, ఇతరులకు కూడా దానం చేయకపోతే దానిని కూడా వ్యర్థం అంటారు. ఏ పాపం చేయలేదు లేదా ఏ పొరపాటు చేయటం లేదు కదా అని అనుకోకండి కానీ సమయం యొక్క లాభాన్ని పొందకపోవటం కూడా వ్యర్థమే. లభించిన వరదానాన్ని స్వయం పొందకుండా, ఇతరులకి ఇవ్వకపోవటం కూడా వ్యర్థం అంటారు. అదేవిధంగా సంకల్పం కూడా ఒక ఖజానా,జ్ఞానం కూడా ఒక ఖజానా, స్థూల ధనాన్ని కూడా ఈశ్వరీయ కార్యార్థం సమర్పణ చేస్తే ఒక నయా పైసా ఒక రత్నం సమానంగా విలువైనదిగా అయిపోతుంది. ఈ అన్ని ఖజానాలను స్వయంపట్ల లేదా సేవ పట్ల ఉపయోగించటం లేదు అంటే అది కూడా వ్యర్థమే. ప్రతి సెకను విశ్వకళ్యాణం మరియు స్వకళ్యాణం కోసం ఉండాలి. ఇలా సర్వ ఖజానాలు దీనికోసమే బాబా ఇచ్చారు. వాటిని ఈ కార్యములోనే ఉపయోగిస్తున్నారా! కొంతమంది పిల్లలు అంటున్నారు ‘మంచి చేయలేదు. చెడు చేయలేదు’ అని. ఇది ఏ ఖాతాలో జమ అయినట్లు? విలువ ఉంచకపోవటం కూడా వ్యర్థం చేసినట్లే దీని కారణంగానే పురుషార్థం యొక్క వేగం తీవ్రం అవ్వటంలేదు. దీని కారణంగానే నెంబర్‌వారీ పెరిగిపోతుంది. నెంబర్ వారీగా అవ్వటానికి కారణం ఏమిటో ఇప్పుడు అర్థమైందా? బరువు మరియు వ్యర్థం. ఈ రెండు విషయాలను ఇప్పుడు సమాప్తి చేస్తే మొదటి తరగతిలోకి వచ్చేస్తారు. లేకపోతే ఎక్కువ బరువు గలవారు ఎక్కువ సేపు ఎదురు (వెయిట్) చూడవలసి ఉంటుంది. మొదటి రాజ్యంలోకి బదులు రెండవ రాజ్యంలోకి వస్తారు. ఎదురు చూడటం ఇష్టమా? లేక సీట్ తీసుకోవటం ఇష్టమా? ఇప్పుడు ఏం చేస్తారు? డబల్ లైట్‌గా అయిపోండి. మంచిది.

**ఈవిధంగా సదా ఫరిస్తా సమానంగా సదా తేలికగా ఉండేవారికి, ప్రతి ఖజానాను సదా స్వయంపట్ల మరియు సర్వుల పట్ల కార్యంలో ఉపయోగించేవారికి మరియు సదా బాబా యొక్క తోడుని అనుభవం చేసుకుని సహజయోగీ జీవితాన్ని సొంతం చేసుకునే వారికి, ఇలా తీవ్ర పురుషార్థి పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**


Created by Universal Document Converter

# వరదాత బాబా ద్వారా లభించిన సంతోషం యొక్క ఖజానాల బండారీ ..... 12-1-79

విశ్వ రచయిత, సర్వ ఖజానాల దాత, సర్వ వరదానాల దాత అయిన బాప్‌దాదా మాట్లాడుతున్నారు:-

బాప్‌దాదా పిల్లల యొక్క రాజ్య భాగ్యాన్ని చూసి హర్షిస్తున్నారు. మొత్తం సృష్టిలోని సర్వాత్మల కంటే ఎంత శ్రేష్టాత్మలు. ఎంత సర్వ ఖజానాలతో సంపన్న ఆత్మలు. ఈ సమయంలోని సంపన్నత యొక్క మహిమ మీ శ్రేష్టాత్మలైన కారణంగా ఆ స్థానం యొక్క మహిమ సదా నడుస్తూ వస్తుంది. ఇప్పుడు అంతిమం వరకు కూడా భారతదేశం యొక్క మహిమ విదేశాలలో కూడా మహాన్‌గా ఉంది. చైతన్య మహాన్ ఆత్మలైన మీ కారణంగానే ఈ స్థానానికి ఇంత మహత్యం ఉంది. ఇప్పటి వరకు కూడా ఆధ్యాత్మిక ఖజానా కోసం అందరి దృష్టి భారతదేశం వైపే వెళ్తుంది. స్థూల ధనంలో బీద దేశం కానీ ఆధ్యాత్మిక ఖజానాతో, అవినాశి సుఖం, శాంతి, శక్తి ఈ అన్ని ఖజానాలతో భారత దేశమే అన్నింటికంటే ధనవంతమైన దేశం అని మహిమ ఉంది. మీ యొక్క ఈ సంగమయుగం యొక్క సంపన్నస్థితి కారణంగానే స్థానానికి కూడా మహిమ ఉంది. ఎన్ని ఖజానాలతో సంపన్నం అవుతూ ఉంటారో అ ర్థకల్పం అవే ఖజానాలు ప్రాప్తిగా నడుస్తూ ఉంటాయి. ఎన్ని ఖజానాలు జమ చేసుకుంటారో అంత అనేక జన్మలు తింటూ ఉంటారు. ఇలా మొత్తం కల్పంలో ఎవరు అవ్వలేరు. సంగమయుగం అన్ని యుగాల కంటే చిన్నది. అందువలన దీనికి చాలా తక్కువ ఆయుష్షు ఉంటుంది. ఎంత చిన్న జీవితమో మరియు యుగమో అంత సంపాదనలో అన్ని యుగాల కంటే శ్రేష్టమైనది. సదా మీ ఖజానాలను స్మృతిలో ఉంచుకుంటున్నారా? ఏమేమి ఖజానాలు, ఎవరి ద్వారా, ఎంత సమయం వరకు లభించాయి? బాబా అయితే ఖజానాలను అందరికీ ఒకే విధంగా ఇచ్చారు. కొంతమందికి లక్ష, కొంతమందికి వెయ్యి ఇలా ఇవ్వలేదు. పిల్లలందరికి బాబా ద్వారా అనంతమైన మరియు తరగని ఖజానా లభించింది. ఇలా ఈ తరగని ఖజానాతో స్వయం సదా నిండుగా, తృప్తి ఆత్మగా భావిస్తున్నారా? తృప్తి ఆత్మకి సదా బాబా మరియు ఖజానాలే ఎదురుగా ఉంటాయి. సదా ఈ నషాలోనే నాట్యం చేస్తూ ఉంటారు. అన్నింటికంటే గొప్ప ఖజానా దీనికోసమే అనేకాత్మలు,అనేక రకాలైన సాధనాలను సొంతం చేసుకుంటున్నారు అయినా కానీ వంచితులుగా ఉన్నారు. మీకు లభించిన ఆ ఖజానా ఏమిటి? ఈరోజు ప్రపంచంలోని వారికి ఏ ఖజానా గురించి కోరిక ఉంది! ఆ కోరికతో చాలా చాలా స్థానాలకు భ్రమిస్తున్నారు. మీ అందరి దగ్గర అయితే అది ఈ జన్మ కోసమే కాదు అనేక జన్మల కొరకు జమ అయ్యి ఉంది.ఏ ఖజానా లభించింది? అన్నింటికంటే గొప్ప ఖజానా - సంతోషం యొక్క ఖజానా. ఈ సంతోషం కోసమే ప్రపంచంవారు తపిస్తున్నారు కానీ మీరందరు సదా సంతోషంతో నాట్యం చేసేవారు. మీ అందరి స్మృతిచిహ్నా చిత్రాలలో కూడా సంతోషవంతమైన భంగిమను చూపించారు. మీ చిత్రం జ్ఞాపకం ఉంది కదా? అమృతవేళ నుండి ఈ సంతోషం యొక్క ఖజానాను ఉపయోగించండి. ఆలోచించండి లేదా మీలో మీరు మాట్లాడుకోండి. కళ్ళు తెరుస్తూనే ఎవరు ఎదురుగా వస్తున్నారు? మొట్ట మొదటి సంకల్పంలో ఎవరితో కలయిక జరుగుతుంది? విశ్వ రచయిత, సర్వఖజానాల దాత, సర్వ వరదానాల దాత అయిన బీజంతో


Created by Universal Document Converter

కలయిక జరుగుతుంది. దీనిలోనే మొత్తం వృక్షం అంతా ఇమిడి ఉంది. సర్వాత్మలు బికారీగా అయ్యి బాబా యొక్క ఒక్క సెకను మెరుపు చూడటం కోసం కోరికతో ఎన్నో కఠిన మార్గాలు సొంతం చేసుకుంటున్నారు. శ్రేష్టాత్మలైన మీరు సర్వ సంబంధాలతో బాబాని కలుసుకునే అనుభవం యొక్క శ్రేష్ట ఖజానాకు అధికారులు. అన్నింటికంటే మొదటి సంతోషకరమైన విషయం - అమృతవేళ సర్వ సంబంధాలతో బాబాని కలుసుకోవటం. ప్రపంచం వారు బికారీలు కానీ మీరు పిల్లలు. దీనికంటే గొప్ప సంతోషం ఇంకేమైనా ఉంటుందా? కనుక అమృతవేళ నుండి ఈ సంతోషం యొక్క ఖజానాను ఉపయోగించుకోండి. ఉపయోగించటమే ఖజానాలకు తాళంచెవి.

రెండవ సంతోషం యొక్క ఖజానా - మీరు ఎంత ప్రియమైన, శ్రేష్టాత్మలు అంటే స్వయం భగవంతుడు మిమ్మల్ని చదివించటానికి పరంధామం నుండి వస్తున్నారు. లండన్ లేదా అమెరికా నుండి రావటంలేదు. ఈ లోకానికి అతీతమైన అక్కడికి వైజ్ఞానికులు కలలో కూడా చేరుకోలేరు, అటువంటి పరంధామం నుండి విశేషంగా (స్పెషల్‌గా) మిమ్మల్ని చదివించటానికి వస్తున్నారు మరియు చదివించటానికి రుసుము (ఫీజ్) తీసుకోవటం లేదు. మరియు ఈ చదువుకి ప్రాలబ్ధంగా స్వర్గం యొక్క స్వరాజ్యం స్వయం తీసుకోవటంలేదు, మీకే ఇస్తున్నారు. మరి దీనికంటే గొప్ప సంతోషం ఇంకేమైనా ఉంటుందా? ఈ స్మృతిలో ఖజానాను ఉపయోగించండి మరియు కొంచెం ముందుకు వెళ్ళండి.

కార్యం చేస్తూ కూడా కర్మయోగి పాత్రను అభినయిస్తూ కర్మయోగిగా అంటే సదా బాబాతో పాటూ ఉంటూ ప్రతి కర్మ చేసే కర్మయోగి సమయంలో కూడా ఏ కార్యం చేస్తున్నా లౌకికం అయినా లేదా అలౌకికం అయినా కానీ సర్వశక్తివంతుడు మీకు తోడుగా ఉన్నారు అంటే స్నేహితుడుగా అయ్యి ప్రతి సమయం తోడుని నిలుపుకుంటారు. ఈవిధమైన స్నేహితుడు ఎప్పుడు లభించరు. ఒక్కొక్కసారి స్నేహితుడుగా ఉంటారు. ఒక్కొక్కసారి కంబైండ్ దంపతుల (యుగల్) రూపంలో ఉంటారు. ఈవిధమైన కంబైండ్ స్వరూపం లేదా విచిత్ర దంపతుల రూపంలో సదా బాబా మీకు చెప్తున్నారు- మీ భారాలన్నీ నాకు ఇచ్చేయండి మరియు మీరు సదా తేలికగా ఉండండి అని. ఎక్కడైనా, ఏదైనా కష్టమైనపని వస్తే అది నాకు అర్పణ చేసేస్తే కష్టం సహజం అయిపోతుంది అని. ఈవిధంగా కర్మయోగం యొక్క పాత్రలో కూడా సదా బాబా తోడు యొక్క ఖజానాలను, సదా తోడు యొక్క సంతోషం యొక్క ఖజానాను ఉపయోగించుకోండి మరియు ఇంకా ముందుకు వెళ్ళండి.

కార్యం నుండి ఖాళీ అయిపోగానే అన్నింటికంటే గొప్ప మనోరంజనం యొక్క ధనం లభిస్తుంది. ఒకవేళ మీకు షైర్ (విహారం) చేయాలి, చూడాలి, చదవాలి, అలంకరించుకోవాలి, నాట్యం చేయాలి, ఆత్మికసంభాషణ చేయాలి అనే కోరిక ఉంటే అన్ని మనోరంజన సాధనాలు మీతో ఉన్నాయి. చూడాలనుకుంటే స్వర్గాన్ని చూడండి, సంగమయుగీ శ్రేష్టతను చూడండి. మీ కర్తవ్యం మరియు బాబా యొక్క కర్తవ్యం యొక్క అలౌకిక కథ యొక్క డ్రామా చూడండి. విహరించాలి అనుకుంటే మూడులోకాలు విహరించండి. అలంకరించుకోవాలి అనుకుంటే ప్రతి గుణం యొక్క విస్తారంతో స్వయాన్ని అలంకరించుకోండి. డ్రామాను చూడాలనుకుంటే 5000 సంవత్సరాల డ్రామాను చూడండి. చరిత్రను చదవాలనుకుంటే మీ 84 జన్మల చరిత్రని చదవండి. ఆత్మిక సంభాషణ చేయాలనుకుంటే ఆత్మగా అయ్యి ఆత్మిక రచయిత బాబాతో ఆత్మిక సంభాషణ చేయండి. ఇంకేం కావాలి? ఈ అన్ని సాధనాలతో సదా స్వయాన్ని సంతోషంగా ఉంచుకోండి, అంటే

Created by Universal Document Converter

ఖజానాలను ఉపయోగించుకోండి. భోజనం తయారుచేసే సమయంలో మొదట బాబాకి నైవేద్యం (భోగ్) పెట్టాలి అంటే ప్రియాతి ప్రియమైన బాబా స్వీకరింప చేయాలి అనే స్మృతితో భోజనం తయారుచేయండి. ఎవరికి తినిపించాలి? అనే స్మృతితో భోజనం తయారుచేయాలి. ఈరోజుల్లోని ప్రపంచంలో ముఖ్యమంత్రి లేదా ప్రధానమంత్రి మీ దగ్గరకి భోజనం చేయటానికి వస్తుంటే ఎంత సంతోషం ఉంటుంది! కానీ బాబా ముందు వీరందరు ఎవరు? సదా బాబా మీతో పాటూ భోజనం చేస్తారు. భక్తులు చాలా సేపు గంటలు కొట్టి కొట్టి అలసిపోయారు, పిలుస్తూ పిలుస్తూ మర్చిపోతున్నారు కూడా. కానీ పిల్లలతో బాబా యొక్క ప్రతిజ్ఞ ఏమిటంటే, సదా మీతోనే ఉంటాను, మీతోనే తింటాను, మీతోనే కూర్చుంటాను అని. మరి దీని కంటే గొప్ప సంతోషం ఇంకేమి కావాలి? అందువలన భోజనం చేసే సమయంలో కూడా నీతోనే తింటాను అనే సూక్తి సదా జ్ఞాపకం ఉంచుకోండి. ఈ విధంగా సంతోషం యొక్క ఖజానాను ఉపయోగించుకోండి మరియు ఇంకా ముందుకు వెళ్ళండి.

ఇప్పుడు పగలు సమాప్తి అయిపోయింది అంటే రాత్రి సమయం వచ్చేసింది. రాత్రి ఏం చేస్తారు? నిద్రపోయే ముందు మొత్తం రోజంతటి సమాచారం తండ్రిరూపంలో లేదా కంబైండ్ రూపంలో బాబాకి చెప్పండి, ఆ రోజు యొక్క సమాచారం చెప్పండి మరియు మరుసటి రోజు యొక్క శ్రేష్ఠ సంకల్పం మరియు కర్మకి ప్రేరణ తీసుకోండి. ఇలా అన్ని సమాచారాలు ఇచ్చి, పుచ్చుకోవటం అంటే తేలికగా అయిపోవటం. ఎలా అయితే రాత్రి తేలికైన బట్టలు వేసుకుని నిద్రపోతారు కదా! అలాగే బుద్ధిని తేలికగా చేసుకోండి అంటే తేలికైన బట్టలు ధరించటం. ఇలా తయారయ్యి బాబాతో పాటూ పడుకోండి. ఒంటరిగా నిద్రపోవద్దు. ఒంటరిగా ఉంటే మాయ అవకాశం తీసుకుంటుంది అందువలన సదా బాబాని తోడుగా ఉంచుకోండి. ఒంటరిగా ఉంటే భయం కూడా వేస్తుంది. తోడు ఉంచుకుంటే నిర్భయులుగా ఉంటారు. మీరు నిర్భయంగా ఉంటే మాయ భయపడుతుంది. ఇలా బాబాని తోడుగా ఉంచుకోవటం వలన వచ్చే సంతోషం యొక్క ఖజానాను రాత్రంతా ఉపయోగించుకోండి. ఇప్పుడు చెప్పండి మొత్తం రోజంతటిలో ఇంత శ్రేష్ఠ సంతోష ఖజానా లభిస్తున్నా కానీ శ్రేష్ఠ ఆత్మలు ఎప్పుడైనా ఉదాశీనం అవుతారా? లేక ఇతర ఏ ఇతర మనోరంజనాల వైపు, అల్పకాలిక ఖజానాలవైపు ఆకర్షితం అవుతారా? మీరు ఇటువంటి శ్రేష్ఠ ఆత్మలు అంటే సంపన్న ఆత్మలు. మీ పేరుతో ఇప్పుడు అనేకమంది భక్తులు అల్పకాలిక సంతోషాలలోకి వస్తున్నారు. మీ జడ చిత్రాలను చూసి సంతోషంతో నాట్యం చేస్తున్నారు.ఇటువంటి అదృష్టవంతులైన మీకు ఎంతో ఖజానా లభించింది కేవలం దానిని ఉపయోగించుకోండి అంటే తాళం చెవిని ఉపయోగించండి. తాళం చెవి ఉన్నా కానీ సమయానికి దొరకటం లేదు. సమయానికి కన్పించటంలేదు. అందువలన సదా ఎదురుగా ఉంచుకోండి. అంటే సదా స్మృతిలో ఉంచుకోండి. మాటి మాటికి స్మృతి స్వరూపాన్ని తాజా చేసుకోండి. ఖజానా ఏమిటి మరియు తాళం చెవి ఏమిటి! ప్రతీ కర్మలో ఎలా చెప్పారో అలా ప్రత్యక్షంగా ధారణలోకి తీసుకురండి అంటే స్మృతి స్వరూపంలోకి తీసుకురండి. అర్థమైందా ఏమి చేయాలో? మంచిది.

**ఈవిధంగా సదా సర్వ ఖజానాలతో సంపన్నంగా ఉండే ఆత్మలకు, ప్రతీ కర్మలో బాబా తోడుని సర్వ సంబంధాలతో నిలుపుకునే వారికి, సదా బాబాని తమ తోడుగా అనుభవం చేసుకునేవారికి, సదా మాయా భయం నుండి నిర్భయంగా ఉండే వారికి ఈవిధమైన తృప్తి ఆత్మలకి, ఖజానాలకు యజమాని ఆత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**


Created by Universal Document Converter

# బ్రాహ్మణ జీవితానికి విశేష ఆధారం - పవిత్రత.....14-1-79

పవిత్రత, సుఖం మరియు శాంతి యొక్క ఈశ్వరీయ జన్మ సిద్ధాధికారం
పొందే పిల్లలతో బాప్‌దాదా మాట్లాడుతున్నారు:-

ఈరోజు అమృతవేళ బాప్‌దాదా ప్రతి ఒక్కరి మస్తకంలో పవిత్రత యొక్క వ్యక్తిత్వాన్ని చూస్తున్నారు. ప్రతి ఒక్కరిలో నెంబర్‌వారీ పురుషార్థాన్ని అనుసరించి పవిత్రత యొక్క మెరుపు కనిపిస్తుంది. ఈ బ్రాహ్మణ జీవితానికి విశేష ఆధారం పవిత్రతయే. శ్రేష్ఠాత్మలైన మీ యొక్క శ్రేష్ఠత- పవిత్రతయే. పవిత్రతయే ఈ భారత దేశం యొక్క గొప్పతనం. పవిత్రతయే బ్రాహ్మణాత్మలైన మీ యొక్క ఆస్తి, ఇది ఈ జన్మలో కూడా పొందుతున్నారు మరియు అనేక జన్మలు కూడా పొందుతున్నారు. పవిత్రతయే విశ్వ పరివర్తనకు ఆధారం. పవిత్రత కారణంగానే విశ్వంలో ఆత్మలు మీ జడ చిత్రాలను చైతన్యం కంటే శ్రేష్ఠంగా భావిస్తున్నారు. ఈరోజుల్లో పేరున్నవారు కూడా పవిత్రత ముందు తల వంచుతారు. ఇటువంటి పవిత్రత బాప్‌దాదా ద్వారా మీకు జన్మ సిద్ధాధికారం రూపంలో లభిస్తుంది. బయటవారు పవిత్రత అనేది చాలా కష్టంగా భావిస్తారు కానీ మీరు అతి సహజంగా అనుభవం చేసుకుంటున్నారు. పవిత్రత యొక్క పరిభాష పిల్లలైన మీకు అతి సాధారణమైనది ఎందుకంటే మీకు వాస్తవికంగా ఆత్మ యొక్క స్వరూపమే సదా పవిత్రత అని ఇప్పుడు స్మృతిలోకి వచ్చింది. అనాది స్వరూపంలో కూడా పవిత్ర ఆత్మలు మరియు ఆది స్వరూపంలో కూడా పవిత్ర దేవతలు మరియు ఇప్పటి అంతిమ జన్మ కూడా పవిత్ర బ్రాహ్మణ జన్మ. ఈ స్మృతి ఆధారంగా పవిత్ర జీవితం తయారు చేసుకోవటం అతి సహజంగా అనుభవం చేసుకుంటున్నారు. అపవిత్రత అనేది పర ధర్మం. పవిత్రత అనేది స్వధర్మం. స్వధర్మాన్ని సొంతం చేసుకోవటం సహజంగా అనిపిస్తుంది. ఆజ్ఞాకారీ పిల్లలకు బాబా ఇచ్చే మొదటి ఆజ్ఞ - పవిత్రంగా అవ్వండి, అప్పుడే యోగిగా కాగలరు. ఈ ఆజ్ఞని పాలన చేసే ఆజ్ఞాకారీ పిల్లలను చూసి బాప్‌దాదా హర్షిస్తున్నారు. విశేషంగా ఈ రోజు విదేశీ పిల్లలను అంటే ఎవరైతే బాబా యొక్క శ్రేష్ఠ మతాన్ని ధారణ చేసి జీవితాన్ని పవిత్రంగా చేసుకున్నారో అటువంటి పవిత్ర ఆజ్ఞాకారీ ఆత్మలను చూసి బాప్‌దాదా కూడా పిల్లల యొక్క గుణగానం చేస్తున్నారు. పిల్లలు బాబా యొక్క గుణాల మహిమ ఎక్కువగా చేస్తున్నారా? లేక బాబా ఎక్కువగా పిల్లల గుణాల మహిమ చేస్తున్నారా? బాప్‌దాదా ఎదురుగా వతనంలో విశేష శృంగారం ఎవరు?

ఎలాగైతే మీరు ఇక్కడ ఏదైనా స్థానాన్ని పూల మాలలతో అలంకరిస్తారో అలాగే బాప్‌దాదా దగ్గర కూడా ప్రతి బిడ్డ యొక్క గుణాల మాల యొక్క అలంకరణ ఉంది. ఎంత మంచి అలంకరణ ఉంటుంది! దూరం నుండే చూడవచ్చు కదా! ప్రతి ఒక్కరు మా గుణాల మాల చిన్నదా లేక పెద్దదా అని తెలుసుకోవచ్చు. బాప్‌దాదాకి అతి సమీపంగా, సన్ముఖంగా ఉన్నారా? కొంచెం దూరంగా ఉన్నారా? ఎవరి మాల సమీపంగా ఉంటుందో తెలుసు కదా? ఎవరైతే బాబా యొక్క గుణాలకు, కర్తవ్యానికి సమీపంగా ఉంటారో వారే సదా సమీపం. ప్రతి గుణం ద్వారా బాబా యొక్క గుణాన్ని ప్రత్యక్షం చేసేవారు, ప్రతి కర్మ ద్వారా బాబా కర్తవ్యాన్ని రుజువు చేసేవారే సమీప రత్నాలు.

ఈరోజు బాప్‌దాదా పవిత్రత అనే సబ్జెక్టులో మార్కులు ఇస్తున్నారు. మార్కులు ఇవ్వటంలో ఏమి విశేషత చూశారు? మొదటి విశేషత - మనస్సు యొక్క పవిత్రత. జన్మ తీసుకున్న దగ్గర


Created by Universal Document Converter

నుండి ఇప్పటివరకు సంకల్పంలో కూడా అపవిత్ర సంస్కారం రాకూడదు. అపవిత్రత అంటే విషాన్ని వదిలేసారు. బ్రాహ్మణులుగా అవ్వటం అంటేనే అపవిత్రతను త్యాగం చేయటం మరియు పవిత్రత యొక్క శ్రేష్ట భాగ్యాన్ని పొందటం. బ్రాహ్మణ జీవితంలో సంస్కారాలే పరివర్తన అయిపోతాయి. మనస్సులో సదా శ్రేష్ట స్మృతి, ఆత్మిక స్వరూపం అంటే అందరూ సోదరులు అనే స్మృతి ఉంటుంది ఈ స్మృతి ఆధారంగానే మనసా పవిత్రతలో మార్కులు లభిస్తాయి. మాటలో సదా సత్యత మరియు మధురత ఉండాలి. దీని ఆధారంగానే మాటకు మార్కులు లభిస్తాయి. కర్మలో సదా నమ్రత మరియు సంతుష్టత ఉండాలి. దీని ప్రత్యక్ష ఫలంగా సదా హర్షితముఖంగా ఉండగలరు. ఈ విశేషత ఆధారంగానే కర్మణాలో మార్కులు లభిస్తాయి. ఇప్పుడు మూడింటిని ఎదురుగా ఉంచుకుని స్వయాన్ని పరిశీలించుకోండి. మా నెంబర్ ఏది? అని. విదేశీ ఆత్మల నెంబర్ ఏది?

ఈరోజు విశేషంగా కలుసుకోవటానికి వచ్చారు. కొంతమంది ఆత్మల కారణంగా బాబా కూడా విదేశీ నుండి దేశీగా కావలసి వస్తుంది. అందరికంటే దూర దేశం యొక్క విదేశీ బాబా. విదేశీ బాబా ఈ లోకంలో విదేశీ పిల్లలను కలుసుకునేటందుకు వచ్చారు. భారత వాసీయులు కూడా తక్కువైన వారు కాదు. భారతవాసీయులు విదేశీయులకి అవకాశం ఇవ్వటం కూడా భారతదేశం యొక్క గొప్పతనం. అవకాశాన్ని ఇచ్చే భారతవాసీయులందరు అవకాశధారులుగా అయిపోయారు. విదేశీయుల విశేషత తెలుసా? ఏ విశేషత కారణంగా ముందు నెంబర్ తీసుకుంటున్నారు? విశేష విషయం ఏమిటంటే కొంతమంది విదేశీ పిల్లలు రాగానే స్వయాన్ని ఈ పరివారానికి చెందినవారిగా, ఈ ధర్మం యొక్క పూర్వీకులుగా అనుభవం చేసుకుంటున్నారు. వీరినే అంటారు రాగానే అధికారిగా అనుభవం చేసుకునే ఆత్మలు అని. ఎక్కువ శ్రమ చేయకుండా సహజంగానే కల్ప పూర్వం యొక్క స్మృతి జాగృతి అవుతుంది. అందువలనే "మా బాబా " అనే మాట అనుభవం ఆధారంగా చాలా తొందరగా కొందరి నోటి నుండి లేదా మనస్సు నుండి వస్తుంది. రెండవ విషయం ఈశ్వరీయ చదువు యొక్క ముఖ్య సబ్జక్టు అయిన సహజ రాజయోగం ఈ సబ్జక్ట్‌లో ఎక్కువ మంది విదేశీ ఆత్మలకి అనుభవాలు చాలా మంచిగా సహజంగా అవుతాయి. ఈ ముఖ్య సబ్జక్ట్ పై విశేషంగా ఆకర్షితం అయిన కారణంగా నిశ్చయం యొక్క పునాది గట్టిగా అయిపోతుంది. ఇది రెండవ విశేషత. అంగదుని సమానంగా గట్టిగా ఉన్నారు కదా! మాయ చలింపచేయటం లేదు కదా, ఈరోజు విశేషంగా విదేశీయులది కనుక భారతవాసీయులు సాక్షిగా ఉన్నారు.

భారతవాసీయులు తమ భాగ్యం గురించి మంచిగా తెలుసుకుంటున్నారు, విదేశీయులు కూడా రాజ్యం ఇక్కడే చేయాలి కదా! మీ భాగ్యం గురించి తెలుసుకుంటున్నారా? ఇక ముందు ముందు సేవకి నిమిత్తంగా అయ్యే పాత్ర మంచిగా లభిస్తుంది. లభించిన భాగ్యాన్ని చూసి అందరికీ సంతోషం అనిపిస్తుంది కదా! మంచిది.

**ఈ విధంగా సదా సంతోషంలో ఊగేవారికి, సదా తమ మెరిసే భాగ్యసితార ద్వారా వృద్ధి కళలోకి వెళ్ళేవారికి, సదా పవిత్రత యొక్క వ్యక్తిత్వంతో ఉండేవారికి, పవిత్రత యొక్క మహానతతో విశ్వాన్ని పరివర్తన చేసేవారికి, విశ్వకల్యాణకారీ పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**


Created by Universal Document Converter

# తిలకం, కిరీటం మరియు సింహాసనాధికారిగా అయ్యే యుక్తులు.....16-1-79

దేహానికి అతీతంగా ఆత్మ రూపంలో స్థితులయ్యే ప్రియమైన పిల్లలతో బాప్‌దాదా మాట్లాడుతున్నారు:-

బాప్‌దాదా పిల్లలందరి వర్తమానం మరియు భవిష్యత్తు రెండింటి తేడా చూస్తూ ఈ రోజు బాప్‌దాదా పిల్లల వర్తమానాన్ని చూస్తూ హర్షిస్తున్నారు కూడా వెనువెంట కొంతమంది పిల్లల విచిత్ర నడవడికను చూసి దయ కూడా వస్తుంది బాబా ఎంతో శ్రేష్ఠంగా తయారుచేస్తున్నారు కానీ పిల్లలు తమ చిన్న పొరపాటు కారణంగా లేదా సోమరితనం కారణంగా శ్రేష్ఠ స్థితి నుండి క్రిందికి వచ్చేస్తున్నారు. ఈరోజు బాప్‌దాదా విశేషంగా పిల్లల యొక్క రకరకాలైన నవ్వు వచ్చే రూపాలను చూస్తున్నారు. బ్రాహ్మణ జన్మ తీసుకోగానే బాప్‌దాదా సంగమయుగీ విశ్వ సేవా బాధ్యతా కిరీటధారులుగా తయారు చేస్తున్నారు కానీ ఈరోజు రమణీయమైన ఆటను చూసారు. కొంతమంది కిరీటం మరియు తిలకధారులుగానే ఉన్నారు కానీ కొంతమంది కిరీటధారులుగా ఉండటానికి బదులు పూర్వ జన్మ యొక్క మరియు ఇప్పుడు చేసిన చిన్న, పెద్ద పాపాలు లేదా నడుస్తూ, నడుస్తూ చేసిన అవాజ్ఞల యొక్క మూట తలపై ఉంది. కొంతమంది కిరీటధారులుగా ఉన్నారు, కొంతమంది మూటను పెట్టుకుని ఉన్నారు. వాటిలో కూడా నెంబర్‌వారీగా చిన్న, పెద్ద మూటలు ఉన్నాయి మరియు కొంతమంది తలపై డబల్ లైట్‌కి బదులు బ్రాహ్మణ జీవితం యొక్క సదా నిమిత్త స్వరూపానికి బదులు గృహస్థం యొక్క రకరకాల భారం అనే గంపను తలపై పెట్టుకుంటున్నారు. ఇది చూసి బాబాకి చాలా దయ వస్తుంది. ఇంకేమి చూసారు? కొంతమంది పిల్లలు బాబా ద్వారా అనేక సహజ సాధనాలు లభిస్తున్నా కానీ నిరంతరం బుద్ధి యొక్క సంబంధం బాబాతో జోడించని కారణంగా, సహజాన్ని కష్టంగా చేసుకుంటున్న కారణంగా, అనేక రకాల కష్టమైన సాధనాలు సొంతం చేసుకోవటంలో అలసిపోయిన రూపంలో కనిపిస్తున్నారు. సహజ మార్గానికి బదులు పురుషార్థం యొక్క సాధనాలను హఠంగా ఉపయోగిస్తున్నారు. ఇంకేమి చూసారు?

ఎలాగైతే సూర్యుడి ముందుకి మేఘాలు రావటం ద్వారా సూర్యుడు కనిపించడో అలాగే మాటి మాటికి మాయ అనే మేఘాల కారణంగా కొంతమంది పిల్లలు జ్ఞాన సూర్యుని నుండి వేరు అయిపోయి మరలా సూర్యుడిని పొందటానికి ప్రయత్నం చేస్తున్నారు. ఒక్కొక్కసారి సన్ముఖంగా, ఒక్కొక్కసారి విముఖంగా ఇలా ఈ ఆటలో నిమగ్నం అయ్యి ఉన్నారు వెనువెంట కొంతమంది పిల్లలు తుంటరివారు అవ్వటం వలన బాబా యొక్క స్మృతి అనే ఒడి నుండి తొలగిపోయి మాయ యొక్క మట్టిలో అంటే దేహాభిమానం అనే స్మృతి రూపి మట్టితో ఆడుకుంటున్నారు. బాబా మాటి మాటికి ఆ మట్టి నుండి దూరం చేస్తున్నారు కానీ తుంటరితనం యొక్క సంస్కారం కారణంగా మరలా మురికిగా అయిపోతున్నారు. కొంతమంది పిల్లలు అల్పకాలిక సుఖాల యొక్క ఆకర్షణీయ వస్తువుల యొక్క ఆకర్షణలోకి వచ్చి ఆ వస్తువులలో ఎంతగా బిజీ అయిపోతున్నారంటే అంత సమయం మరియు అవినాశి ప్రాప్తిని మర్చిపోతున్నారు మరలా తెలివిలోకి వస్తున్నారు. ఇలా పిల్లల అనేక రకాలైన విచిత్ర రూపాలను చూసారు. ఇప్పుడు స్వయాన్ని చూసుకోండి నా రూపం ఏమిటి? అని. బాప్‌దాదా అయితే ప్రతి ఒక్క బిడ్డను శ్రేష్ఠ స్వరూపంలో చూడాలనుకుంటున్నారు. కిరీటాన్ని, హృదయ సింహాసనాన్ని వదిలేసి మూటను ఎందుకు


Created by Universal Document Converter

పెట్టుకుంటున్నారు? కిరీటం బాగుందా? గంప బాగుందా? మూట బాగుందా? మూడింటి ఫోటోలను ఎదురుగా ఉంచుకుంటే ఏది ఇష్టమనిపిస్తుంది? 63 జన్మలు అందరు ఈ అద్భుతమైన ఆటను ఆడారు. ఇప్పుడు సంగమయుగంలో ఏమి ఆట ఆడాలి? అన్నింటికంటే మంచి ఆట బాబా మరియు పిల్లల కలయిక యొక్క ఆట. బాబా ద్వారా లభించిన జ్ఞాన రత్నాలతో ఆడుకోండి. ఎక్కడ జ్ఞాన రత్నాలు? ఎక్కడ మట్టి? ఇప్పుడు ఏమి చేయాలి? చిన్ననాటి సోమరితనం యొక్క లేదా తుంటరితనం యొక్క ఆట చాలా సమయం ఆడారు. కానీ ఇప్పుడు అందరు వానప్రస్థంలోకి వెళ్ళిపోయే సమయం సమీపంగా వస్తుంది. అందువలన ఇప్పుడు ఈ విషయాలు అన్నీ సమాప్తి చేసుకోవాలి అనే దృఢ సంకల్పం చేయండి. సదా తిలకం, సింహాసనం,కిరీటధారిగా అవ్వండి. ఈ మూడింటికి పరస్పరం సంబంధం ఉంది. తిలకం ఉంటే కిరీటం, సింహాసనం తప్పకుండా ఉంటాయి. మీ యొక్క శ్రేష్ట భాగ్యం మరియు శ్రేష్ట ప్రాప్తులను మాటి మాటికి ఎదురుగా తెచ్చుకోండి. సదా సర్వ ప్రాప్తులను, సర్వ ప్రాప్తులను ఇచ్చే బాబాను ఎదురుగా ఉంచుకుంటే ఎప్పుడు కూడా మాయను ఎదుర్కోవటంలో బలహీనం అవ్వరు. కేవలం ఒక విషయాన్ని జ్ఞాపకం ఉంచుకోండి సర్వ సంబంధాలతో, ప్రతి కార్యంలో బాప్‌దాదా సదా తోడుగా ఉన్నారు అని. తోడుని వదిలేస్తున్న కారణంగా ఈ విచిత్రమైన ఆటలు ఆడవలసి వస్తుంది. విశ్వసేవా బాధ్యత తీసుకునే బాబా తోడుగా ఉన్నప్పటికీ కూడా హద్దు యొక్క బాధ్యతలు అనే బరువుగల గంపను ఎందుకు పెట్టుకుంటున్నారు? విశ్వబాధ్యత తీసుకునే వారు ఈ చిన్న బరువుని మోయలేరా? అయినప్పటికీ పాత సంస్కారాలకు వశమై మాటి మాటికి భారాన్ని కూడా తలపై పెట్టుకుంటున్నారు మరలా అలసిపోయి ఇప్పుడు మమ్మల్ని విడిపించు అని అరుస్తున్నారు. ఒకవైపు దానిని పట్టుకుంటున్నారు, రెండవవైపు అరుస్తున్నారు. వదిలేస్తే వదిలిపోతాయి. ఒక సెకను యొక్క ధైర్యం అనేక జన్మల అనేక రకాల బరువుల నుండి విడిపిస్తుంది. మొట్ట మొదటి బాబాతో ఏమి ప్రతిజ్ఞ చేసారు? జ్ఞాపకం ఉందా? "నాకు ఒక్క శివబాబా తప్ప మరెవ్వరు లేరు" అని. నాది అనేదే సమాప్తి అయిపోయి ఒకే నాది అనేది మిగిలినప్పుడు మరలా హద్దులోని బాధ్యతల యొక్క నాది అనేది ఎక్కడ నుండి వచ్చింది? దేహం యొక్క నాది అనే భావం ఎక్కడ నుండి వచ్చింది? బలహీన సంస్కారాల యొక్క నాది అనే భావన ఎక్కడి నుండి వచ్చింది? స్వయాన్ని జ్ఞానీ ఆత్మలుగా పిలిపించుకుంటున్నారు. జ్ఞాన స్వరూపం అంటే చెప్పటం, ఆలోచించటం మరియు చేయటం సమానంగా ఉండాలి. సదా సమర్ధంగా ఉండాలి. జ్ఞానీ ఆత్మల యొక్క ప్రతి కర్మ బాబా సమానంగా సమర్ధంగా మరియు గుణాలు, సంస్కారాలు మరియు కర్తవ్యం సమర్థ బాబా సమానంగా ఉండాలి. సమర్ధ స్థితిలో స్థితులైన వారు ఇటువంటి వ్యర్థ, విచిత్ర ఆటలు ఆడరు. సదా బాబాతో కలయిక అనే ఆటలో నిమగ్నం అయ్యి ఉంటారు. స్వయం బాబాను కలుసుకోవాలి మరియు ఇతరులను కూడా బాబా సమానంగా తయారు చేయాలి. అందువలన ఈ సంవత్సరం ఏమి చేస్తారు? 78వ సంవత్సరం అయిపోయింది.మీరందరు 76 సంవత్సరంలోనే తయారైపోయారు కదా! వినాశనంతో పాటూ స్థాపన వారు కూడా తయారైపోయారు కదా! ఇప్పుడు ఇది మీకు ఎగ్స్ట్రా సమయం లభించింది. ఎందుకు? స్వయం కోసం లభించిందా? ఈ ఎగ్స్ట్రా సమయానికి కూడా రహస్యం ఉంది. వెనుక వచ్చేవారు మాకు చాలా తక్కువ సమయం లభించింది అని నిందించకుండా ఉండడానికి లభించింది. ఎలా అయితే వ్యాపారంలో ఎగ్స్ట్రా లాభం ఇస్తారో అలాగే ఈ సమయం సేవ కొరకు తాకట్టుగా లభించింది. ఈ తాకట్టు సమయాన్ని బాప్‌దాదా



Created by Universal Document Converter

యొక్క శ్రేష్ఠ మతానుసారం ఉపయోగించండి. ఈ సంవత్సరం ఏమి చేయాలో అర్ధమైందా? ప్రతి సమయం మరియు సంకల్పంలో స్వయాన్ని విశ్వ సేవలో ఎంతగా నిమగ్నం చేసుకోవాలంటే దాని ద్వారా వ్యర్థం యొక్క ఆట స్వతహాగా సమాప్తి అయిపోవాలి. ఈ ఫలితం బాప్‌దాదా చూడాలనుకుంటున్నారు.

**సదా సంకల్పంలో మరియు ప్రతి సెకను నిమిత్తంగా భావించేవారికి, ఒక్క శివబాబా తప్ప మరెవ్వరు లేరు అనే బేహద్ సమర్థ సంకల్పంలో ఉండేవారికి, సదా విశ్వకళ్యాణం యొక్క సంకల్పంలో బిజీగా ఉండేవారికి, బాబా సమానంగా సమర్థ సంస్కారాలు కలిగినవారికి, వ్యర్థాన్ని బాబా తోడుతో సదా కాలికంగా వీడ్కోలు ఇచ్చేవారికి, జ్ఞానీ ఆత్మలకి బాబా యొక్క అనేక శుభాకాంక్షలు మరియు సింహాసనాధికారి పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

## జనవరి 18 స్మృతి దినోత్సవాన్ని సదాకాలిక సమర్థ దినోత్సవంగా జరుపుకునేటందుకు శిక్షణలు.....18-1-79

సర్వ సమర్థుడైన శివబాబా సదా అమరభవ యొక్క వరదానం ఇస్తూ మాట్లాడుతున్నారు:-

ఈరోజు పిల్లలందరు విశేషంగా సాకార స్మృతిలో, ప్రేమ స్వరూపం యొక్క స్మృతిలో ఎక్కువగా ఉన్నారు. సాకారీ నుండి ఆకారీగా బాబా అందరి నయనాలలో ఇమిడి ఉన్నారు. అమృతవేళ నుండి దేశ, విదేశీ పిల్లల స్మృతి యొక్క సందేశం వతనంలో వాయుమండలం రూపంలో వ్యాపించి ఉంది. ప్రేమ కన్నీళ్ళ రూపి మాలలు వతనాన్ని అలంకరిస్తున్నాయి. ప్రతి ఒక్క బిడ్డ బ్రహ్మాబాబా యొక్క ప్రేమలో లవలీనం అయ్యి ఉన్నారు. నలువైపుల మనస్సు యొక్క ప్రియమైన మాట బాప్‌దాదా దగ్గరకి చేరుకుంటుంది. ప్రతి ఒక్కరి మనస్సు నుండి బాబా మహిమ అనే సుందర ఆలాపన వాయిద్యంలా వతనంలో మారు మ్రోగుతుంది. ప్రతి ఒక్కరి ఆశల దీపం వెలుగుతూ వతనాన్ని ప్రకాశింపచేస్తుంది. బాప్‌దాదా పిల్లల యొక్క స్నేహాన్ని చూసి నవ్వుకుంటున్నారు. దేశీ మరియు విదేశీ పిల్లలు తమ బుద్ధి యోగం ద్వారా వతనానికి కూడా చేరుకున్నారు. బ్రహ్మాబాబా కూడా పిల్లల యొక్క స్నేహ సాగరంలో, పిల్లల యొక్క ప్రేమలో లవలీనం అయ్యి ఉన్నారు. స్మృతికి బదులు (రిటర్న్) ఇస్తున్నారు. పిల్లలు బాబాని అడుగుతున్నారు - మా అందరి కంటే ముందు ఒంటరిగా మీరు వతనవాసీగా ఎందుకు అయిపోయారు? అని. ఎక్కువ మంది పిల్లలలో స్నేహంతో ఇదే ప్రశ్న వస్తుంది. బాబా చెప్పారు -"ఏవిధంగా అయితే ఆదిలో స్థాపన కార్యార్థం నిమిత్తం ఒక్కరే అయ్యారు. భగవంతుని టెలిగ్రామ్ ఆదిలో ఒక్కరికే వచ్చింది. సేవార్థం, సర్వస్వ త్యాగమూర్తిగా కూడా ఒంటరిగా ఒక్కరే అయ్యారు. దీనిని చూసి పిల్లలు తండ్రిని అనుసరించారు. త్యాగంలో, భాగ్యంలో కూడా బాబాయే మొదటి నెంబర్‌వన్‌గా నిమిత్తం అయ్యారు. అదేవిధంగా ఇప్పుడు అంతిమంలో కూడా పిల్లలను ఉన్నతంగా చేసేటందుకు లేదా అవ్యక్తంగా తయారుచేసేటందుకు బాబానే అవ్యక్త వతనవాసిగా చేయాల్సి వచ్చింది. ఈ సాకార ప్రపంచం కంటే ఉన్నత స్థానమైన అవ్యక్త వతనాన్ని తనదిగా చేసుకున్నారు. ఇప్పుడు బాబా చెప్తున్నారు - బాబా సమానంగా స్వయాన్ని మరియు సేవను సంపన్నంగా చేయండి.


Created by Universal Document Converter

యొక్క శ్రేష్ఠ మతానుసారం ఉపయోగించండి. ఈ సంవత్సరం ఏమి చేయాలో అర్థమైందా? ప్రతి సమయం మరియు సంకల్పంలో స్వయాన్ని విశ్వ సేవలో ఎంతగా నిమగ్నం చేసుకోవాలంటే దాని ద్వారా వ్యర్థం యొక్క ఆట స్వతహాగా సమాప్తి అయిపోవాలి. ఈ ఫలితం బాప్‌దాదా చూడాలనుకుంటున్నారు.

**సదా సంకల్పంలో మరియు ప్రతి సెకను నిమిత్తంగా భావించేవారికి, ఒక్క శివబాబా తప్ప మరెవ్వరు లేరు అనే బేహద్ సమర్థ సంకల్పంలో ఉండేవారికి, సదా విశ్వకళ్యాణం యొక్క సంకల్పంలో బిజీగా ఉండేవారికి, బాబా సమానంగా సమర్థ సంస్కారాలు కలిగినవారికి, వ్యర్థాన్ని బాబా తోడుతో సదా కాలికంగా వీడ్కోలు ఇచ్చేవారికి, జ్ఞానీ ఆత్మలకి బాబా యొక్క అనేక శుభాకాంక్షలు మరియు సింహాసనాధికారి పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

## జనవరి 18 స్మృతి దినోత్సవాన్ని సదాకాలిక సమర్థ దినోత్సవంగా జరుపుకునేటందుకు శిక్షణలు.....18-1-79

సర్వ సమర్థుడైన శివబాబా సదా అమరభవ యొక్క వరదానం ఇస్తూ మాట్లాడుతున్నారు:-

ఈరోజు పిల్లలందరు విశేషంగా సాకార స్మృతిలో, ప్రేమ స్వరూపం యొక్క స్మృతిలో ఎక్కువగా ఉన్నారు. సాకారీ నుండి ఆకారీగా బాబా అందరి నయనాలలో ఇమిడి ఉన్నారు. అమృతవేళ నుండి దేశ, విదేశీ పిల్లల స్మృతి యొక్క సందేశం వతనంలో వాయుమండలం రూపంలో వ్యాపించి ఉంది. ప్రేమ కన్నీళ్ళ రూపి మాలలు వతనాన్ని అలంకరిస్తున్నాయి. ప్రతి ఒక్క బిడ్డ బ్రహ్మాబాబా యొక్క ప్రేమలో లవలీనం అయ్యి ఉన్నారు. నలువైపుల మనస్సు యొక్క ప్రియమైన మాట బాప్‌దాదా దగ్గరకి చేరుకుంటుంది. ప్రతి ఒక్కరి మనస్సు నుండి బాబా మహిమ అనే సుందర ఆలాపన వాయిద్యంలా వతనంలో మారు మ్రోగుతుంది. ప్రతి ఒక్కరి ఆశల దీపం వెలుగుతూ వతనాన్ని ప్రకాశింపచేస్తుంది. బాప్‌దాదా పిల్లల యొక్క స్నేహాన్ని చూసి నవ్వుకుంటున్నారు. దేశీ మరియు విదేశీ పిల్లలు తమ బుద్ధి యోగం ద్వారా వతనానికి కూడా చేరుకున్నారు. బ్రహ్మాబాబా కూడా పిల్లల యొక్క స్నేహ సాగరంలో, పిల్లల యొక్క ప్రేమలో లవలీనం అయ్యి ఉన్నారు. స్మృతికి బదులు (రిటర్న్) ఇస్తున్నారు. పిల్లలు బాబాని అడుగుతున్నారు - మా అందరి కంటే ముందు ఒంటరిగా మీరు వతనవాసీగా ఎందుకు అయిపోయారు? అని. ఎక్కువ మంది పిల్లలలో స్నేహంతో ఇదే ప్రశ్న వస్తుంది. బాబా చెప్పారు -"ఏవిధంగా అయితే ఆదిలో స్థాపన కార్యార్థం నిమిత్తం ఒక్కరే అయ్యారు. భగవంతుని టెలిగ్రామ్ ఆదిలో ఒక్కరికే వచ్చింది. సేవార్థం, సర్వస్వ త్యాగమూర్తిగా కూడా ఒంటరిగా ఒక్కరే అయ్యారు. దీనిని చూసి పిల్లలు తండ్రిని అనుసరించారు. త్యాగంలో, భాగ్యంలో కూడా బాబాయే మొదటి నెంబర్‌వన్‌గా నిమిత్తం అయ్యారు. అదేవిధంగా ఇప్పుడు అంతిమంలో కూడా పిల్లలను ఉన్నతంగా చేసేటందుకు లేదా అవ్యక్తంగా తయారుచేసేటందుకు బాబానే అవ్యక్త వతనవాసిగా చేయాల్సి వచ్చింది. ఈ సాకార ప్రపంచం కంటే ఉన్నత స్థానమైన అవ్యక్త వతనాన్ని తనదిగా చేసుకున్నారు. ఇప్పుడు బాబా చెప్తున్నారు - బాబా సమానంగా స్వయాన్ని మరియు సేవను సంపన్నంగా చేయండి.


Created by Universal Document Converter

బాబా సమానంగా అవ్యక్త వతనవాసీగా అయిపోండి. బాప్‌దాదా ఇప్పుడు కూడా ఆహ్వానిస్తున్నారు. ఆలస్యం ఎవరిది? డ్రామాదే ఆలస్యం. డ్రామాలో కూడా నిమిత్త కారకులు ఎవరు? కేవలం ఒక చిన్న విషయాన్ని దృఢ సంకల్ప రూపంతో ధారణ చేస్తే సదాకాలికంగా మిలనం జరుగుతూ ఉంటుంది. ఎలా అయితే ఈ రోజు సహజయోగిగా, నిరంతర యోగిగా, ఒక్క బాబా తప్ప మరెవ్వరు లేరు అనే స్థితిలో ఉన్నారో అలాగే అమరభవ అనే వరదానిగా అవ్వండి. అప్పుడు ఏమౌతుంది? సదాకాలికంగా వియోగం నుండి వీడ్కోలు దొరుకుతుంది మరియు సదా కలయిక యొక్క అభినందనలు వస్తాయి. స్నేహ స్వరూపాన్ని సమాన స్వరూపంలోకి పరివర్తన చేసుకోండి. ఎలా అయితే ఏ ఆత్మతోనైనా స్నేహం ఉంటే ఆ స్నేహ స్వరూపం ఏమిటంటే ఆ స్నేహితులకు ఏది ఇష్టమో అదే స్నేహం చేసేవారికి కూడా ఇష్టం అవుతుంది. నడవటంలో, తినటంలో, త్రాగటంలో, ఉండటంలో స్నేహికి ఇష్టమైనట్లుగా ఉంటారు అదేవిధంగా బాబాకి స్నేహం దేనితో ఉందో తెలుసా? బాబాకి సదా ఏది ఇష్టం? మీ మనస్సుకు నచ్చినట్లుగా కాదు, బాబాకి నచ్చినట్లుగా చేయాలి. సదా ఏ సంకల్పం చేస్తున్నా, ఏ కర్మ చేస్తున్నా మొదట స్నేహి బాబా మనస్సుకి ఇష్టమేనా అని ఆలోచించండి. ఒకవేళ బాబాకి ఇష్టం కాకపోతే ప్రపంచం కూడా ఇష్టపడదు. స్నేహికి ఇష్టమైనట్లు నడవటం ఇది చాలా చిన్న విషయం. ఇంత బదులు సదా ఇవ్వగలుగుతున్నారా? సర్వ సంబంధాల స్నేహికి ఈ బదులు ఇవ్వటం కష్టమనిపిస్తుందా? ఈ స్మృతి దినోత్సవాన్ని సదాకాలిక సమర్థ దినోత్సవంగా జరుపుకోండి. ఇదే సంకల్పం చేయండి- బాబాకి ఏది ఇష్టమో అదే నాకు ఇష్టం అని. సదా బాబాకి ప్రియంగా, లోకానికి ప్రియంగా అవ్వాలి.

బలహీనంగా అవ్వటం, సంస్కారాలకు లేదా పరిస్థితులకు వశీభూతం అయిపోవటం, అల్పకాలిక ప్రాప్తినిచ్చే వ్యక్తి లేదా వైభవాలకు ఆకర్షితం అయిపోవటం ఈ బలహీనతల రూపి కలియుగీ పర్వతాన్ని ఈ సమర్థ దినోత్సవంలో పిల్లలందరు ధృడ సంకల్పమనే వ్రేలు ఇస్తూ సదాకాలికంగా సమాప్తి చేయండి అంటే సదాకాలికంగా విజయీగా అవ్వండి. విజయం మీ తిలకం, విజయం మీ కంఠహారం, విజయం మీ జన్మ సిద్ధ అధికారం. సదా ఈ సమర్ధ స్వరూపంలో ఉండండి. ఇదే స్నేహానికి బదులు. బాబా పిల్లలను అడుగుతున్నారు – ఏవిధంగా అయితే బ్రహ్మాబాబా జ్ఞానం యొక్క సారాన్నంతటినీ స్వయం పిల్లలకు ఇచ్చి తండ్రిని అనుసరించే ధైర్యం ఇచ్చారు. సాకార రూపం ద్వారా అంతిమ అమూల్య మహావాక్యాల బహుమతి ఏదైతే ఇచ్చారో ఆ బహుమతిని స్వరూపంలోకి తీసుకు వచ్చారా? బహుమతికి బదులుగా బాబాకి స్వరూపంగా అయ్యి చూపించారా? కేవలం మూడు మాటలు ఏవైతే ఉన్నాయో వాటిని సాకారంలోకి తీసుకువచ్చారా! (నిరాకారి,నిర్వికారి,నిరహంకారి) సాకార స్నేహానికి ఫలితం సాకార స్వరూపం. ఈ మూడు మాటల ద్వారానే బాబా కర్మాతీత స్థితిని పొందారు కనుక తండ్రిని అనుసరించండి. సాకార బాబా స్థితి యొక్క స్థంభంగా అయ్యి చూపించారు ఆ స్నేహంతోనే స్మృతి స్థంబాన్ని కూడా తయారుచేసారు. అలాగే మీరు కూడా తతత్వం అంటే సర్వ గుణాల స్థంభంగా అవ్వండి. విశ్వంలో ప్రతి ధర్మం యొక్క ఆత్మలు మిమ్మల్ని ధారణా స్వరూప స్థంభంగా అంగీకరించాలి. విశ్వం ముందు ఆది పిత సమానంగా శక్తి మరియు శాంతి స్థంభంగా అవ్వండి. పిల్లలు స్నేహ సందేశాన్ని పంపించారు దానికి బదులుగా బాప్‌దాదా కూడా స్నేహి పిల్లలందరికి కోటానుకోట్ల రెట్లు స్నేహం ఇస్తున్నారు. ఇప్పుడు సదా పదమాపద భాగ్యశాలిగా ఉండండి. మంచిది.


Created by Universal Document Converter

**ఈవిధంగా బాబా స్మృతి స్వరూపం నుండి సమర్థ స్వరూపులకు, బాబా మనస్సుకి ఇష్టమైనవారిగా అయ్యేవారికి, సదా దృఢ సంకల్పం ద్వారా స్వయాన్ని మరియు విశ్వాన్ని సెకనులో పరివర్తన చేసేవారికి, సదా విశ్వం ముందు శక్తి మరియు శాంతి యొక్క స్థంభం సమానంగా స్థితులయ్యే వారికి ఇలా బాప్‌దాదాకి సమీపంగా, ప్రియమైన పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

## సదా సౌభాగ్యమే సదా సంపన్నత.....23-1-79

అమర నాధుడైన శివబాబా యొక్క సత్యమైన సౌభాగ్యశాలి పార్వతులతో
పతి పరమేశ్వరుడైన శివబాబా మాట్లాడుతున్నారు:-

ఈరోజు బాప్‌దాదా పిల్లల యొక్క శ్రేష్ఠ భాగ్యాన్ని మరియు సదా సౌభాగ్యాన్ని చూసి హర్షిస్తున్నారు. ప్రతి బిడ్డ భాగ్యశాలి మరియు సదా సౌభాగ్యశాలి. భాగ్యవిధాత ద్వారా లభించిన భాగ్యం గురించి మంచిగా తెలుసుకుంటున్నారా! విశ్వంలో జీవితం యొక్క శ్రేష్టత ఈ రెండు విషయాల ద్వారా ఉంటుంది. 1. సౌభాగ్యం 2. భాగ్యం. సదా సౌభాగ్యశాలిగా లేకపోతే మొత్తం జీవితం వ్యర్ధంగా అనుభవం చేసుకుంటారు మరియు నీరసంగా భావిస్తారు. కానీ మీది అవినాశి సౌభాగ్యం. ఇది ఎప్పుడు తొలగిపోయేది కాదు ఎందుకంటే మీకు అవినాశి అమరనాధుడే మీ సౌభాగ్యం. ఎలాగైతే బాబా అమరమైన వారో అలాగే మీ సౌభాగ్యం కూడా అమరమైనది. సౌభాగ్యవంతులు స్వయాన్ని సదా ప్రపంచంలో శ్రేష్టంగా భావిస్తారు. సౌభాగ్యవంతులకు సదా తోడు ఉన్న కారణంగా స్వయాన్ని సంతుష్టంగా భావిస్తారు. ఈరోజుల్లో ప్రపంచంలో దేనిని శ్రేష్ట కార్యంగా భావిస్తారో ఆ శ్రేష్ట కార్యానికి సౌభాగ్యవంతులనే నిమిత్తం చేస్తారు. సౌభాగ్యవంతులు సదా అలంకరణకి అధికారిగా ఉంటారు. సౌభాగ్యం లేకపోతే అలంకరణ కూడా ఉండదు. సౌభాగ్యానికి గుర్తు - తిలకం మరియు గాజులు. సౌభాగ్యవంతులు సదా సౌభాగ్యం కారణంగా సౌభాగ్యం యొక్క అన్ని ఖజానాల యొక్క అనుభవం చేసుకుంటారు అంటే స్వయాన్ని సంపన్నంగా భావిస్తారు. ఈ ఆచారాలన్నీ అవినాశీ సౌభాగ్యం యొక్క స్మృతిచిహ్న రూపంలో నడుస్తూ వస్తున్నాయి. మీరందరు సత్యమైన సౌభాగ్యవంతులు. విశ్వంలో శ్రేష్టాత్మలుగా కీర్తించబడుతున్నారు మరియు పూజింపబడుతున్నారు. ఈనాటి విశ్వం సదా సౌభాగ్యవంతులైన మీ యొక్క జడ చిత్రాలను చూసి ఈ ఆత్మలు అమరనాధుడు అంటే పతీ పరమేశ్వరుడైన సత్యమైన పార్వతులు అని సంతోషపడుతున్నారు. సత్యమైన సౌభాగ్యవంతులు అయిన మీరు సదా స్మృతి తిలకధారులు మరియు మర్యాదలు అనే కంకణాలు ధరించే ఆత్మలు. సదా దివ్య గుణాలు అనే అలంకరణతో అలంకరించబడిన ఆత్మలు. మీరు సదా సౌభాగ్యశాలి ఆత్మలు అంటే సదా సర్వఖజానాలతో సంపన్న ఆత్మలు మరియు విశ్వ పరివర్తన అనే శ్రేష్ట కార్యానికి లేదా శుభకార్యానికి నిమిత్తులు. సంగమయుగం యొక్క ఈ శ్రేష్ట, అవినాశి, బేహద్ సౌభాగ్యం యొక్క ఆచారాలే హద్దులో సౌభాగ్యంలో కూడా నడుస్తూ వస్తున్నాయి. సదా సౌభాగ్యవంతులుగా అంటే సదా సంపన్నగా మరియు సదా హర్షితంగా అనుభవం చేసుకుంటున్నానా? అని స్వయాన్ని పరిశీలించుకోండి. సదా స్వయాన్ని ఆత్మ మరియు పరమాత్మతో కంబైండ్ రూపాన్ని అనుభవం చేసుకుంటున్నారా? ఒంటరిగా ఉన్నారా లేక దంపతులుగా ఉన్నారా? ఒంటరిగా భావిస్తే వియోగి జీవితాన్ని అనుభవం


Created by Universal Document Converter

**ఈవిధంగా బాబా స్మృతి స్వరూపం నుండి సమర్థ స్వరూపులకు, బాబా మనస్సుకి ఇష్టమైనవారిగా అయ్యేవారికి, సదా దృఢ సంకల్పం ద్వారా స్వయాన్ని మరియు విశ్వాన్ని సెకనులో పరివర్తన చేసేవారికి, సదా విశ్వం ముందు శక్తి మరియు శాంతి యొక్క స్థంభం సమానంగా స్థితులయ్యే వారికి ఇలా బాప్‌దాదాకి సమీపంగా, ప్రియమైన పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

## సదా సౌభాగ్యమే సదా సంపన్నత.....23-1-79

అమర నాధుడైన శివబాబా యొక్క సత్యమైన సౌభాగ్యశాలి పార్వతులతో
పతి పరమేశ్వరుడైన శివబాబా మాట్లాడుతున్నారు:-

ఈరోజు బాప్‌దాదా పిల్లల యొక్క శ్రేష్ఠ భాగ్యాన్ని మరియు సదా సౌభాగ్యాన్ని చూసి హర్షిస్తున్నారు. ప్రతి బిడ్డ భాగ్యశాలి మరియు సదా సౌభాగ్యశాలి. భాగ్యవిధాత ద్వారా లభించిన భాగ్యం గురించి మంచిగా తెలుసుకుంటున్నారా! విశ్వంలో జీవితం యొక్క శ్రేష్టత ఈ రెండు విషయాల ద్వారా ఉంటుంది. 1. సౌభాగ్యం 2. భాగ్యం. సదా సౌభాగ్యశాలిగా లేకపోతే మొత్తం జీవితం వ్యర్థంగా అనుభవం చేసుకుంటారు మరియు నీరసంగా భావిస్తారు. కానీ మీది అవినాశి సౌభాగ్యం. ఇది ఎప్పుడు తొలగిపోయేది కాదు ఎందుకంటే మీకు అవినాశి అమరనాథుడే మీ సౌభాగ్యం. ఎలాగైతే బాబా అమరమైన వారో అలాగే మీ సౌభాగ్యం కూడా అమరమైనది. సౌభాగ్యవంతులు స్వయాన్ని సదా ప్రపంచంలో శ్రేష్టంగా భావిస్తారు. సౌభాగ్యవంతులకు సదా తోడు ఉన్న కారణంగా స్వయాన్ని సంతుష్టంగా భావిస్తారు. ఈరోజుల్లో ప్రపంచంలో దేనిని శ్రేష్ట కార్యంగా భావిస్తారో ఆ శ్రేష్ట కార్యానికి సౌభాగ్యవంతులనే నిమిత్తం చేస్తారు. సౌభాగ్యవంతులు సదా అలంకరణకి అధికారిగా ఉంటారు. సౌభాగ్యం లేకపోతే అలంకరణ కూడా ఉండదు. సౌభాగ్యానికి గుర్తు - తిలకం మరియు గాజులు. సౌభాగ్యవంతులు సదా సౌభాగ్యం కారణంగా సౌభాగ్యం యొక్క అన్ని ఖజానాల యొక్క అనుభవం చేసుకుంటారు అంటే స్వయాన్ని సంపన్నంగా భావిస్తారు. ఈ ఆచారాలన్నీ అవినాశీ సౌభాగ్యం యొక్క స్మృతిచిహ్న రూపంలో నడుస్తూ వస్తున్నాయి. మీరందరు సత్యమైన సౌభాగ్యవంతులు. విశ్వంలో శ్రేష్టాత్మలుగా కీర్తించబడుతున్నారు మరియు పూజింపబడుతున్నారు. ఈనాటి విశ్వం సదా సౌభాగ్యవంతులైన మీ యొక్క జడ చిత్రాలను చూసి ఈ ఆత్మలు అమరనాథుడు అంటే పతీ పరమేశ్వరుడైన సత్యమైన పార్వతులు అని సంతోషపడుతున్నారు. సత్యమైన సౌభాగ్యవంతులు అయిన మీరు సదా స్మృతి తిలకధారులు మరియు మర్యాదలు అనే కంకణాలు ధరించే ఆత్మలు. సదా దివ్య గుణాలు అనే అలంకరణతో అలంకరించబడిన ఆత్మలు. మీరు సదా సౌభాగ్యశాలి ఆత్మలు అంటే సదా సర్వఖజానాలతో సంపన్న ఆత్మలు మరియు విశ్వ పరివర్తన అనే శ్రేష్ట కార్యానికి లేదా శుభకార్యానికి నిమిత్తులు. సంగమయుగం యొక్క ఈ శ్రేష్ట, అవినాశి, బేహద్ సౌభాగ్యం యొక్క ఆచారాలే హద్దులో సౌభాగ్యంలో కూడా నడుస్తూ వస్తున్నాయి. సదా సౌభాగ్యవంతులుగా అంటే సదా సంపన్నగా మరియు సదా హర్షితంగా అనుభవం చేసుకుంటున్నానా? అని స్వయాన్ని పరిశీలించుకోండి. సదా స్వయాన్ని ఆత్మ మరియు పరమాత్మతో కంబైండ్ రూపాన్ని అనుభవం చేసుకుంటున్నారా? ఒంటరిగా ఉన్నారా లేక దంపతులుగా ఉన్నారా? ఒంటరిగా భావిస్తే వియోగి జీవితాన్ని అనుభవం


Created by Universal Document Converter

చేసుకుంటారు. సదా సౌభాగ్యశాలిగా అంటే కలిసి ఉన్నట్లుగా భావిస్తే సదా కలయిక సభలో ఉన్నట్లు స్వయాన్ని అనుభవం చేసుకోగలరు.

చాలా కాలం నుండి వేరు అయిపోయారు కనుక మీ అవినాశి తోడుని కూడా మర్చిపోయారు, సౌభాగ్యాన్ని పోగొట్టుకున్నారు. తిలకాన్ని చెరిపేసుకున్నారు, అలంకరణని పోగొట్టుకున్నారు, ఖజానాల నుండి కూడా వంచితం అయిపోయారు. సదా సౌభాగ్యశాలుల నుండి ఎలా అయిపోయారు? బికారీలుగా అయిపోయారు, వియోగిగా అయిపోయారు. మరలా అమరునాథుడు వచ్చి చాలా కాలం నుండి తప్పిపోయిన పార్వతులను తన స్మృతి అనే తిలకం ఇచ్చి మరలా సౌభాగ్యశాలిగా తయారు చేసారు. ఇప్పుడు చాలా కాలం తర్వాత అందమైన కలయిక జరిగింది. ఈ కలయిక నుండి ఇప్పుడు ఒక్క సెకను కూడా వంచితం కాకూడదు. ఈవిధమైన తోడుని నిలుపుకునేవారే కదా! ఈరోజు బాప్‌దాదా తన పార్వతుల యొక్క అలంకరణను చూస్తున్నారు- ప్రతి ఒక్క పార్వతి ఎంత వరకు అలంకరించబడి ఉంటుంది అని. అలంకరణ అయితే అందరు చేసుకుంటున్నారు. అయినా కానీ నెంబర్‌వారీ. మాల అయితే అందరు వేసుకుంటున్నారు కానీ ఎక్కడ తొమ్మిది లక్షల హారం, ఎక్కడ సాధారణ ముత్యాల హారం! అలాగే బాబా యొక్క గుణాల మాల, అమరనాథుని మహిమ యొక్క మాల అందరి మెడలో ఉంది. అయినా కానీ తేడా ఉంది. తేడా అయితే తెలుసుకుంటున్నారు కదా! పాటలు పాడేవారా? లేక తయారయ్యేవారా? దీనిలో తేడా వచ్చేస్తుంది అలాగే మర్యాదలు అనే గాజులు అయితే అందరు వేసుకున్నారు. అన్ని మర్యాదలు అనే గాజులతో అలంకరించుకుంటున్నారు కానీ సదా మర్యాదా పురుషోత్తములుగా అవ్వటంలో కొంత మంది వజ్ర సమానంగా అయ్యారు కొంతమంది బంగారం సమానంగా అయ్యారు మరియు కొంతమంది వెండి సమానంగా అయ్యారు. ఎక్కడ వజ్రాలు మరియు ఎక్కడ వెండి అంటే నెంబర్‌వారీగా అయినట్లే కదా. అందువలనే నెంబర్‌వారీ అలంకారం చూస్తున్నాను అని చెప్పాను.

రెండవ విషయం సౌభాగ్యంతో పాటు భాగ్యం కూడా చూసారు. లౌకికంలో కూడా భాగ్యానికి ఆధారం – శారీరక ఆరోగ్యం, మానసిక సంతోషం, ధనం యొక్క సమృద్ధి, సంబంధీకుల ద్వారా సంతుష్టత మరియు సంపర్కంలో సదా సఫలతమూర్తిగా ఉంటారు. ఈ అన్ని విషయాలలో భాగ్యాన్ని చూస్తారు. ఇప్పుడు సంగమయుగం యొక్క శ్రేష్ట బాగ్యాన్ని అనుభవం చేసుకుంటున్నారు కదా! సంగమయుగీ అలౌకిక జీవితం యొక్క విశేషతలు తెలుసు కదా! సదా ఆరోగ్యం అంటే సదా స్వ స్థితిలో ఉండటం వలన తనువు యొక్క కర్మభోగం కూడా కర్మ యోగం ద్వారా శూలం నుండి ముళ్ళులాగ అయిపోతుంది. కర్మ భోగాన్ని కూడా అనంతమైన డ్రామాలో ఆటగా భావించి ఆడతారు. అప్పుడు తనువు యొక్క రోగం కూడా యోగంలోకి పరివర్తన అయిపోతుంది అందువలన సదా ఆరోగ్యంగా ఉంటారు. అనారోగ్యాన్ని కూడా అనారోగ్యంగా భావించరు కానీ అనేక జన్మల భారం తేలికగా అయిపోతుంది, కర్మలఖాతా పూర్తి అయిపోతుంది అని భావిస్తే సదా ఆరోగ్యంగా భావిస్తారు మరియు వెనువెంట మానసిక సంతోషం కూడా సదా ప్రాప్తించే ఉంది మన్మనాభవగా ఉండటం అంటే సంతోషం యొక్క ఖజానాలతో సంపన్నంగా ఉండటం. జ్ఞాన ధనం అన్ని ధనాల కంటే శ్రేష్టమైనది. జ్ఞాన ధనం కలవారికి ప్రకృతి కూడా స్వతహాగానే దాసీ అయిపోతుంది. ఎక్కడ జ్ఞాన ధనం ఉంటుందో అక్కడ స్థూల ధనం యొక్క లోటు ఉండదు. ధనం యక్క భాగ్యం కూడా సదా లభిస్తుంది.


Created by Universal Document Converter

మూడవది సంబంధం - సర్వ సంబంధాలు నిలిపే పరమాత్మని మీ వారిగా చేసుకున్నారు. ఎప్పుడు కావాలంటే, ఏ సంబంధం కావాలంటే అలా ఆ సంబంధం యొక్క రసాన్ని ఒకని ద్వారా సదా నిలుపుకుంటున్నారు, ఎప్పుడు మోసం చేసేవారు కాదు. సదా ప్రీతి యొక్క రీతిని నిలుపుకునేవారు. ఇలా అమర సంబంధాన్ని అనుభవం చేసుకుంటున్నారు కదా? మరొక విషయం - సంపర్కం. సంగమయుగీ జీవితంలో సంపర్కం కూడా సదా పవిత్ర హంసలతోనే ఉంది. బాబా సంపర్కం ఆధారంగా బ్రాహ్మణ పరివారం యొక్క సంపర్కం ఉంటుంది. హంసలు మరియు కొంగల సంపర్కం కాదు కానీ ఇది బ్రాహ్మణాత్మల సంపర్కం. కొంగలతో కేవలం సేవార్థం సంబంధం ఉండాలి. సేవా సంపర్కంలో ఉండటం వలన విశ్వ కళ్యాణి భావన మరియు విశ్వపరివర్తన యొక్క కామన ఉంటుంది. దీని కారణంగా సేవా సంపర్కంలో కూడా ఎటువంటి దు:ఖం యొక్క అల ఉండదు. నిందించినా కానీ మిత్రులు, గుణగానం చేసినా కానీ మిత్రులు. సదా సోదరులు అనే దృష్టి మరియు దయావృత్తి ఉంటుంది కనుక సంపర్కం కూడా శ్రేష్టంగా ఉంటుంది. ఈవిధమైన శ్రేష్ట భాగ్యం భాగ్య విధాత ద్వారా లభించింది. అంటే సదా శ్రేష్టభాగ్యవంతులు అయినట్లే కదా. ఈరోజు పిల్లల యొక్క ఈ సౌభాగ్యం మరియు భాగ్యాన్ని చూస్తున్నారు. సదా సంపన్న ఆత్మలు అంటే ఈ బ్రాహ్మణ జీవితంలో అప్రాప్తి వస్తువు ఏదీ లేదు. ఇలా అనుభవం చేసుకుంటున్నారు కదా? సదా సౌభాగ్యం యొక్క తిలకం, భాగ్యం యొక్క సితార మెరుస్తుంది కదా? మెరుపు యొక్క శాతం ఎంత ఉంది? మెరుపు అయితే అందరిలోను ఉంది కానీ శాతాన్ని అనుసరించి నెంబర్‌వారీగా ఉన్నారు. విదేశీయుల నెంబర్ ఏమిటి? విజయీ మాలలో నెంబర్ ఉంది కదా! దేశం వారైనా, విదేశం వారైనా మాల ఒక్కటే. ఎవరైతే సదా సౌభాగ్యం మరియు భాగ్యానికి అధికారులుగా ఉంటారో వారే విజయీ మాలకు కూడా అధికారులు.

బాప్‌దాదాకి విశేషమైన పని ఏమిటంటే సదా పిల్లల మాల జపిస్తూ ఉంటారు. బాబా మాల ఆత్మలు జపిస్తారు కానీ పిల్లల మాల పరమాత్మ జపిస్తారు. మరి ఎవరు భాగ్యశాలులు అయ్యారు? మంచిది.

**ఈవిధంగా సదా సౌభాగ్యశాలులకు, సదా శ్రేష్ట భాగ్యానికి అధికారులకు, సదా తోడుని నిలుపుకునే వారికి, సదా స్మృతి తిలకధారులకు, మర్యాదా సంపన్న శ్రేష్ట ఆత్మలకు, విశ్వ కళ్యాణకారి ఆత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**


Created by Universal Document Converter

# గౌరవం ఇవ్వటమే గౌరవం తీసుకోవటం.....25-1-79

సర్వులకు తండ్రి, శిక్షకుడు, మరియు సద్గురువు అయిన శివబాబా మాట్లాడుతున్నారు:-

ఈరోజు భాగ్య విధాత బాబా సర్వ భాగ్యశాలీ పిల్లలను చూసి విశేషంగా ఆది నుండి అంతిమం వరకు ఒక విషయం యొక్క రికార్డ్ చూస్తున్నారు. ఏ విషయం? గౌరవం యొక్క రికార్డ్ చూస్తున్నారు. గౌరవం అనేది బ్రాహ్మణ జీవితానికి వృద్ధి కళకు సాధనం. ఎవరైతే గౌరవాన్ని ఇస్తారో ఆ విశేష ఆత్మ వర్తమాన సమయంలో మరియు జన్మ జన్మాంతరాలు ఇతరాత్మల ద్వారా గౌరవం పొందటానికి పాత్రులుగా అవుతారు. బాప్‌దాదా కూడా సాకార సృష్టిపై పాత్రను అభినయిస్తూ ఆది కాలం నుండి పిల్లలకి గౌరవం ఇచ్చారు. పిల్లలని స్వయం కంటే శ్రేష్టంగా భావించి పిల్లల ముందు స్వయం సమర్పణ అయిపోయారు. మొదట పిల్లలు, తర్వాత బాబా అంటూ పిల్లలను శిరోకిరీటాలుగా చేసారు. పిల్లలే డబల్ పూజ్యులుగా అవుతారు, పిల్లలే బాబాని ప్రత్యక్షం చేయటానికి నిమిత్తం అవుతారు. బాబా కూడా ఆది కాలం నుండి గౌరవం ఉంచుకున్నారు. అలాగే తండ్రిని అనుసరించే పిల్లలు ఆది నుండి తమ గౌరవం యొక్క రికార్డ్ చాలా మంచిగా ఉంచుకుంటూ వచ్చారు. ప్రతి ఒక్కరు మిమ్మల్ని మీరు పరిశీలించుకోండి- మా యొక్క రికార్డ్ యొక్క ఎలా ఉంది? అని.

గౌరవం ఉంచుకోవటంలో మొదటి విషయం. 1. బాబాపై గౌరవం 2. బాబా ద్వారా లభించిన జ్ఞానంపై గౌరవం 3. స్వయంపై గౌరవం 4. సంపర్కంలోకి వచ్చే బ్రాహ్మణాత్మలు అయినా కానీ అజ్ఞానీ ఆత్మలు అయినా కానీ వారిపై కూడా గౌరవం ఉంచుకోవాలి. ఈ నాలుగు విషయాలలో మిమ్మల్ని మీరు పరిశీలించుకోండి. మా రికార్డ్ ఎలా ఉంది? అని. నాలుగు విషయాలలో ఎన్ని మార్కులు వచ్చాయి? నాలుగు విషయాలలో సంపన్నంగా ఉన్నానా లేక శక్తిననుసరించి కొన్నింటిలో తక్కువగా, కొన్నింటిలో ఎక్కువగా అలా ఉన్నారా?

మొదటి విషయం-బాబాపై గౌరవం-అంటే బాబా ఎవరో, ఎలాంటివారో ఆ స్వరూపంతో యదార్థంగా గుర్తించి బాబాతో సర్వ సంబంధాలు యొక్క మర్యాదలను నిలుపుకోవాలి. తండ్రి సంబంధంతో బాబాకి గౌరవం ఇవ్వటం అంటే బాబాని అనుసరించాలి. శిక్షకుని సంబంధంతో గౌరవం అంటే సదా చదువులో నిత్యం చదువుకోవాలి మరియు ఖచ్చితంగా ఉండాలి. చదువు యొక్క అన్ని సబ్జక్టులపై పూర్తి ధ్యాస పెట్టుకోవాలి. సద్గురువు సంబంధంతో గౌరవం అంటే సద్గురువు యొక్క ఆజ్ఞ, దేహ సహితంగా దేహం యొక్క సర్వసంబంధాలను మర్చిపోయి ఆత్మిక స్థితిలో అంటే సద్గురువు సమానంగా నిరాకారి స్థితిలో స్థితులు అవ్వాలి. సదా తిరిగి ఇంటికి వెళ్ళిపోవటానికి సిద్ధంగా ఉండాలి.అలాగే ప్రియుడు సంబంధంతో గౌరవం ఇవ్వటం అంటే ప్రతి సంకల్పం మరియు సెకనులో ఒకే సంలగ్నతతో ప్రేయసిగా ఉండాలి. నీతోనే తింటాను, నీతోనే ప్రతి కర్మలో సదా సాంగత్యంలో ఉంటాను, ఇలా నమ్మకదారి అవ్వాలి. సఖుడు లేదా బంధువు సంబంధంతో గౌరవం ఉంచుకోవటం అంటే సదా అన్ని విషయాలలో తోడుని అనుభవం చేసుకోవాలి. ఇలా సర్వసంబంధాల సంబంధం నిలుపుకోవటమే గౌరవం ఇవ్వటం. గౌరవం ఉంచుకోవటం అంటే ఒక్క బాబా తప్ప మరెవ్వరు లేరు అని ఏదైతే చెప్తున్నారో అలా ఉండాలి. బాబా చెప్పగానే పిల్లలు చేసేయాలి. అడుగులో అడుగు వేసి నడవాలి.మన్మతం లేదా పరమతం

Created by Universal Document Converter

బుద్ధి ద్వారా ఎలా సమాప్తి చేయాలంటే ఆ విషయం లేనట్లుగా ఉండాలి. మన్మతం లేక పరమతం సంకల్పంలో టచ్ అవ్వటమనేది స్వప్నమాత్రంగా కూడా ఉండకూడదు అంటే అవిద్యాగా ఉండాలి, కేవలం ఒకని శ్రీమతమే బుద్ధిలో ఉండాలి. విన్నా బాబాతోనే, మాట్లాడినా బాబాతోనే, చూసినా బాబానే, నడచినా బాబాతోనే, ఆలోచించినా బాబా విషయాలే, చేసినా బాబా చెప్పిన శ్రేష్ఠ కర్మనే చేయాలి. దీనినే బాబాపై గౌరవం యొక్క రికార్డు అని అంటారు. ఈవిధంగా పరిశీలించుకోండి-మొదటి విషయంలో మొదటి తరగతిలో ఉన్నానా లేక రెండవ తరగతిలో ఉన్నానా? అని. అఖండంగా ఉందా లేక ఖండితం అయిపోయిందా? అచంచలంగా ఉందా లేక మాయా పరిస్థితులననుసరించి గౌరవం యొక్క రికార్డు అలజడిలోకి వచ్చిందా లేక రేఖ సదా తిన్నగా ఉందా లేక వంకరగా ఉందా? అని.

రెండవ విషయం - జ్ఞానంపై గౌరవం అంటే ఆది నుండి ఇప్పటి వరకు ఏవైతే మహావాక్యాలు చెప్పారో ఆ ప్రతి మహావాక్యాలపై అచంచల నిశ్చయం ఉండాలి. ఎలా అవుతుంది? ఎప్పుడు అవుతుంది? అవ్వాల్సిందే, ఇది సత్యమే కానీ ఇలా ప్రశ్నలు రావటం అంటే సూక్ష్మ సంకల్పంలో సంశయం రావటం. ఇది కూడా జ్ఞానాన్ని అగౌరవ పరచినట్లే. ఈ రోజుల్లో అల్పకాలిక చమత్కారం చూపించేవారు అంటే బాబా నుండి వంచితం చేసేవారు, యదార్ధం నుండి దూరం చేసే పేరుకి మహానాత్మలుగా పిలవబడేవారిని సత్యవచన మహా రాజులు అంటారు. కానీ సద్గురువు, మహాన్ ఆత్మల రచయిత అయిన పరమపిత యొక్క సత్యమైన జ్ఞానంలో ప్రశ్నలు రావటం లేదా సంకల్పాలు రావటం ఇది కూడా రాయల్ రూపం యొక్క సంశయం అంటే జ్ఞానాన్ని అగౌరవ పరచినట్లు. ఒకటి - స్పష్టంగా అర్థం చేసుకోవటానికి ప్రశ్నలు వస్తాయి. రెండు - సూక్ష్మ సంశయంతో ప్రశ్నలు రావటం. ఇది కూడా అగౌరవ పరచినట్లు. బాబా అయితే అలా చెప్తారు కానీ అలా అవ్వటం అసంభవం, కష్టం అనుకుంటే ఆ సంకల్పం కూడా ఏ ఖాతాలోకి వెళ్తుందో పరిశీలించుకోండి.

మూడవ విషయం-స్వయంపై గౌరవం అంటే బాబా ద్వారా ఈ అలౌకిక శ్రేష్ఠ జీవితం లేదా బ్రాహ్మణ జీవితానికి ఏవైతే బిరుదులు మరియు అనేక గుణాలు మరియు కర్తవ్యాల ఆధారంగా ఏ స్వరూపానికి లేదా స్థితికి మహిమ ఉందో స్వదర్శన చక్రధారులు, జ్ఞాన స్వరూపం లేదా ప్రేమ స్వరూపం, ఫరిస్తా అని బాబా జ్ఞానం ఆధారంగా ఏవైతే బిరుదులు ఇచ్చారో అలా స్వయాన్ని అనుభవం చేసుకోవాలి లేదా అటువంటి స్థితిలో స్థితులవ్వాలి. మనం ఎలాంటి వాళ్ళమో అలాగే తెలుసుకుని భావించి నడవాలి. ఎవరు అంటే శ్రేష్ఠాత్మను, డైరెక్ట్ బాబా సంతానాన్ని, అనంతమైన ఆస్తికి అధికారిని, మాస్టర్ సర్వ శక్తివంతుడిని ఇలా మనం ఎలాంటి వాళ్ళమో అలా భావించి నడవాలి. దీనినే స్వయంపై గౌరవం అని అంటారు. నేను బలహీనుడిని, నాలో ధైర్యం లేదు, బాబా అంటున్నారు కానీ నేను తయారుకాలేను, డ్రామాలో నా పాత్ర వెనుకే ఉంది. ఎంత ఉందో అంతే మంచిది. ఇలా స్వయం బలహీనం అవ్వటం కూడా స్వయాన్ని అగౌరవ పరచుకున్నట్లు. అందువలన స్వయంపై గౌరవం యొక్క రికార్డ్ ఎలా ఉంది అని పరిశీలించుకోండి.

నాల్గవ విషయం - సంబంధ సంపర్కాలలోకి వచ్చే ఆత్మలపై గౌరవం అంటే మన దగ్గరికి వచ్చిన ప్రతి ఆత్మపై అంటే బ్రాహ్మణాత్మ అయినా, అజ్ఞాని ఆత్మ అయినా కానీ ప్రతి ఆత్మపై శ్రేష్ఠభావన అంటే ఉన్నతంగా చేసే భావన మరియు ముందుకు తీసుకువెళ్ళే భావన, విశ్వ కళ్యాణం యొక్క కామన ఉండాలి. ఈ ధారణలతో ప్రతి ఆత్మ యొక్క సంపర్కంలోకి


Created by Universal Document Converter

రావాలి. ఇదే గౌరవం ఉంచుకోవటం. సదా ఆత్మ యొక్క గుణాలను లేదా విశేషతలను చూడాలి. అవగుణాలను చూస్తూ కూడా చూడకూడదు. మీ యొక్క ఉన్నతమైన శుభవృత్తి ద్వారా, శుభ చింతక స్థితి ద్వారా, ఇతరాత్మల అవగుణాలను కూడా పరివర్తన చేయాలి. దీనినే అంటారు ఒక ఆత్మ ఇంకొక ఆత్మకి ఇచ్చే గౌరవం అని. సదా మీ స్మృతి యొక్క సమర్థత ద్వారా ఇతర్మాతలకు సహయోగం అవ్వటమే గౌరవం. సదా మొదట మీరు అనే మంత్రాన్ని సంకల్పంలో మరియు కర్మలోకి తీసుకురావాలి. ఎవరి అవగుణాన్ని లేదా బలహీనతను అయినా మీ అవగుణం లేదా మీ బలహీనతగా భావించి దానిని వర్ణన చేయడానికి బదులు, వ్యాపింపచేయడానికి బదులు దానిని మనలో ఇముడ్చుకోవాలి మరియు పరివర్తన చేయాలి. దీనినే గౌరవం అంటారు. ఎవరి బలహీనత యొక్క పెద్ద విషయాన్ని అయినా కానీ చిన్నదిగా చేయాలి. పర్వతాన్ని రాయిగా చేయాలి కానీ రాయిని పర్వతంగా చేయకూడదు. దీనినే గౌరవం అంటారు. బలహీనమైన వారిని శక్తిశాలిగా చేయాలి. సాంగత్యం యొక్క రంగులోకి రాకూడదు. సదా ఉత్సాహ, ఉల్లాసాలలోకి తీసుకురావాలి. దీనినే గౌరవం ఇవ్వటం అంటారు. ఇలా ఈ నాల్గవ విషయంలో కూడా ఎన్ని మార్కులు వచ్చాయి అని పరిశీలించుకోండి. అర్థమైందా ఎలా గౌరవం ఇవ్వాలో? ఇలాగే నాలుగు విషయాలలో గౌరవాన్ని మంచిగా ఉంచుకున్నవారే విశ్వంలో ఆత్మల ద్వారా గౌరవం పొందటానికి పాత్రులుగా అవుతారు అంటే ఇప్పుడు విశ్వకళ్యాణకారీ రూపంలో మరియు భవిష్యత్తులో విశ్వ మహారాజు రూపంలో మరియు మధ్యలో శ్రేష్ఠ పూజ్యరూపంలో ప్రసిద్ధం అవుతారు. అందువలన విశ్వ మహారాజుగా అవ్వాలంటే రికార్డ్ కూడా ఇలా తయారుచేసుకోండి. గౌరవం ఇవ్వటమే గౌరవం తీసుకోవటం. ఇవ్వటమే తీసుకోవటం అయిపోతుంది. ఒకటి ఇవ్వటం అంటే పది పొందటం. సహజమే కదా!

కర్ణాటక వారు సదా బాబాకి స్నేహమూర్తిగా ఉంటారు. కర్ణాటక భూమి చాలా సహజమైనది. భావన కారణంగా ఫలం ఇస్తుంది. అందువలన ఎక్కువ వృద్ధి అవుతుంది. కర్ణాటక భూమికి సహజంగా సందేశం లభించే వరదానం డ్రామానుసారం గా లభించింది. ఈ భూమి నుండి విశేషాత్మలు కూడా సహజంగా వస్తారు. కానీ ఇప్పుడు ఇక ముందు ఏమి చేయాలి? ఏదైతే వృద్ధి అవుతుందో దానిని విధి పూర్వకంగా విడిపించాలి. సర్వ శక్తుల ఆధారంగా పాలనలో సదా మహా వీరులుగా చేయాలి. స్నేహం మరియు శక్తి యొక్క సమానత ఉంచుకునే విశేషతను తీసుకురావాలి. భోళానాథుడైన బాబా పిల్లలు భోళా పిల్లలు మంచివారు. దీపపు పురుగులు మంచివారు. బాప్‌దాదాకి ఇష్టమైనవారు. ఇప్పుడు బాబాకి ప్రియమైనవారితో అవ్వటంతో పాటు లోకానికి ప్రియమైనవారిగా కూడా అవ్వాలి. మంచిది.

**సదా బాబాని అనుసరించేవారికి, ఆజ్ఞాకారి,నమ్మకదారి, విశ్వాసపాత్రులకు,సదా మహాదాని,వరదాని అంటే విశ్వకళ్యాణకారి,ప్రతి ఆత్మకు గౌరవం ఇసస్తూ ముందుకు తీసుకువెళ్ళేవారికి, సదా శుభచింతకులైన ఆత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**



Created by Universal Document Converter

# సర్వబంధనాలనుండి ముక్తిఅయ్యేయుక్తి...... 30-1-79

సర్వ బంధనాల నుండి ముక్తి నిచ్చే ముక్తేశ్వరుడైన శివబాబా త్రికాలదర్శి, సాక్షి దృష్టి పిల్లలతో మాట్లాడుతున్నారు:-

ఈరోజు బాప్‌దాదా సర్వ స్నేహి, ప్రియమైన పిల్లలను చూసి హర్షిస్తున్నారు. ఎలాగైతే బాప్‌దాదా దూరదేశం నుండి పిల్లలను కలుసుకోవటానికి వస్తున్నారో అలాగే పిల్లలు కూడా దూర దేశం నుండి బాబాను కలుసుకునేటందుకు వస్తున్నారు. ఈ అలౌకిక కలయిక అంటే బాబా మరియు పిల్లల కలయిక మొత్తం కల్పంలో ఈ సంగమయుగంలోనే జరుగుతుంది. ఇప్పుడు లేకున్నా మరెప్పుడు లేదు. బాప్‌దాదా పిల్లలందరి విశేష ధారణలను చూస్తున్నారు. వినటం అయితే జన్మ జన్మాంతరాల నుండి వింటున్నారు కానీ ఈ అలౌకిక జన్మలో అంటే బ్రాహ్మణ జీవితం యొక్క విశేషత - ధారణా స్వరూపంగా అవ్వటం. కనుక బాప్‌దాదా ఫలితాన్ని చూస్తున్నారు. ప్రతి ఒక్క బ్రాహ్మణ బిడ్డ కర్మ చేసే ముందు త్రికాలదర్శి స్థితిలో స్థితులై మూడు కాలాలను తెలుసుకునే వారిగా అయ్యి కర్మ యొక్క ఆది, మధ్య, అంత్యాలను తెలుసుకుని కర్మ చేస్తున్నారా మరియు కర్మ చేసే సమయంలో సాక్షి దృష్టితో పాత్రను అభినయిస్తున్నారా? ఇలా పాత్రను అభినయించేవారు వర్తమానంలో మరియు భవిష్యత్తులో కూడా పూజ్య స్వరూపంగా అయ్యి అనేక ఆత్మల ముందు ఉదాహరణ రూపంలో అవుతారు. త్రికాలదర్శి, సాక్షి దృష్టి మరియు ఉదాహరణ రూపం. ఈ మూడు స్థితులలో ఇప్పుడు ఎక్కడి వరకు చేరుకున్నారు? సాకార బాబాని ఎలా చూసారో అలా బాబాను అనుసరిస్తున్నారా? ప్రతి కర్మ త్రికాలదర్శిగా అయ్యి చేస్తే ఎప్పుడు ఏ కర్మ వికర్మగా అవ్వదు. సదా సుకర్మలే జరుగుతాయి. త్రికాలదర్శిగా అవ్వని కారణంగానే వ్యర్థ కర్మ లేదా పాప కర్మ జరుగుతుంది.అలాగే సాక్షి దృష్టిలో ప్రతి కర్మ చేస్తే ఏ కర్మ బంధనలో చిక్కుకుని కర్మ బంధనీ ఆత్మగా అవ్వరు. కర్మ ఫలం శ్రేష్టంగా ఉన్న కారణంగా కర్మ సంబంధంలోకి వస్తారు కానీ కర్మ బంధనలోకి రారు. సదా కర్మ చేస్తూ కూడా అతీతంగా మరియు బాబాకి ప్రియంగా అనుభవం చేసుకుంటారు. ఇటువంటి ఆత్మలు ఇప్పుడు కూడా అనేకాత్మల ముందు ఉదాహరణగా అవుతారు. వీరిని చూసి అనేకాత్మలు కూడా కర్మయోగిగా అయిపోతారు. మరియు భవిష్యత్తులో కూడా పూజ్యనీయంగా అవుతారు. ఇలా బాబా సమానంగా అయ్యారా? బంధన ముక్త ఆత్మగా అయ్యారా? సర్వ సంబంధాలు బాబాతో జోడించటం అంటే సర్వ బంధనాల నుండి ముక్తి అవ్వటం. అనేక జన్మల యొక్క, అనేక రకాల బంధనాలను సమాప్తి చేసుకునే సహజ సాధనం - బాబాతో సర్వ సంబంధాలు జోడించటం. ఒకవేళ ఏ బంధన అయినా అనుభవం అవుతుంది అంటే దానికి కారణం బాబాతో సంబంధం లేదు. బాప్‌దాదా ఫలితాన్ని చూస్తున్నారు- ఇప్పటి వరకు ఎవరెవరు బంధనయుక్తులుగా ఉన్నారు అని. దేహ బంధనకు కారణం- ఆత్మ యొక్క సంబంధం బాబాతో జోడించబడి లేదు. బాబా స్మృతి మరియు ఆత్మ స్మృతి ధారణ అవ్వలేదు. మొదటి పాఠమే కచ్చాగా ఉంది. సెకనులో దేహానికి అతీతంగా అయ్యే అభ్యాసం సెకనులో దేహ బంధన నుండి ముక్తి చేస్తుంది. స్విచ్ వేయగానే భస్మం అయిపోతుంది.ఎలాగైతే వైజ్ఞానిక సాధనాల ద్వారా కూడా వస్తువు ఒక్క సెకనులో పరివర్తన అయిపోతుందో అలాగే శాంతి శక్తి ద్వారా, ఆత్మిక సంబంధం ద్వారా బంధనాలు సమాప్తి అయిపోతాయి. ఇప్పటికి ఇంకా మొదటి స్థితి అయిన దేహ బంధనలో ఉంటే ఏమంటారు?

Created by Universal Document Converter

ఇప్పటి వరకు ఇంకా మొదటి తరగతిలోనే ఉన్నారా? ఎలాగైతే విద్యార్థులు కూడా చదువులో బలహీనంగా ఉంటే అనేక సంవత్సరాలు ఒకే తరగతిలో ఉంటారు. అలాగే ఆలోచించండి, ఈశ్వరీయ చదువు యొక్క అంతిమ సమయం నడుస్తుంది. ఇప్పటికి దేహ సంబంధాలు అనే మొదటి తరగతిలోనే ఉంటే ఆ విద్యార్థిని ఏమంటారు? ఏ వరుసలోకి వస్తారు? పొందేవారి వరసలోకి వస్తారా లేదా చూసేవారి వరసలోకి వస్తారా? ఇప్పటి వరకు ఇంకా మొదటి తరగతిలోనే కూర్చోలేదు కదా? పరధర్మంలో స్థితులవ్వటం సహజమా లేక స్వధర్మంలో స్థితులవ్వటం సహజమా? స్వధర్మం అంటే ఆత్మిక స్వరూపం. పరధర్మం అంటే దేహ స్వరూపం. ఏది సహజంగా అనుభవం అవుతుంది? మీ పేరు సహజ రాజయోగి అని. అలా అనుభవం అవుతుందా లేక పేరు మరియు పనిలో తేడా వస్తుందా?

ఈ రోజు బాప్‌దాదా సదా సర్వ భాగ్యాలను చూస్తున్నారు. బాబా ఎలాగైతే భాగ్యాలన్నింటినీ చూసి హర్షిస్తున్నారో అలాగే మీరందరూ కూడా స్వయం యొక్క భాగ్యాన్ని చూసుకుని హర్షిస్తున్నారా? చిన్న చిన్న విషయాలలో భాగ్యాన్ని మరిచి పోవడం లేదు కదా? ఈ చిన్న చిన్న విషయాలన్నీ ఏమిటి? భక్తులకు మీరు చెప్తారు కదా పూజలు మొదలైనవి బొమ్మలాట అని, బొమ్మల పూజ, బొమ్మలాట అని అనగా జన్మనిస్తారు అలంకరిస్తారు, పూజిస్తారు తిరిగి ముంచేస్తారు. దీనిని మీరు బొమ్మల పూజ లేదా బొమ్మలాట అని అంటారు. అదే విధంగా మాస్టర్ బాగ్య విధాత పిల్లలు కూడా ఇలాంటి చిన్న చిన్న విషయాల యొక్క బొమ్మలాట చాలా ఆడుతున్నారు. అవి వాస్తవ విషయాలు కావు కానీ కర్మల ఖాతాను పూర్తి చేయడానికి లేదా ధారణలకు పరీక్ష పెట్టడానికి లేదా మీ స్థితిని పరిశీలించటానికి ఈ విషయాలు జీవితంలో కొత్త కొత్త రూపాల్లో వస్తుంటాయి. ఇవి నిర్జీవ విషయాలు, వికార విషయాలు. కానీ ఇలాంటివి ఎదురుగా వచ్చినప్పుడు జడమూర్తుల్లో ప్రాణం నింపినట్టుగా వీటిని కూడా చాలా విస్తారం చేస్తున్నారు. ఒక్కోసారి ఈర్ష్య అనే బొమ్మ, ఒక్కొక్కసారి అహంకారం అనే బొమ్మ, ఒక్కొక్క సారి అనుమానం అనే బొమ్మ, ఒక్కొక్క సారి ఆవేశం అనే బొమ్మ, ఒక్కొక్క సారి గర్వం అనే బొమ్మ అనగా విగ్రహాలను తయారు చేసి ఆ విషయాలనే బొమ్మల్లో ప్రాణం నింపుతున్నారా? ఇదే సత్యమని అనుభవం చేసుకుంటున్నారు


Created by Universal Document Converter

మరియు చేయిస్తున్నారు. ఇదే సరైన విషయమే అని ప్రాణం నింపుతున్నారు. ఆ తరువాత ఏం చేస్తున్నారు? మీ పాట ఒకటి ఉంది కదా "మునిగిపో మునిగిపో" అని. అలాగే మీరు కూడా ఏం చేస్తున్నారు. ఆ విషయమనే విగ్రహానికి ముందు వెనుక అనేక స్మృతులతో బాగా అలంకరిస్తున్నారు. దాంతో పాటు అక్కడ దేవికి లేదా విగ్రహానికి ఎలాగైతే నైవేద్యం పెడతారో అలాగే ఇక్కడ కూడా మీరు ఏ నైవేద్యం పెడుతున్నారు. జ్ఞాన విషయాలను వ్యతిరేక రూపంతో ఆలోచిస్తున్నారు అనగా వాటిని నైవేద్యంగా పెడుతున్నారు. ఇదిలా జరుగుతూనే ఉంటుంది ఇదైతే అందరిలోనూ ఉంది డ్రామానుసారం అందరూ పురుషార్థులే, కర్మాతీతంగా అంతిమంలో తయారవుతాం. ఇలా జ్ఞానము యొక్క రకరకాల వెరైటీ పాయింట్లతో రోజూ నైవేద్యం పెట్టి వాటిని గట్టిగా చేస్తున్నారు, పక్కా చేస్తున్నారు. మొదట పచ్చిగా ఉన్నదానిని భోజనం నైవేద్యంగా పెట్టి పక్కా చేస్తున్నారు. ఆ తరువాత ఆ పాయింట్లను అనగా ఆ నైవేద్యాన్ని ఒంటరిగా తినడం లేదు, తోటివారికి కుటుంబీకులను అనగా పరివారంలో ఇతర సహయోగులను కూర్చుండబెట్టి వారి బుద్ధికి కూడా ఈ భోజనాన్ని స్వీకరింపచేస్తున్నారు. కానీ అంతిమంలో ఏమి చేయాల్సి ఉంటుంది. జ్ఞాన సాగరుడైన బాబా యొక్క స్మృతిలో జరిగిపోయిందేదో జరిగిపోయిందని జ్ఞాన సాగరుని యొక్క అలలో, స్వ ఉన్నతి యొక్క అలలో హైజంప్ చేసే అలలో స్మృతి స్వరూపం యొక్క స్మృతి అలల్లో మాస్టర్ జ్ఞాన సాగర స్వరూపం యొక్క అలల్లో ఇలా అనేక అలల మధ్యలో ఈ బొమ్మలను లేదా విగ్రహాలను ముంచేయవలసి ఉంటుంది. కానీ ఈ మొత్తం సమయాన్ని ఏమంటారు? భక్తిలో వాళ్లకు చెప్తారు కదా సమయం వ్యర్థం, ధనం వ్యర్థం అని అలాగే ఈ బొమ్మలాటలో సంగమయుగీ సర్వ శ్రేష్ఠ సమయం మరియు జ్ఞానం లేదా శక్తుల ఖజానాలను వ్యర్థం చేసుకోవడమే. కనుక ఈ చిన్న చిన్న విషయాలు ఏమయ్యాయి బొమ్మలాట. ఈ ఆటలో మిమ్మల్ని మీరు బిజీ చేసుకోకండి. సదా ఈ శ్రేష్ఠ భాగ్యాన్ని చూసుకోండి.

వర్తమాన సమయానుసారంగా ఇప్పుడు వానప్రస్థ స్థితికి సమీపంగా ఉన్నారు. వానప్రస్థీలు బొమ్మలాట ఆడరు. వాన ప్రస్థీలు ఏకాంతంగా మరియు స్మరణలోనే ఉంటారు. మీరందరూ బేహద్దు వానప్రస్థీలు సదా ఒకని అంతంలోనే అనగా నిరంతరం ఏకాంతంలో సదా స్మృతి స్వరూపులుగా అవ్వండి. ఇదే బేహద్ వానప్రస్థీ స్థితి (బాప్‌దాదా మూడు నిమిషాలు డ్రిల్ చేయించారు) ఈ స్థితి మంచిగా అనిస్తుందా? ఏది ఇష్టంగా ఉంటుందో అది ఎప్పుడూ స్మృతి ఉంటుంది. ఇప్పుడు బాబా లేదా మీరు ఏమి కోరుకుంటున్నారు? ఒకే విషయం కోరుకుంటున్నారు. తండ్రి మరియు పిల్లలు సమానం అయిపోవాలని. సదా స్మృతిలో లీనం అయి ఉండాలి. లీనమై ఉండడమే కోరుకోవడం లేదు లీనమై ఉండటమే కాదు సమానంగా అవ్వటమే లీనమవడం అర్థమైందా ? బాబా ఏం కోరుకుంటున్నారో మరియు మీరేం కోరుకుంటున్నారో. ఈ సీజన్ స్వరూపాన్ని చూసేదా లేక కేవలం వినేదా సమయం ఏమని పిలుస్తుందో తరువాత చెబుతాను. భక్తులు ఏమని పిలుస్తున్నారో దు:ఖీ అశాంతీ ఆత్మలు ఏమని పిలుస్తున్నారో, ధర్మ నేతలు, వైజ్ఞానికులు, రాజనేతలు ఏమని పిలుస్తున్నారో ప్రకృతి కూడా ఏమని పిలుస్తుందో అన్నీ తరువాత చెబుతాను. ఓ ఉపకారీ ఆత్మలని అందరూ పిలుస్తున్నారు ఆ పిలుపు వినిపిస్తుందా లేక బొమ్మలాటలోనే బిజీగా ఉన్నారా? మంచిది. అందరి పిలుపులు తరువాత చెబుతాను. మీరు కూడా అమృత వేళలో పిలుపులు వినండి.

**సదా శ్రేష్ఠ భాగ్యాన్ని స్మరణ చేసేవారికి, సదా బాబా సమానంగా స్మృతిలో లీనమై నిరంతరం ఏకాంత వాసీగా ఉండేవారికి, ప్రతి ఘడియను సఫలం చేసుకునే సఫలతా మూర్తులకు, భక్తి యొక్క ఆటను సమాప్తి చేసి మాస్టర్ జ్ఞాన సాగర స్వరూపంగా స్మృతి మరియు సమర్థ స్వరూపంగా అయ్యే వారికి ఇటువంటి పదమాపద భాగ్యశాలీ పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియ స్మృతులు మరియు నమస్తే.**

Created by Universal Document Converter

# విశ్వపరివర్తన కొరకు అందరికీ ఒకే వృత్తి ఉండటం అవసరం...21-11-79

ఈరోజు బాప్‌దాదా నలువైపుల ఉన్న పిల్లల యొక్క చైతన్య చిత్రం ద్వారా లేదా ప్రతి ఒక్కరి ముఖం ద్వారా విశేషంగా రెండు విషయాలు పరిశీలిస్తున్నారు. ప్రతి ఒక్కరు సెన్స్ మరియు ఎసెన్స్‌లో ఎంత వరకు సంపన్నం అయ్యారు అనగా జ్ఞాన సంపన్నంగా మరియు సర్వశక్తి సంపన్నంగా ఎంత వరకు అయ్యారని చూస్తున్నారు. దీనినే రూపం మరియు గుణం అని అంటారు. అనగా జ్ఞానం మరియు శక్తి రెండూ సంపన్నంగా ఉండాలి. ఈరోజు బాప్‌దాదా ఆత్మిక వ్యాయామం చేయిస్తున్నారు. సంఘటిత రూపంలో ఒక్క సెకండులో ఒకే వృత్తి ద్వారా, తరంగాల ద్వారా వాయుమండలాన్ని పరివర్తన చేయవచ్చు. ప్రతి ఒక్కరు వ్యక్తిగతంగా నెంబరువారీగా తమ తమ పురుషార్థాన్ని అనుసరించి మరియు మహారథీలు కూడా తమ తరంగాల ద్వారా వాయుమండలాన్ని పరివర్తన చేస్తూ ఉన్నారు. కానీ విశ్వపరివర్తనలో సంపూర్ణ కార్యం యొక్క సమాప్తిలో సంఘటితంగా ఒకే వృత్తి మరియు తరంగాలు కావాలి. కొద్దిమంది మహాన్ ఆత్మల యొక్క లేదా తీవ్ర పురుషార్థి మహారథీ పిల్లల యొక్క వృత్తి లేదా తరంగాల ద్వారా అక్కడక్కడ సఫలత లభిస్తూ ఉంటుంది కానీ ఇప్పుడు అంతిమంలో బ్రాహ్మణాత్మలందరి యొక్క ఒకే వృత్తి అనే వ్రేలు కావాలి. ఒకే సంకల్పం అనే వ్రేలు కావాలి. అప్పుడే బేహద్ విశ్వ పరివర్తన జరుగుతుంది. వర్తమాన సమయంలో విశేషంగా ఈ విషయం యొక్క అభ్యాసం కావాలి. సుగంధ భరిత వస్తువు సెకండులో తన సువాసనను ఏవిధంగా వెదజల్లగలదో, అంటే గులాబీ సెంటు వేయటం ద్వారా సెకండులో వాయుమండలం అంతటిలో గులాబీ సువాసన వ్యాపిస్తుంది. చాలా మంచి గులాబీ సువాసన వస్తుంది అని అందరూ అనుభవం చేసుకుంటారు. ఈ సువాసన ఎక్కడి నుండి వస్తుందో అని అందరి ధ్యాస అనుకోకుండానే అటు వెళ్తుంది. అదేవిధంగా భిన్న భిన్న శక్తుల యొక్క సువాసన అనగా శాంతి, ఆనందం, ప్రేమ యొక్క సువాసనను సంఘటిత రూపంలో సెకండులో వెదజల్లండి. ఆ సువాసన యొక్క ఆకర్షణ నలువైపుల ఉన్న ఆత్మలకు రావాలి. ఈ శాంతి యొక్క సువాసన లేదా తరంగాలు ఎక్కడి నుండి వస్తున్నాయి అని అనుకోవాలి. అశాంతిగా ఉన్న వారికి శాంతి లభిస్తే లేదా దప్పికగొన్న వారికి నీరు దొరికితే వారి కళ్ళు తెరుచుకుంటాయి, నిస్పృహ నుండి స్పృహలోకి వస్తారు. అదేవిధంగా ఈ శాంతి లేదా ఆనందం యొక్క సువాసన యొక్క తరంగాల ద్వారా గ్రుడ్డివారి సంతానం గ్రుడ్డివారు అయిన వారి యొక్క మూడవ నేత్రం తెరుచుకోవాలి. అజ్ఞానం అనే నిస్పృహ నుండి వారు ఎవరు? ఎవరి పిల్లలు? ఎటువంటి పరమ పూజ్య ఆత్మలో అనే స్పృహలోకి రావాలి. ఇటువంటి ఆత్మిక వ్యాయామం చేయగలరా?

ద్వాపరయుగి రజోగుణి ఋషులు, మునులు కూడా తమ తత్వ యోగశక్తి ద్వారా తమ చుట్టుప్రక్కల శాంతి తరంగాలను వెదజల్లగలుగుతున్నారు, వీరు కూడా మీ రచన. మీరు మాస్టర్ రచయితలు. వారు హద్దులోని అడవిని శాంతపరిచేవారు కానీ రాజయోగులైన మీరు బేహద్ అడవిలో శాంతి, శక్తి, ఆనందం యొక్క తరంగాలను వెదజల్లలేరా? ఇప్పుడు ఈ అభ్యాసం గురించి ధృడ సంకల్పం, నిరంతరం చేయాలనే సంకల్పం చేయండి. ప్రతి నెల అంతర్జాతీయ యోగాభ్యాసాన్ని అయితే ప్రారంభించారు కానీ ఇప్పుడు ఈ అభ్యాసాన్ని ఎక్కువ పెంచండి. జ్ఞాన స్వరూపం ద్వారా విహంగ మార్గం యొక్క సేవ చేస్తున్నారు. మేళాలు, కాన్ఫరెన్స్‌లు, లేదా


Created by Universal Document Converter

యోగశిబిరాలు పెడుతున్నారు. ఒకే సమయంలో సంఘటిత రూపంలో అనేకులకు సందేశం ఇస్తున్నారు. వార్తాపత్రికల ద్వారా, టీ.వి లేదా రేడియోల ద్వారా ఒకే సమయంలో అనేకులకు సందేశం ఇస్తున్నారు. అదేవిధంగా యోగబలం ద్వారా, శ్రేష్ట సంకల్ప బలం ద్వారా ఇటువంటి విహంగ మార్గ సేవ చేయండి. దీని గురించి కూడా కొత్త కొత్త ఆవిష్కరణలు చేయండి. జ్ఞానం మరియు యోగం రెండింటి ద్వారా సేవ సమానంగా జరిగినప్పుడే అంతిమ సమాప్తి అవుతుంది. దీని కొరకు సంఘటిత రూపంగా అందరూ చేయవలసిన పురుషార్థం ఏమిటి? తెలుసా? ఆ పురుషార్థం గురించే భక్తిమార్గంలో వర్ణన మరియు చిత్రం కూడా చూపిస్తారు. అది ఏమిటి? పురుషార్ధానికి సంబంధించిన చిత్రం లేదా మహిమ ఏది? సమాప్తి గురించి ఏ చిత్రాన్ని చూపించారు? స్థాపన యొక్క వర్ణనకు సంబంధించిన చిత్రం కూడా అదే మరియు సమాప్తి యొక్క చిత్రం కూడా అదే. బ్రహ్మ బ్రాహ్మణులతో పాటు కలిసి ఏమి చేశారు? యజ్ఞాన్ని రచించారు అంటే స్థాపన యొక్క చిత్రం కూడా ఇదే మరియు సమాప్తి కూడా యజ్ఞంలోనే. బ్రాహ్మణాత్మలందరు సంఘటిత రూపంలో స్వాహా అనే దృఢ సంకల్పం యొక్క ఆహుతి చేయటమే యజ్ఞం సమాప్తి అవ్వటం అంటే విశ్వ పరివర్తనా కార్యం సమాప్తి అవ్వటం. అయితే పురుషార్థం ఏమిటి? ఒకే మాట యొక్క పురుషార్థం, అది ఏమిటి? "స్వాహా". స్వాహా అయిపోయినప్పుడు హా హా కారాలకు బదులు ఆహా అని అంటారు. పరివర్తన అయిపోయింది కదా! ఈ మాట అంటుంటేనే మజా వస్తుంది. అయితే సర్వ విషయాలలో స్వాహా చేశానా? అని ఇప్పుడు మిమ్మల్ని మీరు అడగండి. స్వాహా చేయటం వస్తుందా? ఎప్పుడైతే సంఘటిత రూపంలో పాత స్వభావ సంస్కారాలనే నువ్వులు లేదా ధాన్యాన్ని స్వాహా చేస్తారో అప్పుడే యజ్ఞం సమాప్తి అవుతుంది. నువ్వులు మరియు ధాన్యాన్ని యజ్ఞంలో వేస్తారు కదా! యజ్ఞం సమాప్తి అవుతున్నప్పుడు అన్నింటినీ కలిపి స్వాహా చేసేస్తారు. అప్పుడే యజ్ఞం సఫలమవుతుంది. ఒక్క ఆహుతి అయినా తక్కువ అయితే మంచిది కాదు అని అనుకుంటారు. అంటే పురుషార్థం ఏమిటి? సంఘటిత రూపంలో స్వాహా చేయండి. ఇప్పుడు ఏం చేస్తున్నారు? స్వాహా చేయండి, సమాప్తి చేయండి అని ఎవరైనా చెప్పినా కానీ ఏమి చేస్తారు? స్వాహా చేయడానికి బదులు వాదన చేస్తారు. చర్చ జరుగుతుంది. ఆ వాదన చాలా బావుంటుంది. ఎందుకు? ఏవిధంగా? అనే విషయాల యొక్క వాదన జరుగుతుంది. ఇటువంటి వాదన లేదా మాటలు చాలా మాట్లాడుతున్నారు. వతనంలో బాప్‌దాదా దగ్గర ఉన్న రేడియోలో అలాంటి విషయాలు చాలా వస్తాయి. ఒకసారి ఒక స్టేషన్ నుండి, ఇంకోసారి ఇంకో స్టేషన్ నుండి వస్తాయి. ఆ సమయంలో చిత్రం లేదా వారి నటన ఏవిధంగా ఉంటుంది? మీ ప్రపంచంలో టి.విలో మిక్కీమౌస్ ఆట వస్తుంది కదా! అదేవిధంగా ఇక్కడ కూడా ఒకొక్కసారి నయనాలు పెద్దవి అయిపోతాయి, ఒకొక్కసారి నోరు పెద్దది అయిపోతుంది, ఒకొక్కసారి చాలా వేగంగా దిగిపోయే కళ యొక్క మెట్లను టకటకా దిగిపోతారు, ఒకొక్కసారి మాయా తుఫానులో ఎగిరిపోతారు, సమానత ఉంచుకోలేరు. ఇప్పుడిప్పుడే నవ్వుతారు, ఇప్పుడిప్పుడే ఏడుస్తారు... ఇలా బాప్‌దాదా కూడా అనేక ఆటలు చూస్తూ ఉంటారు. ఇది వింటుంటే ఎలాగైతే నవ్వు వస్తుందో అదేవిధంగా చేసే సమయంలో కూడా స్వయం గురించి స్వయం నవ్వు వస్తే ఈ ఆట సమాప్తం అయిపోతుంది. చెప్పాను కదా – స్వాహా చేయటం లేదు.

ఒకవేళ ఎవరిలోనైనా ఏ పాత సంస్కారం అయినా మిగిలిపోతే దానిని స్వయం స్వాహా చేయలేకపోతే సంఘటిత రూపంలో సహయోగిగా అవ్వండి. ఏవిధంగా? చేసేవారు చేస్తున్నా


Created by Universal Document Converter

లేదా మాట్లాడేవారు మాట్లాడుతున్నా కానీ వినేవారు లేదా చూసేవారు వినకుండా, చూడకుండా ఉంటే వారు చెప్పటం కూడా ఆపేస్తారు, చేయటం మానేస్తారు కదా! ఎవరైనా పాటలు పాడుతున్నారు లేదా నాట్యం చేస్తున్నారు కానీ వినేవారు లేదా చూసేవారు ఎవరూ లేకపోతే వారు పాడటం లేదా చేయటం ఆపేస్తారు కదా! కనుక ఈవిధంగా సహయోగం ఇవ్వండి. దీనినే స్వాహా అని అంటారు. ఎప్పుడైతే ఇటువంటి సహయోగిగా అవుతారో అప్పుడే సంఘటిత రూపంలో విశ్వపరివర్తన చేయగలరు. జ్ఞానంతో (సెన్స్) పాటు, శక్తి (ఎసెన్స్) కూడా కావాలి. కానీ సంప్రదింపుల్లోకి వస్తున్నప్పుడు, కార్యవ్యవహారంలోకి వస్తున్నప్పుడు, కర్మబంధన యొక్క ప్రవృత్తిలో లేదా శుద్ధ ప్రవృత్తిలోకి వస్తున్నప్పుడు జ్ఞానం యొక్క శాతం ఎక్కువగా ఉంటుంది కానీ శక్తి యొక్క శాతం తక్కువగా ఉంటుంది. సెన్స్ అంటే జ్ఞానం యొక్క పాయింట్స్ అంటే తెలివి; ఎసెన్స్ అంటే సర్వశక్తిస్వరూపం అంటే స్మృతి మరియు సమర్ధ స్వరూపం. కేవలం తెలివి ఒక్కటే ఉంటున్న కారణంగా జ్ఞానాన్ని వివాదంలోకి తీసుకువచ్చేస్తున్నారు. ఇదే జరుగుతుంది, ఇది ఇలా జరగవలసిందే అని అంటున్నారు. ఎసెన్స్ అంటే శక్తుల ఆధారంగా జ్ఞానం యొక్క విస్తారాన్ని ప్రత్యక్ష జీవితంలోకి సారరూపంగా తీసుకువస్తారు అందువలన విస్తారం లేదా వివాదం సమాప్తం అయిపోతాయి. కొద్ది సమయంలోనే స్వాహా అయిపోయి ఓహో నేను! ఓహో నా బాబా! అని లీనం అయిపోతారు. కనుక జ్ఞానం మరియు శక్తి రెండింటి యొక్క సమానత ఉంచుకోండి. అప్పుడు ప్రతి సెకండు స్వాహా అయిపోతూ ఉంటారు. సంకల్పం కూడా సేవ కోసం స్వాహా! మాట కూడా విశ్వ కళ్యాణం కోసం స్వాహా! ప్రతి కర్మ కూడా విశ్వపరివర్తన కోసం స్వాహా! అప్పుడు నాది అనే భావన అనగా పాత భావన స్వాహా అయిపోతుంది. బాబా మరియు సేవ - ఇవే మిగులుతాయి. కనుక ఏమి పురుషార్ధం చేయాలో అర్ధమైందా? మీ దేహ స్మృతి సహితంగా స్వాహా అయిపోవాలి. అప్పుడు ఒక్క సెకండులో తరంగాల ద్వారా వాయుమండలాన్ని పరివర్తన చేయగలరు. అర్ధమైందా?

**ఈవిధంగా సదా సమర్ధులు, సదా సర్వులను పరివర్తన చేయటంలో సహయోగి, జ్ఞానం మరియు శక్తి యొక్క సమానత ఉంచుకునేవారికి, విశ్వపరివర్తన అనే ఒకే సంలగ్నతలో ఉండేవారికి, బాబా మరియు సేవ తప్ప మరే విషయం లేదు అనే స్థితిలో నడిచేవారికి, బాబా సమాన మహానాత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**


Created by Universal Document Converter

# నమ్రత అనే కవచం ద్వారా స్నేహం మరియు సహయోగం లభిస్తాయి.....23-11-79

ఈరోజు సేవాధారీల గ్రూపు. మధువననివాసీయులు అంటే సేవాధారీలు. ఎలాగైతే బ్రహ్మాబాబా మొదటి నెంబర్ విశ్వ సేవాధారియో అలాగే మధువననివాసీయులు అంటే బేహద్ సేవాధారులు. బేహద్ సేవాధారులలో బేహద్ గుణాలు ఉంటాయి. బాబాని చూసారు కదా - చూడటం కూడా బేహద్ దృష్టితో, మాటలు కూడా బేహద్ మాటలు వినటం మరియు వినిపించటం. సంబంధ సంప్రదింపుల్లో కూడా బేహద్ సంబంధం, ప్రతి సంకల్పంలో కూడా బేహద్ కళ్యాణం ఎలా అవుతుంది అనేదే ఉండేది. సంస్కారంలో కూడా బేహద్ త్యాగం మరియు బేహద్ తపస్సు ఉండేవి. కేవలం రెండు లేదా నాలుగు గంటల తపస్సు కాదు. బేహద్ తపస్సు అనగా ప్రతి సెకను తపస్యా స్వరూపం, తపస్యా మూర్తి. మూర్తి మరియు ముఖంలో త్యాగం, తపస్సు మరియు సేవ సదా సాకారరూపంలో ప్రత్యక్షంగా చూసారు. బ్రహ్మాబాబా ఎలాగైతే మధువననివాసీయో మరియు మధువనం యొక్క బాబా అని అంటారు కదా! అటువంటి భూమిలో నివసించే మధువననివాసీయులు లేదా సేవాధారులు బ్రహ్మాబాబాను అనుసరిస్తున్నారు. ప్రజలు మధువన నివాసీయుల గుణాలను గానం చేస్తారు. మధువననివాసీయులు అంటే గుణ మూర్తులు. ఇలా బేహద్ స్థితిలో స్థితులై ఉన్నారా? అల్లా ఉద్దీన్ అద్భుత దీపమై నడుస్తున్నారా? అల్లా ఉద్దీన్ అద్భుత దీపం చాలా ప్రసిద్ధి కదా! ఈ దీపం ద్వారా ఏది చూడాలంటే అది చూడవచ్చు, ఏది పొందాలంటే అది పొందువచ్చు. అలాగే మధువన నివాసీయులు అల్లా ఉద్దీన్ దీపం లాంటి వారు. ఒక్క సెకనులో ఇంటిని మరియు రాజ్యాన్ని చూపించేవారు అంటే ముక్తి, జీవన్ముక్తి ఇచ్చేవారు. మహిమ అయితే ఇంత గొప్పగా ఉంది కానీ మిమ్మల్ని మీరు అంత గొప్పగా భావించి నడుస్తున్నారా? ఫలితంలో అందరికంటే మొదటి నెంబర్ మధువన నివాసీయులు రావాలా లేక వచ్చేశారా? ఎప్పటివరకు "కావాలి" అనే మాట ఉంటుందో లేదా ఇలా జరగాలి అని అంటారో అప్పుడు విశ్వంలోని సర్వాత్మల కోరికలను ఎలా పూర్తి చేయగలరు? ఎలాగైతే ఏదైనా శక్తివంతమైన బాంబ్ పడగానే మొత్తం భూమి అంతా మారిపోతుంది కదా. అలాగే మధువన నివాసీయులు కూడా ఈ అభ్యాసం అనే శక్తివంతమైన బాంబులను అంతర్భూమిలో తయారుచేయాలి వాటిని తిరిగి ఇక్కడే ప్రయోగించి చూడాలి. వస్తువు ఎంత శక్తివంతమైనదిగా ఉంటుందో అది అంత సూక్ష్మంగా ఉంటుంది. వస్తువు చిన్నదే ఉంటుంది కానీ చాలా పెద్ద పని చేస్తుంది. అలాగే తరంగాలు కూడా నాలుగువైపులా వ్యాపించేలా ఏదైనా క్రొత్త విషయం కనిపెట్టండి. అవ్వాల్సిందే అనే సంకల్పం అయితే అందరికీ ఉంది. కానీ ఎందుకు అవ్వటంలేదు? దానికి కారణం ఏమిటి? ప్రత్యక్షంగా జరగటంలో ఎందుకు లోపం వస్తుంది? "అవ్వాలి" అనే సంకల్పానికి అడ్డుపడే గోడ ఏది? ఒకవైపు ఇది అవ్వాలి అనే సంకల్పం వస్తుంది మరోవైపు ఇలా అంతిమ సమయంలో అవుతుంది అనే సంకల్పం కూడా వస్తుంది. ఇప్పుడు అందరూ ఇలాగే ఉన్నారు. ఇలాగే నడుస్తుంది... ఇలాంటి వ్యర్థ సంకల్పాలు అనే ఇటుకల గోడ అడ్డుగా వస్తుంది, అది పురుషార్థం యొక్క తీవ్రగతిని ఆపేస్తుంది. దీనిని ఒక దృఢ సంకల్పంతో దుమికి దాటేయాలి; అది ఏమిటి? "నేను చేసి చూపిస్తాను" అని ప్రతీ ఒక్కరు అనుకోవాలి. అవ్వాలి అనడానికి బదులు చేసి చూపిస్తాను అనే దృఢ సంకల్పం ఎవరికి వారు చేయాలి. ఇతరులను చూడకండి, వినకండి.


Created by Universal Document Converter

ఇలా ఒక్కొక్కరూ కలిసి సంఘటన అయిపోతుంది. 1,2 కలసి 12 అవుతుంది. ఇలా ముందుకు దుమకండి అప్పుడే బాబా సమానంగా బేహద్‌సేవాధారిగా కాగలరు. అర్థమైందా సేవాధారుల గొప్పతనం ఏమిటో? మొదట ఈ సేవ. వేర్వేరు గ్రూపులను తయారుచేయండి. ఆదిలో పురుషార్థీల గ్రూపు ఉండేది. విశేష పురుషార్థీల గ్రూపు ఉండేది. దానిలో మీ కోసం ఒక వారంరోజులకు ప్లాన్ తయారుచేసుకోండి - అమృతవేళ ఏమి సంకల్పం చేయాలి? క్లాసులో ఏమి విశేషత తీసుకురావాలి? కర్మ చేసేటప్పుడు ఏమి లక్ష్యం ఉంచుకోవాలి? సాయంత్రం యోగంలో ఏమి విశేష ధ్యాస ఉంచుకోవాలి? విహరిస్తూ ఏ రకంగా మనసా సేవ చేసి తరంగాలను వ్యాపింప చేయాలి? రాత్రి ఏ విషయాలను పరిశీలించుకోవాలి ... ఇలా గ్రూపుగా తయారై పోటీ చేయండి. ఇలాంటి మానసిక ఉల్లాసం ఉండాలి. ఏదైనా కార్యక్రమంలో అయితే అల్పకాలికంగా చేస్తారు కానీ మనస్సు యొక్క సంకల్పం అయితే అవినాశీగా ఉంటుంది. చేస్తాం మరియు ఫలితం చూపిస్తాం అని సంకల్పం చేయాలి, అప్పుడే నలువైపుల తరంగాలు వ్యాపిస్తాయి. ఒక సమయంలో ఒకే సేవ కాదు, రెండు సేవలు చేయండి.

మధువనం అనేది విశ్వమంతటిలో ఉన్నతమైన స్థంభం. ఎక్కడి నుండి చూసినా కానీ అనగా దూరం నుండి చూసినా, దగ్గర నుండి చూసినా స్థంభం అనేది ఎత్తుగానే కనిపిస్తుంది స్థంభం ఎత్తుగా ఉంటే అందరి దృష్టి దానివైపుకి వెళ్తుంది, ఇదే విశేష బేహద్ సేవ. అడుగడుగులో బ్రహ్మాబాబా సమానంగా నడవాలి. బ్రహ్మాబాబాని చూసారు కదా - రాత్రి మేలుకుని కూడా తరంగాలను వ్యాపింపచేయాలని ఆలోచించేవారు. అలాగే పిల్లలందరికీ ఇలాంటి ఆలోచనలే నడవాలి. ఏదైనా కార్యక్రమం ఉంటే చేస్తాం అని అనకూడదు. ఈ విషయంలో అందరూ చేయండి మరియు చేయించండి. చేసిన వారే అర్జునులు. మీరు అందరినీ చూస్తూ ఉంటే అలాగే ఉండిపోతారు. ఎవరు చేస్తారో వారిని అందరూ అనుకరిస్తారు. రొట్టెలు తయారుచేస్తున్నా, ఏ సేవ చేస్తున్నా కానీ శక్తిశాలీ స్మృతి స్వరూపంగా ఉండాలి. మనస్సు ద్వారా విశ్వసేవ చేయండి. విశ్వసేవాధారులు ఒక పని కాదు, రెండు పనులు చేస్తారు. స్థూలంగా చేతులు పనిచేస్తున్నా కానీ మనస్సు ద్వారా శక్తుల యొక్క దానం ఇస్తారు. సేవాసమయంలో సదా ఇదే ధ్యాస ఉంచుకోండి - గుణమూర్తి అయ్యి సేవ చేయాలని. అప్పుడు డబల్ సంపాదన అవుతుంది. సదా డబల్ సేవ చేయండి. మిమ్మల్ని మీరు విశ్వ పరివర్తనకు నిమిత్తంగా భావించండి

నేను నిమిత్తం అని ప్రతి ఒక్కరూ అనుకోవాలి. ఉపన్యాసంలో చెప్తారు కదా - ముందు స్వయాన్ని మార్చుకోండి అప్పుడు విశ్వం మారిపోతుందని. ఈ విషయం మీ కోసం కూడా కదా! ఇతరుల పొరపాటుని చూసి స్వయం పొరపాటు చేయకండి. ఇతరుల పొరపాటు కనిపిస్తుంది కానీ నేను కూడా పొరపాటు చేస్తున్నాను అనేది కనిపించదు. ఎవరైనా ఒకరు చెడు మాట్లాడుతూ ఉంటే వారి సాంగత్యం ద్వారా మీరు కూడా చెడు మాట్లాడితే సాంగత్యం యొక్క రంగు అంటుకున్నట్లే కదా! ఒకవేళ ఎవరైనా పొరపాటు చేస్తున్నా కానీ మనం మాత్రం సరిగ్గా ఉండాలి. వారి సాంగత్యం యొక్క ప్రభావంలోకి రాకూడదు. ప్రభావంలోకి రావటం వలన సోమరితనంగా అయిపోతారు. ఈ విషయంలో పాండవులు ముందుకి వెళ్తారా లేక శక్తులా? కేవలం ఒక్క బాధ్యత తీసుకోండి - నేను సరైన మార్గంలోనే ఉంటాను అని, తప్పుని చూసి నేను తప్పు చేయను. ఒకవేళ ఇతరులు ఎవరైనా పొరపాటు చేస్తుంటే ఆ సమయంలో ఇముడ్చుకునే శక్తిని ఉపయోగించండి. ఈ సంకల్పం అందరూ పెట్టుకుంటే సహజంగానే విశ్వ పరివర్తన అయిపోతుంది. ఇది చేయలేరా? అంటే


Created by Universal Document Converter

ఏదొక ప్లాన్ తయారు చేయండి. క్రొత్త సంవత్సరంలో ఏదొక క్రొత్త కార్యం చేసి చూపించాలి. ఒకరికొకరు శుభ భావన యొక్క సహయోగం ఇవ్వండి. ఎవరి పొరపాటుని మనసులో ఉంచుకోకండి. వారికి సహయోగం ఇచ్చి నిండుగా చేయండి. శివశక్తిగా తయారుచేయండి. వీరు ఇలా చేసారు, వారు అలా చేసారని అస్సలు చూడవద్దు. వినవద్దు. లేకపోతే సోమరితనం యొక్క సంస్కారం గట్టిగా అయిపోతుంది. ఇతరులని చూసి ఇతరుల గురించి వింటూ ఉంటే స్వయం సోమరిగా అయిపోతారు.

సమయప్రమాణంగా ఇప్పుడు వ్యర్థం యొక్క నామరూపాలను కూడా సమాప్తి చేయండి. వ్యర్థం మాట్లాడకండి, వ్యర్థ కర్మలు చేయకండి, వ్యర్థ సాంగత్యం చేయకండి. వ్యర్థ సాంగత్యం కూడా సమయాన్ని మరియు శక్తిని సమాప్తి చేసేస్తుంది. అయితే ఈ సంవత్సరం ఏమి జెండా ఎగురవేస్తారు? మీలో లోపం వెతకాలని ఎవరు ఎంత ప్రయత్నించినా కానీ మీలో కొద్దిగా కూడా పాత స్వభావ సంస్కారాల అలజడి కనిపించకూడదు. ఒకవేళ ఈరోజే అందరూ ఈ ధృడ సంకల్పం చేసి వ్యర్థం అనే రావణుడిని కాల్చేస్తే ఏమవుతుంది? సత్యమైన దీపావళి అవుతుంది. ఈ ప్రతిజ్ఞ చేయండి - ఒకవేళ ఎవరైనా మిమ్మల్ని నిందించినా, అవమానపర్చినా సాధువుగా అయిపోండి. నిందించినవారిపై కూడా పూలవర్షం కురిపించండి. వారు ఇలా అన్నారు అందువలనే ఇలా అయ్యింది అని అనకండి. ఎవరు ఏం చేసినా, ఒకవేళ తప్పు చేసినా కూడా మీరు మాత్రం సరిగ్గానే ఉండండి. ఎవరైనా మిమ్మల్ని 10 మాటలు అన్నారు, మీరు వారిని ఒక్క మాట అన్నారు అయినా కానీ కమలపుష్ప సమానంగా కాలేదు కదా! మనపై నీటి బిందువు పడిపోయింది. ఎవరైనా మీతో గొడవపడినా కానీ మీరు మాత్రం వారికి స్నేహం అనే నీరుని ఇవ్వండి. దీనితో వారి అగ్ని చల్లారిపోతుంది. అలా ఎందుకు? ఇలా ఎందుకు? అన్నారంటే వారిపై నూనె వేసినట్లే. సదా నమ్రత అనే దుస్తులు ధరించి ఉండాలి. నమ్రత అనేది కవచం. కవచాన్ని తీసేస్తున్నారు. ఎక్కడ నమ్రత ఉంటుందో అక్కడ స్నేహం మరియు సహయోగం స్వతహాగానే ఉంటాయి. ఎక్కడ స్నేహం, సహయోగం ఉంటాయో అక్కడ అగ్నిలో నూనె వేయరు. అయితే ఈ సంవత్సరం ప్రతి ఒక్కరూ ఏమి చేస్తారు?

సంస్కారాలు అయితే రకరకాలుగా ఉంటాయి కానీ ఆ సంస్కారాల యొక్క ప్రభావం మీపై ఉండకూడదు. సంస్కారాలు అయితే అంతిమం వరకు కొంతమందికి దాసీ సంస్కారాలు ఉంటాయి, కొంతమందికి రాజా సంస్కారాలు ఉంటాయి. సంస్కారాలు మారిపోవాలి అని ఎదురు చూడకండి. కానీ నాపై ఎటువంటి ప్రభావం పడకూడదు అని అనుకోవాలి. ఎందుకంటే 1.ప్రతీ ఒక్కరి సంస్కారాలు రకరకాలుగా ఉంటాయి. 2. ఎవరో ఒకరు మాయారూపంగా అయ్యి వస్తూనే ఉంటారు. ఇది అయితే సమాప్తి అయిపోదు. కానీ దానిలో స్వయం సాక్షిగా మరియు కమలపుష్ప సమానంగా రక్షణగా ఉండాలి. ఇదయితే చేయగలరు కదా? మాట్లాడేవారు మాట్లాడినా కానీ వినేవారు వినకుండా ఉండవచ్చు కదా! మర్యాద అనే రేఖ లోపల ఉండి ఏ విషయాన్ని అయినా నిర్ణయించండి. సంస్కారాలు రకరకాలుగా ఉన్నా కానీ ఘర్షణ ఉండకూడదు. దీని కోసం జ్ఞాన సాగరులు అయిపోండి. మేము విశ్వ కళ్యాణకారులం అని చెప్తున్నారు కదా అంటే తప్పకుండా ఎవరొకరు అకళ్యాణకారిగా ఉంటారు కదా, అప్పుడే మీరు కళ్యాణం చేయగలరు. ఒకవేళ ఎవరైనా పొరపాటు చేస్తుంటే వారిని పరవశ ఆత్మగా భావించి వారిని దయా దృష్టితో పరివర్తన చేయండి. చర్చించకండి. ఎవరైనా రాడు అడ్డు వచ్చి ఆగిపోయినా కానీ మీరు మాత్రం దాటి


Created by Universal Document Converter

వెళ్ళిపోవాలి మరియు వారిని కూడా మీ తోడుగా చేసుకుని దాటించాలి. అంత ధైర్యం లేకపోతే స్వయం మాత్రం ఆగకండి. దాటుకుంటూ వెళ్ళిపోండి. ఈ ధ్యాస ఉండాలి. చూడాలనుకుంటే విశేషతలను చూడండి. వదలాలనుకుంటే బలహీనతలను వదలండి. సంప్రదింపుల్లోకి రావలసి ఉంటుంది, చూడవలసి వస్తుందంటే విశేషతనే చూడాలి లేదా బాబాను చూడండి. ప్రతీ ఒక్కరూ ఇదే సంకల్పం తీసుకోవాలి – "మేము శాంతి యొక్క, శక్తి యొక్క కిరణాలను వ్యాపింపచేయాలి, తపస్వీమూర్తియై ఉండాలి. ఒకరికొకరు మనస్సు ద్వారా, మాట ద్వారా కూడా సావధానపర్చుకునే సమయం కూడా కాదు. ఇప్పుడు మనసా శుభ భావన ద్వారా ఒకరికొకరు సహయోగి అయ్యి ముందుకు వెళ్ళండి మరియు ముందుకు తీసుకువెళ్ళండి.

## ప్రీతి యొక్క రీతి.....26-11-79

బాప్‌దాదా ఈరోజు పిల్లల యొక్క స్మృతి మరియు ప్రేమకి బదులు ఇవ్వటానికి పిల్లల సమానంగా సాకార రూపంలోకి వస్తున్నారు. ఎందుకంటే స్నేహానికి బదులు (రిటర్న్) సమానంగా అవ్వటం. బాబా పిల్లలకు సదా స్నేహీ మరియు సదా ఆజ్ఞాకారీ. పిల్లలు పిలుస్తారు బాబా వచ్చేస్తారు, సమానంగా అయిపోతారు. బాబా పరకాయ ప్రవేశం చేసి మరీ పిల్లలపై ఉన్న ప్రీతి యొక్క రీతిని నిలుపుకుంటారు. ఇప్పుడు పిల్లలు ఏమి చేయాలి? మామూలుగా అయితే పిల్లలందరూ స్నేహిలే; మధువననివాసీగా అవ్వటమే స్నేహానికి బదులు. దూరదూరాల నుండి పరుగిడిరావటం కూడా స్నేహమే. కానీ సంపూర్ణ స్నేహానికి బదులు ఏమిటి? అందరూ స్నేహీలే మరియు బాబాకి కూడా స్నేహం ఉంది. బాబాకి సదా ఒకే సంకల్పం ఉంటుంది పిల్లలందరూ బాబా సమానంగా అయిపోవాలని. ఎలాగైతే బాబా మీపై స్నేహం కారణంగా, మీ అందరి సమానంగా సాకారవతనవాసిగా, సాకారరూపధారిగా అయిపోతున్నారో అలాగే మీరందరు కూడా బాబా సమానంగా ఆకారీ అవ్యక్త వతనవాసీగా అవ్వండి లేదా నిరాకారీ బాబా యొక్క గుణాలతో సమానంగా సర్వ గుణాలలో మాస్టర్ అయిపోండి. దీనినే సంపూర్ణ స్నేహం యొక్క బదులు అని అంటారు. ఇలా ఫలితం ఇచ్చేవారిగా అయ్యారా లేక అవ్వాలా? అందరూ అయ్యారు కానీ నెంబర్‌వారీగా.

ఈరోజు బాప్‌దాదా సర్వ స్నేహీ పిల్లల యొక్క ఆటను చూస్తున్నారు. ఏమి ఆట చూసి ఉంటారు? ఆట చూడటం మీకు కూడా ఇష్టమనిపిస్తుంది. ఏమి చూశారు? అమృతవేళ సమయం యొక్క ఆట. ప్రతీ ఆత్మ పక్షి సమానంగా ఎగిరేవారు లేదా రాకెట్ యొక్క వేగంకంటే కూడా తీవ్రవేగంతో ఎగిరేవారు, ధ్వని వేగం కంటే కూడా వేగంగా వెళ్ళేవారు, అందరూ తమ తమ సాకార స్థానాలలో విమానాలు విమానాశ్రయానికి వచ్చినట్లు అందరు ఆత్మిక విమానాశ్రయానికి చేరుకున్నారు. లక్ష్యం మరియు ఆజ్ఞ ఒక్కటే. లక్ష్యం ఏమిటంటే ఎగిరిపోయి బాబా సమానంగా అవ్వాలని మరియు ఆజ్ఞ ఏమిటంటే ఒక్క సెకనులో ఎగిరిపోవాలని. కానీ ఏమైంది? విజ్ఞాన సాధనం అయిన విమానం ఎగరబోయే ముందు అన్నీ పరిశీలిస్తారు, తర్వాత సామానులు నింపుతారు, దానికి కావలసిన పెట్రోలు లేదా గాలి, ఆహారం ఏది కావాలో అవన్నీ పెట్టుకున్నారు ఆ తర్వాత భూమిని వదిలేస్తుంది, ఎగురుతుంది. అలాగే బ్రాహ్మణాత్మ అనే విమానం కూడా


Created by Universal Document Converter

వెళ్ళిపోవాలి మరియు వారిని కూడా మీ తోడుగా చేసుకుని దాటించాలి. అంత ధైర్యం లేకపోతే స్వయం మాత్రం ఆగకండి. దాటుకుంటూ వెళ్ళిపోండి. ఈ ధ్యాస ఉండాలి. చూడాలనుకుంటే విశేషతలను చూడండి. వదలాలనుకుంటే బలహీనతలను వదలండి. సంప్రదింపుల్లోకి రావలసి ఉంటుంది, చూడవలసి వస్తుందంటే విశేషతనే చూడాలి లేదా బాబాను చూడండి. ప్రతీ ఒక్కరూ ఇదే సంకల్పం తీసుకోవాలి – "మేము శాంతి యొక్క, శక్తి యొక్క కిరణాలను వ్యాపింపచేయాలి, తపస్వీమూర్తియై ఉండాలి. ఒకరికొకరు మనస్సు ద్వారా, మాట ద్వారా కూడా సావధానపర్చుకునే సమయం కూడా కాదు. ఇప్పుడు మనసా శుభ భావన ద్వారా ఒకరికొకరు సహయోగి అయ్యి ముందుకు వెళ్ళండి మరియు ముందుకు తీసుకువెళ్ళండి.

## ప్రీతి యొక్క రీతి.....26-11-79

బాప్‌దాదా ఈరోజు పిల్లల యొక్క స్మృతి మరియు ప్రేమకి బదులు ఇవ్వటానికి పిల్లల సమానంగా సాకార రూపంలోకి వస్తున్నారు. ఎందుకంటే స్నేహానికి బదులు (రిటర్న్) సమానంగా అవ్వటం. బాబా పిల్లలకు సదా స్నేహీ మరియు సదా ఆజ్ఞాకారీ. పిల్లలు పిలుస్తారు బాబా వచ్చేస్తారు, సమానంగా అయిపోతారు. బాబా పరకాయ ప్రవేశం చేసి మరీ పిల్లలపై ఉన్న ప్రీతి యొక్క రీతిని నిలుపుకుంటారు. ఇప్పుడు పిల్లలు ఏమి చేయాలి? మామూలుగా అయితే పిల్లలందరూ స్నేహిలే; మధువననివాసీగా అవ్వటమే స్నేహానికి బదులు. దూరదూరాల నుండి పరుగిడిరావటం కూడా స్నేహమే. కానీ సంపూర్ణ స్నేహానికి బదులు ఏమిటి? అందరూ స్నేహీలే మరియు బాబాకి కూడా స్నేహం ఉంది. బాబాకి సదా ఒకే సంకల్పం ఉంటుంది పిల్లలందరూ బాబా సమానంగా అయిపోవాలని. ఎలాగైతే బాబా మీపై స్నేహం కారణంగా, మీ అందరి సమానంగా సాకారవతనవాసిగా, సాకారరూపధారిగా అయిపోతున్నారో అలాగే మీరందరు కూడా బాబా సమానంగా ఆకారీ అవ్యక్త వతనవాసీగా అవ్వండి లేదా నిరాకారీ బాబా యొక్క గుణాలతో సమానంగా సర్వ గుణాలలో మాస్టర్ అయిపోండి. దీనినే సంపూర్ణ స్నేహం యొక్క బదులు అని అంటారు. ఇలా ఫలితం ఇచ్చేవారిగా అయ్యారా లేక అవ్వాలా? అందరూ అయ్యారు కానీ నెంబర్‌వారీగా.

ఈరోజు బాప్‌దాదా సర్వ స్నేహీ పిల్లల యొక్క ఆటను చూస్తున్నారు. ఏమి ఆట చూసి ఉంటారు? ఆట చూడటం మీకు కూడా ఇష్టమనిపిస్తుంది. ఏమి చూశారు? అమృతవేళ సమయం యొక్క ఆట. ప్రతీ ఆత్మ పక్షి సమానంగా ఎగిరేవారు లేదా రాకెట్ యొక్క వేగంకంటే కూడా తీవ్రవేగంతో ఎగిరేవారు, ధ్వని వేగం కంటే కూడా వేగంగా వెళ్ళేవారు, అందరూ తమ తమ సాకార స్థానాలలో విమానాలు విమానాశ్రయానికి వచ్చినట్లు అందరు ఆత్మిక విమానాశ్రయానికి చేరుకున్నారు. లక్ష్యం మరియు ఆజ్ఞ ఒక్కటే. లక్ష్యం ఏమిటంటే ఎగిరిపోయి బాబా సమానంగా అవ్వాలని మరియు ఆజ్ఞ ఏమిటంటే ఒక్క సెకనులో ఎగిరిపోవాలని. కానీ ఏమైంది? విజ్ఞాన సాధనం అయిన విమానం ఎగరబోయే ముందు అన్నీ పరిశీలిస్తారు, తర్వాత సామానులు నింపుతారు, దానికి కావలసిన పెట్రోలు లేదా గాలి, ఆహారం ఏది కావాలో అవన్నీ పెట్టుకున్నారు ఆ తర్వాత భూమిని వదిలేస్తుంది, ఎగురుతుంది. అలాగే బ్రాహ్మణాత్మ అనే విమానం కూడా


Created by Universal Document Converter

తన స్థానానికి వచ్చింది. కానీ ఒక్క సెకనులో ఎగరాలి అనే ఆజ్ఞ ఏదైతే ఉందో దానిలో కొందరు పరిశీలన చేసుకోవటంలో ఉండిపోయారు. నేను ఆత్మను, శరీరాన్ని కాదు – ఈ పరిశీలనలో ఉండిపోయారు. మరికొందరు జ్ఞానం యొక్క మననం ద్వారా స్వయాన్ని శక్తులతో సంపన్నంగా తయారుచేసుకోవటంలో ఉండిపోయారు. నేను మాస్టర్ జ్ఞాన స్వరూపాన్ని, నేను మాస్టర్ సర్వశక్తివంతుడిని ... ఇలా శుద్ధ సంకల్పం వరకు ఉన్నారు కానీ స్వరూపంగా అవ్వలేకపోయారు. రెండవ స్థితికి చేరుకోవటంలో కొంతమంది ఉండిపోయారు, మరికొంతమంది నింపుకోవటంలో నిమగ్నమైపోయిన కారణంగా ఎగరకుండా ఆగిపోయారు. ఎందుకంటే శుద్ధ సంకల్పాలు అయితే చేస్తున్నారు కానీ దేహరూపీ భూమిని వదలలేకపోతున్నారు. అశరీరి స్థితిలో స్థితులు కాలేకపోతున్నారు. చాలా కొద్దిమంది మాత్రం బాబా యొక్క ఆజ్ఞానుసారం సెకనులో ఎగిరి సూక్ష్మ వతనం లేదా మూలవతనం చేరుకున్నారు. ఎలాగైతే బాబా ప్రవేశిస్తారు మరలా వెళ్ళిపోతారో; బాబా ఎలాగైతే ప్రవేశించటానికి యోగ్యులో అలాగే మరజీవా జన్మ తీసుకున్న బ్రాహ్మణాత్మలు అనగా మహాన్ ఆత్మలు కూడా ప్రవేశానికి యోగ్యులు. ఎప్పుడు కావాలంటే అప్పుడు కర్మయోగిగా అవ్వండి, ఎప్పుడు కావాలంటే అప్పుడు పరంధామ నివాసీ యోగిగా అవ్వండి, ఎప్పుడు కావాలంటే అప్పుడు సూక్ష్మ వతనవాసీ యోగిగా అవ్వండి. స్వతంత్రులు మీరు. ముల్లోకాలకు యజమానులు. ఈ సమయంలో మీరు త్రిలోకనాథులు. నాథుడు ఎప్పుడు కావాలంటే అప్పుడు తన స్థానానికి వెళ్ళవచ్చు కదా?

**ఒక్క సెకనులో ఎగిరిపోవటానికి సహజ విధానం:**

కొంతమంది పిల్లల యొక్క ఒక సంకల్పం బాబాకి చేరుతుంది. బాబా అయితే నిర్బంధనుడు. కానీ మాకు దేహ బంధన, కర్మ బంధన ఉంది అని. కానీ బాప్‌దాదా ఒక ప్రశ్న అడుగుతున్నారు – ఇప్పటి వరకు కూడా దేహ సహితంగా త్యాగం చేయలేదా? మొట్ట మొదటి ప్రతిజ్ఞ – తనువు, మనసు, ధనాలు అన్నీ నీవే, నావి కావు అని. అన్నీ నీవే, నావి కాదు అన్నప్పుడు మరలా బంధన ఎక్కడిది? ఇవి బాబా మీకు అద్దెకిచ్చారు. మీరు నిమిత్తులు కానీ యజమానులు కాదు. మరజీవగా అయిపోయినప్పుడు, 83 జన్మల లెక్క సమాప్తం అయిపోయింది. ఇది క్రొత్త 84వ జన్మ. ఈ జన్మను మరే జన్మతోను పోల్చలేము. ఈ దివ్య జన్మలో బంధన అనేది లేదు, సంబంధమే ఉంది. ఇది కర్మబంధన యొక్క జన్మ కాదు, ఇది కర్మయోగి జన్మ. ఈ అలౌకిక దివ్య జన్మలో బ్రాహ్మణాత్మలు స్వతంత్రులు. పరతంత్రులు కాదు. నీది అనే దానిని నాది అంటున్నారు అందువలనే పరతంత్రులు అయిపోతున్నారు. నా పాత లెక్కాచారం, నా పాత సంస్కారం ఇవన్నీ ఎక్కడ నుండి వచ్చినవి? ఇది అద్దెకు తీసుకున్న శరీరం అనుకుంటే, ఇలా స్వతంత్రంగా ఉంటే సెకనులో ఎగిరిపోగలరు. ప్రతిజ్ఞ చేస్తున్నారు కదా – ఎక్కడ కూర్చోబెడితే అక్కడ కూర్చుంటాం, ఏది చెప్తే అది చేస్తాం అంటున్నారు. అంటే బాబాకి బంధీ అయ్యారా లేక కర్మకి బంధీ అయ్యారా? కర్మ చేయండి అనే ఆజ్ఞ బాబాయే ఇచ్చారు కనుక మీరు స్వతంత్రులు నడిపించేవారు నడిపిస్తున్నారు, మీరు నడుస్తున్నారు. మీ జగదాంబ సరస్వతి మాత యొక్క విశేష ధారణ – యజమాని ఆజ్ఞ నడిపిస్తుంది. అందువలనే మొదటి నెంబర్ తీసుకున్నారు. అలాగే తల్లితండ్రిని అనుసరించండి.

**మాయ యొక్క రాయల్ రూపం మరియు దానిపై విజయం పొందే విధి :**

కర్మ భోగం ఉంది, కర్మ బంధన ఉంది, సంస్కారాల బంధన ఉంది, సంఘటన యొక్క బంధన ఉంది – ఈ వ్యర్థ సంకల్పాల రూపీ జాలాన్ని స్వయమే పరుచుకుంటున్నారు మరియు


Created by Universal Document Converter

మీ జాలంలో మీరే చిక్కుకుపోతున్నారు. మిమ్మల్ని విడిపించండి అని మరలా పిలుస్తున్నారు. బాబా చెప్తున్నారు - మీరు విడిపించబడే ఉన్నారు. మీరు వదిలేస్తే అవి వదలిపోతాయి. ఇప్పుడు నిర్బంధనులా లేక బందీలా? శరీరాన్ని మొదటే వదిలేశారు, మరజీవ అయిపోయారు. విశ్వసేవ కోసం మాత్రమే ఈ శరీరం మిగిలి ఉంది. పాత శరీరాలలో బాబా శక్తిని నింపి నడిపిస్తున్నారు. బాధ్యత బాబాది, మరలా మీరు ఎందుకు తీసేసుకుంటున్నారు. బాధ్యత నిర్వర్తించలేరు మరలా వదిలిపెట్టలేరు. బాధ్యతను వదిలేయటం అంటే “నాది” అనే దానిని వదిలేయటం. నా పురుషార్థం, ఆవిష్కరణ, నా సేవ, నా ప్రేరణ, నా గుణాలు చాలా మంచివి, నా సంభాళనాశక్తి చాలా మంచిది, నా నిర్ణయ శక్తి చాలా మంచిది. నా తెలివే యథార్థమైనది మిగతా అందరు అపార్థాలలో ఉన్నారు అంటున్నారు. ఇలా నాది, నాది అనే భావన ఎక్కడ నుండి వచ్చింది? ఇది రాయల్ (సూక్ష్మ) మాయ. దీని నుండి కూడా మాయాజీత్‌లుగా అవ్వండి. అప్పుడు సెకనులో ప్రకృతిజీత్ అయిపోతారు. ప్రకృతిని ఆధారంగా తీసుకుంటారు కానీ ఆధీనమవ్వరు. ప్రకృతిజీత్‌లే విశ్వజీత్‌లు లేదా జగత్‌జీత్‌లు. అప్పుడు ఒక్క సెకనులో అశరీరిగా అవ్వండి అనే ఆజ్ఞను సహజంగా మరియు స్వతహాగానే పాటించగలరు. ఏమి ఆట చూసారు? నీది అనే దానిని నాదిగా చేసుకోవటంలో చాలా తెలివైనవారిగా ఉన్నారు. ఎలాగైతే గారడీ మంత్రానికి ప్రభావితం అయ్యి ఏదైనా కార్యం చేస్తే వారు ఏమి చేస్తున్నారో వారికే తెలియదు, అదేవిధంగా ఈ రాయల్ మాయ కూడా గారడీ మంత్రం వేసేస్తుంది, దాని వలన ఏమి చేస్తున్నారో మీకే తెలియకుండా అయిపోతుంది. ఇప్పుడు ఏమి చేస్తారు? ఇప్పుడు కర్మబంధన ఉంది అనుకోవటానికి బదులు కర్మయోగిగా భావించండి. అనేక బంధనాల నుండి ముక్తి అయ్యి ఒకే బాబా యొక్క సంబంధంలో ఉంటే సదా తయారుగా ఉండగలరు. సంకల్పం చేయగానే అశరీరిగా అయిపోవాలి. ఈ అభ్యాసం చేయండి. సేవలో ఎంత బిజీగా ఉన్నా కానీ, నలువైపుల కార్యం మిమ్మల్ని లాగుతూ ఉన్నా కానీ, బుద్ధి సేవకార్యంలో అతి బిజీగా ఉన్నా కానీ ... అలాంటి సమయాల్లో కూడా అశరీరిగా అయ్యే అభ్యాసం చేసి చూడండి. యథార్థ సేవలో ఎప్పుడూ బంధన ఉండదు. ఎందుకంటే యోగయుక్త యుక్తీయుక్త సేవాధారులు సదా సేవ చేస్తూ కూడా అతీతంగా ఉంటారు. సేవ చాలా ఉంది కదా అందువలన అశరీరిగా కాలేకపోతున్నాం అని అనకూడదు. కానీ గుర్తుంచుకోండి - నా సేవ కాదు. బాబా ఇచ్చారు అని అనుకుంటే నిర్బంధనులుగా ఉంటారు. నేను నిమిత్తుడను, బంధన్ముక్తుడను అనే అభ్యాసం చేయండి. అతి సమయంలో అంతిమ స్థితిని, కర్మాతీత స్థితిని అభ్యాసం చేయండి అప్పుడే నీది అనేది నాది అనే దానిలోకి తీసుకురానట్లు. తాకట్టుని తమదిగా భావించలేనట్లు. అర్థమైందా ఇప్పుడు ఏమి అభ్యాసం చేయాలో? ఎలాగైతే మధ్యమధ్యలో సంకల్పాల ట్రాఫిక్ కంట్రోల్ చేస్తారో అలాగే అతి సమయంలో అంతిమ స్థితి యొక్క అనుభవం చేసుకోండి. అప్పుడే అంతిమ సమయంలో గౌరవయుక్తంగా పాస్ అవ్వగలరు.

**ఈవిధంగా సదా బంధన్ముక్తులకు, బాబా సమానంగా ఎప్పుడు కావాలంటే అప్పుడు ప్రకృతిజీత్‌గా అయ్యేవారికి, సంకల్పం మరియు సంస్కారాలలో కూడా నిమిత్తంగా భావించేవారికి, సదా దేహ స్మృతి నుండి కూడా అతీతంగా ఉండేవారికి, విశ్వ ఉపకారీ, విశ్వ కళ్యాణకారీ పిల్లలకి బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**


Created by Universal Document Converter

# ప్రవృత్తిలో ఉంటూ కూడా నివృత్తిలో ఎలా ఉండాలి?......28-11-79

ఈరోజు బాప్‌దాదా తన కల్పపూర్వపు గారాభమైన, కోట్లలో కొద్దిమంది బాబాని తెలుసుకుని మరియు వారసత్వం పొందే విశేష గ్రూపుని చూస్తున్నారు. అది ఏ గ్రూపు? ఈరోజు విశేషంగా ప్రవృత్తిలో ఉండే పిల్లలను చూస్తున్నారు. నలువైపుల ఉన్న పిల్లల యొక్క ప్రవృత్తి స్థానాలను కూడా చూస్తున్నారు. వ్యవహారం యొక్క స్థానాలు కూడా చూసారు. పరివారాన్ని కూడా చూసారు. ఈనాటి తమోగుణీ ప్రకృతి లేదా పరిస్థితుల యొక్క ప్రభావం ఎలా పడుతుందో, రాజ్యం యొక్క ప్రభావం ఎలా పడుతుందో ఆ పరిస్థితిని చూస్తున్నారు. అలా చూస్తూండగా కొంతమంది పిల్లల అద్భుతాన్ని కూడా చూసారు – వారు ప్రవృత్తిలో ఉంటూ కూడా నివృత్తిగా ఎలా ఉంటున్నారో! ప్రవృత్తి మరియు నివృత్తి రెండింటినీ సమానంగా ఉంచుకుని చాలామంచి శ్రేష్ట పాత్రను అభినయిస్తున్నారు. సదా బాబాని తోడు ఉంచుకుని సాక్షియై చాలామంచి పాత్ర అభినయిస్తున్నారు మరియు విశ్వం ముందు ప్రత్యక్ష రుజువు అయ్యారు. సదా బాబా యొక్క స్మృతి అనే ఛత్రఛ్ఛాయలో ఏరకమైన మాయా యుద్ధం నుండి అయినా లేదా మాయ యొక్క అనేక ఆకర్షణల నుండి సదా రక్షణగా ఉంటున్నారు. ఈవిధంగా విశ్వానికి అతీతంగా ఉండే అపూర్వ పిల్లలను చూసి బాబా వారి గుణగానం చేస్తున్నారు. కొంతమంది పిల్లలను ఎలా చూసారంటే వారు ఉండేది ప్రవృత్తి స్థానంలో అయినా కానీ సత్యమైన పిల్లలు అయినందువలన యజమాని వారికి రాజీ అయిపోతున్నారు. అతీతం మరియు అతి ప్రియం యొక్క రహస్యం తెలుసుకున్న కారణంగా వారు తమతో తాము కూడా రాజీగా ఉంటారు, ప్రవృత్తిని కూడా రాజీ చేసుకుంటారు దాంతోపాటు బాప్‌దాదా కూడా సదా వారిపై రాజీ అయిపోతారు. ఇలా స్వయాన్ని మరియు సర్వులను రాజీ చేసుకునే రాజయుక్త పిల్లలకు ఎప్పుడూ కూడా తమ గురించి కానీ, ఇతరుల గురించి కానీ ఎవరినీ న్యాయాధికారిగా నియమించుకోవలసిన అవసరం ఉండదు. ఎందుకంటే కేసే లేనప్పుడు న్యాయాధికారి నియమించుకోవటం ఎందుకు? అనేకసార్లు విన్నారు – భార్యాభర్తలు రాజీ అయిపోతే న్యాయాధికారి చేసేది ఏముంటుంది? మీ సంస్కారాల కేసులే మీ దగ్గర చాలా ఉంటాయి. వాటి కోసం మీ లోపలే వాదన జరుగుతూ ఉంటుంది. తప్పా? ఒప్పా? అవ్వాలా? వద్దా? ఎంత వరకూ అవ్వాలి?... ఇలా వాదన నడుస్తూ ఉంటుంది. మీకు మీరు నిర్ణయం చేసుకోలేనప్పుడు ఇతరులని న్యాయాధికారిగా చేసుకోవలసి ఉంటుంది. మరియు కొందరిది చిన్న విషయం, కొందరిది పెద్ద విషయం ఉంటుంది. బాబా మరియు మీరు; ఇద్దరు కలిసి నిర్ణయించుకుంటే సెకనులో సమాప్తి అయిపోతుంది. అప్పుడు ఎవరినీ న్యాయాధికారిగా లేదా న్యాయవాదిగా చేసుకోవాల్సిన అవసరం ఉండదు.

**అగ్నిని వ్యాపింప చేయరు, ఆర్పేస్తారు:**

ప్రవృత్తిలో ఒక నియమం ఉంటుంది – ఒకవేళ ప్రవృత్తిలో ఏదైనా విషయం జరిగితే తల్లితండ్రులు ఆ విషయాన్ని పిల్లల వరకు కూడా తీసుకెళ్ళరు. అక్కడిక్కడే స్పష్టం చేసుకుని లోపల ఇముడ్చుకుంటారు. ఒకవేళ మూడవవారికి ఆ విషయం వెళ్తే అది అందరికీ వ్యాపించి పోతుంది. మరియు ఏ విషయం అయినా ఎంతగా వ్యాపిస్తుందో అంతగా ఆ విషయం పెరిగిపోతుంది. ఎలాగైతే స్థూల అగ్ని ఎంతగా వ్యాపిస్తూ ఉంటుందో అంతగా నష్టం జరుగుతుంది


Created by Universal Document Converter

అలాగే ఈ చిన్న చిన్న విషయాలనేవి రకరకాల వికారాల అగ్ని వంటివి. అగ్నిని అక్కడే ఆర్పేస్తారు కానీ వ్యాపింప చేయరు. అదేవిధంగా ప్రవృత్తిలో బాబా మరియు మీరు తప్ప ఇక మూడవ సమీప ఆత్మకి అనగా పరివారంలోని ఆత్మల వరకు కూడా విషయం వెళ్ళకూడదు. భార్యాభర్తలు రాజీ అయిపోండి. కోపగించుకోవటం అంటే రహస్యాన్ని తెలుసుకోకపోవటంతో సమానం. ఏదొక జ్ఞానం యొక్క రహస్యాన్ని మిస్ చేస్తున్నారు అందువలనే స్వయంతో అయినా లేదా ఇతరులతో అయినా క్రోధంలోకి వస్తున్నారు. వాదిస్తే చిన్న విషయమే పెద్దది అయిపోతుంది. అలాగే మూడవవారికి చెప్పటం అంటే ఇంటి విషయాన్ని బయట పెట్టినట్లు. ఈరోజుల్లో ఏదైనా పెద్ద కేసు ఉంటే అది పత్రికల వరకూ కూడా వెళ్ళిపోతుంది. అలాగే ఇక్కడ కూడా బ్రాహ్మణ పరివారం అనే పత్రికలో పడిపోతుంది. కనుక పరస్పరంలో నిర్ణయం చేసుకుంటే సరిపోదా! బాబాకి తెలియాలి మరియు మీకు తెలియాలి, మూడవ వారికి ఎవరికీ తెలియకూడదు. కొంతమంది పిల్లల సంకల్పం చేరుతుంది – భార్యాభర్తలు సరే కానీ భర్త నిరాకారుడు. భార్య సాకారి. అందువలన కలిసేది తక్కువ అవుతుంది. ఒక్కోసారి మిలనం జరుగుతుంది, ఒక్కోసారి జరగటం లేదు, అలాగే ఆత్మిక సంభాషణ కూడా ఒకసారి చేరుతుంది ఇంకోసారి చేరటం లేదు అంటే జవాబు లభించటం లేదు. కానీ మీకు దొరికిన భర్త బహురూపి. ఏ రూపాన్ని మీరు కోరుకుంటే ఆ రూపంలో ఆయన హాజరు కాగలరు. అందువలన మీరు కూడా బాబా సమానంగా బహురూపీగా అవ్వండి.

**ఎటువంటి దేశమో అటువంటి వేషం:**

బాబా అయితే ఒక్క సెకనులో మిమ్మల్ని ఎగిరింపచేసి వతనానికి తీసుకువెళ్ళిపోగలరు. బాబా వతనం నుండి ఆకారంలోకి వస్తున్నారు. మీరు సాకారం నుండి ఆకారంలోకి రండి. కలుసుకునే స్థానానికి చేరండి. స్థానం కూడా గొప్పది ఉండాలి కదా? సూక్ష్మ వతనం లేదా ఆకారి వతనమే కలుసుకునే స్థానం. సమయం నిర్ణయించబడింది, కలయిక నిర్ణయించబడింది, స్థానం కూడా నిర్ణయించబడింది అయినా కానీ ఎందుకు కలయిక జరగటం లేదు? ఏం పొరపాటు చేస్తున్నారంటే మట్టితో పాటూ అక్కడికి రావాలనుకుంటున్నారు. దేహం అనేది మట్టి. మట్టితో (దేహం) పని చేయాల్సి వచ్చినప్పుడు చేయండి. కానీ బాబాను కలుసుకునే సమయం వచ్చినప్పుడు దేహాభిమానాన్ని వదలవలసి ఉంటుంది. బాబా దుస్తులనే మనమూ వేసుకోవాలి. అంటే సమానంగా ఉండాలి కదా? ఎలాగైతే బాబా నిరాకారి నుండి ఆకారీ వస్త్రాన్ని ధరిస్తారో; ఆకారీ మరియు నిరాకారీ కలిసి బాప్‌దాదా అవుతారో అలాగే మీరు కూడా ఆకారీ దుస్తులు ధరించి రండి. మెరిసే దుస్తులు వేసుకుని రండి. అప్పుడు కలయిక జరుగుతుంది. దుస్తులు ధరించటం రావటం లేదా? దుస్తులు వేసుకోండి మరియు వెంటనే చేరిపోండి. ఈ దుస్తులు మాయ యొక్క నీటిని లేదా అగ్నిని చేరనివ్వవు. ఈ పాత ప్రపంచం యొక్క వృత్తి మరియు తరంగాలు తాకవు. ఇంత గొప్ప దుస్తులు మీకిచ్చారు. అయినా కానీ కలుసుకునే సమయానికి కూడా వేసుకోవటం లేదు. పాత దుస్తులతో చాలా ప్రీతి ఉందా? ఇద్దరు సమానంగా మెరిసే దుస్తులు వేసుకుని మెరిసే వతనంలో ఉంటే అప్పుడు బాగుంటుంది. ఒకరు పాత దుస్తులు ధరించి, మరొకరు మెరిసే దుస్తులు ధరిస్తే జోడి కలవదు. అందువలన అనుభవం అవ్వటం లేదు. పాత తరంగాలు అడ్డుపడుతున్నాయి. అందువలన పరస్పర ఆత్మిక సంభాషణకు జవాబు లభించుట లేదు. స్పష్టంగా అర్థమవ్వటం లేదు. అందువలన ఇతరులను అల్పకాలికంగా తోడు తీసుకోవలసి వస్తుంది.


Created by Universal Document Converter

వాస్తవానికి భార్యాభర్తల సంబంధం ఎంత స్నేహీ మరియు సమీపమైనది అంటే సైగ చేస్తే చాలు అర్థమైపోవాలి. సైగ కంటే కూడా సూక్ష్మ సంకల్పం ద్వారా అర్థం చేసుకోవాలి. ఇది అంత ప్రీతికరమైన సంబంధం. మరలా మధ్యలో మూడవవారిని ఎందుకు పెట్టుకుంటున్నారు? మూడవవారిని పెట్టుకోవటం అంటే మీ శక్తిని మరియు సమయాన్ని వ్యర్థం చేసుకోవటం. నేను బాబాని ఎలా కలుసుకున్నాను? ఏమి ఆత్మిక సంభాషణ చేశాను? ...ఇలా అద్వితీయ సహయోగియై ఆత్మిక సంభాషణ చేయండి అంతేకానీ న్యాయాధికారిని పెట్టుకుని, కేసు పెట్టి ఆత్మిక సంభాషణ చేయకండి. మధ్యలో ఎవరినైనా పెట్టుకుంటే నడిరేవులో చిక్కుకుపోతారు. మరలా మిమ్మల్ని రక్షించటానికి మీ భర్తయే శ్రమించవలసి ఉంటుంది. అందువలన విశ్వకళ్యాణకార్యం ఆగిపోతుంది. మరలా వినాశనం ఎప్పుడు అవుతుందని అడుగుతున్నారు. భార్యలు ఇప్పటికీ ఇంకా తయారవ్వకపోతే వినాశనం ఏమి చేయను? వినాశనం ఎందుకు అవ్వటం లేదో అర్థమైందా? దుస్తులను మార్చుకోవటమే రాకపోతే విశ్వాన్ని ఎలా మారుస్తారు? మంచిది. ప్రవృత్తిలోని వారి సమాచారం మరలా వినిపిస్తాను. ఇప్పుడు మీ ప్రవృత్తి యొక్క సమాచారం విన్పించాను.

**ఈవిధంగా సదా రాజయుక్తులకి, యుక్తీయుక్తులకి, సదా సమీప సంబంధంలో ఉండేవారికి, సదా రాజీగా ఉండేవారికి మరియు సర్వులనీ రాజీ చేసుకునేవారికి, సదా కలయిక జరుపుకునేవారికి, సదా బాబాని తోడు చేసుకునే వారికి మరియు సాక్షి పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

## స్వమానంలోస్థితులయ్యే ఆత్మ యొక్క లక్షణాలు....30-11-79

బాప్‌దాదా ప్రతీ ఒక్క బిడ్డని పదమాపద భాగ్యశాలీ ఆత్మగా చూస్తున్నారు. ప్రతీ ఒక్కరి శ్రేష్ట ప్రాలబ్ధం బాప్‌దాదా ఎదురుగా ఉంది, అందువలనే బేహద్ తండ్రికి పిల్లలంటే గర్వంగా ఉంది. ఇంతమంది పిల్లలు విశ్వం ముందు పరమ పూజ్యులు. నెంబర్‌వారీ పురుషార్థీలు అయినా కానీ, చివరి బిడ్డ కూడా ప్రపంచం ముందు మహిమా యోగ్యం మరియు పూజ్యనీయం. చివరి బిడ్డకి కూడా ఇప్పటి వరకు మహిమ లేదా పూజ జరుగుతుంది. ఒక్క బేహద్ తండ్రి యొక్క పిల్లలే ఇంత యోగ్యులుగా అవుతారు. ఇప్పుడు ఆలోచించండి - మీరు ఎంత పరమాపద భాగ్యశాలీ ఆత్మలో! ఇప్పటి వరకూ కూడా భక్తులు నెంబర్‌వారీ దేవతాధర్మ ఆత్మలైన మీ దర్శనం కోసం దప్పికతో ఉన్నారు. మీరు చైతన్యంగా ఇంత భాగ్యవంతులుగా అయ్యారు. అంత యోగ్యంగా అయ్యారు. అందువలనే ఇప్పటి వరకూ మీ దర్శనం కోసం దప్పికతో ఉన్నారు. అందువలన బాప్‌దాదాకి 16,108 మాలలోని చివరి పూస గురించి కూడా గర్వంగా ఉంది. ఎలా ఉన్నా కానీ, పురుషార్థంలో సోమరి అయినా కానీ, మధ్యమ పురుషార్థి అయినా లేక తీవ్ర పురుషార్థి అయినా బాబా వారిగా అయితే అయ్యారు కదా. పూజ్యనీయంగా మరియు మహిమాయోగ్యంగా అయ్యారు. ఎందుకంటే పారసనాథుడైన బాబా యొక్క సాంగత్యంతో లోహం కూడా బంగారంగా అయిపోయింది. పరుసవేదికి తప్పకుండా విలువ ఉంటుంది. అందువలన ఎప్పుడు కూడా స్వమానంలో మిమ్మల్ని మీరు తక్కువగా భావించవద్దు. దేహాభిమానంలోకి రాకూడదు. స్వమానంలో ఉండేవారు ఎప్పుడు కూడా దేహాభిమానంలోకి రారు. వారు సదా నిర్మాణంగా ఉంటారు. ఎంత

Created by Universal Document Converter

వాస్తవానికి భార్యాభర్తల సంబంధం ఎంత స్నేహీ మరియు సమీపమైనది అంటే సైగ చేస్తే చాలు అర్ధమైపోవాలి. సైగ కంటే కూడా సూక్ష్మ సంకల్పం ద్వారా అర్థం చేసుకోవాలి. ఇది అంత ప్రీతికరమైన సంబంధం. మరలా మధ్యలో మూడవవారిని ఎందుకు పెట్టుకుంటున్నారు? మూడవవారిని పెట్టుకోవటం అంటే మీ శక్తిని మరియు సమయాన్ని వ్యర్థం చేసుకోవటం. నేను బాబాని ఎలా కలుసుకున్నాను? ఏమి ఆత్మిక సంభాషణ చేశాను? ...ఇలా అద్వితీయ సహయోగియై ఆత్మిక సంభాషణ చేయండి అంతేకానీ న్యాయాధికారిని పెట్టుకుని, కేసు పెట్టి ఆత్మిక సంభాషణ చేయకండి. మధ్యలో ఎవరినైనా పెట్టుకుంటే నడిరేవులో చిక్కుకుపోతారు. మరలా మిమ్మల్ని రక్షించటానికి మీ భర్తయే శ్రమించవలసి ఉంటుంది. అందువలన విశ్వకళ్యాణకార్యం ఆగిపోతుంది. మరలా వినాశనం ఎప్పుడు అవుతుందని అడుగుతున్నారు. భార్యలు ఇప్పటికీ ఇంకా తయారవ్వకపోతే వినాశనం ఏమి చేయను? వినాశనం ఎందుకు అవ్వటం లేదో అర్థమైందా? దుస్తులను మార్చుకోవటమే రాకపోతే విశ్వాన్ని ఎలా మారుస్తారు? మంచిది. ప్రవృత్తిలోని వారి సమాచారం మరలా వినిపిస్తాను. ఇప్పుడు మీ ప్రవృత్తి యొక్క సమాచారం విన్పించాను.

**ఈవిధంగా సదా రాజయుక్తులకి, యుక్తీయుక్తులకి, సదా సమీప సంబంధంలో ఉండేవారికి, సదా రాజీగా ఉండేవారికి మరియు సర్వులనీ రాజీ చేసుకునేవారికి, సదా కలయిక జరుపుకునేవారికి, సదా బాబాని తోడు చేసుకునే వారికి మరియు సాక్షి పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

## స్వమానంలోస్థితులయ్యే ఆత్మ యొక్క లక్షణాలు....30-11-79

బాప్‌దాదా ప్రతీ ఒక్క బిడ్డని పదమాపద భాగ్యశాలీ ఆత్మగా చూస్తున్నారు. ప్రతీ ఒక్కరి శ్రేష్ట ప్రాలబ్ధం బాప్‌దాదా ఎదురుగా ఉంది, అందువలనే బేహద్ తండ్రికి పిల్లలంటే గర్వంగా ఉంది. ఇంతమంది పిల్లలు విశ్వం ముందు పరమ పూజ్యులు. నెంబర్‌వారీ పురుషార్ధీలు అయినా కానీ, చివరి బిడ్డ కూడా ప్రపంచం ముందు మహిమా యోగ్యం మరియు పూజ్యనీయం. చివరి బిడ్డకి కూడా ఇప్పటి వరకు మహిమ లేదా పూజ జరుగుతుంది. ఒక్క బేహద్ తండ్రి యొక్క పిల్లలే ఇంత యోగ్యులుగా అవుతారు. ఇప్పుడు ఆలోచించండి - మీరు ఎంత పరమాపద భాగ్యశాలీ ఆత్మలో! ఇప్పటి వరకూ కూడా భక్తులు నెంబర్‌వారీ దేవతాధర్మ ఆత్మలైన మీ దర్శనం కోసం దప్పికతో ఉన్నారు. మీరు చైతన్యంగా ఇంత భాగ్యవంతులుగా అయ్యారు. అంత యోగ్యంగా అయ్యారు. అందువలనే ఇప్పటి వరకూ మీ దర్శనం కోసం దప్పికతో ఉన్నారు. అందువలన బాప్‌దాదాకి 16,108 మాలలోని చివరి పూస గురించి కూడా గర్వంగా ఉంది. ఎలా ఉన్నా కానీ, పురుషార్థంలో సోమరి అయినా కానీ, మధ్యమ పురుషార్థి అయినా లేక తీవ్ర పురుషార్థి అయినా బాబా వారిగా అయితే అయ్యారు కదా. పూజ్యనీయంగా మరియు మహిమాయోగ్యంగా అయ్యారు. ఎందుకంటే పారసనాథుడైన బాబా యొక్క సాంగత్యంతో లోహం కూడా బంగారంగా అయిపోయింది. పరుసవేదికి తప్పకుండా విలువ ఉంటుంది. అందువలన ఎప్పుడు కూడా స్వమానంలో మిమ్మల్ని మీరు తక్కువగా భావించవద్దు. దేహాభిమానంలోకి రాకూడదు. స్వమానంలో ఉండేవారు ఎప్పుడు కూడా దేహాభిమానంలోకి రారు. వారు సదా నిర్మాణంగా ఉంటారు. ఎంత

Created by Universal Document Converter

గొప్ప స్వమానమో అంతగానే అన్నింటిలో అలాగే అంటూ నిర్మాణంగా ఉంటారు. స్వమానంలో ఉండేవారు అందరికీ గౌరవాన్ని ఇచ్చే దాతగా ఉంటారు. చిన్న - పెద్ద, జ్ఞాని - అజ్ఞాని, మాయాజీత్ - మాయకి వశం అయినవారికి అయినా, గుణవంతులుగా అయ్యే పురుషార్థీలు అయినా కానీ స్వమానంలో ఉండేవారు అందరికీ గౌరవాన్ని ఇచ్చే దాతగా ఉంటారు. అంటే స్వయం సంపన్నంగా ఉన్న కారణంగా దయాహృదయులుగా ఉంటారు. దాతగా లేదా దయాహృదయులుగా ఉంటారు. ఎప్పుడూ ఏ ఆత్మపట్ల అయినా కానీ సంకల్పమాత్రంగా కూడా అహంకారంలోకి రారు. ఉంటే దయ ఉంటుంది లేదా అహం ఉంటుంది. ఇది ఇలా ఎందుకు? ఇలా చేయకూడదు? అవ్వకూడదు. జ్ఞానం ఇదే చెప్తుందా అని అనటం కూడా సూక్ష్మ అహంకారం యొక్క అంశం. అందువలన దయాహృదయులు దాతలు స్వమానంలో ఉండేవారు అందరికీ గౌరవం ఇస్తారు. గౌరవం ఇచ్చి పైకి లేవనెత్తుతారు. ఒకవేళ ఏ పురుషార్థి అయినా తన బలహీనతలో లేదా సోమరితనం కారణంగా క్రిందికి పడిపోయినా అనగా తన స్థితి నుండి క్రిందికి వచ్చేసినా కానీ మీరు స్వమానధారులు పుణ్యాత్మలుగా ఉంటారు. పుణ్యాత్మల పని - పడిపోయిన వారిని లేవనెత్తటం. సహయోగి అవ్వాలి కానీ ఎందుకు పడ్డారు? అలాగే పడాలి, కర్మభోగం అనుభవిస్తున్నారు, చేశారు కనుక తప్పక పొందుతారు... ఇలాంటి సంకల్పాలు స్వమానధారి ఆత్మలకి సంకల్పంలో లేదా మాటలో కూడా రావు. పుణ్యాత్మ పరవశఆత్మను స్వతంత్రంగా తయారుచేస్తుంది. అహంకారం అంశమాత్రంగా కూడా ఉండదు. స్వమానధారి అని ఇలాంటి వారినే అంటారు. ఇలాంటి వారికి దేహాభిమానం ఎప్పుడూ రాలేదు. బాప్‌దాదా ప్రతీ బిడ్డను ఇలాంటి పుణ్యాత్మలనే దృష్టితో చూస్తారు. కనుక తండ్రిని అనుసరించండి. బొంబాయి నివాసీయులు బాబాను అనుసరించటంలో తెలివైనవారు కదా? బొంబాయి బాబాది కదా! కనుకే సాకార బాబా కూడా ఎక్కువగా బొంబాయి వచ్చేవారు. ఎన్నిసార్లు సాకారంగా వచ్చారో అంతగా పాలన లభించింది. అలాంటి పుణ్యాత్మ యొక్క భూమిలో నివసించేవారు కూడా ఇంత పుణ్యాత్మగా అవ్వాలి. అంటే ఎవరి పాపాన్ని అయినా పరివర్తన చేసేయాలి. ఎవరి లోపాలను చూడకుండా అద్భుతాన్ని చూడండి. అప్పుడు ఆ లోపం కూడా అద్భుతంగా పరివర్తన అయిపోతుంది. పుణ్యభూమి యొక్క నివాసీయులు ఇంత శ్రేష్ఠ ఆత్మలే కదా! బొంబాయి నివాసీయులు నెంబర్‌వన్‌గా ఎవరెడీగా ఉంటారు. ఏ ఘడియలో వినాశన జ్వాల ప్రజ్వలితం అయినా దాని కంటే ముందే సదా తయారు కదా? ఆ సమయంలో తయారవ్వటం మొదలుపెట్టరు కదా? ఇప్పుడు ఇంకా సంపన్నం అవ్వలేదు అని ఆలోచించరు కదా? ప్రజలను తయారు చేసుకోలేదు అనరు కదా? ముందు నుండే అన్నింటిలో సంపన్నంగా అవ్వాలి. ప్రకృతి కూడా మీ కోసం ఎదురు చూస్తుంది - దాసి అయ్యి సేవ చేయటానికి. దాసి యజమాని గురించే ఎదురుచూస్తారు కదా! అందువలన సదా యజమాని స్థితిలో ఉండండి.


Created by Universal Document Converter

# విశ్వకళ్యాణకారియే విశ్వయజమానిగా కాగలరు....3-12-79

బాప్‌దాదా విశ్వకళ్యాణకారి పిల్లలందరినీ చూసి హర్షిస్తున్నారు. బాబా ఎలాగైతే బేహద్ విశ్వ కళ్యాణకారియో, బాబా యొక్క సంకల్పంలో సదా ఒకే సంకల్పం ఉంటుంది - ఇప్పుడిప్పుడే అందరి కళ్యాణం అయిపోవాలని. సంకల్పానికి విశేషంగా ఈ విషయమే ఆధారం. సంకల్ప బీజం, మిగిలినది వృక్షం యొక్క విస్తారం. అదేవిధంగా బాబా మాటలో సదా పిల్లల కళ్యాణం కోసం రకరకాల యుక్తులు ఉంటాయి. నయనాలలో పిల్లల కళ్యాణం కొరకు శక్తి నిండి ఉంటుంది. మస్తకంలో కళ్యాణకారి పిల్లలకు స్మృతిచిహ్నంగా మణి ఉంటుంది. ప్రతి కర్మ కళ్యాణకారి కర్మ. ఏవిధంగా అయితే బాబా యొక్క సంకల్పం, మాట లేదా నయనాలలో సదా కళ్యాణ భావన లేదా శుభ కామన ఉంటుందో అదేవిధంగా ప్రతి బిడ్డ యొక్క సంకల్పంలో విశ్వ కళ్యాణం యొక్క భావన లేదా కామన నిండి ఉండాలి. హద్దులోని కుటుంబాన్ని నడిపించుకునేటందుకు ఏ పని చేస్తున్నా కానీ లేదా ఏ సేవాకేంద్రాన్ని నడిపించడానికి నిమిత్తమైనా కానీ భావన మాత్రం సదా విశ్వకళ్యాణకారి భావన ఉండాలి. ఎదురుగా సదా విశ్వంలోని సర్వాత్మలు ఉండాలి. మీ స్మృతి ఆధారంగా ఎంత దూరంలో ఉండే ఆత్మలు అయినా కానీ మీకు సదా సమీపంగా మరియు సన్ముఖంగా కనిపించాలి. సేవార్థం మీ చిత్రం ఒకటి ఉంటుంది - భవిష్య శ్రీకృష్ణుని రూపం. ఆ చిత్రంలో విశ్వం అనే గోళం అంతా ఆయన చేతిలో చూపించారు. విశ్వ యజమాని కనుక విశ్వ గోళాన్ని ఆయన చేతిలో చూపించారు. అదేవిధంగా వర్తమాన సమయంలో కూడా విశ్వకళ్యాణకారులు కనుక మీ మస్తకంలో సర్వాత్మలు సమీపంగా ఉండాలి. అమెరికాలో లేదా ఎంత దూరంలో ఉన్న ఆత్మ అయినా కానీ ఇక్కడ కూర్చుని ఉండగానే సెకండులో ఆ ఆత్మకు మీ శ్రేష్ఠ భావన లేదా శ్రేష్ఠ కామన ఆధారంగా శాంతి లేదా శక్తి యొక్క కిరణాలను ఇవ్వగలరు. ఇలా మాస్టర్ జ్ఞాన సూర్యులై విశ్వానికి కళ్యాణం యొక్క కాంతిని ఇవ్వగలరు. విజ్ఞాన సాధనాల ద్వారా సమయం మరియు ధ్వని ఎంత దూరం అయినా కానీ సమీపం అయ్యింది కదా! విమానం ద్వారా సమయం ఎంత తక్కువ పడుతుంది! తక్కువ సమయంలోనే ఎక్కడి నుండి ఎక్కడికో వెళ్ళవచ్చు. అదేవిధంగా టెలిఫోన్ ద్వారా ధ్వని ఎంత సమీపం అయిపోయింది. లండన్‌లో ఉన్న వ్యక్తి యొక్క మాట ఈ ఫోన్ ద్వారా వారు ఎదురుగా ఉండి మాట్లాడినట్లే ఉంటుంది. అదేవిధంగా టెలివిజన్ అనే సాధనం ద్వారా ఏ దృశ్యం లేదా వ్యక్తి దూరంగా ఉన్నా కానీ ఎదురుగా ఉన్నట్లు అనుభవం అవుతుంది. విజ్ఞానం అనేది మీ రచన, మీరు మాస్టర్ రచయిత. శాంతిశక్తి ద్వారా మీరందరు కూడా విశ్వంలో ఎంత దూరంలో ఉండే ఆత్మ యొక్క మాటను అయినా వినగలరు. ఏ మాట? విజ్ఞానం నోటి యొక్క మాటను వినిపించే సాధనం కానీ మనస్సు యొక్క మాటను చేర్చలేదు. కానీ శాంతిశక్తి ద్వారా ప్రతి ఆత్మ యొక్క మనస్సు యొక్క ధ్వని ఎంత సమీపంగా వినిపిస్తుందంటే ఎవరో ఎదురుగా వచ్చి మాట్లాడుతున్నట్లు ఉంటుంది. అంతేకాకుండా టి.వి. ద్వారా దృశ్యం లేదా వ్యక్తిని ఎంత స్పష్టంగా చూస్తారో అంత స్పష్టంగా ఆత్మల యొక్క మనస్సులో అశాంతి, దు:ఖ స్థితి యొక్క చిత్రాలు కూడా అంతే స్పష్టంగా కనిపిస్తాయి. ఈ సాధనాల యొక్క కనెక్షన్ కలపాలి, స్విచ్ వేయాలి అప్పుడు స్పష్టంగా చూడవచ్చు మరియు వినవచ్చు అదేవిధంగా బాబాతో సంబంధం జోడించారు, శ్రేష్ఠ భావన


Created by Universal Document Converter

మరియు కామన అనే స్విచ్ వేశారు అప్పుడు దూరంగా ఉన్న ఆత్మలు కూడా సమీపంగా అనుభవం అవుతారు. అటువంటి వారినే విశ్వ కళ్యాణకారి అని అంటారు. ఇటువంటి స్థితిని తయారు చేసుకునేటందుకు విశేషంగా ఏ సాధనను అవలంభించాలి?

వీటన్నింటికీ ఆధారం - శాంతి. వర్తమాన సమయంలో శాంతిశక్తిని జమ చేస్కోండి. మనస్సు యొక్క మాట సంకల్పాల రూపంలో ఉంటుంది. మనస్సు యొక్క మాటలను అనగా వ్యర్థ సంకల్పాలను సమాప్తి చేసుకుని ఒకే సమర్థ సంకల్పంలో ఉండండి. సంకల్పాల విస్తారాన్ని ఇముడ్చుకుని సార రూపంలోకి తీసుకురండి అప్పుడు శాంతిశక్తి స్వతహాగానే పెరుగుతుంది. వ్యర్థం అంటే బాహర్ముఖత; సమర్థం అంటే అంతర్ముఖత. ఇదేవిధంగా నోటి మాటల్లో కూడా వ్యర్థాన్ని తొలగించుకుని సమర్థం అంటే సారంలోకి తీసుకురండి అప్పుడు శాంతిశక్తిని జమ చేసుకోగలరు. శాంతిశక్తి యొక్క విచిత్ర రుజువులు చూడగలరు. దూరంగా ఉండే ఆత్మలు మీ ఎదురుగా వచ్చి - మీరు నాకు సరైన మార్గం చూపారు, మీరు నాకు సరైన గమ్యానికి దారి చూపారు, మీరు నన్ను పిలిచారు, నేను వచ్చాను అని అంటారు. మీ దివ్యస్వరూపం వారి మస్తకం అనే టి.విలో స్పష్టంగా కనిపిస్తుంది మరియు మిమ్మల్ని ఎదురుగా కలుసుకున్నటు అనుభవం చేసుకుంటారు. అంత స్పష్టంగా అనుభవం చేసుకుంటారు. శాంతిశక్తి అంతటి ఆత్మిక రంగుని చూపగలదు. ఆదిలో కూడా దూరంగా ఉండగానే బ్రహ్మాబాబా యొక్క స్వరూపాన్ని స్పష్టంగా చూస్తూ ఈ స్థానానికి వెళ్ళండి అని సైగ చేస్తున్నట్లు అనుభవం చేసుకునేవారు. అదేవిధంగా అంతిమంలో కూడా విశ్వకళ్యాణకారి ఆత్మలైన మీ అందరి ద్వారా ఇటువంటి విచిత్ర పాత్ర జరుగుతుంది. దీని కొరకు ఆత్మ సర్వ బంధనాల నుండి ముక్తిగా, స్వతంత్రంగా ఉండాలి. ఏది ఎప్పుడు కావాలంటే, ఎక్కడ కావాలంటే అక్కడ ఆ శక్తి పనిచేయగలిగి ఉండాలి. ఇటువంటి నిర్బంధన ఆత్మ అనేకులను జీవన్ముక్తులుగా తయారుచేయగలదు. ఎంత ఉన్నత గమ్యమో, ఎక్కడి వరకు చేరుకోవాలో, బేహద్ సేవ యొక్క రూపురేఖ ఎంత శ్రేష్టమైనదో అర్థమైందా? దీని ద్వారా అనేక శ్రమల నుండి ముక్తులవుతారు కానీ ఈ ఒక్క శ్రమ చేయవలసి ఉంటుంది. ఇంత ధైర్యం ఉందా?

**ఈవిధంగా సదా సమర్థులు, సదా ఒకే శ్రేష్ఠ సంకల్పం మరియు శ్రేష్ఠ స్థితిలో స్థితులయ్యేవారికి, బాబా సమానంగా సదా విశ్వ కళ్యాణకారి, సదా ఒకే సంలగ్నతలో నిమగ్నం అయ్యి ఉండేవారికి, ఇటువంటి శ్రేష్టాత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**


Created by Universal Document Converter

# విజయీ జెండా ఎగురవేసేటందుకు అనుభూతి కోర్సును ప్రారంభించండి.....5-12-79

ఈరోజు బాప్‌దాదా తన ఆత్మిక సేనను చూస్తున్నారు. సేనలో స్థితిననుసరించి నెంబర్‌వారీగా మహారథీలు, గుఱ్ఱపు సవారీలు, కాలిబలం వారిని చూశారు. మహారథీల మస్తకంలో అంటే స్మృతిలో సదా విజయీ జెండా ఎగురుతూ ఉంది. గుఱ్ఱపు సవారీలు అంటే రెండవ నెంబర్ వారి మస్తకంలో అంటే స్మృతిలో విజయీ జెండా అయితే ఉంది కానీ సదా ఎగరటం లేదు. ఒకొక్కసారి సంతోషం యొక్క మెరుపుతో మరియు నిశ్చయం యొక్క నషాతో జెండా ఎగురుతుంది  కానీ ఒక్కొక్కసారి మెరుపు మరియు నషా అనే గాలి తక్కువ అయిపోవటంతో జెండా ఎగురటానికి బదులు ఒకే స్థానంలో నిలబడిపోతుంది. మూడవ వారు కాల్బలం;  వారు చాలా ప్రయత్నంతో నిశ్చయం అనే త్రాడుతో, సంతోషం యొక్క మెరుపుతో జెండా ఎగరవేసే ప్రయత్నంలో బాగా ఉన్నారు. కానీ అక్కడక్కడ బలహీనత అనే ముడి పడటం వలన జెండా చిక్కుకుపోతుంది కానీ ఎగరటం లేదు. అయినా కానీ చాలా పురుషార్థంలో నిమగ్నమై ఉన్నారు. కొంతమంది జెండా అయితే పురుషార్థం తర్వాత ఎగురుతుంది కానీ అది కూడా కొంచెం సమయం తర్వాత మరియు కొంచెం శ్రమ చేశాక. అందువలన అంత మెరుపు లేదా నషా ఉండటం లేదు. బాప్‌దాదా పిల్లల యొక్క శ్రమ చూసి దూరం నుండి శక్తిని  కూడా ఇస్తున్నారు అనగా ఈవిధంగా చేయండని సైగ చేస్తున్నారు. కొంతమంది పిల్లలు ఆ సైగను చూసి సఫలత పొందుతున్నారు. కానీ కొంతమంది వారి శ్రమలో ఎంతగా లీనం అయిపోయారంటే వారికి బాబా యొక్క సైగ అందుకునే ఖాళీ కూడా లేదు. ఇలా సేనలో మూడురకాలైన యుద్ధసైనికులను చూశారు. ఎప్పుడైతే శ్రమతో అయినా లేదా సహజంగా అయినా అందరి జెండా ఎగరవేయాలని అనుకున్నప్పుడే మరియు జెండా ఎగిరినప్పుడే విజయీ పుష్పాల వర్షం అనగా బాబా మరియు పిల్లల యొక్క ప్రత్యక్షత  పుష్పాల వర్షం వలె మెరుస్తుంది. పిల్లలు ఏదైతే శ్రమ చేస్తున్నారో దాని కోసం బాప్‌దాదా సహజ సాధనం వినిపిస్తున్నారు.

**నిరంతర యోగిగా అవ్వటానికి ఆధారం సర్వసంబంధాల యొక్క సహయోగం:**

సమయానికి లేదా నిరంతరం విజయీ జెండా ఎందుకు ఎగరటం లేదు. దానికి కారణం ఏమిటి? మీరు కూడా ఏదైనా కార్యక్రమంలో జెండా ఎగరవేస్తున్నప్పుడు అది సమయానికి ఎందుకు ఎగరదు? కారణం? ముందుగా ప్రయత్నం చేసి చూడలేదు. అలాగే విజయీ జెండా ఎగరకపోవటానికి ముఖ్య విషయం అనుభూతి అనేది లేదు. అమృతవేళ నుండి అనుభూతి కోర్సుని ప్రారంభించండి. వర్ణన అయితే అందరూ చేస్తున్నారు కానీ వర్ణన చేయటంలో మరియు అనుభూతి చేసుకోవటంలో చాలా తేడా ఉంటుంది. బాబాతో సర్వసంబంధాలు అని వినటం మరియు చెప్పటం ఒకటి కానీ ప్రతీ సంబంధం యొక్క అనుభూతి మరియు ప్రాప్తి ఎవరిది వారిది. అందువలన సర్వ సంబంధాల అనుభూతిలో లేదా ప్రాప్తిలో లీనమై ఉండండి అప్పుడు పాత ప్రపంచం యొక్క ఆకర్షణ నుండి స్వతహాగానే అతీతంగా ఉండగలరు. ప్రతీ పని చేసే సమయంలో భిన్నభిన్న సంబంధాల యొక్క అనుభూతి చేసుకోవచ్చు. మరియు ఆ సంబంధం యొక్క సహయోగంతో నిరంతర యోగాన్ని అనుభవం చేసుకోగలరు. ప్రతి సమయం బాబాతో రకరకాల సంబంధాల యొక్క సహయోగం తీసుకోవటం అనగా అనుభూతి చేసుకోవటమే


Created by Universal Document Converter

యోగం. ఇలా సహజయోగిగా లేదా నిరంతర యోగిగా ఎందుకు అవ్వటం లేదు? బాబా ఎలాంటి సమయంలో అయినా సంబంధాన్ని నిలుపుకోవటానికి బందీగా ఉన్నారు. బాబా తోడు ఇస్తున్నప్పుడు తీసుకునేవారు ఎందుకు తీసుకోవటంలేదు. సహయోగం తీసుకోవటమే యోగం; ఇది ఎలా ఉంటుందో అనుభవం చేసుకోండి. తల్లి యొక్క సంబంధం ఏమిటి? తండ్రి సంబంధం ఏమిటి? సఖుడు మరియు బంధువు సంబంధం ఏమిటి? సదా ప్రియుని సాంగత్యం యొక్క అనుభవం ఏమిటి? ఇలా వేర్వేరు సంబంధాల యొక్క రహస్యం అనుభవంలోకి వచ్చిందా? ఒకవేళ ఒక్క సంబంధం యొక్క అనుభూతి నుండి అయినా వంచితులుగా ఉండిపోతే కల్పమంతా వంచితులుగానే ఉండిపోతారు. ఎందుకంటే కల్పమంతటిలో ఇప్పుడే సర్వ అనుభవాల ఖజానా ప్రాప్తిస్తుంది. ఇప్పుడు లేకున్నా మరెప్పుడు లేదు. అందువలన మిమ్మల్ని మీరు పరిశీలించుకోండి – ఏ సంబంధం యొక్క అనుభూతి ఇంత వరకూ చేసుకోలేదని. అలాగే జ్ఞానం అనే సబ్జక్టులో ఏ విషయాలను అయితే వర్ణన చేస్తున్నారో ఆ ప్రతీ విషయాన్ని అనుభవం చేస్తుకున్నానా అని చూసుకోవాలి. మేము స్వదర్శన చక్రధారులం అని వర్ణన చేస్తారు కదా. అయితే స్వ దర్శనం యొక్క అనుభూతి అని ఏ ఆధారంతో అంటున్నారు? దర్శనం అంటే తెలుసుకోవటం. తెలుసుకున్నవారు ఆ తెలిసిన విషయం యొక్క అధికారంతో ఉంటారు. ఈరోజుల్లో శాస్త్రవాదులు కేవలం శాస్త్రాలు చదువుకుంటారు, వల్లె వేస్తారు ఆ తర్వాత తమకు శాస్త్రాల అధికారం ఉన్నట్లు భావిస్తారు. కానీ మీరందరూ కేవలం వల్లె వేయటం లేదు, అనురక్తిలో ఉంటున్నారు. అనురక్తి అనగా మననం చేసి స్వరూపంలోకి తీసుకుని వచ్చేవారు. అదేవిధంగా సదా జ్ఞానం యొక్క అధికారం అనగా సదా జ్ఞానం యొక్క ప్రతీ విషయం యొక్క నషాలో ఉండేవారు. అలాగే జ్ఞానం యొక్క ప్రతీ విషయం యొక్క అనుభవం యొక్క నషాలో ఉంటున్నారా? ఇదేవిధంగా ధారణ విషయంలో రకరకాల గుణాల గురించి ఏదైతే వర్ణన చేస్తున్నారో ఆ గుణం యొక్క అనుభవానికి అధికారిగా అయ్యారా? ఉపన్యాసకులా లేక శ్రోతలా లేక అధికారులా? దీని ఆధారంగానే నెంబర్ తయారవుతుంది.

మహారథీ అనగా ప్రతీ మాట యొక్క అనుభవానికి అధికారులు. గుఱ్ఱపు సవారీలు అంటే వినటం, విన్పించటంలో ఎక్కువగా ఉంటారు. అనుభవం యొక్క అధికారం తక్కువగా ఉంటుంది. అయితే సహజ సాధనం ఏది? అనుభవ లోపం అంటే అనుభవీమూర్తిగా అవ్వటంలో లోటు ఉంది. భక్తి మరియు జ్ఞానంలో విశేషమైన తేడా ఇదే. అది వర్ణన. ఇది అనుభవం. నిరంతర యోగిగా అవ్వటానికి ఆధారం సదా సర్వ సంబంధాల సహయోగం తీసుకోండి. అనుభవీగా అవ్వండి. అర్థమైందా? అనుభవం అనే ఖజానాను మంచిగా పొందండి. కొంచెంగా కాదు అంతా పొందండి. రెండు మూడు సంబంధాల యొక్క లేదా రెండు మూడు విషయాల యొక్క అనుభవం కాదు. అన్నింటిలో అనుభవీమూర్తిగా అవ్వండి. మాస్టర్ సర్వ శక్తివంతులుగా అవ్వండి. అప్పుడు విజయీ జెండా సదా ఎగురుతూ ఉంటుంది.

**ఈవిధంగా సదా విజయీలకి, సర్వ సంబంధాల అనుభవం యొక్క అధికారం గలవారికి, జ్ఞానం యొక్క ప్రతీ విషయం యొక్క అధికారం గల వారికి, ప్రతి గుణం యొక్క అనుభవానికి అధికారులైన వారికి, సేవా సబ్జక్టులో ఆల్‌రౌండర్ మరియు ఎవరెడీ అనే విశేషత గల అధికారులకి బాబా సమానమైన శ్రేష్టాత్మలకి బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

Created by Universal Document Converter

## సర్వ బంధనాలను తొలగించుకొని ఫరిస్తాగా అవ్వండి .....7-12-79

సంగమయుగం వరదాని యుగం - ఈ సమయంలోనే మిమ్మల్ని మీరు వరదానాలతో సంపన్నం చేసుకోండి. అందరూ సంగమయుగం యొక్క విశేష వరదానాలతో మిమ్మల్ని మీరు సంపన్నం చేసుకుంటున్నారా? సంగమయుగాన్నే వరదాని యుగం అని అంటారు. సంగమయుగంలోనే అసంభవం సంభవం అవుతుంది. సర్వ పరివర్తనా యుగం సంగమయుగం. ఇటువంటి యుగంలో శ్రేష్ఠ పాత్రను అభినయించే హీరో, హీరోయిన్ పాత్రధారులు మీరు. ఇంత నషా సదా ఉంటుందా? సంగమయుగంలోనే సదా సంపన్నంగా ఉండే వరదానం లభిస్తుంది. ద్వాపరయుగం నుండి అప్పుడప్పుడు అల్పకాలికంగా లభిస్తుంది. సంగమయుగానికి సదాకాలిక వరదానం ఉంది. ఒకవేళ ఇప్పుడు కూడా అప్పుడప్పుడు పొందితే, సదాకాలికంగా ఎప్పుడు పొందుతారు? సంగమయుగంలో మీ పేరే శివశక్తి. ఎలాగైతే పేరులో కలసి ఉన్నారో అలాగే సదా బాబాతో కలసి ఉండండి, అప్పుడు మాయాజీత్ అయిపోతారు. ఇప్పుడు శివశక్తిగా కలిసి ఉంటారు మరియు భవిష్య లక్ష్యం అయిన లక్ష్మీనారాయణులు కలసి విష్ణు రూపంలో ఉంటారు. కనుక డబల్ కంబైండ్ రూపాలు గలవారు. పాండవులు అయితే సదా స్మృతిలో ఉంటారు. పాండవులకి మరియు శక్తులకి ఇప్పటికీ మహిమ జరుగుతుంది. ఎవరికైతే ఇప్పటి వరకు కూడా మహిమ జరుగుతుందో వారి ప్రత్యక్ష స్వరూపం ఏవిధంగా ఉంటుంది? సదా శ్రేష్ఠ స్వరూపంలో ఉంటారు. అసలు క్రిందకి ఎందుకు వస్తున్నారు?

ఎవరికైనా ఉన్నతమైన సీట్ లభిస్తే వదలిపెడతారా? ఈరోజుల్లో ముళ్ళ కుర్చీ (పదవి) అయినా కానీ ఎవరూ వదలటం లేదు. మీకయితే బాప్‌దాదా సదా సుఖదాయి స్థితి అనే ఆసనాన్ని ఇచ్చారు. శ్రేష్ఠ స్థితిలో కూర్చోబెడుతున్నారు మరలా ఎందుకు క్రిందకి వచ్చేస్తున్నారు? వారయితే ఆ కుర్చీ కోసం ఎంతగా ప్రయత్నిస్తారు. అది దు:ఖదాయి అని తెలిసినా వదలరు. కానీ మీరు మాత్రం మీ శ్రేష్ఠ స్థితి అనే కుర్చీని ఎప్పుడు వదలకండి. సదా ఫరిస్తా అనే కుర్చీలో ఆసీనులై ఉండండి. అప్పుడు సదా అతీంద్రియ సుఖం యొక్కో ఊయలలో ఊగుతూ ఉంటారు. బాబా ద్వారా వారసత్వం ఇంత సహజంగా లభిస్తుంటే మీకు ఇంకేమి కావాలి? అవినాశి వారసత్వాన్ని ఎందుకు వదిలేస్తున్నారు? కేవలం ఒకే సహజ విషయాన్ని సదా జ్ఞాపకం ఉంచుకోండి - మేము బాబా వాళ్ళం, బాబా మా వారు. ఈ ఒక్క విషయంలోనే అన్నీ నిండి ఉన్నాయి. ఇది బీజం. బీజాన్ని పట్టుకోవటం సహజమే కదా! వృక్షం యొక్క విస్తారాన్ని పట్టుకోవటం కష్టం అవుతుంది. కేవలం ఒక్క విషయాన్ని జ్ఞాపకం పెట్టుకోండి. మర్చిపోనివారిగా అవ్వండి. ద్వాపర కలియుగాల నుండీ మర్చిపోయేవారిగా అయ్యారు. కానీ ఈ సమయంలో మర్చిపోనివారిగా అవుతున్నారు. ఈ వరదాన భూమి నుండి విశేషంగా మర్చిపోనివారిగా అయ్యే వరదానం అంటే స్మృతి స్వరూపంగా అయ్యే వరదానం తీసుకువెళ్ళండి. విస్మృతిని ఇక్కడే వదిలేయాలి. విస్మృతి యొక్క సంస్కారం సమాప్తి అయిపోవాలి. ఎప్పుడైనా ఏదైనా విషయం వస్తే ఈ వరదానాన్ని జ్ఞాపకం తెచ్చుకోండి. బాబా పిల్లలను కలుసుకునేటందుకు ఎక్కడి నుండి వస్తున్నారు? పిల్లలు వస్తున్నప్పుడు బాబా కూడా రావలసి ఉంటుంది కదా! మీరయితే ఈ సాకార లోకం నుండి వస్తున్నారు కానీ బాబా అయితే ఈ లోకం కంటే అతీతమైన లోకం నుండి వస్తున్నారు. బాబా


Created by Universal Document Converter

యొక్క స్నేహం సదా పిల్లలతో ఉంటుంది. సదా పిల్లల స్మృతియే బాబాకి ఉంటుంది. బాబాకి ఇక వేరే పని ఏమైనా ఉందా? పిల్లలని జ్ఞాపకం చేయటం, ఇదే పని కదా! తెలుసుకున్నా తెలుసుకోకపోయినా కానీ బాబా అయితే స్మృతి చేస్తూ ఉంటారు. ఎలాగైతే బాబా పని పిల్లలని జ్ఞాపకం చేయటమో అలాగే పిల్లల పని కూడా బాబాని జ్ఞాపకం చేయటం. సదా లవలీనమై ఉండండి.

**సదా రక్షణగా ఉండటానికి సాధనం స్మృతి యొక్క భట్టీ:**

డ్రామానుసారం కలియుగీ ప్రపంచం యొక్క దు:ఖం, అశాంతి యొక్క దృశ్యాలను చూసి బేహద్‌వైరాగిగా అయిపోతారు. ఏది జరిగినా మీ వృద్ధి కళ కోసమే. ప్రపంచం వారికి హా హా కారాలు, మీకు జై జై కారాలు. మీకు తెలుసు కదా ఈ ప్రపంచంలో హాహాకారాలు రానున్నవని మీకు తెలుసు. హాహా కారాలు చేయటం అంటే వెళ్ళిపోవటం. ఎట్టి పరిస్థితులల్లోను భయపడకూడదు. మన కోసం తయారీలు అవుతున్నాయి. సాక్షియై అన్ని రకాల ఆటలను చూడండి. కొంతమంది ఏడుస్తారు, అరుస్తారు. కానీ సాక్షిగా చూస్తే మజా వస్తుంది. ఏమి జరుగుతుందో అనే ప్రశ్న కూడా రాదు. ఇలా జరగాల్సిందే! ఇంత అచంచలం కదా! ఏమి జరుగుతుందో అనే ప్రశ్న రావటం లేదు కదా! అనేకసార్లు ఈ అలజడులన్నీ చూసారు మరియు ఇప్పుడు కూడా చూస్తున్నారు. ప్రపంచంలో ఏమి జరుగుతున్నా కానీ స్మృతి అనే భట్టీలో ఉండేవారు రక్షణగా ఉంటారు.

అందరూ సదా ఫరిస్తాల వలె డబల్ లైట్ స్థితిలో స్థితులై ఉంటున్నారా? ఫరిస్తాల మహిమ, మా మహిమయే అని అనుభవం అవుతుందా? ఈ పాత దేహంలో ఉంటూ దేహాభిమానానికి అతీతంగా ఉండాలి, దానినే ఫరిస్తాజీవితం అని అంటారు. ఈ ఫరిస్తా జీవితం సదా తేలికగా ఉంటుంది. అందువలన ఉన్నత స్థితిలోనే ఉంటారు. ఎందుకంటే తేలికైన వస్తువు ఎప్పుడు క్రిందికి రాదు. ఒకవేళ క్రింద స్థితికి వచ్చేస్తున్నారంటే తప్పక భారం ఉన్నట్లే. ఫరిస్తా అంటే నిర్బంధన. ఏ బంధన ఉండదు. దేహ బంధన కూడా ఉండదు. నిమిత్తమాత్రంగా కార్యం చేయటానికి ఆధారంగా తీసుకుంటారు మరలా అతీతం (ఉపరామ్) అయిపోతారు.

## పుణ్యాత్మల యొక్క లక్షణాలు....10-12-79

ఈరోజు బాప్‌దాదా తన యొక్క సర్వ శ్రేష్ఠ మహాన్ పుణ్యాత్మలను చూస్తున్నారు. 1. పుణ్యాత్మ అనగా ప్రతి సంకల్పం మరియు ప్రతి సెకండు స్వయం పట్ల మరియు ఇతరాత్మల పట్ల పుణ్యఖాతాను జమ చేసుకునేవారిగా ఉంటారు. 2. పుణ్యాత్మ అనగా సదా ఏదొక ఖజానాను మహాదానం చేసి పుణ్యాన్ని సంపాదించుకునేవారు 3. పుణ్యాత్మ అనగా సదా వారి యొక్క నయనాలలో బాప్‌దాదా యొక్క మూర్తి మరియు ముఖంలో బాప్‌దాదా యొక్క చిత్రం, స్మృతిలో బాబా సమానంగా సమర్థంగా, నోటి ద్వారా సదా జ్ఞానరత్నాలు అంటే సదా అమూల్య మాట, ప్రతి కర్మలో బాబా సమాన చరిత్ర, వృత్తిలో బాబా సమానంగా విశ్వకళ్యాణకారిగా, ప్రతి సెకండు, ప్రతి సంకల్పం కళ్యాణకారిగా, దయాహృదయం యొక్క కిరణాల ద్వారా నలువైపుల ఉన్న దుఃఖం, అశాంతి యొక్క అంధకారాన్ని దూరం చేసేవారిగా ఉంటారు. 4. పుణ్యాత్మలు తమ


Created by Universal Document Converter

యొక్క స్నేహం సదా పిల్లలతో ఉంటుంది. సదా పిల్లల స్మృతియే బాబాకి ఉంటుంది. బాబాకి ఇక వేరే పని ఏమైనా ఉందా? పిల్లలని జ్ఞాపకం చేయటం, ఇదే పని కదా! తెలుసుకున్నా తెలుసుకోకపోయినా కానీ బాబా అయితే స్మృతి చేస్తూ ఉంటారు. ఎలాగైతే బాబా పని పిల్లలని జ్ఞాపకం చేయటమో అలాగే పిల్లల పని కూడా బాబాని జ్ఞాపకం చేయటం. సదా లవలీనమై ఉండండి.

**సదా రక్షణగా ఉండటానికి సాధనం స్మృతి యొక్క భట్టీ:**

డ్రామానుసారం కలియుగీ ప్రపంచం యొక్క దు:ఖం, అశాంతి యొక్క దృశ్యాలను చూసి బేహద్‌వైరాగిగా అయిపోతారు. ఏది జరిగినా మీ వృద్ధి కళ కోసమే. ప్రపంచం వారికి హా హా కారాలు, మీకు జై జై కారాలు. మీకు తెలుసు కదా ఈ ప్రపంచంలో హాహాకారాలు రానున్నవని మీకు తెలుసు. హాహా కారాలు చేయటం అంటే వెళ్ళిపోవటం. ఎట్టి పరిస్థితులల్లోను భయపడకూడదు. మన కోసం తయారీలు అవుతున్నాయి. సాక్షియై అన్ని రకాల ఆటలను చూడండి. కొంతమంది ఏడుస్తారు, అరుస్తారు. కానీ సాక్షిగా చూస్తే మజా వస్తుంది. ఏమి జరుగుతుందో అనే ప్రశ్న కూడా రాదు. ఇలా జరగాల్సిందే! ఇంత అచంచలం కదా! ఏమి జరుగుతుందో అనే ప్రశ్న రావటం లేదు కదా! అనేకసార్లు ఈ అలజడులన్నీ చూసారు మరియు ఇప్పుడు కూడా చూస్తున్నారు. ప్రపంచంలో ఏమి జరుగుతున్నా కానీ స్మృతి అనే భట్టీలో ఉండేవారు రక్షణగా ఉంటారు.

అందరూ సదా ఫరిస్తాల వలె డబల్ లైట్ స్థితిలో స్థితులై ఉంటున్నారా? ఫరిస్తాల మహిమ, మా మహిమయే అని అనుభవం అవుతుందా? ఈ పాత దేహంలో ఉంటూ దేహాభిమానానికి అతీతంగా ఉండాలి, దానినే ఫరిస్తాజీవితం అని అంటారు. ఈ ఫరిస్తా జీవితం సదా తేలికగా ఉంటుంది. అందువలన ఉన్నత స్థితిలోనే ఉంటారు. ఎందుకంటే తేలికైన వస్తువు ఎప్పుడు క్రిందికి రాదు. ఒకవేళ క్రింద స్థితికి వచ్చేస్తున్నారంటే తప్పక భారం ఉన్నట్లే. ఫరిస్తా అంటే నిర్బంధన. ఏ బంధన ఉండదు. దేహ బంధన కూడా ఉండదు. నిమిత్తమాత్రంగా కార్యం చేయటానికి ఆధారంగా తీసుకుంటారు మరలా అతీతం (ఉపరామ్) అయిపోతారు.

## పుణ్యాత్మల యొక్క లక్షణాలు....10-12-79

ఈరోజు బాప్‌దాదా తన యొక్క సర్వ శ్రేష్ట మహాన్ పుణ్యాత్మలను చూస్తున్నారు.

1. పుణ్యాత్మ అనగా ప్రతి సంకల్పం మరియు ప్రతి సెకండు స్వయం పట్ల మరియు ఇతరాత్మల పట్ల పుణ్యఖాతాను జమ చేసుకునేవారిగా ఉంటారు. 2. పుణ్యాత్మ అనగా సదా ఏదొక ఖజానాను మహాదానం చేసి పుణ్యాన్ని సంపాదించుకునేవారు 3. పుణ్యాత్మ అనగా సదా వారి యొక్క నయనాలలో బాప్‌దాదా యొక్క మూర్తి మరియు ముఖంలో బాప్‌దాదా యొక్క చిత్రం, స్మృతిలో బాబా సమానంగా సమర్ధంగా, నోటి ద్వారా సదా జ్ఞానరత్నాలు అంటే సదా అమూల్య మాట, ప్రతి కర్మలో బాబా సమాన చరిత్ర, వృత్తిలో బాబా సమానంగా విశ్వకళ్యాణకారిగా, ప్రతి సెకండు, ప్రతి సంకల్పం కళ్యాణకారిగా, దయాహృదయం యొక్క కిరణాల ద్వారా నలువైపుల ఉన్న దుఃఖం, అశాంతి యొక్క అంధకారాన్ని దూరం చేసేవారిగా ఉంటారు. 4. పుణ్యాత్మలు తమ


Created by Universal Document Converter

పుణ్యరాశి నుండి అనేకమంది బీదవారిని ధనవంతులుగా చేస్తారు. జ్ఞాన స్వరూప పుణ్యాత్మ యొక్క ఒక పుణ్యంలో కూడా చాలా శక్తి ఉంటుంది ఎందుకంటే స్వయంగా పరమాత్మ శక్తి ఆధారంగా పుణ్యాత్మలు వారు. ద్వాపరయుగంలో పరోక్షంగా దానపుణ్యాలు చేసే అల్పకాలిక రాజులను చూసి ఉంటారు లేదా వారి గురించి విని ఉంటారు కదా! ఆ రాజులలో రాజ్యశక్తి యొక్క పూర్తి అధికారం ఉండేది. వారు ఏ ఆజ్ఞ ఆజ్ఞాపించినా దానిని ఎవరూ మార్చలేరు. ఎవరిని ఏమి చేసినా కానీ అంటే ఎవరినైనా సంపన్నంగా చేయాలన్నా, ఎవరినైనా ఉరికంబం ఎక్కించాలన్నా రెండింటికీ అధికారం ఉండేది. ఇది పరోక్ష దానపుణ్యాల యొక్క శక్తి. దీనిని ద్వాపరయుగం ఆదిలో యదార్ధ రూపంలో ఉపయోగించేవారు. తర్వాత నెమ్మదినెమ్మదిగా ఆ రాజ్యశక్తియే అయదార్ధ రూపం అయిపోయింది. ఆ కారణంగానే చివరికి అది సమాప్తి అయిపోయింది. పరోక్ష రాజ్యశక్తిలో కూడా ఎంత శక్తి ఉండేదంటే వారు తమ ప్రజలను, కుటుంబాన్ని అల్పకాలికంగా సుఖిగా, శాంతిగా తయారుచేసేవారు. అదేవిధంగా పుణ్యాత్మలు లేదా మహాదాని ఆత్మలైన మీకు కూడా స్వయంగా బాబా ద్వారా ప్రకృతిజీత్, మాయాజీత్ అనే విశేష శక్తులు లభించాయి కనుక మీరు సర్వశక్తివంతులు. మీ సర్వశక్తుల అధికారం ఆధారంగా అంటే మీ పుణ్యరాశి ఆదారంగా, శుద్ధ సంకల్పాల ఆధారంగా, ఏ ఆత్మకి అయినా మీరు ఏది కావాలంటే అది ఇవ్వగలరు, తయారుచేయగలరు. మీ యొక్క ఒక్క సంకల్పంలో ఎంత శక్తి ఉందంటే వారి సంబంధాన్ని బాబాతో జోడించి వారిని సంపన్నంగా చేయగలరు. వారిది ఆజ్ఞ కానీ మీది సంకల్పం. వారు తమ ఆజ్ఞతో ఏది కావాలంటే అది చేయగలరు. అదేవిధంగా మీరు మీ సంకల్పం ద్వారా ఆత్మలను ఎంతగా కావాలంటే అంత ఎత్తుకు తీసుకువెళ్ళగలరు. ఎందుకంటే మీకు స్వయంగా పరమాత్మ ద్వారా అధికారం ప్రాప్తించింది. ఇటువంటి శ్రేష్టాత్మలేనా? కానీ ఇప్పుడు ఇది ప్రత్యక్షంగా ఎందుకు జరగటం లేదు? అధికారం ఉంది, సర్వశక్తివంత అధికారం ఉండి కూడా దానిని ఎందుకు ఉపయోగించుకోలేకపోతున్నారు? కారణం ఏమిటి? ఈ శ్రేష్ట సేవ ఇప్పటి వరకు ఎందుకు ప్రారంభం కాలేదు?

చరిత్ర మొత్తంలో ఏ శక్తిని అయినా ఎవరైనా ఉపయోగించుకోకపోవడానికి కారణం - దానిని వారు దుర్వినియోగం చేసుకోవటం. రాజులు రాజ్యాన్ని పోగొట్టుకున్నా, నాయకులు తమ పదవులను పోగొట్టుకున్నా, వక్తలు తమ శక్తిని పోగొట్టుకున్నారంటే వీటన్నింటికీ కారణం ఏమిటి? తమ యొక్క నిజ కార్యాన్ని వదిలి భోగవిలాసాలలో నిమగ్నం అయిపోవటం. ఏదొక విషయానికి స్వయం ఆధీనం అయిపోతే అధికారం పోతుంది. వశీభూతం అయిపోతారు అందువలనే అధికారాన్ని దుర్వినియోగం చేసుకుంటారు. అదేవిధంగా పుణ్యాత్మలైన మీకు బాబా ద్వారా ప్రతి సెకండు, ప్రతి సంకల్పానికి శక్తి లభించింది, అధికారం లభించింది, సర్వాధికారాలు లభించాయి వాటి విలువ తెలిసి ఉండి కూడా వాటిని యదార్ధ రూపంలో వినియోగించటం లేదు. చిన్న చిన్న విషయాలలో, సోమరితనంతో భోగవిలాసాలతో లేదా వ్యర్ధం ఆలోచించటం మరియు మాట్లాడటంలో వాటిని దుర్వినియోగం చేయటం వలన జమ అయిన పుణ్యరాశి లేదా ప్రాప్తించిన ఈశ్వరీయ శక్తిని ఏవిధంగా ఉపయోగించుకోవాలో ఆవిధంగా ఉపయోగించుకోలేకపోతున్నారు. లేకపోతే మీ యొక్క ఒకొక్క సంకల్పం చాలా శక్తిశాలి. శ్రేష్ట బ్రాహ్మణుల యొక్క సంకల్పం ఆత్మ యొక్క అదృష్ట రేఖను గీసే సాధనం. మీ యొక్క ఒక సంకల్పం ఒక స్విచ్ దానిని ఆన్ చేసి సెకండులో అంధకారాన్ని తొలగించగలరు.


Created by Universal Document Converter

5. పుణ్యాత్మల యొక్క సంకల్పం ఒక ఆత్మిక అయస్కాంతం, ఇది ఆత్మను ఆత్మీయతవైపుకి ఆకర్షిస్తుంది. 6. పుణ్యాత్మ యొక్క సంకల్పం లైట్‌హౌస్, భ్రమించే అనేకాత్మలకు సరైన గమ్యాన్ని చూపించేది. 7. పుణ్యాత్మ యొక్క సంకల్పం అతి శీతల స్వరూపం, వికారాల అగ్నిలో కాలిపోతున్న ఆత్మను శీతలంగా తయారుచేస్తుంది. 8. పుణ్యాత్మ యొక్క సంకల్పం శ్రేష్ఠ శస్త్రం, ఇది అనేక బంధనాలతో పరతంత్రంగా ఉన్న ఆత్మను స్వతంత్రంగా చేస్తుంది. 9. పుణ్యాత్మ యొక్క సంకల్పంలో విశేష శక్తి ఉంటుంది. ఎలాగైతే మంత్రతంత్రాల ద్వారా అసంభవ విషయాన్ని సంభవం చేసేస్తారో అదేవిధంగా సంకల్ప శక్తి ద్వారా అసంభవాన్ని సంభవం చేయగలరు. వశీకరణ మహామంత్రం ద్వారా వశీభూత ఆత్మను రాకెట్‌లా ఎగిరింపచేస్తారు. 10. ఈరోజుల్లో యంత్రాల ద్వారా ఎడారి భూములను కూడా పచ్చగా చేస్తున్నారు, పర్వతాలపై కూడా పువ్వులు పూయిస్తున్నారు మరయితే పుణ్యాత్మలైన మీ శ్రేష్ఠ సంకల్పం ద్వారా నిరాశవాదులను ఆశావాదులుగా చేయలేదా? ఈవిధంగా ప్రతి సెకండు పుణ్యరాశిని జమ చేసుకోండి. ప్రతి సెకండు, ప్రతి సంకల్పం యొక్క విలువను తెలుసుకుని సెకండుని సంకల్పాన్ని ఉపయోగించండి. ఏ కార్యం అయితే ఈనాటి కోటానుకోటీశ్వరులు కూడా చేయలేరో అది మీ యొక్క ఒక సంకల్పం ద్వారా ఆత్మలను కోటానుకోటీశ్వరులుగా చేయగలరు. మరయితే మీ సంకల్పశక్తి ఎంత శ్రేష్టమైనది! జమ చేసుకోవటం మరియు చేయించటం లేదా పోగొట్టుకోవటం అనేది మీపైనే ఆధారపడి ఉంది. పోగొట్టుకున్నవారు పశ్చాత్తాప పడవలసి ఉంటుంది. జమ చేసుకున్నవారు సర్వప్రాప్తుల యొక్క ఊయలలో ఊగుతారు. ఒకసారి సుఖం యొక్క ఊయలలో, ఒకసారి శాంతి యొక్క ఊయలలో, ఒకసారి ఆనందం యొక్క ఊయలలో ఊగుతూ ఉంటారు. పోగొట్టుకున్నవారు ఊయలలో ఊగేవారిని చూసి తమ జోలెను చూసుకుంటూ ఉంటారు. మీరందరు ఊగేవారే కదా!

**ఈవిధంగా శ్రేష్ట సంకల్పం యొక్క విధి ద్వారా ఆత్మలకు సద్గతినిచ్చేవారికి, ఈశ్వరీయ శక్తి ద్వారా ఆత్మలను ప్రతి ఆపద నుండి ముక్తులు చేసేవారికి, సదా పుణ్యరాశిని జమ చేసుకునేవారికి మరియు చేయించేవారికి, సదా విశ్వ కళ్యాణం యొక్క ధృడ సంకల్పాన్ని ధారణ చేసేవారికి, ఇటువంటి సర్వ శ్రేష్ట పుణ్యాత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

## ఆత్మిక అలంకారం మరియు అలంకరించడిన మూర్తులు....12-12-79

బాప్‌దాదా తన యొక్క పిల్లలందరినీ ఈరోజు విశేషంగా అలంకారి స్వరూపంలో చూస్తున్నారు. ప్రతి ఒక్కరి అలంకరించబడిన అలంకారధారి అతి సుందరమూర్తిని చూస్తున్నారు. మిమ్మల్ని మీరు చూసుకున్నారా! ఏయే అలంకారాలు ధరించి ఉన్నారు. మీ ఆత్మిక అలంకారాల అలంకరణ సదా ధరించి నడుస్తున్నారా? ఈరోజు అమృతవేళ ప్రతి బిడ్డ యొక్క అలంకరించబడిన మూర్తిని చూశారు. ఏమి చూశారు? ప్రతి ఒక్క బిడ్డ అతి సుందర ఛత్రచ్ఛాయ (గొడుగు) క్రింద కూర్చుని ఉన్నారు. ఆ ఛత్రచ్ఛాయ క్రింద ఉన్న కారణంగా ప్రకృతి మరియు మాయ యొక్క యుద్ధం నుండి రక్షించబడి ఉన్నారు. చాలా ఆత్మిక రక్షణా సాధనంలో ఉన్నారు. కొంచెంగా కూడా సూక్ష్మ తరంగాలు కూడా ఛత్రచ్ఛాయ లోపలికి రాలేవు. ఇటువంటి ఛత్రచ్ఛాయలో


Created by Universal Document Converter

5. పుణ్యాత్మల యొక్క సంకల్పం ఒక ఆత్మిక అయస్కాంతం, ఇది ఆత్మను ఆత్మీయతవైపుకి ఆకర్షిస్తుంది. 6. పుణ్యాత్మ యొక్క సంకల్పం లైట్‌హౌస్, భ్రమించే అనేకాత్మలకు సరైన గమ్యాన్ని చూపించేది. 7. పుణ్యాత్మ యొక్క సంకల్పం అతి శీతల స్వరూపం, వికారాల అగ్నిలో కాలిపోతున్న ఆత్మను శీతలంగా తయారుచేస్తుంది. 8. పుణ్యాత్మ యొక్క సంకల్పం శ్రేష్ఠ శస్త్రం, ఇది అనేక బంధనాలతో పరతంత్రంగా ఉన్న ఆత్మను స్వతంత్రంగా చేస్తుంది. 9. పుణ్యాత్మ యొక్క సంకల్పంలో విశేష శక్తి ఉంటుంది. ఎలాగైతే మంత్రతంత్రాల ద్వారా అసంభవ విషయాన్ని సంభవం చేసేస్తారో అదేవిధంగా సంకల్ప శక్తి ద్వారా అసంభవాన్ని సంభవం చేయగలరు. వశీకరణ మహామంత్రం ద్వారా వశీభూత ఆత్మను రాకెట్‌లా ఎగిరింపచేస్తారు. 10. ఈరోజుల్లో యంత్రాల ద్వారా ఎడారి భూములను కూడా పచ్చగా చేస్తున్నారు, పర్వతాలపై కూడా పువ్వులు పూయిస్తున్నారు మరయితే పుణ్యాత్మలైన మీ శ్రేష్ఠ సంకల్పం ద్వారా నిరాశవాదులను ఆశావాదులుగా చేయలేదా? ఈవిధంగా ప్రతి సెకండు పుణ్యరాశిని జమ చేసుకోండి. ప్రతి సెకండు, ప్రతి సంకల్పం యొక్క విలువను తెలుసుకుని సెకండుని సంకల్పాన్ని ఉపయోగించండి. ఏ కార్యం అయితే ఈనాటి కోటానుకోటీశ్వరులు కూడా చేయలేరో అది మీ యొక్క ఒక సంకల్పం ద్వారా ఆత్మలను కోటానుకోటీశ్వరులుగా చేయగలరు. మరయితే మీ సంకల్పశక్తి ఎంత శ్రేష్టమైనది! జమ చేసుకోవటం మరియు చేయించటం లేదా పోగొట్టుకోవటం అనేది మీపైనే ఆధారపడి ఉంది. పోగొట్టుకున్నవారు పశ్చాత్తాప పడవలసి ఉంటుంది. జమ చేసుకున్నవారు సర్వప్రాప్తుల యొక్క ఊయలలో ఊగుతారు. ఒకసారి సుఖం యొక్క ఊయలలో, ఒకసారి శాంతి యొక్క ఊయలలో, ఒకసారి ఆనందం యొక్క ఊయలలో ఊగుతూ ఉంటారు. పోగొట్టుకున్నవారు ఊయలలో ఊగేవారిని చూసి తమ జోలెను చూసుకుంటూ ఉంటారు. మీరందరు ఊగేవారే కదా!

**ఈవిధంగా శ్రేష్ఠ సంకల్పం యొక్క విధి ద్వారా ఆత్మలకు సద్గతినిచ్చేవారికి, ఈశ్వరీయ శక్తి ద్వారా ఆత్మలను ప్రతి ఆపద నుండి ముక్తులు చేసేవారికి, సదా పుణ్యరాశిని జమ చేసుకునేవారికి మరియు చేయించేవారికి, సదా విశ్వ కళ్యాణం యొక్క ధృడ సంకల్పాన్ని ధారణ చేసేవారికి, ఇటువంటి సర్వ శ్రేష్ఠ పుణ్యాత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

## ఆత్మిక అలంకారం మరియు
## అలంకరించబడిన మూర్తులు....12-12-79

బాప్‌దాదా తన యొక్క పిల్లలందరినీ ఈరోజు విశేషంగా అలంకారి స్వరూపంలో చూస్తున్నారు. ప్రతి ఒక్కరి అలంకరించబడిన అలంకారధారి అతి సుందరమూర్తిని చూస్తున్నారు. మిమ్మల్ని మీరు చూసుకున్నారా! ఏయే అలంకారాలు ధరించి ఉన్నారు. మీ ఆత్మిక అలంకారాల అలంకరణ సదా ధరించి నడుస్తున్నారా? ఈరోజు అమృతవేళ ప్రతి బిడ్డ యొక్క అలంకరించబడిన మూర్తిని చూశారు. ఏమి చూశారు? ప్రతి ఒక్క బిడ్డ అతి సుందర ఛత్రచ్ఛాయ (గొడుగు) క్రింద కూర్చుని ఉన్నారు. ఆ ఛత్రచ్ఛాయ క్రింద ఉన్న కారణంగా ప్రకృతి మరియు మాయ యొక్క యుద్ధం నుండి రక్షించబడి ఉన్నారు. చాలా ఆత్మిక రక్షణా సాధనంలో ఉన్నారు. కొంచెంగా కూడా సూక్ష్మ తరంగాలు కూడా ఛత్రచ్ఛాయ లోపలికి రాలేవు. ఇటువంటి ఛత్రచ్ఛాయలో

Created by Universal Document Converter

విశ్వకళ్యాణం యొక్క సేవా భాద్యత యొక్క కిరీటధారులు కూర్చుని ఉన్నారు. డబల్ కిరీటాలు చాలా అందంగా అలంకరించబడి ఉన్నాయి. 1. సంపూర్ణ పవిత్రతకు గుర్తుగా ప్రకాశ కిరీటం 2. సేవాకిరీటం. దీనిలో నెంబరువారీగా ఉన్నారు. పవిత్రతలో మూడు స్థితులు అనగా సంకల్పం, మాట మరియు కర్మలో పవిత్రత యొక్క ప్రకాశ కిరీటం యొక్క ప్రకాశం ఎక్కువగా వ్యాపించబడి ఉంది. మూడింటిలో ఎంత పవిత్రత ఉందో దాని అనుసారంగా ప్రకాశ కిరీటం తన ప్రకాశాన్ని నలువైపుల వ్యాపిస్తుంది. కొందరిది ఎక్కువగా వ్యాపిస్తుంది, కొందరికి తక్కువగా వ్యాపిస్తుంది. దాంతోపాటు సేవాభాద్యతను అనుసరించి ప్రకాశానికి ఉండే శక్తిలో తేడా ఉంది. అంటే శాతంలో తేడా ఉంది. కొందరిది 10 పవర్ కలిగి ఉంటే, కొందరిది 1000 పవర్ ఇలా శాతం మరియు వ్యాపించటం అనుసరించి నెంబరువారీగా రకరకాల కిరీటధారులు ఉన్నారు.

కిరీటంలో ఎంత నెంబరు ఉందో దానిని అనుసరించి ఛత్రచ్ఛాయలో కూడా తేడా ఉంది. కొందరి ఛత్రచ్ఛాయ ఎంత పెద్దగా ఉందంటే ఆ ఛత్రచ్ఛాయలో ఉంటూనే పనులు చేసుకోవచ్చు. ఆ ఛత్రచ్ఛాయలో ఉంటూనే విశ్వం అంతా తిరిగి రావచ్చు. వారిది అంత బేహద్ ఛత్రచ్ఛాయ. మరికొందరిది శక్తిననుసరించి నెంబరువారీగా హద్దులో ఉంది. అలా హద్దులోని ఛత్రచ్ఛాయలో కూర్చుని అంటే తమ పురుషార్ధంలో సదా స్మృతికి బదులు నియమప్రమాణంగా, సమయానుసారంగా స్మృతిలో ఉండేవారు. 4 గంటలు లేదా 8 గంటలు అని ఇలా స్మృతిని కూడా హద్దులోకి తీసుకువచ్చేవారు. స్మృతి బేహద్ తండ్రిది కానీ స్మృతి చేసేవారు బేహద్ స్మృతిని కూడా హద్దులోకి తీసుకువచ్చేశారు. సంబంధం అవినాశి కానీ సంబంధం జోడించేవారు సమయాన్ని నిర్ణయించుకుని వినాశిగా చేసేశారు. ఒకొక్కసారి బాబాతో సంబంధం, ఒకొక్కసారి వ్యక్తులతో సంబంధం, ఒకొక్కసారి వైభవాలతో సంబంధం, ఒకొక్కసారి తమ పాత స్వభావ సంస్కారాలతో సంబంధం. తీసుకోవడానికి అయితే అవినాశి అధికారం, అవినాశి వారసత్వం ఉన్నాయి కానీ ఇచ్చే సమయంలో వినాశి వారసత్వం నుండి కూడా దాచుకుంటున్నారు. తీసుకోవటంలో విశాల హృదయులు కానీ ఇవ్వటంలో అక్కడక్కడ పొదుపు చేస్తున్నారు. ఎలా పొదుపు చేస్తున్నారో తెలుసా? కొంతమంది పిల్లలు అతి తెలివితో బాబాతో ఆత్మిక సంభాషణ చేస్తున్నారు, చేస్తూ ఏమంటున్నారు? ఫలానా ఫలానా విషయంలో ఇంత అయితే పరివర్తన చేసుకున్నాను ఇక కొంచెమే ఉంది, అది కూడా అయిపోతుంది. ఇంత కొంచెం అయితే ఉంటుంది కదా. తీసుకోవటంలో అయితే కొద్దికొద్దిగా ఇవ్వు అని అయితే అనటం లేదు. ఒకవేళ బాబా ఏ మహారథికైనా విశేష గౌరవం ఇస్తే మేము కూడా అధికారులమే కదా అనే సంకల్పం వస్తుంది. తీసుకోవటంలో అయితే కొంచెం కూడా వదలరు కానీ ఇవ్వటంలో కొంచెంకొంచెం ఇచ్చి పూర్తి చేసేస్తారు. ఇలాంటి పొదుపు చేస్తున్నారు. చతురతతో బాబాని కూడా నమ్మిస్తారు. తప్పకుండా సంపన్నంగా అయిపోతాం, జరిగిపోతుంది అంటారు. తీసుకోవటంలో ఒక్క సెకండులో అధికారం తీసుకుంటారు మరయితే ఇవ్వటంలో కూడా ఇంత విశాల హృదయులుగా అవ్వండి. పరివర్తన చేసుకునే శక్తిని పూర్తి శాతంతో ఉపయోగించండి. నిరంతర స్మృతిని హద్దులోకి తీసుకువచ్చేశారు అందువలనే ఛత్రచ్ఛాయలో కూడా నెంబరు చూశారు. నెంబరువారీ అయిన కారణంగా మాయ యొక్క తరంగాలు - వాయుమండలం, వ్యక్తి - వైభవాలు, స్వభావ - సంస్కారాలు యుద్ధం చేస్తున్నాయి. లేకపోతే కనుక ఛత్రచ్ఛాయలో సదా రక్షణగా ఉండగలరు.



Created by Universal Document Converter

కిరీటధారిగా మరియు చత్రధారిగా చూశారు మరియు వెనువెంట సింహాసనాధికారులుగా కూడా చూశారు. సింహాసనం ఏమిటో తెలుసు – బాబా యొక్క హృదయ సింహాసనం. కానీ ఈ హృదయ సింహాసనం ఎంత పవిత్రమైనదంటే ఎవరైతే సదా పవిత్రంగా ఉంటారో వారే ఈ సింహాసనాన్ని అధిష్టించగలరు. సింహాసనం నుండి బాబా దించటం లేదు కానీ స్వయమే దిగి వచ్చేస్తున్నారు. పిల్లలందరూ సదా హృదయ సింహాసనాధికారులుగా ఉండండి అని పిల్లలందరికీ బాబా సదాకాలిక అవకాశాన్ని ఇస్తున్నారు. కానీ స్వతహాగానే కర్మలగతి యొక్క చక్రాన్ని అనుసరించి ఎవరైతే సదా తండ్రిని అనుసరించేవారిగా ఉంటారో వారే సదాకాలికంగా సింహాసనంపై కూర్చోగలరు. సంకల్పంలోనైనా అపవిత్రత లేదా అమర్యాద వచ్చిందంటే సింహాసనాదికారికి బదులు పడిపోయే కళలోకి అంటే క్రిందకి వచ్చేస్తారు. ఎటువంటి కర్మ చేస్తారో దానిని అనుసరించి సింహాసనాధికారి నుండి పడిపోయే కళలోకి వచ్చేశాను అని పశ్చాత్తాప పడతారు లేదా అనుభవం చేసుకుంటారు. ఎక్కువ పొరపాటు కర్మ జరిగితే పశ్చాత్తాపపడే స్థితిలోకి వచ్చేస్తారు. ఒకవేళ వికర్మ కాకుండా వ్యర్ధ కర్మ జరిగితే పశ్చాత్తాప స్థితి ఉండదు కానీ అనుభవం చేసుకునే స్థితి ఉంటుంది. ఇది చేయకూడదు అని మాటిమాటికి వ్యర్ధం సంకల్పం అనేది అనుభవం చేసుకునే స్థితికి తీసుకువస్తుంది. ఇది తప్పు అని ముల్లులా గ్రుచ్చుకుంటూ ఉంటుంది. ఎక్కడైతే ఈవిధమైన అనుభవం లేదా పశ్చాత్తాప స్థితి ఉంటుందో అక్కడ సింహాసనాధికారిని అనే నషా యొక్క స్థితి ఉండదు. మొదటిస్థితి – సింహాసనాధికారులుగా ఉండటం. రెండవ స్థితి – చేసిన తర్వాత అనుభవం చేసుకునే స్థితి. దీనిలో కూడా నెంబరు ఉంది. కొందరు చేసేసిన తర్వాత అనుభవం చేసుకుంటున్నారు, కొందరు చేసే సమయంలోనే అనుభవం చేసుకుంటున్నారు, మరికొందరు కర్మ జరిగే ముందే ఏదో జరగనున్నది, తుఫాను రానున్నది అని గ్రహించేస్తున్నారు. ఇలా వచ్చేముందే అనుభవం చేసుకుని, గ్రహించి సమాప్తి చేసేసుకుంటున్నారు. కనుక రెండవ స్థితి – అనుభవం చేసుకునే స్థితి. మూడవ స్థితి – పశ్చాత్తాపపడే స్థితి. దీనిలో కూడా నెంబరు ఉంది. కొందరు పశ్చాత్తాపంతో పాటు పరివర్తన కూడా చేసుకుంటున్నారు, కొందరు పశ్చాత్తాప పడుతున్నారు కానీ పరివర్తన చేసుకోలేరు. పశ్చాత్తాపం ఉంది కానీ పరివర్తనాశక్తి లేకపోతే వారిని ఏమి చేయాలి!

ఇటువంటి సమయంలో విశేషంగా స్వయం గురించి ఏదొక వ్రతం లేదా నియమం పెట్టుకోవాలి. భక్తిమార్గంలో కూడా అల్పకాలిక కార్యసిద్ధి కొరకు విశేష నియమం లేదా వ్రతాన్ని ధారణ చేస్తారు. వ్రతం ద్వారా వృత్తి పరివర్తన అవుతుంది. వృత్తి ద్వారా భవిష్య జీవితం అనే సృష్టి మారిపోతుంది. ఎందుకంటే విశేష వ్రతం కారణంగా మాటిమాటికి దేనికోసం వ్రతం పెట్టుకున్నారో అదే శుద్ధ సంకల్పం స్వతహాగానే గుర్తు వస్తుంది. భక్తులు విశేషంగా ఏ దేవి లేదా దేవత గురించి అయినా వ్రతం పెట్టుకుంటే అనుకోకుండానే రోజంతా ఆ దేవీ లేదా దేవత యొక్క స్మృతి వస్తూ ఉంటుంది. ఆ స్మృతి కారణంగానే బాబా ఆ దేవీదేవత ద్వారా వారి ఆశను పూర్తి చేస్తారు. మరయితే భక్తుల వ్రతానికే ఫలం లభిస్తున్నప్పుడు, జ్ఞాని ఆత్మలు, అధికారి పిల్లల యొక్క శుద్ధ సంకల్ప రూపి వ్రతానికి లేదా ధృఢ సంకల్ప రూపి వ్రతానికి ప్రత్యక్షఫలం తప్పక ప్రాప్తిస్తుంది. అయితే విన్నారా, అందరినీ సింహాసనాధికారులుగానే చూశారు కానీ కొందరు సదాకాలికంగా, కొందరు ఎక్కుతూ దిగుతూ ఉన్నట్లు చూశారు. ఇప్పుడిప్పుడే సింహాసనాధికారులుగా ఇప్పుడిప్పుడే క్రింద. నాల్గవ అలంకారం ఏమి చూశారు?


Created by Universal Document Converter

ప్రతి ఒక్కరి దగ్గర స్వదర్శనచక్రాన్ని చూశారు. అందరూ స్వదర్శన చక్రధారులే కానీ కొందరి చక్రం స్వతహాగా తిరుగుతుంది, కొందరిది అయితే త్రిప్పవలసి వస్తుంది. మరికొందరు సవ్యదిశలో త్రిప్పడానికి బదులు అపసవ్యదిశలో త్రిప్పుతున్నారు. అప్పుడు స్వదర్శనచక్రానికి బదులు మాయాచక్రంలోకి వచ్చేస్తున్నారు. ఎందుకంటే ఎడమవైపుకి త్రిప్పారు కదా! అంటే స్వదర్శనచక్రానికి బదులు పరదర్శన చక్రం త్రిప్పుతున్నారు. ఎడమవైపుకి త్రిప్పటం అంటే ఇదే. మాయాజీత్‌గా అవ్వడానికి బదులు ఇతరులను చూసి అలజడి చక్రంలోకి వచ్చేస్తున్నారు. దీని వలన ఎందుకు? ఏమిటి? అనే ప్రశ్నల జాలం తయారవుతుంది. దీనిని స్వయమే రచిస్తున్నారు, స్వయమే చిక్కుకుపోతున్నారు. ఇంకా ఏమేమి చూశారో విన్నారా!

నాలుగు అలంకారాలతో అలంకరించబడి అయితే ఉన్నారు కానీ నెంబరువారీగా ఉన్నారు. ఇప్పుడు ఏం చేస్తారు? బేహద్ ఛత్రచ్ఛాయలోకి వచ్చేయండి అంటే అప్పుడప్పుడు స్మృతి కాకుండా నిరంతర స్మృతి అనే ఛత్రచ్ఛాయలోకి వచ్చేయండి. పవిత్రత మరియు సేవ అనే డబల్ కిరీటాల శాతం మరియు ప్రకాశం వెదజల్లడం బేహద్‌గా చేయండి. అంటే బేహద్‌గా వ్యాపించి ఉన్న ప్రకాశకిరీటధారులు అవ్వండి. ఇవ్వటం మరియు తీసుకోవటంలో సెకండు యొక్క అభ్యాసిగా అయ్యి సదా సింహాసనాధికారులు అవ్వండి. ఎక్కటం మరియు దిగటంలో అలసిపోతారు. కనుక సదా బేహద్ ఆత్మిక విశ్రాంతిలో సింహాసనాధికారిగా ఉండండి. అంటే నిర్బంధన ఆత్మగా విశ్రాంతి స్థితిలో ఉండండి. మాస్టర్ జ్ఞానసాగరులై సదా మరియు స్వతహాగా స్వదర్శనచక్రాన్ని త్రిప్పుతూ ఉండండి. పరదర్శనం అనే చక్రం అనగా ఎందుకు ఏమిటి అనే ప్రశ్నజాలం నుండి సదా ముక్తులు అవ్వండి. అప్పుడు ఏమవుతుంది! సదా యోగయుక్తులు, జీవన్ముక్త చక్రవర్తి అయ్యి బాబాతో పాటు విశ్వకళ్యాణం యొక్క సేవలో చుట్టు తిరుగుతూ ఉంటారు. విశ్వసేవాధారి చక్రవర్తి రాజుగా అవుతారు.

**ఈవిధంగా సదా అలంకారి, సదా స్వదర్శనచక్రధారి, మాస్టర్ జ్ఞాన సాగర స్థితిలో స్థితులై మాయ యొక్క ప్రతి స్వరూపాన్ని ముందుగానే పరిశీలించి అనేకరకాలైన మాయా యుద్ధాలను సమాప్తి చేసుకుని మాయను బలిహారం చేసుకునేవారికి, బాబా కంఠహారంగా అయ్యేవారికి, అవినాశిగా సర్వ సంబంధాల యొక్క ప్రీతిని సదా నిలుపుకునేవారికి, ఇటువంటి బాబా సమాన పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

## విదేశీ పిల్లలతో అవ్యక్త బాప్‌దాదా యొక్క సంభాషణ ......15-12-79

ఈరోజు పదమాపద భాగ్యశాలీ పిల్లలను చూసి బాప్‌దాదా హర్షిస్తున్నారు. ఒక్కొక్కరూ విశ్వమనే షోకేసులో ఉన్న అమూల్య రత్నాలు. ప్రతీ ఒక్క రత్నం యొక్క విలువ శక్తిననుసరించి తెలుసుకుంటున్నారు. కానీ బాప్‌దాదా సదా పిల్లలందరి యొక్క సంపన్న స్థితినే చూస్తారు. వర్తమాన ఫరిస్తా రూపం మరియు భవిష్య దేవతా రూపం, మధ్యలో పూజ్య రూపం. మూడు రూపాలను అంటే ఆది, మధ్య, అంత్యాలను చూస్తూ ప్రతీ ఒక్క రత్నం యొక్క విలువ బాబాకి తెలుసు. ప్రతీ రత్నం కోట్లలో కొద్దిమంది మరియు కొద్దిమందిలో కొద్దిమంది. అలా మిమ్మల్ని మీరు భావిస్తున్నారు కదా? విశ్వంలోని కోట్ల ఆత్మలను ఒకవైపు ఉంచండి మరియు రెండవ వైపు మిమ్మల్ని ఒక్కరినే

Created by Universal Document Converter

ప్రతి ఒక్కరి దగ్గర స్వదర్శనచక్రాన్ని చూశారు. అందరూ స్వదర్శన చక్రధారులే కానీ కొందరి చక్రం స్వతహాగా తిరుగుతుంది, కొందరిది అయితే త్రిప్పవలసి వస్తుంది. మరికొందరు సవ్యదిశలో త్రిప్పడానికి బదులు అపసవ్యదిశలో త్రిప్పుతున్నారు. అప్పుడు స్వదర్శనచక్రానికి బదులు మాయాచక్రంలోకి వచ్చేస్తున్నారు. ఎందుకంటే ఎడమవైపుకి త్రిప్పారు కదా! అంటే స్వదర్శనచక్రానికి బదులు పరదర్శన చక్రం త్రిప్పుతున్నారు. ఎడమవైపుకి త్రిప్పటం అంటే ఇదే. మాయాజీత్‌గా అవ్వడానికి బదులు ఇతరులను చూసి అలజడి చక్రంలోకి వచ్చేస్తున్నారు. దీని వలన ఎందుకు? ఏమిటి? అనే ప్రశ్నల జాలం తయారవుతుంది. దీనిని స్వయమే రచిస్తున్నారు, స్వయమే చిక్కుకుపోతున్నారు. ఇంకా ఏమేమి చూశారో విన్నారా!

నాలుగు అలంకారాలతో అలంకరించబడి అయితే ఉన్నారు కానీ నెంబరువారీగా ఉన్నారు. ఇప్పుడు ఏం చేస్తారు? బేహద్ ఛత్రచ్ఛాయలోకి వచ్చేయండి అంటే అప్పుడప్పుడు స్మృతి కాకుండా నిరంతర స్మృతి అనే ఛత్రచ్ఛాయలోకి వచ్చేయండి. పవిత్రత మరియు సేవ అనే డబల్ కిరీటాల శాతం మరియు ప్రకాశం వెదజల్లడం బేహద్‌గా చేయండి. అంటే బేహద్‌గా వ్యాపించి ఉన్న ప్రకాశకిరీటధారులు అవ్వండి. ఇవ్వటం మరియు తీసుకోవటంలో సెకండు యొక్క అభ్యాసిగా అయ్యి సదా సింహాసనాధికారులు అవ్వండి. ఎక్కటం మరియు దిగటంలో అలసిపోతారు. కనుక సదా బేహద్ ఆత్మిక విశ్రాంతిలో సింహాసనాధికారిగా ఉండండి. అంటే నిర్బంధన ఆత్మగా విశ్రాంతి స్థితిలో ఉండండి. మాస్టర్ జ్ఞానసాగరులై సదా మరియు స్వతహాగా స్వదర్శనచక్రాన్ని త్రిప్పుతూ ఉండండి. పరదర్శనం అనే చక్రం అనగా ఎందుకు ఏమిటి అనే ప్రశ్నజాలం నుండి సదా ముక్తులు అవ్వండి. అప్పుడు ఏమవుతుంది! సదా యోగయుక్తులు, జీవన్ముక్త చక్రవర్తి అయ్యి బాబాతో పాటు విశ్వకళ్యాణం యొక్క సేవలో చుట్టు తిరుగుతూ ఉంటారు. విశ్వసేవాధారి చక్రవర్తి రాజుగా అవుతారు.

**ఈవిధంగా సదా అలంకారి, సదా స్వదర్శనచక్రధారి, మాస్టర్ జ్ఞాన సాగర స్థితిలో స్థితులై మాయ యొక్క ప్రతి స్వరూపాన్ని ముందుగానే పరిశీలించి అనేకరకాలైన మాయా యుద్ధాలను సమాప్తి చేసుకుని మాయను బలిహారం చేసుకునేవారికి, బాబా కంఠహారంగా అయ్యేవారికి, అవినాశిగా సర్వ సంబంధాల యొక్క ప్రీతిని సదా నిలుపుకునేవారికి, ఇటువంటి బాబా సమాన పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

## విదేశీ పిల్లలతో అవ్యక్త బాప్‌దాదా యొక్క సంభాషణ ......15-12-79

ఈరోజు పదమాపద భాగ్యశాలీ పిల్లలను చూసి బాప్‌దాదా హర్షిస్తున్నారు. ఒక్కొక్కరూ విశ్వమనే షోకేసులో ఉన్న అమూల్య రత్నాలు. ప్రతీ ఒక్క రత్నం యొక్క విలువ శక్తిననుసరించి తెలుసుకుంటున్నారు. కానీ బాప్‌దాదా సదా పిల్లలందరి యొక్క సంపన్న స్థితినే చూస్తారు. వర్తమాన ఫరిస్తా రూపం మరియు భవిష్య దేవతా రూపం, మధ్యలో పూజ్య రూపం. మూడు రూపాలను అంటే ఆది, మధ్య, అంత్యాలను చూస్తూ ప్రతీ ఒక్క రత్నం యొక్క విలువ బాబాకి తెలుసు. ప్రతీ రత్నం కోట్లలో కొద్దిమంది మరియు కొద్దిమందిలో కొద్దిమంది. అలా మిమ్మల్ని మీరు భావిస్తున్నారు కదా? విశ్వంలోని కోట్ల ఆత్మలను ఒకవైపు ఉంచండి మరియు రెండవ వైపు మిమ్మల్ని ఒక్కరినే

Created by Universal Document Converter

ఉంచుకోండి. కానీ ఆ కోట్లమంది కంటే మీ ఒక్కొక్కరి వర్తమానం మరియు భవిష్యత్తు శ్రేష్టమైనవి. ఇంత నషా సదా ఉంటుందా? ఈరోజు వరకూ కూడా మీ పూజ్య రూపాన్ని దేవీ దేవతల రూపంలో భక్తులు పూజిస్తున్నారు. మీ జడ చిత్రాలలో చైతన్య దేవతలను ఆహ్వానం చేస్తున్నారు. పిలుస్తున్నారు - రండి! వచ్చి మమ్మల్ని అశాంతి నుండి విడిపించండని. ఇది భక్తుల పిలుపు మరియు భవిష్యత్తులో కాబోయే మీ ప్రజల యొక్క ఆహ్వానం వినిపిస్తుందా?

ఈరోజుల్లోని రాజకీయ అలజడిని చూసి ఆనాటి విశ్వ మహారాజు, మహారాణీలైన మిమ్మల్ని లేదా వైకుంఠ రామ రాజ్యాన్ని అందరూ జ్ఞాపకం చేసుకుంటున్నారు, అలాంటి రాజ్యం కావాలని. రామరాజ్యంలో లేదా సత్యయుగీ వైకుంఠంలో మీరందరూ బాబాతో పాటు రాజ్యాధికారులు కదా! కనుక అధికారులైన మిమ్మల్ని మీ ప్రజలు ఆహ్వానిస్తున్నారు, 'మరలా ఆ రాజ్యం తీసుకురండి' అని. శ్రేష్టాత్మలైన మీ అందరికి వారి పిలుపు అందటం లేదా? అందరూ అరుస్తున్నారు. కొందరు ఆకలితో అరుస్తున్నారు, కొందరు కోరికలతో అరుస్తున్నారు, కొంతమంది తనువు యొక్క రోగంతో అరుస్తున్నారు, కొంతమంది మానసిక అశాంతితో, కొంతమంది పన్ను (టాక్స్) కట్టాలి అనే బాధతో, కొంతమంది కుటుంబ సమస్యలతో అరుస్తున్నారు, కొంతమంది తమ కుర్చీ (పదవి) కదులుతుందని అరుస్తున్నారు. పెద్ద పెద్ద రాజ్యాధికారులు ఒకరితో ఒకరు భయపడి అరుస్తున్నారు, చిన్న పిల్లలు చదువు భారంతో అరుస్తున్నారు. చిన్న పెద్ద అందరు అరుస్తున్నారు. నాలుగువైపుల అరుపులు మీ చెవుల వరకూ చేరుతున్నాయా? ఇలాంటి సమయంలో బాబాతో పాటూ మీరందరూ కూడా శాంతి స్థూపాలు. అందరి దృష్టి శాంతి స్థూపం వైపు వెళ్తుంది. అందరూ చూస్తున్నారు - హాహాకారాల తర్వాత జయ జయకారాలు ఎప్పుడు వస్తాయని. శాంతి స్థూపాలూ మీరు ఇప్పుడు చెప్పండి. జయ జయ కారాలు చేస్తారా? ఎందుకంటే బాప్‌దాదా సాకార రూపంలో నిమిత్తంగా పిల్లలైన మిమ్మల్నే ఉంచారు. అందువలన ఓ సాకారీ ఫరిస్తాలూ! ఎప్పుడు మీ ఫరిస్తా రూపం ద్వారా విశ్వంలోని దు:ఖాలను దూరం చేసి సుఖధామంగా తయారు చేస్తారు? తయారేనా?

**అద్భుతమైన ప్రసాదం:**

విదేశీయులు చివర్లో వచ్చినా కానీ వేగంగా వెళ్ళిపోయే వారు కదా! తీవ్రవేగంతో సర్వులకు సద్గతి ఎప్పుడు ఇస్తారు? సదా తయారీనా? బాప్‌దాదా అందరికీ సైగ చేసి పిల్లల వైపు చూపిస్తున్నారు. శక్తులకు పూజ ఎక్కువగా జరుగుతుంది. రెండువైపుల పెద్ద పంక్తి ఉంటుంది. పాండవులకి స్మృతిచిహ్నంగా హనుమంతుని దగ్గర మరియు శక్తుల వైపు నుండి వైష్ణవ దేవి; ఇద్దరికి పెద్ద వరుస ఉంటుంది. రోజురోజుకీ పంక్తి పెద్దది అయిపోతుంది. అందువలన భక్తులందరికీ భక్తికి ఫలితంగా గతి సద్గతిని ఇచ్చేవారేనా? అయితే స్వయాన్ని సదా మాస్టర్ గతి సద్గతి దాతలుగా భావించి గతి మరియు సద్గతి అనే ప్రసాదాన్ని భక్తులకు పంచండి. ప్రసాదం పంచి పెట్టటం వస్తుందా? ఇక్కడ ప్రసాదం పంచిపెట్టే అభ్యాసం అయిపోయింది. కానీ ఇప్పుడు ఈ ప్రసాదాన్ని పంచిపెట్టండి.

ఈరోజు విశేషంగా విదేశీయులను కలుసుకోవడానికి వచ్చాను. ఈరోజు అమృతవేళ విశ్వంలో ఏమి చూశానో ఆ దృశ్యం చెప్పాను కదా! 1.అరవటం 2.నడిపించుకోవటం. ఒకవైపు అరుస్తున్నారు, మరోవైపు అన్ని పనులను నెట్టుతూ నడిపిస్తున్నారు. నెట్టుకురావాలి కదా అని అన్ని విషయాలలో అలాగే అనుకుంటున్నారు. నడిపించాలి కదా అని. ఎలాగైతే ఎవరైనా తమంతట తాము నడవలేకపోతే, నెట్టుతూ నడిపిస్తారు లేదా కృత్రిమ చక్రాల ఆధారంగా నడిపిస్తారు


Created by Universal Document Converter

కదా! ఈరోజుల్లో ఏ కార్యం చేయాల్సి వచ్చినా ఏదొక సాధనాలను చక్రాలను ఆధారంగా చేసుకుని చేయవలసి ఉంటుంది. చక్రాలు పెట్టుకోవలసిన కాలమిది. ఇది ఫ్యాషన్. అంటే పని దానంతట అది అవ్వటం లేదు, నెట్టుకుని రావలసి వస్తుంది లేదా చక్రాలతో నడపవలసి వస్తుంది. ఈనాటి సమాచారం ఏమిటంటే విశ్వంలో అందరు అరవటం మరియు పని లేదా జీవితాన్ని నెట్టుకోవడం. అందువలన ఈరోజుల్లో ప్రభుత్వం కూడా తన పని సాధించుకుంటుంది. అరవటం మరియు నెట్టుకోవటం - ఈనాడు విశ్వం యొక్క పరిస్థితి ఇదే. కొంతమంది అరుస్తున్నారు. కొంతమంది నెట్టుకొస్తున్నారు. విన్నారా! ఈ ప్రపంచం యొక్క సమాచారం?

విదేశీయులలో కూడా విశేషతలు ఉన్నాయి. అందువలనే బాప్‌దాదా దూరదూర దేశాల నుండి కూడా తన పిల్లలను వెతికి పట్టుకున్నారు. ఎప్పుడైనా స్వప్నంలో అయినా అనుకున్నారా - మేము ఇలాంటి తండ్రికి గారాభమైన పిల్లలుగా అవుతామని? కానీ బాబా అయితే పిల్లలని కోనకోనల నుండి ఎంచుకుని తన పరివారమనే పుష్పగుచ్ఛంలో పెట్టారు. రకరకాల స్థానాల నుండి వచ్చి అందరూ ఒకే బ్రాహ్మణ పరివారం అనే పుష్పగుచ్ఛంలో విభిన్న పువ్వులుగా ఉన్నారు. విదేశీయుల విశేషత - డబల్ విదేశి పిల్లలకు డ్రామానుసారం విశేష సహాయం యొక్క బహుమతి లభించింది. ఈ సహాయం ఆధారంగా అంతిమంలో వచ్చినా మంచిగా ముందుకు వెళ్ళిపోతున్నారు. ఆ సహాయం యొక్క బహుమతి ఏమిటి? విదేశీయుల విశేషత ఏమిటంటే, విదేశీయులకు విశేష సహాయం ఎందుకు లభించిందంటేవారు విదేశాలలో అన్ని రకాల సుఖసాధనాలను అన్ని రకాలుగా అనుభవించి అలసిపోయి ఉన్నారు ఇప్పుడు కానీ భారతీయులు ఇప్పుడు మొదలుపెడుతున్నారు. విదేశీయులు అల్పకాలిక సాధనాలతో ఆసక్తి ఉంచటం లేదు. ఎవరికైనా పొట్ట నిండిపోతే వారి ముందు ఏ పదార్థం పెట్టినా తినాలనే ఆసక్తి ఉండదు. అలాగే విదేశీయులు కూడా వైభవాలతో, వస్తువులతో, అల్పకాలిక సుఖాలతో కడుపునిండిపోయింది. అందువలన వాటి నుండి సహజంగానే వేరు అయిపోయారు. మరియు వారికి అవసరమున్న తోడు లభించింది. అందువలన సహజంగా నాకు శివబాబా తప్ప మరెవ్వరూ లేరు అనే స్థితిని అనుభవం చేసుకుంటున్నారు. త్యాగం తప్పకుండా చేసారు కానీ ఆ జీవితం అయిపోయిన తర్వాత త్యాగం చేశారు. విదేశీయులకి విశేషమైన సహాయం ఏమిటంటే వారి బుద్ధి ముందునుండే అతీతం అయిపోయింది. మరియు తోడు వెతుక్కునే వాయుమండలం ప్రారంభమైంది. అందువలనే భారతవాసీయులకు వదలటం కష్టం అనిపిస్తుంది మరియు విదేశీయులకి వదలటంలో కష్టం లేదు. సహజంగానే త్యాగం చేసేస్తున్నారు. భారతీయులకి త్యాగం చేయటంలో హృదయవిదారకం అయిపోతుంది. విదేశీయులు ఒకే గెంతులో, ఒకే దెబ్బతో వదిలేశారు మరియు వదిలిపోయినవి. రెండవ విషయం ఏమిటంటే విదేశీయుల స్వభావ సంస్కారం ఎలాంటిదంటే వారు ఆలోచించినదే చేస్తారు. దేనిని లెక్కచేయరు. ఏది ఆలోచించారో అది చేయాల్సిందే. వీరు ఏమి అనుకుంటారో? వారు ఏమి అనుకుంటారో? అని ఆలోచించేవారు కాదు. లోక మర్యాదలను ముందుగానే దాటేశారు. అందువలన భారతవాసీయుల కంటే పురుషార్థంలో సహజంగా మరియు తీవ్రంగా వెళ్ళిపోతున్నారు. భారతవాసీయులకి లోక మర్యాదలు చాలా ఉంటాయి. కానీ డబల్ విదేశీయులు లోక మర్యాదలు ముందుగానే వదిలేశారు. సగం సంబంధం ముందుగానే వదిలిపోయింది. అందువలనే చివర్లో వచ్చినా ముందుకి వెళ్ళిపోతున్నారు. అర్థమైందా? డ్రామానుసారం విదేశీయుల విశేషత ఏమిటో? అవి అజ్ఞానం యొక్క విషయాలు.


Created by Universal Document Converter

అయినా కానీ ఆ సంస్కారాలు డ్రామాలో పరివర్తన అవ్వటంలో సహజ సాధనంగా అయ్యాయి. అందువలనే విదేశీయులకి సహజం అనిపిస్తుంది. విదేశీయులు నష్టోమోహులుగా అవ్వటంలో తెలివైనవారు. భారతీయులు కూడా విదేశాలలో ఉంటూ విదేశీ వాతావరణంలోకి వచ్చేస్తున్నారు. విదేశీయులు దుమకటంలో తెలివైనవారిగా అయిపోయారు. అర్థమైందా; విదేశీయుల విశేషత.

## పవిత్ర హంస మరియు అమృతవేళ అనే మానససరోవరం....17-12-79

ఈరోజు నలువైపుల ఉన్న ఆత్మిక హంసలు లేదా పవిత్ర హంసల యొక్క సంఘటన చూస్తున్నారు. పవిత్ర హంసలందరూ సదా జ్ఞానరత్నాలను స్వీకరిస్తూ మరియు స్వీకరింపచేస్తూ ఉన్నారు. అమూల్య ముత్యాలే హంసలకు భోజనం. అదేవిధంగా పవిత్ర హంసలైన మీ అందరి బుద్ధికి భోజనం - జ్ఞాన రత్నాలు. అమృతవేళ నుండి బాప్‌దాదాతో పాటు ఆత్మిక సంభాషణ ద్వారా, ఆత్మిక మిలనం ద్వారా జ్ఞాన రత్నాలను ధారణ చేస్తున్నారు. శక్తులను ధారణ చేస్తున్నారు. ఆ రత్నాలను, శక్తులను రోజంతా మననశక్తి ద్వారా జీవితంలో ధారణ చేస్తున్నారు మరియు ఇతరులచే చేయిస్తున్నారు.

అమృతవేళ సమయంలో మిలనం చేసుకునే శక్తి, గ్రహణశక్తి అనగా ధారణ చేసే శక్తి, ప్రతిరోజూ బాబా ద్వారా లభించే విశేష శుద్ధ సంకల్పం అనే ప్రేరణను గ్రహించే శక్తి అన్నింటికంటే చాలా ఎక్కువ అవసరం. ప్రతి ఒక్కరు అమృతవేళ ధారణ చేసే శక్తి ద్వారా ధారణామూర్తులు అవుతున్నారు. అమృతవేళ విశేషంగా రెండు మూర్తులు అవసరం - 1. ధారణామూర్తి 2. అనుభవీ మూర్తి. ఎందుకంటే అమృతవేళ బాప్‌దాదా విశేషంగా పిల్లల కోసం దాత స్వరూపంలో ఉంటారు మరియు పిల్లలను కలుసుకునేటందుకు సర్వసంబంధాలతో స్నేహ సంపన్న స్వరూపంలో ఉంటారు. సర్వ ఖజానాలతో జోలెను నింపే భోళా భండారీ రూపంలో ఉంటారు. ఆ సమయంలో ఏది చేయాలనుకుంటే అది చేయవచ్చు అంటే బాబాని ఒప్పించాలన్నా, బాబాని సంతోషపరచాలన్నా, ఏ సంబంధం నిలుపుకోవాలన్నా, సహజ విధిని అనుభవం చేసుకోవాలన్నా కానీ సర్వ విధులు మరియు సిద్ధులను సహజంగా ప్రాప్తింప చేసుకోగలరు. ప్రాప్తుల భండారా మరియు ఇచ్చేటటువంటి దాత కూడా సహజంగా లభిస్తారు. సర్వ గుణాల నిధి, సర్వశక్తుల నిధి పిల్లల కోసం తెరిచే ఉంటాయి. అమృతవేళలోని ఒక్క సెకండు యొక్క అనుభవం పగలురాత్రి అనగా రోజంతా సర్వ ప్రాప్తి స్వరూపాన్ని అనుభవం చేసుకోవడానికి ఆధారం. బాప్‌దాదా కూడా ప్రతి ఒక్కరితో మనస్ఫూర్తిగా మాట్లాడేటందుకు, ఫిర్యాదులు వినేటందుకు, బలహీనతలు తొలగించేటందుకు, అనేక రకాల పాపాలను ప్రక్షాళన చేసేటందుకు, ప్రేమను, గారాభాన్ని చూపించేటందుకు ఇలా అన్ని విషయాల కోసం తీరికగా ఉంటారు. ఆ సమయంలో అధికారికంగా ఉండరు, భోళా భండారిగా ఉంటారు. ఇంత స్వర్ణిమ అవకాశం ఉండి కూడా కొంతమంది అవకాశాన్ని వినియోగించుకుంటున్నారు మరికొందరు అవకాశాన్ని తీసుకున్నవారిని దూరం నుండి చూస్తూ ఉన్నారు. వారికి కూడా తీసుకోవాలని కోరిక ఉంది కానీ మధ్యలో విఘ్నం ఏమి వస్తుంది? తెలుసా? మాయ కూడా చాలా తెలివైనది, విశేషంగా ఆ సమయంలోనే బాబా నుండి


Created by Universal Document Converter

అయినా కానీ ఆ సంస్కారాలు డ్రామాలో పరివర్తన అవ్వటంలో సహజ సాధనంగా అయ్యాయి. అందువలనే విదేశీయులకి సహజం అనిపిస్తుంది. విదేశీయులు నష్టోమోహులుగా అవ్వటంలో తెలివైనవారు. భారతీయులు కూడా విదేశాలలో ఉంటూ విదేశీ వాతావరణంలోకి వచ్చేస్తున్నారు. విదేశీయులు దుమకటంలో తెలివైనవారిగా అయిపోయారు. అర్థమైందా; విదేశీయుల విశేషత.

## పవిత్ర హంస మరియు అమృతవేళ అనే మానససరోవరం....17-12-79

ఈరోజు నలువైపుల ఉన్న ఆత్మిక హంసలు లేదా పవిత్ర హంసల యొక్క సంఘటన చూస్తున్నారు. పవిత్ర హంసలందరూ సదా జ్ఞానరత్నాలను స్వీకరిస్తూ మరియు స్వీకరింపచేస్తూ ఉన్నారు. అమూల్య ముత్యాలే హంసలకు భోజనం. అదేవిధంగా పవిత్ర హంసలైన మీ అందరి బుద్ధికి భోజనం - జ్ఞాన రత్నాలు. అమృతవేళ నుండి బాప్‌దాదాతో పాటు ఆత్మిక సంభాషణ ద్వారా, ఆత్మిక మిలనం ద్వారా జ్ఞాన రత్నాలను ధారణ చేస్తున్నారు. శక్తులను ధారణ చేస్తున్నారు. ఆ రత్నాలను, శక్తులను రోజంతా మననశక్తి ద్వారా జీవితంలో ధారణ చేస్తున్నారు మరియు ఇతరులచే చేయిస్తున్నారు.

అమృతవేళ సమయంలో మిలనం చేసుకునే శక్తి, గ్రహణశక్తి అనగా ధారణ చేసే శక్తి, ప్రతిరోజూ బాబా ద్వారా లభించే విశేష శుద్ధ సంకల్పం అనే ప్రేరణను గ్రహించే శక్తి అన్నింటికంటే చాలా ఎక్కువ అవసరం. ప్రతి ఒక్కరు అమృతవేళ ధారణ చేసే శక్తి ద్వారా ధారణామూర్తులు అవుతున్నారు. అమృతవేళ విశేషంగా రెండు మూర్తులు అవసరం - 1. ధారణామూర్తి 2. అనుభవీ మూర్తి. ఎందుకంటే అమృతవేళ బాప్‌దాదా విశేషంగా పిల్లల కోసం దాత స్వరూపంలో ఉంటారు మరియు పిల్లలను కలుసుకునేటందుకు సర్వసంబంధాలతో స్నేహ సంపన్న స్వరూపంలో ఉంటారు. సర్వ ఖజానాలతో జోలెను నింపే భోళా భండారీ రూపంలో ఉంటారు. ఆ సమయంలో ఏది చేయాలనుకుంటే అది చేయవచ్చు అంటే బాబాని ఒప్పించాలన్నా, బాబాని సంతోషపరచాలన్నా, ఏ సంబంధం నిలుపుకోవాలన్నా, సహజ విధిని అనుభవం చేసుకోవాలన్నా కానీ సర్వ విధులు మరియు సిద్ధులను సహజంగా ప్రాప్తింప చేసుకోగలరు. ప్రాప్తుల భండారా మరియు ఇచ్చేటటువంటి దాత కూడా సహజంగా లభిస్తారు. సర్వ గుణాల నిధి, సర్వశక్తుల నిధి పిల్లల కోసం తెరిచే ఉంటాయి. అమృతవేళలోని ఒక్క సెకండు యొక్క అనుభవం పగలురాత్రి అనగా రోజంతా సర్వ ప్రాప్తి స్వరూపాన్ని అనుభవం చేసుకోవడానికి ఆధారం. బాప్‌దాదా కూడా ప్రతి ఒక్కరితో మనస్ఫూర్తిగా మాట్లాడేటందుకు, ఫిర్యాదులు వినేటందుకు, బలహీనతలు తొలగించేటందుకు, అనేక రకాల పాపాలను ప్రక్షాళన చేసేటందుకు, ప్రేమను, గారాభాన్ని చూపించేటందుకు ఇలా అన్ని విషయాల కోసం తీరికగా ఉంటారు. ఆ సమయంలో అధికారికంగా ఉండరు, భోళా భండారిగా ఉంటారు. ఇంత స్వర్ణిమ అవకాశం ఉండి కూడా కొంతమంది అవకాశాన్ని వినియోగించుకుంటున్నారు మరికొందరు అవకాశాన్ని తీసుకున్నవారిని దూరం నుండి చూస్తూ ఉన్నారు. వారికి కూడా తీసుకోవాలని కోరిక ఉంది కానీ మధ్యలో విఘ్నం ఏమి వస్తుంది? తెలుసా? మాయ కూడా చాలా తెలివైనది, విశేషంగా ఆ సమయంలోనే బాబా నుండి


Created by Universal Document Converter

దూరం చేసేటందుకు వస్తుంది. విశేషంగా సాకులు చెప్పే ఆటలో పిల్లలను మోహిస్తుంది. గారడీ చేసేవారు తమ గారడీతో ప్రజలను ఎలా ఆకర్షిస్తారో అదేవిధంగా మాయ కూడా అనేక రకాలుగా సోమరితనం, నిర్లక్ష్యం మరియు వ్యర్ధ సంకల్పాల యొక్క సాకులు చెప్పటంలో మోహితుల్ని చేస్తుంది. అందువలన స్వర్ణిమ అవకాశాన్ని పోగొట్టుకుంటున్నారు. ఇటువంటి సమయాన్ని పోగొట్టుకున్న కారణంగా, సహజ ప్రాప్తుల నుండి వంచితులు అవుతున్న కారణంగా రోజంతటి పునాది బలహీనం అయిపోతుంది. రోజంతటిలో ఎంత పురుషార్ధం చేసినా కానీ రోజంతటికి ఆది అనగా పునాది సమయం బలహీనంగా ఉన్న కారణంగా శ్రమ ఎక్కువ చేయవలసి ఉంటుంది మరియు ప్రాప్తి తక్కువగా ఉంటుంది. ప్రాప్తి తక్కువగా ఉన్న కారణంగా రెండు రకాల స్థితులు అనుభవం చేసుకుంటారు. 1. నడుస్తూ నడుస్తూ అలసటను అనుభవం చేసుకుంటారు 2. నడుస్తూ నడుస్తూ మనస్సు బలహీనం అయిపోతుంది. తిరిగి ఏమి ఆలోచిస్తున్నారు? గమ్యానికి ఎప్పుడు చేరుకుంటామో తెలియదు అంటున్నారు. సమయం సమీపంగా ఉందో లేక దూరంగా ఉందో? ఎప్పుడు ప్రత్యక్షత జరుగుతుందో మరియు సత్యయుగి సృష్టిలోకి ఎప్పుడు వెళ్తామో? ఈ కుటుంబ బంధనాలు ఎంత వరకు ఉంటాయో? ఇలా వర్తమాన ప్రాప్తిని వదిలేసి భవిష్యత్తు గురించి చూస్తారుగ.

వర్తమాన ప్రాప్తుల యొక్క జాబితాను సదా ఎదురుగా ఉంచుకోండి. అప్పుడు ఎప్పుడు అవుతుంది? అనే దాని నుండి అవుతూ ఉంది అనే దానిలోకి వచ్చేస్తారు. మనస్సు బలహీనం అవ్వడానికి బదులు సంతోషం అయిపోతుంది. వర్తమానాన్ని వదులుకోకండి. మాయ యొక్క ఆటను గ్రహించండి. మాయ ఏదో వంకతో మిమ్మల్ని రాజీ చేసేసుకుంటుంది. అందువలనే బాబాని సంతోషపరచలేకపోతున్నారు అంటే సహజ సాధన చేయలేకపోతున్నారు. వరదాన రూపంలో పొందవలసిన ప్రాప్తిని శ్రమ చేసి పొందటంలో తత్పరులైపోతున్నారు. అందువలన అమృతవేళ అంటే సహజ ప్రాప్తి యొక్క వేళ అని తెలుసుకుని దాని యొక్క లాభాన్ని పొందండి. తెరిచి ఉన్న భండారా నుండి ప్రాలబ్ధం యొక్క జోలెను నింపుకోండి. అమృతవేళ సమయంలో వరదాత మరియు భాగ్యవిధాత ద్వారా ఏ అదృష్ట రేఖను గీయించుకోవాలనుకుంటే అది గీయడానికి బాబా తయారుగా ఉంటారు. కనుక వరదాత ద్వారా అదృష్ట రేఖను సహజంగా మరియు శ్రేష్ఠంగా గీయించుకోండి.ఆ సమయంలో భోళా భగవంతుని రూపంలో ఉంటారు, ప్రేమపూర్వకంగా ఉంటారు కనుక ప్రేమతో శ్రేష్ఠ అదృష్ట రేఖను గీయించుకోండి. ఏది కావాలంటే అది, ఎన్ని జన్మలకు కావాలంటే అన్ని జన్మలకు, అష్టరత్నాలలోకి లేదా 108 మాలలోకి ఏది కావాలంటే అది పొందవచ్చు. బాప్‌దాదా యొక్క విశాల ఆహ్వానం ఇది. ఇంకేమి కావాలి!

యజమాని అవ్వండి మరియు అధికారం తీస్కోండి. ఏ ఖజానాకు తాళం వేసి లేదు. శ్రమ అనే తాళంచెవిని ఉపయోగించనవసరం లేదు. ఈ సమయంలో తీసుకోకపోతే రోజంతటిలో శ్రమ అనే తాళంచెవిని ఉపయోగించవలసి ఉంటుంది. ఆ సమయంలో కేవలం ఒకే సంకల్పం చేయండి – నేను ఎవరో, ఎలా ఉన్నానో అలా నీ వాడిని. మాయా మోసాన్ని దాటుకుని వచ్చి బాబాతో పాటు కూర్చోండి అంతే! మాయ యొక్క మోసం మార్గమధ్య దృశ్యం వంటిది. దానిలో ఆగిపోకూడదు. వచ్చేయండి మరియు కూర్చోండి. సంకల్పం మరియు బుద్ధిని అంటే మనస్సు మరియు బుద్ధిని బాబాకు అర్పించేయండి. ఇలా చేయటం రావటం లేదా? బాబా ఇచ్చిన వస్తువులను బాబాకి ఇచ్చేయటంలో కష్టం ఎందుకనిపిస్తుంది? అప్పుడప్పుడు నీది అని, మరలా


Created by Universal Document Converter

అప్పుడప్పుడు నాది అని అంటున్నారు. నీది నాది అనే చక్రంలోకి వస్తున్నారు. అమృతవేళ అయ్యింది కళ్ళు తెరిచారు అంతే సెకండులో జంప్ చేసి బాబాతో పాటు కూర్చోండి. బాబా తోడు కారణంగా బాబా యొక్క ఖజానాలన్నీ మీ సొంతమైనట్లు అనుభవమవుతుంది. జ్ఞానం ఆధారంగా కాదు, ప్రాప్తి ఆధారంగా. అధికారం అనే సింహాసనంపై కూర్చుని ఉన్న కారణంగా అధికారి స్థితి అనుభవం అవుతుంది. బాబా మీ స్నేహితుని వలె అధికారం యొక్క సింహాసనాన్ని ఇస్తానంటున్నారు. మేల్కోండి మరియు సింహాసనంపై కూర్చోండి. కొద్ది సమయం ఈ అధికార సింహాసనాన్ని అదిష్టించినా కానీ ఏది కావాలనుకుంటే అది పొందగలరు. హద్దులోని రాజులు కొద్ది సమయం యొక్క రాజరికాన్ని అధికారంలోకి తీసుకోవటం లేదా? అదేవిధంగా బేహద్ సింహాసనాధికారులు వర్తమాన స్వర్ణిమ సమయంలో సహజంగానే తమ స్వర్ణిమ స్థితిని తయారు చేసుకోగలరు మరియు భవిష్యత్తులో స్వర్ణిమ యుగంలో శ్రేష్ఠ పదవిని పొందగలరు. సహజ పురుషార్ధం యొక్క సమయం గురించి, సహజ సాధనం ఏమిటో అర్ధమైందా! ఇప్పుడు సహజ పురుషార్ధిగా అవుతారా లేక కష్టంగానా? బాబా సహజంగా లభించినప్పుడు మార్గం కష్టంగా ఎలా ఉంటుంది? కనుక సహజ పురుషార్ధిగా అవ్వండి. కష్టం యొక్క నామరూపాలను సమాప్తి చేయండి అప్పుడే ప్రపంచం యొక్క కష్టాలను సమాప్తి చేయగలరు.

**ఈవిధంగా సదా అధికారి, సింహాసనాధికారి, మాయ ఆటలో సదా స్వయాన్ని సదా పాస్ చేసుకునేవారికి, సదా బాబా యొక్క రహస్యాలను తెలుసుకునేవారికి, శ్రమ అనే మాటను ప్రేమలోకి మార్చుకునేవారికి, మానసికంగా బలహీనంగా ఉండడానికి బదులు సంతోషంగా ఉండేవారికి, తమ మనస్సు యొక్క సంతోషం ద్వారా ప్రపంచాన్ని సంతోషం చేసేవారికి, ఈవిధంగా సదా బాబాతో పాటు ఉండే సర్వ శ్రేష్ఠ ఆత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

## సహజస్మృతికి సాధనం - స్వయాన్ని ఈశ్వరీయ సేవాధారిగా భావించాలి......19-12-79

ఈరోజు బాప్‌దాదా తన యొక్క సహయోగి సహజయోగి పిల్లలు అనగా వారి పేరే ఈశ్వరీయ సేవాధారి; అటువంటి పిల్లలని చూసి సదా హర్షిస్తున్నారు. ఈశ్వరీయ సేవాధారులు అంటే ఈశ్వరుడు ఇచ్చిన సేవలో సదా తత్పరులై ఉండేవారు. పిల్లలకి కూడా ఈ విశేషమైన నషా ఉండాలి. మేమందరం ఈశ్వరుడు ఏదయితే సేవ ఇచ్చారో ఆ సేవలో నిమగ్నమై ఉండేవారు.మా అందరికీ ఈశ్వరుడు ఏదైతే సేవ ఇచ్చారో ఆ సేవలో నిమగ్నమై ఉన్నాం అని పిల్లలైన మీకు విశేష నషా ఉండాలి. కర్మ చేస్తూ కూడా ఆ కర్మ ఎవరు ఇచ్చారో వారిని ఎప్పుడు మర్చిపోలేరు. స్థూల కర్తవ్యం చేయవలసి వచ్చినా అనగా కర్మణా సేవ కూడా ఈశ్వరుడు ఇచ్చిన కార్యమే. స్వయంగా బాబా ఆజ్ఞ ఇచ్చారు కనుక కర్మణా సేవ చేస్తూ కూడా బాబా ఆజ్ఞానుసారం చేస్తున్నాను అని సదా స్మృతి ఉండాలి. అప్పుడు ఎప్పుడూ బాబాని మర్చిపోలేరు. ఎవరైనా విశేష ఆత్మ ద్వారా ఏదైనా విశేష కార్యం లభిస్తే అంటే ఈరోజులలోని ప్రెసిడెంట్


Created by Universal Document Converter

అప్పుడప్పుడు నాది అని అంటున్నారు. నీది నాది అనే చక్రంలోకి వస్తున్నారు. అమృతవేళ అయ్యింది కళ్ళు తెరిచారు అంతే సెకండులో జంప్ చేసి బాబాతో పాటు కూర్చోండి. బాబా తోడు కారణంగా బాబా యొక్క ఖజానాలన్నీ మీ సొంతమైనట్లు అనుభవమవుతుంది. జ్ఞానం ఆధారంగా కాదు, ప్రాప్తి ఆధారంగా. అధికారం అనే సింహాసనంపై కూర్చుని ఉన్న కారణంగా అధికారి స్థితి అనుభవం అవుతుంది. బాబా మీ స్నేహితుని వలె అధికారం యొక్క సింహాసనాన్ని ఇస్తానంటున్నారు. మేల్కోండి మరియు సింహాసనంపై కూర్చోండి. కొద్ది సమయం ఈ అధికార సింహాసనాన్ని అదిష్టించినా కానీ ఏది కావాలనుకుంటే అది పొందగలరు. హద్దులోని రాజులు కొద్ది సమయం యొక్క రాజరికాన్ని అధికారంలోకి తీసుకోవటం లేదా? అదేవిధంగా బేహద్ సింహాసనాధికారులు వర్తమాన స్వర్ణిమ సమయంలో సహజంగానే తమ స్వర్ణిమ స్థితిని తయారు చేసుకోగలరు మరియు భవిష్యత్తులో స్వర్ణిమ యుగంలో శ్రేష్ఠ పదవిని పొందగలరు. సహజ పురుషార్ధం యొక్క సమయం గురించి, సహజ సాధనం ఏమిటో అర్ధమైందా! ఇప్పుడు సహజ పురుషార్ధిగా అవుతారా లేక కష్టంగానా? బాబా సహజంగా లభించినప్పుడు మార్గం కష్టంగా ఎలా ఉంటుంది? కనుక సహజ పురుషార్ధిగా అవ్వండి. కష్టం యొక్క నామరూపాలను సమాప్తి చేయండి అప్పుడే ప్రపంచం యొక్క కష్టాలను సమాప్తి చేయగలరు.

**ఈవిధంగా సదా అధికారి, సింహాసనాధికారి, మాయ ఆటలో సదా స్వయాన్ని సదా పాస్ చేసుకునేవారికి, సదా బాబా యొక్క రహస్యాలను తెలుసుకునేవారికి, శ్రమ అనే మాటను ప్రేమలోకి మార్చుకునేవారికి, మానసికంగా బలహీనంగా ఉండడానికి బదులు సంతోషంగా ఉండేవారికి, తమ మనస్సు యొక్క సంతోషం ద్వారా ప్రపంచాన్ని సంతోషం చేసేవారికి, ఈవిధంగా సదా బాబాతో పాటు ఉండే సర్వ శ్రేష్ఠ ఆత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

## సహజ స్మృతికి సాధనం - స్వయాన్ని ఈశ్వరీయ సేవాధారిగా భావించాలి......19-12-79

ఈరోజు బాప్‌దాదా తన యొక్క సహయోగి సహజయోగి పిల్లలు అనగా వారి పేరే ఈశ్వరీయ సేవాధారి; అటువంటి పిల్లలని చూసి సదా హర్షిస్తున్నారు. ఈశ్వరీయ సేవాధారులు అంటే ఈశ్వరుడు ఇచ్చిన సేవలో సదా తత్పరులై ఉండేవారు. పిల్లలకి కూడా ఈ విశేషమైన నషా ఉండాలి. మేమందరం ఈశ్వరుడు ఏదయితే సేవ ఇచ్చారో ఆ సేవలో నిమగ్నమై ఉండేవారు.మా అందరికీ ఈశ్వరుడు ఏదైతే సేవ ఇచ్చారో ఆ సేవలో నిమగ్నమై ఉన్నాం అని పిల్లలైన మీకు విశేష నషా ఉండాలి. కర్మ చేస్తూ కూడా ఆ కర్మ ఎవరు ఇచ్చారో వారిని ఎప్పుడు మర్చిపోలేరు. స్థూల కర్తవ్యం చేయవలసి వచ్చినా అనగా కర్మణా సేవ కూడా ఈశ్వరుడు ఇచ్చిన కార్యమే. స్వయంగా బాబా ఆజ్ఞ ఇచ్చారు కనుక కర్మణా సేవ చేస్తూ కూడా బాబా ఆజ్ఞానుసారం చేస్తున్నాను అని సదా స్మృతి ఉండాలి. అప్పుడు ఎప్పుడూ బాబాని మర్చిపోలేరు. ఎవరైనా విశేష ఆత్మ ద్వారా ఏదైనా విశేష కార్యం లభిస్తే అంటే ఈరోజులలోని ప్రెసిడెంట్


Created by Universal Document Converter

లాంటి వారు ఈ పని చేయండి అని ఎవరికైనా చెప్తే ఆ పని చేస్తూ ఆ వ్యక్తి ప్రెసిడెంట్‌ని ఎప్పుడూ మర్చిపోరు. సహజంగా మరియు స్వతహాగానే వారి స్మృతి ఉంటుంది. అనుకోనవసరం లేకుండానే ఎదురుగా అతనే వస్తాడు. అలాగే మీ అందరికి కూడా ఈ కార్యం స్వయంగా ఉన్నతోన్నతుడైన బాబా ఇచ్చారు. కార్యం చేస్తూ కూడా ఇచ్చిన వారిని ఎలా మర్చిపోతున్నారు? కనుక సహజ స్మృతికి సాధనం - సదా స్వయాన్ని ఈశ్వరీయ సేవాధారిగా భావించండి.

**ఆకుఆకునీ భగవంతుడే కదుపుతాడు అనే మహిమ యొక్క రహస్యం:**

భక్తి మార్గంలో అర్థం తెలియకుండానే ఒక నానుడి అంటూంటారు లేదా నమ్ముతారు అది ఏమిటంటే ఆకు కదులుతుందనుకోండి ఆ ఆకుని కూడా కదిపేవాడు భగవంతుడు అని. కానీ ఆ ఆకులని బాబా కదపరు, డ్రామానుసారం అన్నీ జరుగుతాయనే రహస్యం మీకే తెలుసు. ఈ మహిమ స్థూలమైన ఆకులకు వర్తించదు. కల్పవృక్షంలో మీరందరూ మొదటి ఆకులు. సంగమయుగీలైన మీరందరూ బంగారుయుగపు ఆకులు. బాబా ద్వారా లోహం నుండి బంగారంగా మీరు అయ్యారు. ఈ చైతన్య ఆకులని ఈ సమయంలో స్వయంగా బాబాయే నడిపిస్తున్నారు. బాబా యొక్క ఆజ్ఞ ఏమిటంటే సంకల్పంలో కూడా బాబా యొక్క సంకల్పమే మీ సంకల్పం అయ్యి ఉండాలి. ప్రతీ సంకల్పం, ప్రతీ మాట, ప్రతీ కర్మ బాబా సమానంగా ఉండాలి అంటే ఇదే శ్రీమతం ఆధారంగా మీ అందరి సంకల్పాలు నడుస్తున్నాయి. కనుక ఈ సమయంలో ఆకులైన మిమ్మల్ని అందరిని శ్రీమతం ఆధారంగా ప్రతీ సమయం బాబా నడిపిస్తున్నారు. ఒకవేళ శ్రీమతానికి వ్యతిరేకంగా ఏదైనా సంకల్పం చేస్తే అది వ్యర్థ సంకల్పం అవుతుంది. కనుక ఈ మహిమ భక్తి సమయానిది కాదు. సంగమయుగ సమయం యొక్క మహిమ. ఆకులైన మీరందరూ బాబా శ్రీమతానుసారంగానే కదులుతున్నారు అనగా నడుస్తున్నారు. అలాగే నడుస్తున్నారు కదా! నడిపించే పని బాబాది అయినా కానీ ఎందుకు కష్టం అనిపిస్తుంది? భారమంతా బాబా తీసుకున్నా కానీ సదా ఎందుకు ఎగరటం లేదు? తేలికైన వస్తువు సదా ఎగురుతూ ఉంటుంది. ఎంత తేలికైనవారంటే సంకల్పం కూడా బాబా నడిపిస్తేనే నడవాలి. ఎలా నడిపిస్తే అలా నడుస్తాము అని మీ అందరి ప్రతిజ్ఞ ఉంది కదా మరియు నడిపిస్తాను అని బాబా గ్యారంటీ ఇచ్చారు. అయితే మరి బుద్ధికి ఏమి ఆజ్ఞ ఇచ్చారు? బుద్ధికి బాబా ఏమి కార్యం ఇచ్చారో తెలుసా? బుద్ధిని కూర్చోపెట్టవలసిన స్థానం బాబాకి సమీపంగా. మీ కర్తవ్యం విశ్వసేవ. ఎక్కడ కూర్చోబెడితే అక్కడ, ఎలా నడిపిస్తే అలా నడుస్తాము అని ప్రతిజ్ఞ చేసారు. ఇది బుద్ధి కోసమా లేక శరీరం కోసమా? తనువుతో పాటూ మనస్సుని కూడా ఇచ్చారా లేక కేవలం తనువునే ఇచ్చారా? తనువు మరియు బుద్ధి ద్వారా ఎక్కడ కూర్చోబెడితే, ఎలా నడిపిస్తే, ఏది చేయిస్తే, ఏది తినిపిస్తే అదే చేస్తాం అనే ప్రతిజ్ఞ చేశారు కదా? అందువలన బుద్ధికి భోజనం - శుద్ధసంకల్పాలు. ఏది తినిపిస్తే అదే తింటాం అనే ప్రతిజ్ఞ చేసినప్పుడు వ్యర్థ సంకల్పాలు అనే భోజనాన్ని ఎందుకు తింటున్నారు? నోటి ద్వారా తమోగుణీ భోజనం, అశుద్ధ భోజనం ఎలాగైతే తినకూడదో అలాగే బుద్ధి ద్వారా వ్యర్థ సంకల్పాలు, వికల్పాలు అనే అశుద్ధ భోజనం ఎలా తినగలరు? అప్పుడు " ఏది తినిపిస్తే అదే తింటాం" అనే మాట తప్పు అయిపోతుంది కదా! చెప్పటం మరియు చేయటం సమానంగా చేసేవారు కదా? అందువలన మనస్సు, బుద్ధి కోసం సదా ఈ ప్రతిజ్ఞను గుర్తుంచుకుంటే సహజయోగి అయిపోతారు. బాబా చెప్పారు మరియు చేశారు. మీ భారాన్ని కూడా మీపై ఉంచుకోకండి. ఎలా చేయను? ఎలా నడవను? అనే భారం నుండి తేలికగా కాకపోతే ఉన్నత స్థితికి వెళ్ళలేరు. అందువలన సంకల్పంలో కూడా శ్రీమతానుసారంగా నడిస్తే శ్రమ నుండి రక్షింపబడతారు.


Created by Universal Document Converter

**కల్తీ ఉంటే భారంగా అయిపోతారు:**

కొంతమంది పిల్లల శ్రమ యొక్క రకరకాల భంగిమలను బాప్‌దాదా చూస్తున్నారు. రోజంతటిలో అనేక మంది పిల్లల యొక్క అనేక ఫోజులను చూస్తారు. ఆటోమేటిక్ కెమేరా ఉంది. వైజ్ఞానికులు వతనం నుండే అన్నీ అనుకరణ చేశారు. ఎప్పుడైనా వతనానికి వచ్చి చూడండి; అక్కడ ఏమేమి ఉంటాయో! ఏది కావాలంటే అది హాజరు అయిపోతుంది. అడుగుదాం అని మీరందరూ అంటారు. బాబా అడుగుతున్నారు - వతనాన్ని చూడాలనుకుంటున్నారా లేక ఉండాలనుకుంటున్నారా? (ఒకసారి ప్రయత్నించి చూస్తాం) ఏమైనా సంశయం ఉందా ప్రయత్నించి చూడడానికి? మిమ్మల్ని అందరినీ పిలవటానికే బ్రాహ్మబాబా ఆగి ఉన్నారు. మరి ఎందుకు సంపన్నంగా అవ్వటం లేదు? చాలా సహజంగా సంపన్నం అయిపోవచ్చు కానీ ద్వాపరయుగం నుండీ కల్తీ చేసే సంస్కారం ఎక్కువ ఉంది. మొదట పూజలో కల్తీ చేసారు. దేవతలకి కోతి ముఖాన్ని పెట్టేశారు. శాస్త్రాలలో కల్తీ చేశారు. బాబా యొక్క జీవిత కథలో పిల్లల యొక్క జీవిత కథను కలిపేశారు. అలాగే గృహస్థంలో పవిత్ర ప్రవృత్తికి బదులు అపవిత్రతని కలిపేశారు. అలాగే ఇప్పుడు కూడా శ్రీమతంలో మన్మతం కలిపేస్తున్నారు. సత్యమైన బంగారం తేలికగా ఉంటుంది కానీ దానిలో కల్తీ కలిపితే బరువు అయిపోతుంది. అలాగే శ్రీమతం మనల్ని శ్రేష్టంగా తయారుచేస్తుంది. కానీ మన్మతం కలిస్తే బరువు అయిపోతారు. అందువలన నడవటం కష్టం అనిపిస్తుంది. కనుక శ్రీమతంలో మన్మతం కలపకండి. అప్పుడు సదా తేలికగా ఉండటం వలన వతనం యొక్క దృశ్యాలన్నీ ఇక్కడ ఉంటూనే చూడగలరు. ఈ ప్రాపంచిక దృశ్యాలు స్పష్టంగా కనిపించినట్లే ఆ దృశ్యాలను కూడా చూస్తున్నట్లు అనుభవం అవుతుంది. కానీ సంకల్పశక్తి అనగా మనస్సు మరియు బుద్ధిని సదా మన్మతం నుండి ఖాళీగా ఉంచండి. మనస్సుని నడిపించే అలవాటు చాలా ఉంది కదా? ఏకాగ్రం చేస్తున్నా కానీ మరలా వెళ్ళిపోతుంది. మరలా శ్రమిస్తారు. అలా మనస్సు వెళ్ళిపోవటం నుండి రక్షించుకునే సాధనం - ఎలాగైతే ఈ రోజుల్లో ఎవరైనా అదుపులోకి రాకుండా చాలా గొడవ చేస్తున్నారు. గంతులు వేస్తూ పిచ్చివారిగా అయిపోతే వారికి ఇంజక్షన్ చేస్తారు దాంతో వారు శాంతి అయిపోతారు కదా! అలాగే మీ సంకల్ప శక్తి మీ అదుపులోకి రావటం లేదంటే అశరీరి భవ! అనే ఇంజక్షన్ చేసుకోండి. బాబా దగ్గర కూర్చోండి. అప్పుడు సంకల్పశక్తి వ్యర్ధంగా గంతులు వేయదు. కూర్చోవటం కూడా రావటం లేదా? కేవలం కూర్చునే పని ఇచ్చారు, ఇంకేమీ కాదు. ఇప్పుడు అనుకుంటున్నారు కదా చాలా సహజం అని. బుద్ధి యొక్క కళ్ళాన్ని బాబాకి ఇచ్చేసి మరలా తీసేసుకుంటున్నారు. అందువలనే మనస్సు వ్యర్ధమనే శ్రమలో పడేస్తుంది. వ్యర్థ శ్రమ నుండి విడిపోండి. బాబాకి పిల్లల శ్రమను చూసి దయ అయితే వస్తుంది కదా!

**యజమాని, భార్య మరియు దాసి :**

బాబా చెప్తున్నారు ప్రతీ బిడ్డ విశ్రాంతిగా బాబాతో పాటు సింహాసనం పై కూర్చోండని. సింహాసనాధికారులై మీ స్థూల శక్తులను మరియు సూక్ష్మశక్తులైన మనస్సు, బుద్ధి, సంస్కారాలను కూడా ఆజ్ఞానుసారం నడిపించండి. సింహాసనాధికారిగా అయితేనే ఆజ్ఞాపించగలరు. సింహాసనం దిగిపోయి ఆజ్ఞాపిస్తున్నారు. అందువలన కర్మేంద్రియాలు కూడా ఆజ్ఞ పాటించటం లేదు. ఈరోజుల్లో అయితే ముళ్ళ కుర్చీ కోసమే అలజడి అయిపోతున్నారు కానీ మీకు అయితే సింహాసనం నివేదన (ఆఫర్)లో ఉంది. అయినా కానీ ఎందుకు దిగిపోతున్నారు? దిగిపోవటం అంటే నౌకరుగా


Created by Universal Document Converter

అయిపోవటం. ఎవరికి నౌకరు? మీ కర్మేంద్రియాలనే నౌకర్లకి నౌకరుగా అయిపోతున్నారు. అందువలనే శ్రమిస్తున్నారు. ఈశ్వరీయ సేవాధారిగా అవ్వండి. నౌకర్లకు నౌకరుగా అవ్వవద్దు. ఈశ్వరీయ సేవ అనేది సింహాసనంపై కూర్చుని కూడా చేయవచ్చు. క్రిందకి దిగవలసిన పని లేదు. బాబా తనతో పాటు కూర్చోపెట్టుకోవాలి అనుకుంటున్నారు. కానీ మీరు ఏమి చేస్తున్నారు? సంగమయుగీ యజమానికి భార్యగా అవ్వటానికి బదులు నౌకరుగా అయిపోతున్నారు. అందువలన సత్యమైన యజమానికి సత్యమైన భార్యలుగా అవ్వండి. నౌకరుగా అవ్వవద్దు. అందరి దృష్టి నుండి రక్షించుకునే పరదాలోపల ఎవరైతే ఉంటారో వారిపై ఎవరి దృష్టి పడదు. అందువలన మాయ నుండి రక్షణగా పరదా వేసుకుని బాబాతో పాటూ కూర్చోండి. అప్పుడు నౌకరులందరూ హాజరై ఉంటారు. అర్థమైందా? ఏమి చేయాలో? ఈనాటి నుండి శ్రమ నుండి దూరం అవ్వండి. సదా సహజయోగి, సింహాసనాధికారి అయ్యి బాబాతో పాటూ కూర్చోండి.

**ఇటువంటి ఈశ్వరీయ సేవాధారులకి, సదా శ్రమ నుండి ముక్తులుగా, సదా యుక్తీయుక్త సంకల్పం మరియు కర్మ చేసేవారికి, సదా బాబా యొక్క శ్రీమతం అనుసారం ప్రతీ సంకల్పం మరియు కర్మ చేసేవారికి, చెప్పటం మరియు చేయటం సమానంగా ఉంచుకునేవారికి, సదా బాబాతో పాటే ఉండే పిల్లలకి బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

## ప్రపంచానికి వెలుగునిచ్చేవారి యొక్క సభ....24-12-79

ఈరోజు బాప్‌దాదా ప్రతి ఒక్క బిడ్డను చూసి హర్షిస్తున్నారు. ఎందుకంటే ప్రతి ఒక్క బిడ్డ ఎంత శ్రేష్ట ఆత్మయో బాప్‌దాదాకి తెలుసు. ప్రతి ఒక్క బిడ్డ ప్రపంచానికి వెలుగు, కంటివెలుగు. అనగా బాప్‌దాదా నయనసితారలు. పిల్లలను నయనాలలో కూర్చోపెట్టుకునే నడుస్తున్నారు అంటే నయనాలలో నిండి ఉన్నారు. నయనాలకి చాలా మహిమ ఉంది. మానవ జీవితంలో నయనాలు లేకపోతే ప్రపంచమే లేదు. ఎలాగైతే శరీరంలో నయనాలకి గొప్పతనం ఉందో అదేవిధంగా పిల్లలైన మీరు ప్రతి ఒక్కరు ప్రపంచానికి వెలుగు. కంటివెలుగు అయిన మీరు లేకుండా ప్రపంచానికి ఏ విలువ లేదు. ప్రపంచానికి వెలుగు అయిన మీరు ఈ స్థితిలో స్థితులైతే ప్రపంచం కూడా సుఖమయం అయిపోతుంది మరియు శ్రేష్టంగా అయిపోతుంది. ప్రపంచానికి వెలుగు అయిన మీరు మీ శ్రేష్ట స్థితి నుండి క్రిందకి వచ్చేస్తే ప్రపంచం కూడా సారంలేనిదిగా అయిపోతుంది. మీపై ఇంతగా ఆధారపడి ఉంది. మీరు మేల్కొంటే ప్రపంచం మేల్కొంటుంది, మీరు నిద్రపోతే ప్రపంచం నిద్రపోతుంది అని అంటూంటారు కదా ఆవిధంగా మీరు ప్రపంచానికి ఆధారమూర్తులు. మీ వృద్ధి కళతో సర్వుల వృద్ధికి సంబంధం ఉంది. మీ పడిపోయేకళతో విశ్వం యొక్క పడిపోయేకళకి సంబంధం ఉంది. ప్రతి ఒక్కరిపై ఇంత భాద్యత ఉంది. ఇలా భావించి నడుస్తున్నారా? ఇటువంటి స్మృతి ఉంటుందా? బాప్‌దాదా ప్రతి ఒక్క బిడ్డ యొక్క వర్తమాన స్థితిని చూస్తున్నారు. ప్రపంచానికి వెలుగు అయిన ప్రతి ఒక్కరు ప్రపంచానికి ఎంత వెలుగునిస్తున్నారు? కళ్ళనే జీవనజ్యోతులు అని అంటారు. మీరందరు జగత్తుకి జ్యోతులు. జగత్తు జ్యోతి అయిన మీరే కదులుతూ ఉంటే ప్రపంచ పరిస్థితి ఎలా ఉంటుంది? ఇక్కడ కూడా హద్దులోని లైట్ లేకపోతే లేదా మినుకుమినుకు అని అంటుంటే ఏమి అనుభవం చేసుకుంటారు? బావుంది అనిపిస్తుందా? అదేవిధంగా


Created by Universal Document Converter

అయిపోవటం. ఎవరికి నౌకరు? మీ కర్మేంద్రియాలనే నౌకర్లకి నౌకరుగా అయిపోతున్నారు. అందువలనే శ్రమిస్తున్నారు. ఈశ్వరీయ సేవాధారిగా అవ్వండి. నౌకర్లకు నౌకరుగా అవ్వవద్దు. ఈశ్వరీయ సేవ అనేది సింహాసనంపై కూర్చుని కూడా చేయవచ్చు. క్రిందకి దిగవలసిన పని లేదు. బాబా తనతో పాటు కూర్చోపెట్టుకోవాలి అనుకుంటున్నారు. కానీ మీరు ఏమి చేస్తున్నారు? సంగమయుగీ యజమానికి భార్యగా అవ్వటానికి బదులు నౌకరుగా అయిపోతున్నారు. అందువలన సత్యమైన యజమానికి సత్యమైన భార్యలుగా అవ్వండి. నౌకరుగా అవ్వవద్దు. అందరి దృష్టి నుండి రక్షించుకునే పరదాలోపల ఎవరైతే ఉంటారో వారిపై ఎవరి దృష్టి పడదు. అందువలన మాయ నుండి రక్షణగా పరదా వేసుకుని బాబాతో పాటూ కూర్చోండి. అప్పుడు నౌకరులందరూ హాజరై ఉంటారు. అర్ధమైందా? ఏమి చేయాలో? ఈనాటి నుండి శ్రమ నుండి దూరం అవ్వండి. సదా సహజయోగి, సింహాసనాధికారి అయ్యి బాబాతో పాటూ కూర్చోండి.

**ఇటువంటి ఈశ్వరీయ సేవాధారులకి, సదా శ్రమ నుండి ముక్తులుగా, సదా యుక్తీయుక్త సంకల్పం మరియు కర్మ చేసేవారికి, సదా బాబా యొక్క శ్రీమతం అనుసారం ప్రతీ సంకల్పం మరియు కర్మ చేసేవారికి, చెప్పటం మరియు చేయటం సమానంగా ఉంచుకునేవారికి, సదా బాబాతో పాటే ఉండే పిల్లలకి బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

## ప్రపంచానికి వెలుగునిచ్చేవారి యొక్కసభ....24-12-79

ఈరోజు బాప్‌దాదా ప్రతి ఒక్క బిడ్డను చూసి హర్షిస్తున్నారు. ఎందుకంటే ప్రతి ఒక్క బిడ్డ ఎంత శ్రేష్ట ఆత్మయో బాప్‌దాదాకి తెలుసు. ప్రతి ఒక్క బిడ్డ ప్రపంచానికి వెలుగు, కంటివెలుగు. అనగా బాప్‌దాదా నయనసితారలు. పిల్లలను నయనాలలో కూర్చోపెట్టుకునే నడుస్తున్నారు అంటే నయనాలలో నిండి ఉన్నారు. నయనాలకి చాలా మహిమ ఉంది. మానవ జీవితంలో నయనాలు లేకపోతే ప్రపంచమే లేదు. ఎలాగైతే శరీరంలో నయనాలకి గొప్పతనం ఉందో అదేవిధంగా పిల్లలైన మీరు ప్రతి ఒక్కరు ప్రపంచానికి వెలుగు. కంటివెలుగు అయిన మీరు లేకుండా ప్రపంచానికి ఏ విలువ లేదు. ప్రపంచానికి వెలుగు అయిన మీరు ఈ స్థితిలో స్థితులైతే ప్రపంచం కూడా సుఖమయం అయిపోతుంది మరియు శ్రేష్టంగా అయిపోతుంది. ప్రపంచానికి వెలుగు అయిన మీరు మీ శ్రేష్ట స్థితి నుండి క్రిందకి వచ్చేస్తే ప్రపంచం కూడా సారంలేనిదిగా అయిపోతుంది. మీపై ఇంతగా ఆధారపడి ఉంది. మీరు మేల్కొంటే ప్రపంచం మేల్కొంటుంది, మీరు నిద్రపోతే ప్రపంచం నిద్రపోతుంది అని అంటూంటారు కదా ఆవిధంగా మీరు ప్రపంచానికి ఆధారమూర్తులు. మీ వృద్ధి కళతో సర్వుల వృద్ధికి సంబంధం ఉంది. మీ పడిపోయేకళతో విశ్వం యొక్క పడిపోయేకళకి సంబంధం ఉంది. ప్రతి ఒక్కరిపై ఇంత భాద్యత ఉంది. ఇలా భావించి నడుస్తున్నారా? ఇటువంటి స్మృతి ఉంటుందా? బాప్‌దాదా ప్రతి ఒక్క బిడ్డ యొక్క వర్తమాన స్థితిని చూస్తున్నారు. ప్రపంచానికి వెలుగు అయిన ప్రతి ఒక్కరు ప్రపంచానికి ఎంత వెలుగునిస్తున్నారు? కళ్ళనే జీవనజ్యోతులు అని అంటారు. మీరందరు జగత్తుకి జ్యోతులు. జగత్తు జ్యోతి అయిన మీరే కదులుతూ ఉంటే ప్రపంచ పరిస్థితి ఎలా ఉంటుంది? ఇక్కడ కూడా హద్దులోని లైట్ లేకపోతే లేదా మినుకుమినుకు అని అంటుంటే ఏమి అనుభవం చేసుకుంటారు? బావుంది అనిపిస్తుందా? అదేవిధంగా

Created by Universal Document Converter

ప్రపంచజ్యోతులైన మీరు అలజడిలోకి వస్తే విశ్వాత్మల యొక్క పరిస్థితి ఎలా ఉంటుంది? ప్రపంచానికి సితారలు లేదా జ్యోతులు అయిన మీపైనే అందరి దృష్టి ఉంది. అందరూ వేచి చూస్తున్నారు. ఏ విషయం గురించి? భక్తిమార్గంలో ఒక శంకరుని గురించే చెప్పారు - కన్ను తెరవగానే పరివర్తన అయిపోయిందని కానీ ఈ మహిమ శివవంశీ ప్రపంచ జ్యోతులైన మీది. ప్రపంచ నయనాలైన మీరు ఎప్పుడైతే సంపూర్ణ స్థితికి చేరుకుంటారో అంటే సంపూర్ణత అనే నేత్రం తెరుచుకోగానే సెకండులో పరివర్తన అయిపోతుంది. కనుక ప్రపంచ జ్యోతులూ చెప్పండి! సంపూర్ణత అనే నేత్రాన్ని ఎప్పుడు తెరుస్తారు? నేత్రం అయితే ఇప్పుడు కూడా తెరుచుకునే ఉంది కానీ మధ్యమధ్యలో మాయ యొక్క దుమ్ము పడిపోతుంది అందువలన కన్ను రెపరెపలాడుతుంది. స్థూల కంటిలో కూడా దుమ్ము పడితే కన్ను పరిస్థితి ఎలా ఉంటుంది? ఏకాగ్రంగా చూడలేరు కదా! మా ఇష్ట దేవీదేవతల యొక్క దృష్టి మాపై ఎప్పుడు పడుతుందో! అని ప్రపంచమంతా ప్రపంచజ్యోతులైన మీయొక్క ఒక్క సెకండు దృష్టిని తీసుకునేటందుకు ఎదురుచూస్తున్నారు. ఆ దృష్టి ద్వారా అద్భుతం జరుగుతుందని చూస్తున్నారు. ఇలా దృష్టి ద్వారా అద్భుతం చేసే మీరే మీ కన్నుని నలుపుకుంటూ ఉంటే దృష్టి ద్వారా అద్భుతం ఎలా చేయగలరు? దృష్టి ద్వారా అద్భుతం జరగవలసిన వారి క్యూ పెద్దది. అందువలన సదా సంపూర్ణత అనే నేత్రం తెరుచుకుని ఉండాలి. బాప్‌దాదా ప్రపంచ జ్యోతుల యొక్క అద్భుతమైన దృశ్యాన్ని చూస్తున్నారు. ప్రపంచ జ్యోతులు తమ నయనాలను ఏకాగ్రంగా నిలపలేకపోతున్నారు. కొంతమంది అద్భుతం చేస్తూ చేస్తూ మధ్యమధ్యలో గుటకలు మ్రింగుతున్నారు. గుటకలు మ్రింగేవారు దృష్టి ద్వారా అద్భుతం ఎలా చేయగలరు? సంకల్పాలే గుటకలు. మీ భక్తులు మిమ్మల్ని చూస్తున్నారు దర్శనీయ మూర్తులు గుటకలు మ్రింగుతున్నారు అప్పుడు భక్తుల పరిస్థితి ఎలా ఉంటుంది? అందువలన కళ్ళు నలుపుకోవటం, గుటకలు మ్రింగడాన్ని సమాప్తి చేసుకోవాలి. అప్పుడే దర్శనీయమూర్తిగా కాగలరు.

అమృతవేళ బాప్‌దాదా ప్రపంచ జ్యోతులను చూస్తారు - కదులుతున్నారా లేక ఏకాగ్రంగా ఉన్నారా? అని. అనేకరకాల రూపురేఖలను చూస్తారు. అవి ఏమిటో మీకు తెలుసు కదా? ఇక ఏమి చెప్పను, జరిగిపోయిందేదో జరిగిపోయింది. ఇప్పుడు మీ గొప్పతనాన్ని తెలుసుకుని సదా జాగృతిజ్యోతియై ఉండండి. సెకనులో స్వ పరివర్తన నుండి విశ్వ పరివర్తన చేయగలరు. ఇప్పుడిప్పుడే కర్మయోగి, ఇప్పుడిప్పుడే కర్మాతీతస్థితి దీనిని అభ్యాసం చేయండి. పాత ప్రపంచంలో తాబేలు ఉదాహరణ చెప్తారు కదా. మీ రచన అయిన తాబేలు సెకనులో అవయవాలన్నింటినీ ముడుచుకుంటుంది, ముడుచుకునే శక్తి రచనలో కూడా ఉంది. కానీ మాస్టర్ రచయితలు అయిన మీరు ముడుచుకునేశక్తితో సెకండులో సంకల్పాలన్నింటినీ ముడుచుకుని ఒకే సంకల్పంలో స్థితులు కాగలుతున్నారా?

నలువైపుల అలజడికరమైన పరిస్థితులు ఉన్నా కానీ అలజడిలో ఉంటూ కూడా సెకండులో అచంచలం అయిపోండి. బిందువు పెట్టడం వస్తుందా? బిందువు పెట్టడానికి ఎంత సమయం పడుతుంది? బిందువు పెట్టడం ఎంత సహజం అంటే చిన్న పిల్లలు కూడా పెట్టగలరు. ప్రశ్నార్థకం పెట్టలేరు కానీ బిందువు పెట్టగలరు. కనుక వర్తమాన సమయం అలజడులు పెరిగే సమయం. ప్రకృతి అలజడిగా ఉన్నా కానీ ప్రకృతిపతులు అచంచలంగా ఉండాలి. ఇప్పుడైతే ప్రకృతి చిన్న చిన్న పరీక్షలు పెడుతుంది కానీ అంతిమ పరీక్షలో పంచతత్వాలు విరాటరూపంలో ఉంటాయి.


Created by Universal Document Converter

ఒకవైపు ప్రకృతి యొక్క వికరాళ రూపం, రెండవవైపు పంచ వికారాలు అంతం అయిపోతాయి కనుక అవి కూడా అతి వికరాళరూపంలో ఉంటాయి, అంతిమ యుద్ధం ప్రకటించేవిగా ఉంటాయి. మూడవవైపు సర్వాత్మలు రకరకాలుగా ఉంటారు. ఒకవైపు తమోగుణి ఆత్మల యొక్క యుద్ధం, రెండవవైపు భక్తాత్మల యొక్క రకరకాల పిలుపులు. ఇక నాల్గవ వైపు ఏమి ఉంటుంది? పాత సంస్కారాలు. అంతిమ సమయంలో అవి కూడా తమ అవకాశాన్ని తీసుకుంటాయి. ఒకసారి వచ్చి ఇక సదాకాలికంగా వీడ్కోలు తీసుకుంటాయి. సంస్కారాల స్వరూపం ఎలా ఉంటుంది? కొంతమంది దగ్గరికి కర్మభోగం రూపంలో వస్తుంది, కొంతమంది దగ్గరికి కర్మ సంబంధాల బంధన రూపంలో వస్తుంది, కొంతమంది దగ్గరికి వ్యర్థ సంకల్పాల రూపంలో వస్తుంది. కొంతమంది దగ్గరికి విశేషంగా సోమరితనం మరియు నిర్లక్ష్యం రూపంలో వస్తుంది. ఇలా నాలుగువైపుల అలజడికర వాతారణం ఉంటుంది. రాజ్య శక్తి, ధర్మ శక్తి, విజ్ఞాన శక్తి మరియు అనేక రకాల బాహుబలాలు అన్నీ అలజడిలో ఉంటాయి. ఇటువంటి సమయంలో బిందువు పెట్టడం వస్తుందా లేక ప్రశ్నార్థకం ఎదురుగా వస్తుందా? ఏమవుతుంది? మలుచుకునేశక్తిని ఇంతగా అనుభవం చేసుకుంటున్నారా? చూస్తూ కూడా చూడకండి, వింటూ కూడా వినకండి. ప్రకృతి యొక్క అలజడి చూస్తూ ప్రకృతి పతులై ప్రకృతిని శాంతింపచేయండి. బిందువు పెట్టే మీ స్థితి ద్వారా ప్రకృతి యొక్క అలజడిని ఆపండి. తమోగుణి నుండి సతోగుణి స్థితిలోకి పరివర్తన చేయండి. ఇటువంటి అభ్యాసం ఉందా? ఇలాంటి సమయాన్ని ఆహ్వానిస్తున్నారు కదా? మీ దగ్గర మలుచుకునేశక్తిని బాగా జమ చేసుకోండి. దీని కొరకు విశేష అభ్యాసం కావాలి. ఇప్పుడిప్పుడే సాకారి, ఇప్పుడిప్పుడే ఆకారి, ఇప్పుడిప్పుడే నిరాకారి. ఈ మూడు స్థితులలో స్థితులవ్వటం ఎంత సహజం అవ్వాలంటే సాకార రూపంలో ఎంత సహజంగా స్థితులు అవ్వగలుగుతున్నారో అదేవిధంగా ఆకారి మరియు నిరాకారి స్థితిలో స్థితులవ్వటం కూడా సహజం అవ్వాలి. సాకార రూపంలో ఒక వస్త్రాన్ని మార్చి మరో వస్త్రాన్ని ఎలా అయితే ధరిస్తారో అదేవిధంగా మీ స్వరూపం మరియు స్థితిని పరివర్తన చేయగలగాలి. సాకార స్వరూపం యొక్క స్మృతిని వదిలి ఆకారి ఫరిస్తా స్వరూపం అయిపోండి. సెకండులో ఫరిస్తా స్వరూపం యొక్క దుస్తులను ధరించండి. దుస్తులు మార్చుకోవటం రావటం లేదా? ఇటువంటి అభ్యాసం చాలా సమయం నుండి కావాలి. అప్పుడే అటువంటి సమయంలో పాస్ అవ్వగలరు. సమయం యొక్క వేగం ఎంత వికరాళ రూపం తీసుకోనున్నదో అర్థమైందా! ఇటువంటి సమయం కోసం తయారేనా? లేక తారీఖు చెప్తే తయారవుతారా? తారీఖు తెలిస్తే ఆత్మాభిమాని అవ్వడానికి బదులు తారీఖుఅభిమానిగా అయిపోతారు. అప్పుడు పూర్తిగా పాస్ అవ్వలేరు. అందువలన తారీఖు చెప్పరు, కానీ ఆ తారీఖు మీకు మీకే ప్రేరణ వస్తుంది. కళ్ళ ఎదురుగా జరిగే దృశ్యాన్ని ఎంత స్పష్టంగా చూడగలరో అంత స్పష్టంగా అనుభవం చేసుకోగలరు. ఇలా ముందుగానే భవిష్యత్తుని స్పష్టంగా అనుభవం చేసుకుంటారు. కానీ దీని కొరకు ప్రపంచ జ్యోతుల యొక్క నేత్రం సదా తెరుచుకుని ఉండాలి. మాయ యొక్క దుమ్ము పడితే స్పష్టంగా చూడలేరు. ఏ అభ్యాసం చేయాలో అర్థమైందా? దుస్తులను మార్చుకునే అభ్యాసం చేయండి.

**ఈవిధంగా బాప్‌దాదా యొక్క కోరికలన్నింటినీ పూర్తి చేసేవారికి, శ్రేష్ఠ శుభ ఆశాదీపాలకు, సదా బిందువు పెట్టేవారికి, సదా ఎవరెడీగా, చాలా కాలం యొక్క అభ్యాసిగా ఉండేవారికి, స్వ పరివర్తన ద్వారా విశ్వ పరివర్తన చేసేవారికి బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**


Created by Universal Document Converter

# రాజయోగి అంటే త్రిస్మృతి స్వరూపులు......26-12-79

ఈరోజు బాప్‌దాదా తిలకధారి పిల్లలను చూస్తున్నారు. ప్రతీ ఒక్కరి మస్తకంపై రాజయోగి అనగా స్మృతి భవ అనే తిలకం మరియు దాంతోపాటు విశ్వరాజ్యాధికారం యొక్క రాజ్య తిలకం ఉన్నాయి. రాజయోగి తిలకం మరియు రాజ్యతిలకం రెండింటినీ చూస్తున్నారు. మీరందరూ కూడా మీ యొక్క రెండు తిలకాలను సదా చూసుకుంటూ ఉంటున్నారా? బాప్‌దాదా అందరి మస్తకంపై విశేషంగా రాజయోగి తిలకం యొక్క విశేషతను చూస్తున్నారు. విశేషతను చూస్తూ ఏమి తేడాను చూశారు? కొంతమంది రాజయోగుల మస్తకంపై మూడు బిందువుల తిలకం ఉంది. కొంతమంది మస్తకంపై రెండు బిందువుల తిలకం ఉంది. కొంతమంది మస్తకంపై ఒకే బిందువు యొక్క తిలకం ఉంది. వాస్తవానికి జ్ఞానసాగరుడు అయిన బాబా ద్వారా విశేషంగా మూడు స్మృతుల యొక్క మూడు బిందువుల తిలకం ఇచ్చారు. ఆ మూడు స్మృతులకు స్మృతిచిహ్న రూపంగా త్రిశూలాన్ని చూపించారు.

ఈ మూడు స్మృతులు :- 1. స్వ స్మృతి 2. బాబా స్మృతి 3. డ్రామా జ్ఞానం యొక్క స్మృతి. విశేషంగా ఈ మూడు స్మృతులలోనే మొత్తం జ్ఞానం యొక్క విస్తారం నిండి ఉంది. జ్ఞానమనే వృక్షానికి ఈ మూడు స్మృతులు. ముందు బీజం వేస్తారు, ఆ బీజం ద్వారా మొదట రెండు ఆకులు వస్తాయి ఆ తర్వాత వృక్షం యొక్క విస్తారం వస్తుంది. అలాగే ముఖ్య విషయం బీజరూపీ అయిన బాబా స్మృతి ఆ తర్వాత వచ్చే రెండు ఆకులు అనగా ఆత్మ యొక్క పూర్తిజ్ఞానం మరియు డ్రామా యొక్క స్పష్టజ్ఞానం. ఈ మూడు స్మృతులను ధారణ చేసేవారు స్మృతి భవ! అనే వరదానిగా అవుతారు. ఈ మూడు స్మృతుల ఆధారంగానే మాయాజీత్‌గా, జగత్‌జీత్‌గా అయిపోతారు. ఈ మూడు స్మృతులకు సంగమయుగంలో విశేషత ఉంది అందువలనే రాజయోగీ తిలకం మూడు బిందువుల రూపంలో ప్రతీ ఒక్కరి మస్తకంలో మెరుస్తూ ఉంది. త్రిశూలంలో ఒక కోణం లేకపోతే దానిని యథార్థ శస్త్రం అని అనరు.

సంపూర్ణ విజయానికి గుర్తు - మూడు బిందువులు అనగా త్రిస్మృతి స్వరూపం. కానీ ఏమి జరుగుతుంది? ఒకే సమయంలో మూడు స్మృతులు వెనువెంట మరియు స్పష్టంగా ఉండటంలో తేడా వస్తుంది. ఒకసారి ఒక స్మృతి, ఒకసారి రెండు, ఒకసారి మూడు ఉంటున్నాయి. అందువలన చెప్పాను కదా! కొంతమంది రెండు బిందువుల తిలకధారిగా ఉన్నారని. చాలా మంచి మంచి పిల్లలని కూడా చూశారు. వారు నిరంతరం మూడు స్మృతుల తిలకధారిగా ఉన్నారు, చెరగని తిలకధారిగా ఉన్నారు అంటే వారి తిలకాన్ని ఎవరూ చెరపలేరు. ఎప్పుడైతే స్మృతి స్వరూపంగా అవుతారో అప్పుడు ఎవరూ చెరపలేని తిలకధారిగా అవుతారు. లేకపోతే మాటి మాటికి తిలకం పెట్టుకోవలసి ఉంటుంది. ఇప్పుడిప్పుడే చెరిగిపోతుంది, మరలా ఇప్పుడిప్పుడే పెట్టుకుంటున్నారు. కానీ సంగమయుగీ రాజయోగీలు నిరంతర అవినాశీ తిలకధారిగా ఉండాలి. మాయ అవినాశీని వినాశిగా చేయకూడదు. రోజూ అమృతవేళ ఈ మూడు స్మృతుల యొక్క అవినాశీ తిలకాన్ని పరిశీలించుకోండి. అప్పుడు రోజంతటిలో మాయకి ఆ తిలకాన్ని చెరిపే ధైర్యం ఉండదు. త్రిస్మృతి స్వరూపులుగా అవ్వటం అంటే సర్వ సమర్థ స్వరూపంగా అవ్వటం. ఇది సమర్థతిలకం. సమర్థుల ముందు మాయ యొక్క వ్యర్థ రూపాలన్నీ సమాప్తం అయిపోతాయి. మాయ యొక్క ఐదు రూపాలు ఐదు దాసీల రూపంగా అయిపోతాయి. పరివర్తనా రూపం కనిపిస్తుంది.


Created by Universal Document Converter

వికారాల యొక్క పరివర్తనారూపం:

కామ వికారం శుభ కామన రూపంలో మీ పురుషార్ధంలో సహయోగి రూపంగా అయిపోతుంది. కామ రూపంలో యుద్ధం చేసేది శుభ కామనా రూపంలో విశ్వ సేవాధారిగా అయిపోతుంది. శత్రువుకి బదులు మిత్రునిగా అయిపోతుంది. క్రోధం అగ్ని రూపంలో ఈశ్వరీయ సందపని కాల్చేస్తుంది, ఆవేశం రూపంలో వచ్చి అందరినీ స్మృహ తప్పిపోయేలా చేస్తుంది. అలాంటి క్రోధ వికారం పరివర్తన అయిపోయి ఆత్మిక నషా లేదా ఆత్మిక సంతోషం రూపంలో స్మృహ తప్పినవారికి స్మృహనిచ్చేదిగా అయిపోతుంది. క్రోధ వికారము సహనశక్తి రూపంలోకి పరివర్తన అయిపోయి మీకు ఒక శస్త్రంవలె పనికొస్తుంది. ఎప్పుడైతే క్రోధం సహన శక్తి యొక్క శస్త్రంగా అయిపోతుందో అప్పుడు శస్త్రాలు సదా శస్త్రధారి సేవార్థమే ఉంటాయి. క్రోధాగ్ని యోగాగ్నిగా పరివర్తన అయిపోయి మనల్ని కాల్చకుండా పాపాలను కాల్చుతుంది. అదేవిధంగా లోభ వికారం నిమిత్త రూపంలోకి, అనాసక్త వృత్తి యొక్క స్వరూపంలోకి, అతీత స్థితి యొక్క స్వరూపంలోకి, బేహద్ వైరాగ్యవృత్తి యొక్క రూపంలోకి పరివర్తన అయిపోతుంది. లోభం సమాప్తి అయిపోయి కావాలి కావాలి అనటానికి బదులు ఇచ్ఛా మాత్రం అవిద్యా స్వరూపంగా అయిపోతారు. కావాలి అని అనరు, లోభాన్ని ఇక వెళ్ళు అని అంటారు. తీసుకోవాలి తీసుకోవాలి అనరు, ఇవ్వాలి ఇవ్వాలి అనే దానిలోకి పరివర్తన అయిపోతుంది. అదే లోభం; అనాసక్త వృత్తిలోకి ఇచ్చేటటువంటి దాత స్వరూపం యొక్క స్మృతి స్వరూపంలోకి పరివర్తన అయిపోతుంది. అలాగే మోహవికారం యుద్ధం చేయటానికి బదులు స్నేహ స్వరూపంలోకి పరివర్తన అయిపోయి బాబా స్మృతిలో మరియు సేవలో విశేష తోడుగా అవుతుంది. స్నేహం అనేది స్మృతి మరియు సేవలో సఫలతకి విశేష సాధనంగా అయిపోతుంది. అలాగే అహంకారం అనే వికారం దేహాభిమానం నుండి పరివర్తన అయిపోయి స్వ అభిమానిగా అయిపోతుంది. స్వ అభిమానం వృద్ధి కళకి సాధనం. దేహాభిమానం పడిపోయే కళకి సాధనం. దేహాభిమానం పరివర్తన అయిపోయి స్వ అభిమానం యొక్క రూపంలోకి స్మృతి స్వరూపంగా అవ్వటంలో సాధనంగా అవుతుంది. ఈవిధంగా ఈ వికారాలు అనగా విరాధ రూపధారులందరు సేవలో మీకు సహయోగులుగా, మీ శ్రేష్ఠ శక్తులుగా పరివర్తన అయిపోతాయి. ఇలా పరివర్తన చేసుకునే శక్తిని అనుభవం చేసుకుంటున్నారా? ఈ మూడు స్మృతుల ఆధారంగా ఈ అయిదింటినీ పరివర్తన చేయగలరు. కామ రూపంలో వచ్చేది శుభ భావనగా అయిపోవాలి అప్పుడే మాయాజీత్ జగత్ జీత్ అనే బిరుదులు లభిస్తాయి. విజయీలు శత్రువుల రూపాన్ని తప్పకుండా పరివర్తన చేస్తారు. రాజులుగా ఉన్నవి సాధారణ ప్రజలుగా అయిపోతాయి అప్పుడే విజయీలు అని అంటారు, మంత్రిగా ఉన్నవి సాధారణ వ్యక్తి అయిపోతాయి అప్పుడే విజయీలుగా పిలుపబడతారు. మామూలుగా కూడా నియమం ఉంది – ఎవరు ఎవరిపై విజయం పొందుతారో వారిని బందీగా చేసుకుంటారు అంటే దాసీగా చేసుకుని ఉంచుకుంటారు. అదేవిధంగా మీరు కూడా పంచవికారాలపై విజయం పొందుతున్నారు. కానీ మీరు వీటిని బందీలుగా చేయకండి. బందీలుగా చేస్తే మరలా లోపల గెంతులేస్తాయి అందువలన వాటిని పరివర్తన చేసి సహయోగి స్వరూపంగా తయారుచేయండి. అప్పుడు అది సదా మీకు నమస్కరిస్తూ ఉంటాయి. విశ్వపరివర్తనకి ముందు స్వపరివర్తన చేసుకోండి. స్వపరివర్తన ద్వారా విశ్వపరివర్తన సహజంగా అయిపోతుంది. పరివర్తనా శక్తి సదా మీ వెంట ఉంచుకోండి. పరివర్తనా శక్తి యొక్క గొప్పదనం చాలా పెద్దది. అమృతవేళ నుండి రాత్రి వరకూ పరివర్తనాశక్తి ఎలా ఉపయోగించాలో తర్వాత చెప్తాను.


Created by Universal Document Converter

ఈవిధంగా రాజయోగీ తిలకధారులకు, భవిష్య రాజ్య తిలకధారులకు, సదా మస్తకంపై మూడు స్మృతుల యొక్క స్వరూపంలో సమర్థంగా ఉండేవారికి, మాయని కూడా శ్రేష్ఠ శక్తి రూపంలో సహయోగిగా తయారు చేసుకుని మాయాజీత్ జగత్‌జీత్‌లుగా పిలవబడేవారికి, సర్వశక్తులు యొక్క శస్త్రాలను తయారుచేసుకునే వారికి, సదా శస్త్రధారులకు, శ్రేష్ఠ ఆత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## సిద్ధి స్వరూపంగా అయ్యేటందుకు విధి ఏకాగ్రత....28-12-79

బాబా తీవ్ర పురుషార్థులందరినీ చూస్తున్నారు. తీవ్ర పురుషార్థానికి సహజ విధి ఏమిటి? దాని ద్వారా సహజ సిద్ధిని పొందవచ్చు. అంటే సదా సిద్ధిస్వరూపంగా అవ్వవచ్చు. సంకల్పం, మాట, కర్మ సిద్ధించాలి దాని ద్వారా విశ్వం ముందు కూడా ప్రత్యక్షం అవుతారు. అటువంటి సహజ విధి ఏమిటి? విధి ఒకే మాట; ఆ ఒకే మాట ద్వారా సిద్ధి స్వరూపం అయిపోతాము. ఆ మాట సంకల్పం మరియు మాట కర్మ మూడింటికీ సంబంధించినది; ఆ ఒక్క మాట – ఏకాగ్రత. సంకల్పం సిద్ధి పొందకపోవటానికి కారణం ఏకాగ్రత యొక్క లోపం. ఏకాగ్రత తక్కువ అయిన కారణంగానే అలజడి వస్తుంది. ఎక్కడ ఏకాగ్రత ఉంటుందో అక్కడ స్వతహాగానే ఏకీరస స్థితి ఉంటుంది. ఎక్కడ ఏకాగ్రత ఉంటుందో అక్కడ సంకల్పం, మాట మరియు కర్మలో వ్యర్థం సమాప్తి అయిపోతుంది మరియు సమర్థ స్థితి వస్తుంది. సమర్థంగా ఉన్న కారణంగా అన్నింటిలోనూ సిద్ధి లభిస్తుంది. ఏకాగ్రత అంటే ఒకే శ్రేష్ఠ సంకల్పంలో సదా స్థితులవ్వటం. ఈ ఒక్క బీజరూపీ సంకల్పంలో మొత్తం వృక్షం యొక్క విస్తారం అంతా నిండి ఉంది. ఏకాగ్రతను పెంచుకోండి. అప్పుడు అన్నిరకాల అలజడులు సమాప్తి అయిపోతాయి. ఏకాగ్రత తనవైపు ఆకర్షితం కూడా చేసుకుంటుంది. ఏదైనా స్థూల వస్తువు కూడా అలజడికరమైనది అయితే అది ఇతరులను కూడా అలజడిలోకి తీసుకుని వస్తుంది కదా! (మధ్యమధ్యలో కరెంటు పోతుంది) ఎలాగైతే ఇక్కడ లైట్ అలజడి అవుతూ ఉంది కదా! ఒకసారి వెలుగుతూ ఒకసారి ఆరుతూ ఉంటే; ఇది ఏమిటని అందరి సంకల్పాలలో అలజడి వస్తుంది కదా! ఏకాగ్ర వస్తువు ఇతరులకి ఏకాగ్రతను అనుభవం చేయిస్తుంది. ఏకాగ్రత ఆధారంగానే ఏ వస్తువు ఎలాంటిదో అలా స్పష్టంగా కనిపిస్తుంది. అదేవిధంగా ఏకాగ్ర స్థితిలో స్థితులయ్యే వారు సదా స్వయాన్ని కూడా ఎవరో ఎలాంటివారో అలా స్పష్టంగా అనుభవం చేసుకోగలరు అప్పుడు ఎలా అవుతుంది? ఏమి అవుతుంది? అనే అలజడి సమాప్తి అయిపోతుంది. ఏదైనా వస్తువు స్పష్టంగా కనిపిస్తూ ఉంటే ఇది ఏమిటి? అనే ప్రశ్న రాదు, ఇది ఈ వస్తువు అని స్పష్టంగా తెలుస్తుంది. అలాగే ఏకాగ్రత ఆధారంగా స్వస్వరూపం లేదా బాబా యొక్క స్వరూపం సదా స్పష్టంగా ఉంటుంది. ఆత్మిక స్వరూపంలో ఎలా ఉండాలి? ఆత్మ స్వరూపం ఇదియా లేక అదియా? అనే అలజడి అంటే ప్రశ్నలు సమాప్తి అయిపోతాయి. ఎప్పుడైతే ప్రశ్నలు సమాప్తి అయిపోతాయో, అలజడి సమాప్తి అయిపోతుందో అప్పుడు ప్రతి సంకల్పం కూడా స్పష్టం అయిపోతుంది. ప్రతీ సంకల్పం, మాట మరియు కర్మ యొక్క ఆది మధ్య అంత్యాలు కూడా వర్తమాన కాలం స్పష్టంగా కనిపిస్తున్నట్లు కనిపిస్తాయి. సంకల్పరూపీ బీజం శక్తిశాలిగా ఉంటే ఫలదాయకంగా ఉంటుంది.


Created by Universal Document Converter

ఈవిధంగా రాజయోగీ తిలకధారులకు, భవిష్య రాజ్య తిలకధారులకు, సదా మస్తకంపై మూడు స్మృతుల యొక్క స్వరూపంలో సమర్థంగా ఉండేవారికి, మాయని కూడా శ్రేష్ఠ శక్తి రూపంలో సహయోగిగా తయారు చేసుకుని మాయాజీత్ జగత్‌జీత్‌లుగా పిలవబడేవారికి, సర్వశక్తులు యొక్క శస్త్రాలను తయారుచేసుకునే వారికి, సదా శస్త్రధారులకు, శ్రేష్ఠ ఆత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## సిద్ధి స్వరూపంగా అయ్యేటందుకు విధి ఏకాగ్రత....28-12-79

బాబా తీవ్ర పురుషార్థులందరినీ చూస్తున్నారు. తీవ్ర పురుషార్థానికి సహజ విధి ఏమిటి? దాని ద్వారా సహజ సిద్ధిని పొందవచ్చు. అంటే సదా సిద్ధిస్వరూపంగా అవ్వవచ్చు. సంకల్పం, మాట, కర్మ సిద్ధించాలి దాని ద్వారా విశ్వం ముందు కూడా ప్రత్యక్షం అవుతారు. అటువంటి సహజ విధి ఏమిటి? విధి ఒకే మాట; ఆ ఒకే మాట ద్వారా సిద్ధి స్వరూపం అయిపోతాము. ఆ మాట సంకల్పం మరియు మాట కర్మ మూడింటికీ సంబంధించినది; ఆ ఒక్క మాట – ఏకాగ్రత. సంకల్పం సిద్ధి పొందకపోవటానికి కారణం ఏకాగ్రత యొక్క లోపం. ఏకాగ్రత తక్కువ అయిన కారణంగానే అలజడి వస్తుంది. ఎక్కడ ఏకాగ్రత ఉంటుందో అక్కడ స్వతహాగానే ఏకీరస స్థితి ఉంటుంది. ఎక్కడ ఏకాగ్రత ఉంటుందో అక్కడ సంకల్పం, మాట మరియు కర్మలో వ్యర్థం సమాప్తి అయిపోతుంది మరియు సమర్థ స్థితి వస్తుంది. సమర్థంగా ఉన్న కారణంగా అన్నింటిలోనూ సిద్ధి లభిస్తుంది. ఏకాగ్రత అంటే ఒకే శ్రేష్ఠ సంకల్పంలో సదా స్థితులవ్వటం. ఈ ఒక్క బీజరూపీ సంకల్పంలో మొత్తం వృక్షం యొక్క విస్తారం అంతా నిండి ఉంది. ఏకాగ్రతను పెంచుకోండి. అప్పుడు అన్నిరకాల అలజడులు సమాప్తి అయిపోతాయి. ఏకాగ్రత తనవైపు ఆకర్షితం కూడా చేసుకుంటుంది. ఏదైనా స్థూల వస్తువు కూడా అలజడికరమైనది అయితే అది ఇతరులను కూడా అలజడిలోకి తీసుకుని వస్తుంది కదా! (మధ్యమధ్యలో కరెంటు పోతుంది) ఎలాగైతే ఇక్కడ లైట్ అలజడి అవుతూ ఉంది కదా! ఒకసారి వెలుగుతూ ఒకసారి ఆరుతూ ఉంటే; ఇది ఏమిటని అందరి సంకల్పాలలో అలజడి వస్తుంది కదా! ఏకాగ్ర వస్తువు ఇతరులకి ఏకాగ్రతను అనుభవం చేయిస్తుంది. ఏకాగ్రత ఆధారంగానే ఏ వస్తువు ఎలాంటిదో అలా స్పష్టంగా కనిపిస్తుంది. అదేవిధంగా ఏకాగ్ర స్థితిలో స్థితులయ్యే వారు సదా స్వయాన్ని కూడా ఎవరో ఎలాంటివారో అలా స్పష్టంగా అనుభవం చేసుకోగలరు అప్పుడు ఎలా అవుతుంది? ఏమి అవుతుంది? అనే అలజడి సమాప్తి అయిపోతుంది. ఏదైనా వస్తువు స్పష్టంగా కనిపిస్తూ ఉంటే ఇది ఏమిటి? అనే ప్రశ్న రాదు, ఇది ఈ వస్తువు అని స్పష్టంగా తెలుస్తుంది. అలాగే ఏకాగ్రత ఆధారంగా స్వస్వరూపం లేదా బాబా యొక్క స్వరూపం సదా స్పష్టంగా ఉంటుంది. ఆత్మిక స్వరూపంలో ఎలా ఉండాలి? ఆత్మ స్వరూపం ఇదియా లేక అదియా? అనే అలజడి అంటే ప్రశ్నలు సమాప్తి అయిపోతాయి. ఎప్పుడైతే ప్రశ్నలు సమాప్తి అయిపోతాయో, అలజడి సమాప్తి అయిపోతుందో అప్పుడు ప్రతి సంకల్పం కూడా స్పష్టం అయిపోతుంది. ప్రతీ సంకల్పం, మాట మరియు కర్మ యొక్క ఆది మధ్య అంత్యాలు కూడా వర్తమాన కాలం స్పష్టంగా కనిపిస్తున్నట్లు కనిపిస్తాయి. సంకల్పరూపీ బీజం శక్తిశాలిగా ఉంటే ఫలదాయకంగా ఉంటుంది.


Created by Universal Document Converter

ఏకాగ్రత ద్వారా సర్వ శక్తులూ సిద్ధి స్వరూపంలో ప్రాప్తిస్తాయి. ఎందుకంటే స్వరూపం స్పష్టంగా ఉంటే స్వరూపం యొక్క శక్తులు కూడా అంతే స్పష్టంగా అనుభవమౌతాయి. ఏకాగ్రత యొక్క మహిమ అర్థమైందా? ఈరోజుల్లో ప్రపంచంలో అలజడులతో విసుగొస్తుంది. రాజనీతి యొక్క అలజడి, వస్తువుల రేట్లు యొక్క అలజడి, ధనం ద్వారా అలజడి, కర్మభోగం ద్వారా అలజడి, ధర్మం యొక్క అలజడి... ఇలా అనేకరకాల అలజడులు కారణంగా విసిగిపోతున్నారు. విజ్ఞాన సాధనాలు కూడా మొదట్లో సుఖసాధనాలుగా అనుభవం అయ్యాయి. ఈనాడు ఆ సాధనాలు కూడా అలజడిని అనుభవం చేయిస్తున్నాయి. అలాగే ఇక్కడ కూడా బ్రాహ్మణాత్మలు సంకల్పంలో లేదా సంప్రదింపుల్లో అలజడితోనే అలసిపోతున్నారు. అందువలన సహజ విధి - ఏకాగ్రతను అలవర్చుకోండి. దీని కోసం సదా ఏకాంతవాసిగా అవ్వండి. ఏకాంతవాసీ నుండి ఏకాగ్రులుగా సహజంగానే అయిపోతారు.



Created by Universal Document Converter